ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY
కరీంనగర్ 18-3-2018 ఆదివారం సిటీ సంపుటి 44 సంచిక 217
రూ. 6-00. పేజీలు 20+16+32 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

మోదీవన్నీ డ్రామాలే

- ఇది అహంకారపూరిత, నిరంకుశ సర్కారు
- కాంగ్రెస్ ప్లీనరీలో విరుచుకుపడ్డ సోనియాగాంధీ
- దేశానికి కాంగ్రెసే అభయ హస్తమని వ్యాఖ్య
- అభివృద్ధి పథాన్ని చూపేది మా పార్టీ మాత్రమే: రాహుల్

> నిరంకుశత్వం, అహంకారం, ప్రత్యర్థులపై ప్రతీకార రాజకీయాలకు మోదీ సర్కారు పెట్టింది పేరు. ఇలాంటి అధికార మదానికి కాంగ్రెస్ పార్టీ తలవంచేది లేదు. **- సోనియా**



ప్లీనరీ వేదికపై రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ

భావసారూప్య పక్షాలతో కలుస్తాం

- అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ
- ఏకకాల ఎన్నికలు సాధ్యం కాదు
- ప్లీనరీలో కాంగ్రెస్ తీర్మానాలు

-13లో

దిల్లీ: అవినీతి నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధిపై ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలన్నీ కేవలం ఓ డ్రామా అనీ, అదంతా అధికారాన్ని దక్కించుకునేందుకు వేసిన ఎత్తుగడ అనీ యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆరోపించారు. 'సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, నా ఖావూంగా... నా ఖానే దూంగా' అంటూ ఇచ్చిన నినాదాలు- అధికారం కోసం ఆడిన నాటకాలని నిందించారు. అధికారంలో కొనసాగడానికి ఏం చేసేందుకైనా ప్రభుత్వం వెనుకాడడం లేదన్నారు. నిరంకుశత్వం, అహంకారం, ప్రత్యర్థులపై ప్రతీకార రాజకీయాలకు మోదీ సర్కారు పెట్టింది పేరని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం అధికార మత్తులో ఉందన్నారు. ఇలాంటి అధికార మదానికి కాంగ్రెస్ పార్టీ తలవంచేది లేదని స్పష్టంచేశారు. ఏఐసీసీ 84వ ప్లీనరీ సమావేశాల సందర్భంగా శనివారం ఆమె ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వంపై పెద్దఎత్తున విరుచుకుపడ్డారు. 2014లో భాజపా చేసిన వాగ్దానాలన్నీ శుష్కమైనవేనన్న విషయాన్ని ప్రజలు గ్రహించడం ప్రారంభించారని ఆమె చెప్పారు. విపక్ష, ప్రతీకార రాజకీయాలు, సర్కారు దురహంకారాల నుంచి దేశాన్ని రక్షించడానికి, పార్టీని బలోపేతం చేయడానికి ఎలాంటి త్యాగాలు అవసరమైనా కార్యకర్తలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. 'ఈ పోరాటంలో కాంగ్రెస్ ముందున్న సవాళ్లు ఆషామాషీవి కావు. వాటిని మనం ఎదుర్కోవాలి. అధికార భయం నుంచి దేశానికి విముక్తి కల్పించడానికి ఒత్తిడి పెంచాలి. మోదీ క్రూర పాలనపై కాంగ్రెస్ పోరాడుతోంది. ప్రజలకు అండగా నిలిచి, అన్యాయాలకు వ్యతిరేకంగా మాట్లాడే (మిగతా 2లో)



శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును సన్మానిస్తున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్

కూటమిపై కార్యాచరణ షురూ

- రేపు కోల్‌కతాకు కేసీఆర్
- మమతా బెనర్జీతో భేటీ కానున్న ముఖ్యమంత్రి

ఈనాడు - హైదరాబాద్

దేశంలో కొత్త రాజకీయ కూటమి ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఆయన కోల్‌కతా వెళ్లి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధ్యక్షురాలు మమతా బెనర్జీతో భేటీ కానున్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ నుంచి కోల్‌కతాకు బయల్దేరుతారు. అక్కడ మమతతో రెండు గంటల పాటు సమావేశమవుతారు. కొత్త కూటమి ఏర్పాటు సన్నాహాలపై చర్చిస్తారు. అనంతరం అదే రోజు రాత్రి కేసీఆర్ హైదరాబాద్‌కు చేరుకుంటారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసం పోరాడతానని ప్రకటించిన తర్వాత... సీఎం కేసీఆర్ మమతా బెనర్జీతో మాట్లాడారు. ఈ సందర్భంగా తనకు మమత మద్దతు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. దేశంలోని విపక్ష ప్రాంతీయ పార్టీల్లో టీఎంసీ కీలకంగా ఉంది. ఈ నేపథ్యంతో మమతతో కలిసి ముందుకు సాగాలని సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ఆయన శనివారం మరోసారి ఆమెతో మాట్లాడి సోమవారం భేటీని ఖరారు చేసినట్లు సమాచారం. మరోవైపు కోల్‌కతా పర్యటనకు సంబంధించి సీఎం కేసీఆర్ పార్టీ నేతలతో శనివారం రాత్రి ప్రగతిభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఏర్పడిన కూటములు, వాటి ఫలితాలు, పరిణామాలు తదితర అంశాలపై చర్చించారు. దీనిపై నివేదికను సిద్ధం చేశారు. కోల్‌కతాకు ఆయన వెంట పార్టీ ముఖ్యనేతలు వెళ్తున్నారు.

కల్యాణ వైభోగమే

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల సాయం రూ.1,01,116కు పెంపు
- 19న శాసనసభలో ప్రకటించనున్న సీఎం కేసీఆర్



ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలోని పేద కుటుంబాల యువతులకు వివాహ సాయం కోసం అమలు చేస్తోన్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల సాయాన్ని రూ.1,01,116లకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ 1 నుంచి దీన్ని వర్తింపజేస్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం శాసనసభలో దీనిపై ప్రకటన చేయనున్నారని (మిగతా 5లో)

న్యాయాధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు

- రూ.3.57 కోట్ల ఆస్తులు గుర్తింపు
- ఏకకాలంలో తెలుగు రాష్ట్రాల్లోని ఏడుచోట్ల దాడులు

ఈనాడు, హైదరాబాద్ - న్యూస్‌టుడే, బౌద్ధనగర్: నాంపల్లి కార్మిక న్యాయస్థానం న్యాయాధికారి (ప్రిసైడింగ్ ఆఫీసర్) మల్లంపాటి గాంధీ ఆస్తులపై అనిశా అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ వారాసిగూడలోని ఆయన నివాసంతోసహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఏకకాలంలో ఏడు చోట్ల సోదాలు జరిపారు. రూ.3.57 కోట్ల విలువైన ఆస్తులను (దస్తావేజుల విలువ ఆధారంగా) గుర్తించారు. సోదాల వివరాలను ఏసీబీ ఉప సంచాలకులు మధుసూదన్‌రెడ్డి విలేకరులకు వెల్లడించారు. నాంపల్లి కార్మిక న్యాయస్థానం న్యాయాధికారిగా కొద్దినెలల నుంచి గాంధీ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు (మిగతా 5లో)



సికింద్రాబాద్‌లో కార్మిక న్యాయస్థానం న్యాయాధికారి గాంధీ నివాసం

ముంపుపై మళ్లీ అధ్యయనం

పోలవరం ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రమాణ పత్రం

ఈనాడు - హైదరాబాద్

పోలవరం ముంపుపై పుణెలోని కేంద్ర జల విద్యుత్తు పరిశోధనా సంస్థ(సీడబ్ల్యూపీఆర్ఎస్) లేదా మరో సంస్థతో కేంద్రం అధ్యయనం చేయించేలా చూడాలని తెలంగాణ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ప్రమాణపత్రంలో కోరింది.. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనం చేయించిన తెలంగాణ.. దీనిపై మరింత స్పష్టత కోసం కేంద్ర సంస్థతో అధ్యయనం చేయించాలని ఒడిశా సుప్రీంకోర్టులో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తుపై ప్రతివాదిగా కొద్ది రోజుల క్రితం దాఖలు చేసిన ప్రమాణపత్రంలో కోరింది. త్వరలోనే మరో ప్రమాణపత్రం దాఖలు చేయనుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని



వ్యతిరేకిస్తూ 2007లో ఒడిశా సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. అప్పటి నుంచి ఇది విచారణలో ఉంది. తర్వాత వరసగా 12 మధ్యంతర దరఖాస్తులు దాఖలు చేసింది. ఒడిశా సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులో తెలంగాణ కూడా ప్రతివాది అయ్యింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశం మేరకు గోదావరి జల వివాద ట్రైబ్యునల్‌కు కట్టుబడి ఉన్నామని పేర్కొంటూనే ముంపుపై సీడబ్ల్యూపీఆర్ఎస్ లేదా మరో కేంద్ర సంస్థతో కేంద్రం అధ్యయనం చేయించేలా చూడాలని కోరింది. పునర్విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంతోపాటు, దీని నిర్మాణానికి తెలంగాణ కూడా ఆమోదం తెలిపినట్లే. దీనికి తగ్గట్లుగానే ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. అయితే ఈ మండలాలు దాటి ఇంకా ముంపు ఉంటుందనే నిర్ణయానికి వచ్చి.. మరింత సమగ్రంగా అధ్యయనం చేయించాలని కోరినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రేలా అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ (మిగతా 2లో)

గిరిజన బాలికపై ఘాతుకం

- 14 మంది యువకుల అత్యాచారం!
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం -15లో

ఏఎస్సై మోహన్‌రెడ్డి భార్య అరెస్టు -10లో

కాళేశ్వరం ప్రాజెక్టు ఒక రికార్డు

మంత్రి హరీశ్‌రావు -7లో

ఏప్రిల్, మేలో పలు పోస్టులకు రాతపరీక్షలు

టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ -10లో

అవిశ్వాసం చర్చకు వచ్చేనా!

లోక్‌సభ ముందుగానే నిరవధిక వాయిదాపడే అవకాశం -11లో

అనుబంధానికి ఆఖరి మజిలీ!

ఐదుగురు సోదరులను బలిగొన్న ఈత సరదా

అందరూ అన్నదమ్ముల కుమారులే -15లో

రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రానికి వివరణలు

రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు -11లో

దుబాయ్ నుంచి కర్ణాటకలోని మంగళూరు విమానాశ్రయానికి వచ్చిన ఓ విమానం మరుగుదొడ్డిలో దాచి ఉంచిన రూ.1.25 కోట్ల విలువైన బంగారు బిస్కెట్లను కస్టమ్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించామని కస్టమ్స్ అధికారులు తెలిపారు.

మోదీవన్నీ డ్రామాలే

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ మనది. అన్ని సవాళ్లపైనా మనం పోరాడాలి. విద్వేషరహిత దేశాన్ని సృష్టించాలి. దానికోసం మనమంతా కలిసి పనిచేయాలి. కాంగ్రెస్‌ని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలంతా తమ వ్యక్తిగత ఆకాంక్షల్ని పక్కనపెట్టాలి. అలాంటి విషయాలకు ఇది సమయం కాదు. పార్టీ విజయమే మనందరికీ విజయం' అని సోనియా దిశానిర్దేశం చేశారు.

రాహుల్‌కు సహకరించండి

క్లిష్ట సమయంలో పార్టీ సారథ్య బాధ్యతలు చేపట్టిన తన తనయుడు రాహుల్‌గాంధీకి పార్టీవారంతా సహకరించాలని సోనియా కోరారు. 'కాంగ్రెస్‌ను ప్రజలు ఎంతగానో ప్రేమిస్తారు. మన పార్టీని దేశం నుంచి తరిమేయాలని కోరుకుంటున్నవారికి ఆ విషయం తెలియదు. కాంగ్రెస్‌ని నాశనం చేయాలనీ, పూర్తిగా తుడిచిపెట్టేయాలనీ అన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఇప్పటివరకు మనం వాటిని సాగనివ్వలేదు. ఇకపైనా సాగనివ్వబోం. వివక్ష, ప్రతీకార రాజకీయాలు, అహంకారాల నుంచి దేశానికి విముక్తి కల్పించాలి. మోదీ తప్పుడు వాగ్దానాలు, అవినీతి, అవకతవకల గురించి ఆధారాలతో ఎండగడుతున్నాం. నిరంకుశ, అగౌరవకర, పార్లమెంటుకు అప్రతిష్ఠ తీసుకువచ్చే విధానాలను, విభజనవాద సిద్ధాంతాలను, రాజకీయ ప్రతీకారాలను, మీడియాకు బెదిరింపులను సాగనిచ్చేది లేదు. ఇప్పుడు మనందరి ప్రాధాన్యం- కాంగ్రెస్ పార్టీని బలపరచడమే. కాంగ్రెస్ అంటే కేవలం ఒక పార్టీ కాదు.. ఒక సిద్ధాంతం. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు దేశ ఆర్థిక రంగం అభివృద్ధి చెందింది. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చే విధానాలను యూపీఏ రూపొందించింది. వాటన్నింటినీ మోదీ సర్కారు బలహీనపరుస్తోంద'ని ఆరోపించారు.

బయటపడే మార్గం కోసం దేశం చూస్తోంది: రాహుల్


కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రారంభోపన్యాసం చేస్తూ... మోదీ సర్కారుతో విసుగెత్తిపోయిన దేశం ఇప్పుడు ఆ పాలన నుంచి బయటపడే మార్గం కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. తమ పార్టీయే దేశానికి అభివృద్ధి పథాన్ని చూపగలదన్నారు. 'కాంగ్రెస్ మాత్రమే పురోగామి బాటను చూపగలదు. దేశాన్ని ఐక్యంగా ఉంచడమే పార్టీ పని. అలా ఉంచగలిగేది హస్తమే. ఈ హస్తం శక్తి మీలో ఉంది. దేశాన్ని ఐక్యంగా ఉంచాలంటే మనం, ప్రజలు కలిసి ఆ పనిచేయాలి. దేశానికి, కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శనం చేయడమే ఈ సమావేశాల ఉద్దేశం...' అని ఆయన వివరించారు. విద్వేషాన్ని, కోపాన్ని రగల్చడం ఎన్డీఏ పని అయితే, తమ పార్టీ మాత్రం ప్రేమ, సౌభ్రాతృత్వాలను విస్తరింపజేస్తుందని చెప్పారు. ఉద్యోగాల కల్పనలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు.

మేం మూలాలను మరిచిపోం

'కాంగ్రెస్ పార్టీ అనుభవజ్ఞుల్ని, యువ నాయకుల్ని కలుపుకొని వెళ్తుంది. గతాన్ని, మూలాలను మరిచిపోకుండా మార్పుల్ని ఆహ్వానించడం పార్టీ సంప్రదాయం. అనుభవజ్ఞులైన నేతలు లేకుండా ఒక్క యువతే పార్టీని ముందుకు తీసుకువెళ్లడం వీలు కాదు. ఈ రెండు వర్గాల మధ్య ఐక్యత సాధించి పార్టీకి నూతన దిశానిర్దేశం చేయడం నా బాధ్యత' అని రాహుల్ వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు ఎక్కడి నుంచి వస్తాయో యువతకు, పంటలకు సరసమైన ధర ఎప్పుడు లభిస్తుందో రైతులకు తెలియడం లేదన్నారు. భారతదేశం ప్రజలందరికీ చెందుతుందనీ, కాంగ్రెస్ ఏం చేసినా ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా అందరి సంక్షేమం కోసం చేస్తుందని వివరించారు.

కాంగ్రెస్‌ను కాంగ్రెసే ఓడించగలదు..

విభేదాలను విడనాడి పార్టీ శ్రేణులు పనిచేయాలనీ, భాజపాని ఓడించడానికి ఏకతాటిపైకి రావాలని ఇతర నేతలు తమ ప్రసంగాల్లో పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌ను కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనీ, మరెవరూ కాదనీ పార్టీ నేతలు మల్లికార్జున్ ఖర్గే, అజయ్ మకెన్ పేర్కొన్నారు. హిందుత్వ అంటే హిందూయిజం కాదనీ, హిందూ అంశాన్ని భాజపాకి వదిలేయడం తగదనీ మరో సీనియర్ నేత శశిథరూర్ అన్నారు.



ముంపుపై మళ్లీ అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి)

దాఖలు చేసినపుడు అందులో ఆరో ప్రతివాదిగా ఉన్న తెలంగాణ కూడా గత ఏడాది జులైలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల నూరుకు పైగా గ్రామాలు ముంపునకు గురవుతాయని తెలంగాణ పేర్కొంది. కేంద్ర జలసంఘం గరిష్ఠ వరద ప్రవాహాన్ని 36 లక్షల క్యూసెక్కుల నుంచి 50 లక్షల క్యూసెక్కులుగా అంచనా వేసిందని, దీనికి తగ్గట్లుగా ఆంధ్రప్రదేశ్ స్పిల్‌వే సామర్థ్యాన్ని 36 లక్షల క్యూసెక్కుల నుంచి 50 లక్షల క్యూసెక్కులకు పెంచారని, ఇది గోదావరి జల వివాద ట్రైబ్యునల్ అవార్డుకు భిన్నమని పేర్కొంది. పర్యావరణ అనుమతి కూడా అమల్లో ఉన్నట్లు కాదని తెలిపింది. ఈ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావం తెలంగాణలో ఏ మేరకు ఉంటుందన్న దానిపై ఎప్పుడూ సరిగా అంచనా వేయలేదని, తొమ్మిది మండలాల్లో నూరు గ్రామాలపై ప్రభావం ఉంటుందని, గోదావరికి వరద వచ్చినపుడు ఇంకా ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. గరిష్ఠ వరద ప్రవాహం ఆధారంగా తాజాగా బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనం జరగాల్సి ఉందని పేర్కొంది. ఒడిశా దాఖలు చేసిన కేసులో అన్ని రాష్ట్రాలు గోదావరి జల వివాద ట్రైబ్యునల్‌కు కట్టుబడి ఉన్నట్లు ప్రమాణపత్రం దాఖలు చేయాలని సుప్రీంకోర్టు కోరింది. దీనికి తగ్గట్లుగా తెలంగాణ దాఖలు చేసింది. స్పిల్‌వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచడం వల్ల బ్యాక్‌వాటర్ ప్రభావం తెలంగాణపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని భావిస్తున్న తెలంగాణ దీనిపై హైదరాబాద్ ఐఐటీతో కూడా అధ్యయనం చేయించింది.



సైనికులు, మాజీ సైనిక కుటుంబాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ఉపాధ్యాయులు ఒక రోజు మూల వేతనం అందజేయనున్నారు. ఈ మేరకు ఆర్థికశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

జేఎల్‌ఎం పోస్టుల ఎంపికకు మహిళలను అనుమతించాలి

- టీఎస్‌ఎన్పీడీసీఎల్ నిర్ణయాన్ని ప్రాథమికంగా తప్పుపట్టిన న్యాయమూర్తి

ఈనాడు, హైదరాబాద్: జూనియర్ లైన్‌మెన్(జేఎల్‌ఎం) పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ జారీచేసిన ఉద్యోగ ప్రకటనలో మహిళలకు స్థానం కల్పించకపోవడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుపట్టింది. ఏపీఎస్‌ఈబీ సర్వీసు రెగ్యులేషన్ 22-ఏ ప్రకారం జేఎల్‌ఎం పోస్టుల్లో మహిళలకు 33 1/3శాతం రిజర్వేషన్ కల్పించాలంది. కోర్టును ఆశ్రయించిన పిటిషనర్ల దరఖాస్తులను స్వీకరించి.. ఎంపిక ప్రక్రియకు వారిని అనుమతించాలంది. తదుపరి ఉత్తర్వులిచ్చేంత వరకూ జేఎల్‌ఎం పోస్టుల తుది ఫలితాల్ని ప్రకటించొద్దని స్పష్టంచేసింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎమ్మెస్ రామచంద్రరావు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రతివాదులకు నోటీసులు జారీచేస్తూ ప్రమాణపత్రాలు దాఖలు చేయాలన్నారు. ఈఏడాది ఫిబ్రవరి 16న టీఎస్‌ఎన్పీడీసీఎల్ జారీచేసి 2553 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీలో మహిళా అభ్యర్థులకు రిజర్వేషన్‌కల్పించకపోవడాన్ని సవాల్జేస్తూ కామారెడ్డి జిల్లా కు చెందిన యువతి హుమిర అంజుమ్, మరో ఆరుగురు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున న్యాయవాది చంద్రయ్య సుంకర వాదిస్తూ మహిళలకు రిజర్వేషన్ కల్పించకుండా ఉద్యోగ ప్రకటన జారీచేయడం చట్ట విరుద్ధమన్నారు.

ఖాళీల భర్తీకి కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 1394 పోస్టుల భర్తీకి మార్గం సుగమమైన నేపథ్యంలో.. అందుకు కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి పలు ఉపాధ్యాయసంఘాల నాయకులు శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సంబంధించి కళాశాల విద్యాశాఖ గత ఏడాది సెప్టెంబరులోనే ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపింది. ఇటీవలి మంత్రి మండలి సమావేశంలో వాటి భర్తీకి ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. కడియం శ్రీహరిని కలిసిన వారిలో తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎ.సంజీవయ్య, కె.సురేందర్ రెడ్డి, ఇతర ప్రతినిధులు సోమయ్య, రాజు, శ్రీనివాస్, శ్యామ్ తదితరులున్నారు. కళాశాలల్లో ఖాళీలు భర్తీ పూర్తయితే విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఈనాడు
సహృదయ వాసంతం

మనిషి జీవితంలోనే కాదు, ప్రకృతిలోనూ మార్పులు సర్వ సహజం. 'మనుజ సంఘ చరిత మార్పులే మార్పులు, కాలమునకు మార్పు గరిమనాభి' అన్నారు నండూరి రామకృష్ణమాచార్య. ప్రతి మార్పూ ఒక మలుపు. ప్రతి మలుపునకో పేరు. రోజులనీ నెలలనీ ఏళ్లనీ యుగాలని... ఒకో మలుపునకు ఒక్కో సంకేత నామం. ఆదివారం మొదలు స్థిరవారం వరకు ఏడురోజులు. చైత్రంనుంచి ఫాల్గుణం వరకు పన్నెండు నెలలు. ప్రభవతో మొదలై అక్షయవరకు అరవై తెలుగు సంవత్సరాలు. వాటిలో హేవళంబి ముగిసి ప్రస్తుతం శ్రీవిలంబి మొదలయ్యే మలుపులో ఉన్నాం మనం. దీనికి ఉగాది అని పేరు. తెలుగువారి ఉగాది చైత్రమాసంతో ఆరంభమవుతుంది. చైత్రం వసంత రుతువుకు స్వాగత ద్వారం. 'ఋతూనాం ముఖో వసంతః' అన్నది శ్రుతి వాక్యం. 'కాలపురుషుని వదన భాగమ్ము వోలె ప్రథమ కాంతులౌ శ్రుతులందు ప్రణవ రుతువు' అని కవిపలుకు. 'ప్రకృతి కాంత పెన్నుదుటన పైడిబొట్టు ప్రథమ రుతువు వసంతమై వచ్చెనిపుడు' అంటూ కవులు చైత్రానికి స్వాగతగీతాలు పలుకుతారు. తెలుగు సంవత్సరం కొత్త చిగుళ్ల వసంత రుతువుతో ఆరంభమై ఆకులు రాలే శిశిరంతో ముగుస్తుంది. ఆ ప్రత్యేకతను కవిత్వీకరిస్తూ, 'శిశిరంతో మోడువారిన చెట్టు వేచివేచి నిలువెల్లా పచ్చదనంతో తనను తాను తిరిగి పొందే వేళ ఇది' అన్నారొక వచనకవి. 'శిశిరం శాశ్వతం కాదు, వసంతం వచ్చి తీరుతుంది. మోడైన మనిషి బతుకు తిరిగి తప్పక చివురిస్తుంది... అదే ఉగాది సందేశం' అంటారు మహా సహస్రావధాని గరికిపాటి. 'రాలిన ఆకు మేల్ పసిడి రాగముగా చిగురించును, ఎండుదై వ్రాలిన మోడు జీవ రసరమ్య శిరస్సున పైకి లేచు' అనే ఆశావహ దృక్పథాన్ని మనం ప్రకృతినుంచి పాఠ్యాంశంగా స్వీకరించాలన్నది ఆయన సూచన. కొత్త ఆశలకు, లేత చివుళ్లకు ఉగాది నాంది.

వసంతుడి ఆగమనం వనాలకు పండుగ. అడవితో గాఢ ఆలింగనం ఆమనికి వేడుక. అందుకే వసంతకాలాన్ని మధుమాసం అన్నారు. 'రుతురాట్ సభా నలకూబరుండు మాధవుడు వచ్చె సుమ సుకుమార మూర్తి' అన్న విశ్వనాథ లోకోత్తర భావన 'మధుమయం' అనే మాటకు తాత్పర్యంగా నిలుస్తుంది. వసంత సోయగాలను అక్షరీకరించాలనే ఆపేక్ష ఏనాడో మొదలైంది. 'కమ్మని లతాంతములకు మ్మొనసి వచ్చు మధుపమ్ముల సుగీత నినదమ్ములు' అంటూ ఆరంభమయ్యే లయగ్రాహి వృత్తం నన్నయ భట్టు అక్షర రమ్యతకు నిక్షేపం లాంటి ఉదాహరణ. తీయని అనుభవం ఇరుపక్షాలా ఉంటేనే శోభిస్తుంది. 'ఒక కోకిల లోకం కోసం గొంతు సవరించాలంటే- లోకం కూడా కోకిల కోసం చెవులు రిక్కించాలి' అన్నది చిన వీరభద్రుడి స్పష్టీకరణ. కవికోకిలలు చేసే పని అదే! 'గుండెకు గండుకోయిలల కూతలు చేతన సంతరింపగా నుండెడి పండుగే మన యుగాది' అన్నది కవుల తీర్మానం. 'ఆకులందున అణిగి మణిగే కవిత కోయిల పలుకవలెనోయ్' కవితలో మహాకవి గురజాడ ఆశించింది అచ్చంగా అదే! 'కోకిల ఆకులందు ఒదిగి 'కో'యని తీయని కేకవేసి కారాకులు రాలువేళ లోకమునందు తోచె నవలోకము నాకము(స్వర్గం)' అంటూ గుంటూరు శేషేంద్రశర్మ పొంగిపోయారు. 'ఒక సూర్యుండు సమస్త జీవులకు తానొక్కక్కడై తోచు' అని పోతన చెప్పినట్లుగా వసంతశోభ ఒక్కో కవికి ఒక్కోలా దర్శనం ఇస్తుంది. 'వాసంతికము అంతరాంతర నిశాంత లతాంతర కాంతకాంతము అశ్రాంతము సంతసంబిడె' వంటి కాంతిమంతమైన పద్యం వేలూరి శివరామశాస్త్రి అవధానంలో ఆశువుగా జాలువారిందంటే- అది వసంతుడి మాయే అనుకోవాలి. 'గున్నమావి గుబురు కోటీర మనిపింప భ్రమరాళి (తుమ్మెదల గుంపు) ఘన కేశ పాశమనగ- చైత్ర వనలక్ష్మి కనువిందు' బేతవోలు కవి అనుభవం. భట్టుమూర్తి వసుచరిత్రలో 'లలనా జనాపాంగ...' పద్యం ఈ కోవలో సుప్రసిద్ధమైనది.

పండుగ తొలుత మనిషి గుండెల్లో సందడి చేయాలి. ఇంట గెలిచాక కదా రచ్చకెక్కేది! సమాజంలో పండుగ వాతావరణం నిండుగా వెల్లివిరిస్తే 'కృషి కష్టంబు ఫలించుగాక! ప్రభుతల్ కీడెంచి మేలెంచగా... ప్రభుత్వాలు వివేకంతో వ్యవహరించాలి... కష్టజీవులు బాగుపడాలి' అనే శుభ ఆకాంక్ష కవులనుంచి వ్యక్తం అవుతుంది. లోక శ్రేయస్సును కోరుతూ శుభకామనలు అందించడం ఉగాది కవితల్లో సర్వసాధారణం. వగరు చిగుళ్లు తిని కోకిల తీయని గానాలు ఆలపించినట్లు, చేదు అనుభవాలను దిగమింగి కవికోకిలలు తీపి కవితలు వినిపిస్తాయి. లోకాన్ని 'రమ్యతా విపణి వీధి'గా దర్శిస్తాయి. 'కెరలి వసంతవేళ... విరిసిన రమ్యతా విపణి వీధిగ తోచె సమస్త లోకమున్' అంటూ మురిసిపోతాయి. ఉగాది పూట 'నింబకందళ భక్షణం' (వేపపూవు పచ్చడిలోని చేదు ఆరగింపు) కారణంగా చెరకు మరింత తీపెక్కుతుందని కవుల భావన. ఇది నిత్యజీవితానికి అన్వయించే పరమ సూత్రం. కాబట్టే మన పెద్దలు ఉగాది పచ్చడిలో చేదు కూడా చేర్చారు. చేదు మరీ ఎక్కువై బతుకు కషాయంగా మారిపోయిన సందర్భాల్లో 'దండగమారి పండుగ' అనిపిస్తుంది. 'పండుగే మనిషి ఊహకు దక్కని గడ్డునాళ్లలో పండుగ పండుగంచు గుదిబండగ దండిగ కైతలల్లి వేదండము(ఏనుగు) నెక్కి చాటినను దండగ, పండుగ యింట లేనిదే' అని కవులు వాపోతారు. 'కష్టజీ'వి'కి ఇరుపక్కలా బాసటగా నిలవడమే కవుల ధ్యేయం. ఉగాదినాడు ఊరూరా కవి సమ్మేళనాలు నిర్వహించడంలో పెద్దల ఉద్దేశమదే! కనుక మనమంతా 'వర్ష సమృద్ధి కర్షక(రైతులకు) హర్షమగుచు, సస్య సంపదలింటింటి సారమౌచు మానవత్వము దీపింప, దానధర్మ భావుకంబయి బ్రోచుత శ్రీవిలంబి' అని ఆకాంక్షిస్తూ కొత్త సంవత్సరాన్ని మనసారా ఆహ్వానిద్దాం!



భాషా సంస్కృతుల ఉగాది



ఉగాదిని దేశంలో నలువైపులా అనేక రాష్ట్రాల్లో ఆచరిస్తున్నప్పటికీ, అచ్చమైన తెలుగుదనానికి ఇది ప్రతీక. మనకు ఈ పండుగతోనే నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. వసంత ఆగమనానికి ఇదే నిదర్శనం. కొత్త ఏడాది వచ్చిందని సంతోషపడటం, సంబరాలు చేసుకోవడంతోనే కాకుండా- ఇకముందు ఏం జరగనుందన్న ఆసక్తి ఉన్నవారు పంచాంగ శ్రవణ కార్యక్రమంలో నిమగ్నులవుతారు. అందులో జాతకం గురించి విని ఆదాయ వ్యయాలు, రాజపూజ్యాలు-అవమానాలు, మంచిచెడుల గురించి ఆసక్తిగా తెలుసుకుంటారు. కొంత అనుకూలత లేదని తెలిసినా కుంగిపోరు. ఉగాది పచ్చడి తిని చేదు, వగరు, పులుపు రుచుల్ని ఆస్వాదించినట్లే- జరగనున్న వాటికి మానసికంగా సిద్ధపడతారు. అలాంటి సంయమన శక్తిని ఇచ్చే పండుగ ఉగాది. కేవలం సంస్కృతి, సంప్రదాయాలకే కాదు; మనలోని తాత్వికతకు, మంచిచెడుల్ని ఆకళింపు చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లగలిగే ధైర్యానికి, స్థైర్యానికి, స్థితప్రజ్ఞతకు నిదర్శన రూపమే ఈ పండుగ.

వినూత్నతకు సంకేతం ఉగాది. వసంత రుతువు ఆగమన వేళ, ఈ నూతనత్వమే నాంది పలుకుతుంది. ఆకులు రాలే రోజులు పోయి, చెట్లు మళ్లీ జవజీవాలు సంతరించుకునే కాలం ఇదే! తమిళనాడులో 'పుతండు', కేరళలో 'విషు', బంగ (బెంగాల్)లో 'పొహెల' అని పిలుస్తారు. అస్సామీలు 'బిహు'గా, మహారాష్ట్రీయులు, గుజరాతీలు 'గుడిపద్వా'గా; ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో 'నవ వర్ష'గా, కశ్మీరులో 'నవ్రే'గా ఈ పండుగ చేసుకుంటారు. భారతీయ సంస్కృతికి ఉగాది పర్వదినమే ప్రతీకాత్మకం. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. ఆ చలనానికి ఆది- ఉగాది. అంటే, సృష్టి ఆరంభమైన నాడే ఈ పర్వదినోత్సవం. 'ఉగం' అంటే ద్వయం లేదా జంట అని అర్థాలున్నాయి. ఉత్తరాయణ, దక్షిణాయన- అనే 'అయన' ద్వయం ఇది. 'యుగం' అంటే సంవత్సరం అని భావిస్తే, ఆ యుగానికి ఆది- సంవత్సరాది (యుగాది) అయింది. నక్షత్ర గమనానికి ప్రారంభం కాబట్టి, ఉగ+ఆది= ఉగాదిగా రూపొందింది.

మన పండుగల్లో ముఖ్యమైనది, మొదటిది ఉగాది. ప్రకృతితో ముడివడిన పర్వదినం ఇది. ప్రతి జీవికీ చైతన్యంతో కూడిన ఆనందాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది. కొత్త మార్పుల్ని, నూతన సంతోషాల్ని తెస్తుంది.

- భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అద్భుతమైన వైజ్ఞానిక సత్యాలతో జతకలిసి ఉంటాయి.
- ఆ వైజ్ఞానిక సత్యాల్ని ఆవిష్కరించడమే భారతీయ ధర్మం ప్రత్యేకత.
- మన పండుగలన్నీ ఘన సంస్కృతి, నాగరికతలకు దర్పణాలు. వసంత రుతు ప్రారంభంలో, చైత్ర శుక్ల పాడ్యమి రోజున, సూర్యుడు దినరాజై ఉన్నప్పుడు ప్రజాపతి బ్రహ్మ ఈ జగత్తును సృష్టించాడంటారు. ఆయనే కాల గణన, గ్రహ నక్షత్ర, రుతు, మాస, వర్షాలను, వర్షాధిపులను ప్రవర్తిల్లజేశాడని 'నారద పురాణం' చెబుతుంది.
- శ్రీరాముడు, విక్రమాదిత్యుడు, శాలివాహనుడు పట్టాభిషిక్తులైనదీ ఉగాది రోజునే! వరాహమిహిరుడు పంచాంగాన్ని ఇదే రోజున జాతికి అంకితం చేశాడంటారు. ఇన్ని విధాలుగా ప్రాధాన్యం గల రోజు కాబట్టి, తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా ఈ పండుగను వైభవంగా ఆచరించుకుంటారు.


అనుభవాల కలగలుపు

షడ్రుచుల మేళవింపు- ఉగాది పచ్చడి. ఇది జీవితంలో కలిగే అనేక అనుభవాలకు సూచిక. సంవత్సరం అంతటా ఎదురయ్యే మంచిచెడుల్ని, కష్టసుఖాల్ని మనిషి సంయమనంతో స్వీకరించాలన్నదే దీని అంతరార్థం. జీవితంలో సంభవించే ఒడుదొడుకుల్ని తట్టుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలన్నది- ఉగాది పచ్చడి ఇచ్చే సందేశం.

అన్ని అనుభవాలూ కలిగించేదే జీవితం. ఉగాది పచ్చడీ అటువంటిదే! దీన్ని మరెంతో అర్థవంతంగా, భావ పరిపూర్ణంగా వివరించారు విజ్ఞులు.

- పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి చిహ్నం...
- బెల్లం, తీపి: ఆనందానికి సంకేతాలు.
- ఉప్పు: జీవితంలో ఉత్సాహానికి, రుచికి గుర్తు.
- వేప పువ్వు: చేదు, బాధ కలిగించే అనుభవాలకు చిహ్నం.
- చింతపండు, పులుపు: నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు
- పచ్చి మామిడి ముక్కలు, వగరు: సరికొత్త సవాళ్లు
- కారం: సహనం కోల్పోయేలా చేసే స్థితిగతులు
- వేపపూత, బెల్లం తినడం వల్ల శరీరం గట్టిపడి వజ్రంలా మారుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుంది.
- చైత్ర మాసంలో సూర్యుడికి భూమి దగ్గరగా ఉంటుంది. అందువల్ల గ్రీష్మ తాపం ఎక్కువ. ఇటువంటి వేడి కారణంగా, కొన్ని రకాల వ్యాధులు రావడానికి, ప్రబలడానికి పలు అవకాశాలు ఉంటాయి. ఈ తరహా ఉపద్రవాల్ని నివారించడానికే వేపపూత, బెల్లం దోహదపడతాయి.
- వసంతం రాగానే కోయిల కూతలు వినిపిస్తాయి. సన్నజాజులు, మల్లెల పరిమళాలు గుబాళిస్తాయి. ఆహ్లాదం కలిగించే వాతావరణం నెలకొంటుంది. ఇలాంటి మార్పుచేర్పులు మనసుకు ఎంతో ఆహ్లాదం కలిగిస్తాయి. ప్రకృతిలో మాదిరిగా, మనుషుల శరీరాల్లోనూ కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయని భావిస్తారు.

ఆచరించే ధర్మం వెనక పరమార్థాన్ని ప్రతి వ్యక్తీ అర్థం చేసుకోవాలి. దైవ ప్రకృతిని దేదీప్యమానంగా ప్రకాశింపజేసుకోవాలి. పరిమిత జీవిత కాలంలో ప్రతి క్షణాన్నీ సద్వినియోగం చేసుకోవాలి. అలా జీవితాన్ని చరితార్థపరచుకోవాలని ఉగాది పండుగ సందేశమిస్తుంది.



ముప్పవరపు వెంకయ్యనాయుడు
(భారత ఉపరాష్ట్రపతి)


2018న ప్రవేశించిన ఈ 'విలంబి నామ ఉగాది సంవత్సరం' సందర్భంగా- పండుగ చేసుకొంటున్న వివిధ రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా తెలుగువారికి హృదయపూర్వక శుభాభివాదాలు. 'విలంబి' అనే పదం ఆలస్యాన్ని సూచిస్తుంది. అంటే- ఆలస్యమైనా మనకు సత్ఫలితాలు లభిస్తాయని, అన్ని పరిణామాల్నీ ఆకళింపు చేసుకోవాలని, సంయమనంతో స్వీకరించి ముందడుగు వేస్తే భవిష్యత్తు నందనవనంగా మారుతుందని ఆశిస్తున్నాను. ఆకులు రాలిన కాలం తరవాత వసంతంలా, ఆ వెలుగులన్నీ ప్రతి తెలుగువాడి జీవితంలోనూ ప్రవేశించాలని ఆకాంక్షిస్తున్నాను.

భాషలో సంస్కృతి, సంస్కృతిలో భాష మమేకం అవుతాయి. పలు భాషల్లో అధ్యయనం, వివిధ సంస్కృతులతో అనుబంధం మానవాళికి మంచి చేకూరుస్తాయి. అన్నింటికంటే ముందు, మన పునాది అయిన మాతృభాషను శక్తిమయం చేసుకోవాలి. మాతృభాషను కోల్పోయామంటే, మన వారసత్వాన్ని కోల్పోయినట్లే...

ప్రస్తుతం కొత్తతరంలో తెలుగు చదివేవారి సంఖ్య తగ్గిపోతోంది. మన సాహిత్యం, పద్యం, తెలుగుతోనే బంగరు భవిత ఉంటుంది. ఆంగ్లం నేర్చుకోవడంలో తప్పు లేదు. ఆ మనస్త్వాన్నే అలవరచుకోవడం ప్రమాదకరం. తెలుగు కథలు, కళలు వంటి అంశాలకు సంబంధించిన పరిజ్ఞానం క్రమంగా తగ్గుతోంది. తెలుగులో మాట్లాడటానికీ జంకుతున్నారు. నామోషీగా భావిస్తున్నారు. ఇప్పుడు అనేక విద్యాలయాల్లో తెలుగు అంతరించింది. దీని ఫలితంగా తెలుగు చదవటం, రాయడంలో ఈ తరం పిల్లలు వెనకబడిపోతున్నారు.

మన తెలుగువారికి ఇప్పుడు రెండు రాష్ట్రాలు ఉన్నాయి. అయినా, రెండు రాష్ట్రాలదీ ఒకే భాష. రెండు రాష్ట్రాలూ తెలుగు భాష, రాష్ట్రాల అభ్యున్నతికి కృషిచేయాలి. భౌగోళికంగా, రాజకీయంగా విడిపోయినా- 'తెలుగువారందరూ ఒక్కటే' అని గుర్తుంచుకోవాలి. రెండు తెలుగు రాష్ట్రాలకు మహోజ్జ్వల భవిష్యత్తు ఉంది. తెలుగువారందరికీ మరోసారి విలంబి నామ సంవత్సర శుభాకాంక్షలు!

తెలుగును వెలిగిద్దాం



తెలుగు సాహితీ వేడుకలు ప్రారంభించేందుకు- ఉగాది పండుగ ఒక సరైన సమయం. కొత్త ఏడాది ప్రవేశించిన సందర్భంగా, ప్రతిసారీ కవిసమ్మేళనాల్ని నిర్వహించడం మన సంప్రదాయం. 'మనలోని తెలుగుదనాన్ని మాత్రమే కాదు, తెలుగు భాషనూ కాపాడుకోవాలి' అనే తపన అందరిలోనూ ఉండటమే దీనికి కారణం. తెలుగు మన మాతృభాష. కన్నతల్లిని, జన్మభూమిని, మాతృభాషను, మాతృదేశాన్ని మరచినవాడు మానవుడే కాదు.

మనం ముందుగా మాతృభాషను అభ్యసించాలి. అనంతరం ఎన్ని భాషలనైనా సులభంగా నేర్చుకోవచ్చు. వాటితో పాండిత్యాన్ని సంపాదించవచ్చు. మన తెలుగు ఎంతో మధురమైన భాష. ముత్యాల వంటి అక్షరాలు మన భాషకు గల ప్రత్యేకత. తెలుగు శబ్దమాధుర్యం, భావసౌందర్యం విశిష్టమైనవి. ప్రపంచంలో రెండో ఉత్తమ లిపిగా కీర్తినందుకున్న భాష మనది. అందుకే తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి 'సుందర తెలుంగు' అని ప్రశంసించారు. శ్రీకృష్ణదేవరాయలు కన్నడ ప్రభువు అయినా తెలుగులో 'ఆముక్తమాల్యద' పేరిట అద్భుత ప్రబంధాన్ని రచించి 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని తెలుగు భాషా విశిష్టతను కొనియాడారు. ఇటలీ దేశవాసి నికోలో కోంటి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని ప్రశంసించారు. తెలుగుభాష ఉన్నతికి, వ్యాప్తికి పాటుపడిన విదేశీయుడు సీపీ బ్రౌన్ మహాశయుణ్ని మనం సదా గుర్తుంచుకోవాలి. తెలుగు భాష కోసం కృషిచేసిన గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ, శ్రీపాద, విశ్వనాథ, తాపీ ధర్మారావు వంటి మహనీయుల్ని నిత్యమూ స్మరించుకోవాలి.

సబ్ కో సన్మతి దే భగవాన్

'అర్ధరాత్రి ఆడవాళ్లు వీధుల్లో స్వేచ్ఛగా సంచరించే వాతావరణం నెలకొన్న రోజునే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని చెప్పుకోగలం' అంటూ మహాత్మాగాంధీ భావి పాలకుల పాలన దక్షతకు కఠిన పరీక్ష పెట్టారు. 'సబ్ కో సన్మతి దే భగవాన్' అన్న ప్రార్థనలతో తన జీవితాన్నే సమున్నత ఆదర్శానికి నమూనాగా మలచిన మహాత్ముడు అసువులు బాసిన ఏడు దశాబ్దాల తరవాతా- దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎవ్వరూ ధీమాగా చెప్పే పరిస్థితి లేదు. గజానికో గాంధారి కొడుకు పుట్టుకొచ్చి దుశ్శాసన అంశతో చెలరేగుతున్నా ఆపద్బాంధవులై ఆదుకోవాల్సిన రక్షకభటులు- కనీసం నేరగాళ్లను శిక్షించడానికీ తీరిక లేనట్లు వెలగబెడుతున్న నిర్వాకాలు శాంతిభద్రతలకు తూట్లు పొడుస్తున్నాయి. అభాగినులపై నేరాలు పెచ్చరిల్లడంలో స్వీయ బాధ్యతను, అసమర్థతను కప్పిపుచ్చుకొనే క్రమంలో వక్రభాష్యాలు వికృతంగా పైకి తేలుతున్నాయి. తాజాగా కర్ణాటక మాజీ డీజీపీ సాంగ్లియానా చేసిన వ్యాఖ్యలు- అందలాలెక్కిన అల్పబుద్ధుల హ్రస్వదృష్టి కోణాల్ని విస్పష్టంగా కళ్లకు కడుతున్నాయి. మచ్చుకు కొన్ని చిత్తగించండి!

మహిళల హక్కులు, సమానత్వం, సమన్యాయం కోసం ప్రపంచవ్యాప్తంగా స్త్రీజన చేతన పురివిప్పుతున్న నేపథ్యంలో- 'స్త్రీల జీవితాల్లో మార్పునకు ఇదే సమయం' అంటూ ఈ ఏడాది మార్చి 8న మహిళా దినోత్సవాన్ని సమితి ఘనంగా నిర్వహించింది. లైంగిక వేధింపులు, హత్యాచారాలపై నిర్భయంగా గళమెత్తుతున్న స్త్రీలు సమాన వేతనాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసమూ పోరాడుతున్న తరుణంలో అన్నిచోట్లా మహిళా దినోత్సవ వేడుకలు ఉత్తేజభరితంగా సాగాయి. ఆ సందర్భంగా బెంగళూరులో నిర్భయ పురస్కారాల కార్యక్రమానికి- కొన్నేళ్ల క్రితం దేశరాజధాని నగరంలో మృగాళ్ల పశువాంఛకు బలైపోయిన లేడికూన 'నిర్భయ' తల్లిదండ్రులూ హాజరయ్యారు. ఆ సదస్సులో మాజీ డీజీపీ సాంగ్లియానా మాట్లాడుతూ- 'ఆమె (నిర్భయ తల్లి) శరీరాకృతి చాలా బాగుంది. దాన్నిబట్టి నిర్భయ ఇంకెంత అందంగా ఉండేదో ఊహించుకోవచ్చు... అంతటి అందమైనవారు దుర్మార్గుల దృష్టిని ఇట్టే ఆకర్షిస్తారు' అంటూ నేలబారుగా ఉపన్యసించారు. జాతి నైతికతను ప్రశ్నార్థకం చేసి అంతశ్చేతనను రగుల్కొల్పిన నాటి కిరాతకంలో కూతురిని కోల్పోయిన ఓ అభాగ్య మాతృమూర్తిలోని సంవేదననుగాక- ఆమె శరీరాకృతిని మాత్రమే చూడగలిగిన దుర్మార్గ దృష్టి సాంగ్లియానాది.

అంతటితో ఆగితే తన 'పెద్దరికం' పలుచనైపోతుందని భయపడ్డాడేమో ఆ పెద్దమనిషి- మహిళలు తమపై బలాత్కారం జరుగుతున్నప్పుడు లొంగిపోయి, తరవాత కేసులు పెట్టాలని ఉచిత సలహా సైతం దయచేశాడు. అలా చేస్తేనే బాధిత మహిళలు మృత్యుదాడి నుంచి తప్పించుకోగలరనీ ధర్మోపదేశం చేశాడు. రేపిస్టులు ఇష్టపడేలా పాపిష్టి సలహా ఇచ్చిన ప్రబుద్ధుడు- తన వ్యాఖ్యలపై తీవ్రస్థాయి నిరసనలు జోరెత్తడంతో ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా సమర్థించుకొన్న వైనం విస్తుగొలుపుతోంది. సాధారణంగా అందమైన మహిళలకు ముప్పు ఉంటుందని చెప్పడమే తన ఉద్దేశమంటూ, నిర్భయ తల్లి శరీరాకృతిపై నిజమే చెప్పాననడం- యుక్తాయుక్త విచక్షణ ఏ కొంచెమైనా లేని లేకితనాన్ని ప్రస్ఫుటీకరిస్తోంది. పోలీసు బాసుగా పనిచేసినవాళ్లే శరీరాకృతుల గురించి తప్ప మాట్లాడలేకపోవడం- మగవాళ్ల ఆలోచనా ధోరణుల్లో మార్పు రావడానికి మరెంతో కాలం పడుతుందన్న సత్యాన్ని వెల్లడిస్తోందని అనితా చెరియా అనే నిర్భయ పురస్కార గ్రహీత వ్యాఖ్యానించారు. ఆ మాట నూరు శాతం నిజమనే చాటుతున్నాయి మరెన్నో సూత్రీకరణలు!

సాటి మనిషిగా స్త్రీని గుర్తించడం, గౌరవించడం, స్వీయ లక్ష్యాల సాధనకు తోడ్పాటునందించడం... ఇవన్నీ సభ్యసమాజాలకు గీటురాళ్లు. అంతకుమించి పురోగామి సమాజాలకు అవే ఆనవాళ్లు. పురుషాధిక్యత భావజాలం అడుగడుగునా వేళ్లూనుకున్న ఇండియాలో- ఆడపిల్లపై అబల అన్న ముద్రవేసి అన్ని విధాలుగా అణచివేసే లజ్జాకర ధోరణి శతాబ్దాలుగా కొనసాగుతోంది. పంజాబులో ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో చిదిమేసిన 'సూపర్ కాప్' గిల్- ఓ మహిళా ఐఏఎస్ అధికారిని అనుచితంగా తాకిన కేసులో



నిర్భయ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో సాంగ్లియానా, డీఐజీ రూప, నిర్భయ తల్లిదండ్రులు ఆశాదేవి, బద్రీనాథ్ సింగ్

పుణ్యభూమి

సుప్రీంకోర్టు చేత మొట్టికాయలు వేయించుకోవాల్సి వచ్చింది. మహిళా విలేకరి అడిగిన ప్రశ్నకు బదులివ్వకుండా తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి- 'మీరు చాలా అందంగా ఉన్నా'రంటూ వ్యాఖ్యానించడం చిత్తకార్తె మనస్త్వాలకు చిత్తరువుగా నిలుస్తోంది. 'లక్ష్మణరేఖ దాటినందుకే సీతను రావణుడు అపహరించాడు... మహిళలు గీత దాటితే వారిని కబళించడానికి రావణాసురులు బయటే పొంచే ఉంటా'రని కొన్నేళ్ల క్రితం మధ్యప్రదేశ్ మంత్రి సత్తముడు తన తెలివితేటల్ని ప్రదర్శించాడు. ఆడవాళ్లు బయట అడుగుపెడితే వారి భద్రతకు పూచీలేదన్నదే అధికారంలోని పెద్దల అభిప్రాయమైతే- రాజ్యాంగబద్ధ ప్రభుత్వాలెందుకు? వేలకోట్ల రూపాయల బడ్జెట్లతో పోలీసు యంత్రాంగాలెందుకు?

అత్యాచారాలు ప్రబలడానికి ఆడవారి ఆధునిక వస్త్రధారణే కారణమని 2011లో ఉమ్మడి రాష్ట్ర డీజీపీగా దినేశ్ రెడ్డి సూత్రీకరించారు. నేరానికి బలైనవాళ్లనూ ఆ ఘోరంలో భాగస్వాములుగా చిత్రించడానికి, నేరాల నియంత్రణ పేరిట సాంఘికంగా స్త్రీలను ఆంక్షల చెరలో నిర్బంధించడానికే జరిగిన, జరుగుతున్న యత్నాలు ఇన్నీ అన్నీ కావు. అత్యాచారాల ఉరవడి తగ్గాలంటే, కౌమార వయసులోనే బాలబాలికలకు పెళ్లిళ్లు చేసేయాలంటున్నాయి ఖాప్ పంచాయతీలు! ఆడపిల్లలు బయటకు రావడం మొదలుపెట్టాకే అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్న వాదనలకు గాలితీసేస్తూ- ఇంటి పట్టునా అభాగినులకు రక్షణ కొరవడుతోందని నిరూపిస్తున్నాయి నేర గణాంకాలు! భద్రత, చదువు, ఆరోగ్యం, ఆయుప్రమాణం, పేదరికం వంటి సూచీల ఆధారంగా మహిళలకు సురక్షిత ప్రాంతాల్లో గోవా మొట్టమొదటి స్థానంలో నిలవగా- కేరళ, మిజోరం, సిక్కిం, మణిపూర్‌లు తొలి అయిదు ర్యాంకులు సాధించాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు పదకొండు, పన్నెండు స్థానాల్లో ఉన్న ఆ పట్టిక- దేశ రాజధాని దిల్లీ, యూపీ, బిహార్ అత్యంత ప్రమాదకర ప్రాంతాలని నిర్ధారించింది. ఆడపుట్టుకే మహా పాపమని కుమిలిపోయేంతగా నేరాలు ఎంత నీచంగా విజృంభిస్తున్నదీ వింటుంటే ఒళ్లు జలదరిస్తుంది. యూపీలోని భాగ్‌పట్‌లో నిరుడు జూన్‌లో పదిహేనేళ్ల బాలికను అపహరించి రోజుల తరబడి నిర్బంధించి సామూహిక అత్యాచారానికి పాల్పడిన అయిదుగురు నేరగాళ్లు- అపస్మారక స్థితిలో ఉన్న ఆ చిట్టితల్లిని పోలీస్ స్టేషన్ బయట పడేసిపోయారు. బాలిక స్పృహలోకి వచ్చాక పోలీసులకు ఫిర్యాదు చెయ్యడంతో- ఆ దుండగుల్ని నిర్బంధించిన ఖాకీలు తరవాత ఒత్తిళ్లకు తలొగ్గి వదిలిపెట్టేశారు. మళ్లీ వాళ్లు వచ్చి అత్యాచార బెదిరింపునకు పాల్పడటంతో ఆ పసిమొగ్గ భయాందోళనకు లోనై ఉరిపోసుకుని చనిపోయింది. ఈ కిరాతకంలో- ఖాకీల నేరం లేదనగలమా?

నాలుగు నెలల క్రితం భోపాల్ నగరంలో ఇద్దరు పోలీసు అధికారుల తనయ సామూహిక అత్యాచారానికి గురై, ఎట్టకేలకు తప్పించుకొని తండ్రితో కలిసి ఫిర్యాదు చెయ్యబోతే- 'సినిమా కథలు చెబుతున్నావా' అంటూ వెటకారాలు ఆడాడు అక్కడి పోలీసు అధికారి. తల్లిదండ్రులు పోలీసులైన తన పరిస్థితే అలా ఉంటే, తక్కినవాళ్ల గతేమిటంటున్న అభాగిని- నేరగాళ్లను వీధుల్లో ఉరి తీయాలంటూ ఆక్రోశించింది. అత్యంత అరుదైన కేసుల్లో తప్ప మరణ శిక్ష అమలుకాని దేశంలో- అత్యాచారం అత్యంత సాధారణ నేరమన్నట్లుగా పోలీసులే సూత్రీకరించేయడం- 'విధి'వైపరీత్యం!

పెరుగుట పెరుగుట కొరకేనన్నట్లుగా మహిళలపై నేరాలు జాంబవంతుడి అంగలు వేసుకొంటూ పోతుంటే- రాజస్థాన్, మధ్యప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ వంటివి 'మైనర్ల'పై నేరాలకు మరణశిక్ష విధించాలని చట్టాలు చేశాయి. కొత్త చట్టాలు కాదు, ఉన్నవాటిని సక్రమంగా అమలుచేస్తే అత్యాచారాల్ని సమర్థంగా కట్టడి చెయ్యగలమన్న జస్టిస్ వర్మ సూచనల్ని ప్రభుత్వాలు ఏం పట్టించుకొన్నాయి? మహిళలపై నేరాల కేసుల్ని ప్రత్యేక న్యాయస్థానాలు పెట్టి ఏడాదిలోగా తేల్చేయాలని సుప్రీంకోర్టే చెప్పినా ఏం ఒరిగింది? రక్షకభట యంత్రాంగం నిజాయతీగా విధులు నిర్వర్తిస్తే- నేరగాళ్లకు పుట్టగతులుంటాయా, నిర్భయల కన్నీటి సంద్రాలు ఇంతగా పోటెత్తుతాయా? ఆలోచించండి!

– పర్వతం మూర్తి

సద్భావన

ఉగాదిలో 'ఆది' లక్షణం కనిపిస్తుంది. పల్లవించే వసంతంతో ప్రారంభమై, ఆకు రాలే శిశిరంతో పూర్తికావడం- మన సంవత్సర కాలగణనలోని ఔచిత్యం. నక్షత్ర (ఉడు) సంబంధంగా చంద్ర (గమన)మానాన్ని అనుసరించి ఏడాదిని లెక్కిస్తారు కనుక- ఏడాదికి 'ఆది'ని ఉగాది అన్నారు. బ్రహ్మదేవుడు సృష్టిని ఆరంభించిన రోజూ ఇదేనని- యుగాది, ఉగాది, మన్వాది అనే నామాలతో ధార్మిక శాస్త్రాల ఆధారంగా వ్యవహరిస్తారు. ఈ మన్వంతరానికి ఆది అవతారమైన మత్స్యావతారం ఇదే రోజున కాబట్టి, పురాణోక్తి ప్రకారం దీన్ని 'మత్స్య జయంతి'గా చెబుతారు.

వసంత నవరాత్రులకు తొలిదినమైన నేటి నుంచి, ప్రతి తిథీ అత్యంత మహిమాన్వితమని సంప్రదాయజ్ఞుల మాట. ఈ పాడ్యమి నుంచి వరసగా వచ్చే తిథులు- వాటికి సంబంధించిన దేవతల ఆరాధనలకు ప్రాధాన్యమిస్తున్నాయి. చైత్ర శుద్ధ విదియనాడు ప్రదోషకాలంలో గౌరీశంకరుల్ని పూజించి, చంద్రుణ్ని ఆరాధించడం ఆచారం. తదియనాడు శివపార్వతులకు పల్లకి, ఊయల సేవలు; శ్రీరాముడికి, శ్రీకృష్ణుడికి 'డోలోత్సవాలు' ప్రశస్తమైనవి. చైత్ర శుద్ధ చవితి గణపతి పూజకు ప్రాముఖ్యం. లడ్డు, ఉండ్రాళ్లు వంటి నైవేద్యాలతో వినాయకుణ్ని పూజించి, దమనంతో ఆరాధించాలని శాస్త్రోక్తి.

పంచమినాడు అనంతుడు, వాసుకి వంటి నాగదేవతల్ని పూజించాలని పురాణ వచనం. లక్ష్మీపూజ ఆచరిస్తారు. అష్టమి, నవమి అమ్మవారి ఆరాధనకు ముఖ్యమైనవి. ఈ నవమినాడు పార్వతీదేవి ఆవిర్భవించిందని దేవీగాథలు చెబుతున్నాయి. త్రేతాయుగంలో ఒక చైత్ర శుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో శ్రీరాముడు అవతరించాడంటుంది రామాయణం. అందుకే ఉగాది నుంచి నవమి వరకు దేవీ, శ్రీరామ నవరాత్రుల్నీ నిర్వహిస్తారు.

'సత్పురుషులే వసంతం వంటివారు' అని ఆదిశంకరుల మాట. వసంతాగమనంతో ప్రకృతిలో నూతనత్వం, యౌవన సమానమైన శోభ, లోకహితాన్ని కలిగించే పచ్చదనం- గోచరిస్తాయి.



అంతర్యామి

ప్రకృతి స్వరూపమైన జగన్మాతను ఈ సమయంలో ఆరాధించడమన్నది రుషులు సంభావించిన ఔచిత్యం. అదేవిధంగా లోకానికి వసంతంలా పుష్టిని, తుష్టిని, హితాన్ని కలిగించిన రామావతారమూ ఈ నవరాత్రుల ఆరాధనకు ప్రధానం. రామ, లలిత నామాలకు 'సౌందర్యం' అనే అర్థముంది. ఆనందం కలిగించే సౌందర్యం- ఆ రెండు దేవతామూర్తుల అసలు తత్వం. అందుకే వారిద్దరూ సోదరీ సోదరులని పురాణాలు వర్ణించాయి.

వసంతమూ ఆనందకర సుందరత్వమే కాబట్టి, 'జగదానంద కారకం' అయిన భగవత్ తత్వాన్ని ఈ వసంతంలో పూజించి భావించి తరించే ఉపాసనారీతులు ఎన్నింటినో వివరించారు. ఆనంద సుందర వసంతాది రోజున సుఖసంతోషాలు కోరుతూ- రానున్న వత్సర కాలం రాముడిలా, లలితాంబలా లోకానికి క్షేమం కలిగించాలంటారు. అందుకే పవిత్రమైన ఉగాది విధులు కొన్నింటిని ప్రాచీనులు రూపొందించారు. 'అబ్దాది కృత్యం' (ఏడాది తొలినాడు చేయాల్సిన విధి) అని ధర్మగ్రంథాలు ఆయా పద్ధతుల్ని తెలియజేశాయి. ఈ రోజున విఘ్నేశ్వరుణ్ని, సరస్వతిని, ఇతర ఇష్టదేవతల్ని, గురువుల్ని ఆరాధించాలి. ఈ సంవత్సరం 'విలంబి' నామం. సూర్యవారమైన ఆదివారం ఉగాది కాబట్టి, 'ఈ సంవత్సరానికి సూర్యుడు రాజు' అంటుంది శాస్త్రం.

మనదైన శ్రద్ధ, శ్రమ, చిత్తశుద్ధి అన్ని రోజుల్నీ మంచి రోజులుగా మలుస్తాయి. అలాంటి మనోస్థితికోసమే నేడు భగవదారాధన, చక్కని భావనతో అందరి శ్రేయస్సునీ ఆకాంక్షించే చక్కటి విధుల్ని శాస్త్రాలు వివరించాయి. ఏ విలంబమూ (ఆలస్యం)లేని సత్ఫలితాల్ని ప్రసాదించే వత్సరం ఇది. తొందరపాటు లేకుండా ఆలోచిస్తే, ఆలస్యమూ క్షేమకరమేనని సూచిస్తోంది. మన చుట్టూ ఉన్నవారి క్షేమాన్ని ఆకాంక్షిస్తూ, మనవల్ల ఏ ఒక్కరికీ హాని కలగకుండా జాగ్రత్తపడుతూ పయనించాలి. ఈ జీవితంలో సంవత్సరం మలుపు- ఒక మంచి భావంతో పురోగమించడానికి మరో శుభారంభం. అన్ని ఫలాలూ సత్ఫలాలే నన్న సద్భావనతో స్వాగతిద్దాం!

– సామవేదం షణ్ముఖశర్మ

ఆ ఊరంతా నాదే..!

❖ అందరినీ ఖాళీ చేయించండి

❖ భూసర్వే పత్రాల ఆధారంగా ఫిర్యాదు

❖ నోటీసుల జారీతో ఆర్డీవో చెంతకు కంఠ గ్రామస్థులు


కంఠ గ్రామం

ఆదిలాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కంఠ గ్రామ శివార్లలో ఏడెకరాల భూమిని కొని కొందరు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అలా ఓ శివారు గ్రామంగా అది రూపుదిద్దుకుంది. అయితే అదంతా తనదేనని, అక్కడున్న ఇళ్లన్నీ ఖాళీ చేయాలని ఇప్పుడు ఓ వ్యక్తి న్యాయవాది ద్వారా తాఖీదులు ఇప్పించడంతో గ్రామంలో అలజడి నెలకొంది. దీనిపై 'ఈనాడు- ఈటీవీ' ప్రత్యేక కథనం.

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కంఠ గ్రామ శివారులోని సర్వే నెంబరు 5లో 7.14 ఎకరాల భూమిని 1966లో బోయర్ మహదేవ్ నుంచి బాడాల రాజారెడ్డి కొని భూమిని ప్లాట్లుగా మార్చారు. 36 కుటుంబాలు వాటిని కొనుక్కుని నివాసాలు ఏర్పరుచుకున్నాయి. అప్పటి నుంచి పంచాయతీకి ఇంటి పన్ను, విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం తాగునీరు, రోడ్లు, పాఠశాల వంటి సౌకర్యాలు కల్పించింది. అయితే గతేడాది సెప్టెంబర్- డిసెంబర్ మధ్య ప్రభుత్వం నిర్వహించిన భూదస్త్రాల సర్వేలో ఊరి ఏర్పాటుకు భూమి విక్రయించిన బోయర్ మహదేవ్ పేరిట 1బీ పత్రాలు జారీ అయ్యాయి. వాటిని అందుకున్న ఆయన వారసులు.. అక్కడ నివసిస్తున్న కుటుంబ యజమానులకు ఇళ్లు ఖాళీ చేయాలంటూ న్యాయవాది ద్వారా నోటీసులు జారీ చేశారు. కంఠ గ్రామంలోని భూమి తమదంటూ ఆర్డీవోకు కూడా ఫిర్యాదు చేశారు.

1బీ పత్రమే ఆసరా

నివాసాలు ఏర్పాటు చేసుకున్న భూమిని రెవెన్యూ దస్త్రాల్లో అబాదీ (గ్రామం)గా మార్చుకోవాలి. భూ యజమాని, రెవెన్యూ యంత్రాంగం అభ్యంతరం చెప్పకపోవడంతో గ్రామస్థులు కూడా దాన్ని పట్టించుకోలేదు. ఇప్పుడు ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు రావడంతో ఆందోళనకు గురయిన గ్రామస్థులు నోటీసులతో శనివారం ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. విషయం తెలిసి అక్కడికి వెళ్లిన 'ఈనాడు- ఈటీవీ' బృందం వద్ద గ్రామస్థులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

నా పెళ్లికి ముందు నుంచి ఊరుంది

- బాడాల కిష్టాబాయి, వృద్ధురాలు



నాకు వివాహమై 50 ఏళ్లు దాటింది. అంతకుముందే ఈ ఊరు ఏర్పడింది. రోడ్లు, బడి, గుడి, తాగునీటి పంపులు నా కళ్ల ముందే వచ్చాయి. తాతలు, తండ్రులు, కొడుకులు ఇలా మూడో తరం వారు నివసిస్తున్నారు ఇక్కడ. ఎప్పుడో ఏర్పడిన గ్రామంలో భూమి మొత్తం తమదేనని వారసులు వస్తే అధికారులేం చేస్తున్నారు? ఎవరేం చెప్పినా మేం ఊరొదిలి వెళ్లం.


ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన కంఠ గ్రామస్థులు

ఊరు ఎక్కడికీ పోదు

ప్రజాప్రయోజనార్థం భూమి వినియోగిస్తే ఆ భూమిని సమాజ ఆస్తిగానే పరిగణించాలని రెవెన్యూ చట్టం చెబుతోంది. పదిహేనేళ్లకు పైగా నివాసముంటున్నందున కంఠ గ్రామస్థులు ఆందోళన చెందనక్కర్లేదు. వారిని ఎవరూ ఖాళీ చేయించరు. ఇళ్లు ఖాళీ చేయించాలని నోటీసులు ఇప్పించిన వ్యక్తితో మాట్లాడతాం. ఉద్దేశపూర్వకంగా గ్రామస్థులను ఇబ్బంది పెట్టాలని నోటీసులిచ్చి ఉంటే క్రిమినల్ కేసు కూడా నమోదు చేస్తాం. రెవెన్యూ దస్త్రాల్లో మార్పు చేయకపోవడం వల్లే వన్‌బీ ఇచ్చి ఉంటారు. ఆ దస్త్రాల్లోనూ గ్రామ స్థలాన్ని అబాదీగా మార్చుతాం.

- సీహెచ్ సూర్యనారాయణ, ఆర్డీవో, ఆదిలాబాద్

బియాంత్‌సింగ్ హత్య కేసులో జగ్తార్‌సింగ్ తారాకు జీవితఖైదు

చండీగఢ్: పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్ హత్య కేసులో దోషిగా తేలిన జగ్తార్‌సింగ్ తారాకు జీవితఖైదు పడింది. చండీగఢ్‌లోని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి.. పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసిన బురైల్ జైలులో ఈ మేరకు శనివారం తీర్పును వెల్లడించారు. తారాకు రూ.35వేల జరిమానాను కూడా విధించారు. 1995లో చండీగఢ్‌లో జరిగిన మానవబాంబు పేలుడులో బియాంత్‌సింగ్ సహా మరో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కుట్రలో తన పాత్ర ఉన్నట్లు తారా అంగీకరించాడు. 2004లో బురైల్ జైలు నుంచి తారా, మరో ఇద్దరు నిందితులు తప్పించుకుని పారిపోయారు. 2015లో థాయిలాండ్‌లో తిరిగి అతడు అరెస్టయ్యాడు. తీర్పు నేపథ్యంలో శనివారం జైలు బయట పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. తారా మద్దతుదారులతోపాటు శిరోమణీ అకాలీదళ్ (అమృత్‌సర్) నాయకుడు సిమ్రన్‌జీత్‌సింగ్ కూడా తీర్పు వెల్లడించే సమయంలో జైలు బయట ఉన్నారు.

దిల్లీలో డబ్ల్యూటీవో భేటీకి పాక్ దూరం

దౌత్యాధికారులపై వేధింపులకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

ఇస్లామాబాద్: వచ్చేవారం దిల్లీలో జరిగే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) సమావేశంలో పాల్గొనరాదని పాకిస్థాన్ నిర్ణయించింది. భారత్‌లో పని చేస్తున్న తన దౌత్యాధికారులపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, దానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. సోమవారం నుంచి జరిగే డబ్ల్యూటీవో మంత్రిత్వ స్థాయి ఇష్టాగోష్ఠి సమావేశంలో పాల్గొనాల్సిందిగా పాక్ వాణిజ్యమంత్రి పర్వేజ్ మాలిక్‌ను భారత్ గత నెలలో ఆహ్వానించింది. పాక్ తొలుత ఈ ఆహ్వానాన్ని ఆమోదించింది. అయితే తమ దౌత్యాధికారుల కుటుంబాలపై పదేపదే 'వేధింపుల'కు పాల్పడిన నేపథ్యంలో పరిస్థితి మారిపోయిందని ఆ దేశ విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. అందువల్ల ఆహ్వానాన్ని తిరస్కరించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నాయి. వేధింపుల అంశంపై చర్చించడానికి పాక్ తన హైకమిషనర్ సొహెయిల్ మెహ్మూద్‌ను శుక్రవారం భారత్ నుంచి వెనక్కి పిలిపించింది. ఆయన పాక్ విదేశాంగ శాఖలోని ఉన్నతాధికారులతో సమావేశమై, పరిస్థితిని వివరిస్తారు. ఈ చర్చల తర్వాత తాజా పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై ఒక నిర్ణయానికి వస్తామని సంబంధిత వర్గాలు తెలిపాయి. కుటుంబాలతో కలిసి నివసించలేని ప్రాంతంగా దిల్లీని ప్రకటించడం, హైకమిషనర్‌ను నిరవధిక కాలం పాటు భారత్‌కు పంపకుండా ఉండటం వంటి అంశాలు పరిగణనలో ఉన్నట్లు వివరించాయి. మరోవైపు తమ హైకమిషనర్ ఇప్పట్లో భారత్ తిరిగి వెళ్లబోరని పాక్ పత్రికలు పేర్కొన్నాయి. డబ్ల్యూటీవో భేటీకి అమెరికా, చైనా సహా 50కిపైగా దేశాల వాణిజ్య మంత్రులను భారత్ ఆహ్వానించింది. అందులో వ్యవసాయం, సేవలకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.

బెంగళూరులో దీప స్తంభాలను ఢీకొట్టిన విమానం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: బెంగళూరు నగర శివారు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వే పక్కన అమర్చిన దీప స్తంభాలను శుక్రవారం రాత్రి స్పైస్ జెట్ విమానం ఢీకొంది. విమానం రెక్క తగలటంతో నాలుగు స్తంభాలు విరిగిపోయాయి. ఈ ఘటనతో అరగంటకు పైగా విమానాల రాకపోకలను విమానాశ్రయం అధికారులు నిలిపి వేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన స్పైస్ జెట్ విమానం రన్‌వే పైకి దిగి వస్తున్న సమయంలో.. కొద్దిగా పక్కకు దూసుకెళ్లడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. విమానానికి ఎటువంటి నష్టం జరగలేదు.

న్యాయాధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి) హైకోర్టు నిఘా, అమలు విభాగానికి సమాచారం అందించారు. ఆ విభాగం అనుమతి ఇవ్వడంతో ఆయనపై కేసు నమోదు చేశారు. వివరాలన్నీ సేకరించాక తెలంగాణ, ఏపీల్లో ఆయన ఆస్తులపై దాడులు నిర్వహించామని మధుసూదన్ రెడ్డి వివరించారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయన్నారు.


కార్మిక న్యాయస్థానం న్యాయాధికారి గాంధీ ఇంట్లోకి వెళుతున్న ఏసీబీ అధికారులు

గుర్తించిన ఆస్తులివే..

బంజారాహిల్స్‌లో ఫ్లాట్ (రూ.10.52 లక్షలు), డీడీ కాలనీలో ఫ్లాట్ (రూ.33.51 లక్షలు), వారాసిగూడలో ఇల్లు (రూ.35 లక్షలు), వారాసిగూడలో మూడంతస్థుల భవనం (రూ.70 లక్షలు), పశ్చిమగోదావరి జిల్లా వెంకటాయపాలెంలో 9.49 ఎకరాల వ్యవసాయ భూమి (రూ.48.65 లక్షలు), ప.గో.జిల్లా కరగపాడులో 8.73 ఎకరాల వ్యవసాయ భూమి (23.00లక్షలు), ఇంట్లో ఒక కిలో బంగారం, బ్యాంక్ లాకర్‌లో కిలోన్నర బంగారం, నాలుగు కిలోల వెండి, బ్యాంకులో 9 లక్షల నగదు, ఇంట్లో రూ.89 వేలు, గృహోపకరణాలు (6 లక్షలు), చిట్ డబ్బులు (రూ.33 లక్షలు), వర్నా కారు(రూ.12.30లక్షలు), టయోటా కరోలా అల్టిస్ కారు (రూ.17 లక్షలు), మారుతి ఆల్టో (రూ.3.5 లక్షలు), హోండా యాక్టివా (రూ.60 వేలు).

కల్యాణ వైభోగమే

(మొదటి పేజీ తరువాయి) తెలిసింది. 2014 అక్టోబరు నుంచి ఈ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మొదట ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అమలు చేసి ఆ తర్వాత వెనకబడిన తరగతులు, ఈబీసీలకు సైతం దీన్ని వర్తింపజేశారు. ఇప్పటి వరకు రూ.2500 కోట్లను వెచ్చించారు. ఈ పథకాలకి విశేష ఆదరణ లభిస్తుండడంతో సాయాన్ని మరింతగా పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. పెళ్లయిన రోజునే సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పథకం కింద తొలుత రూ.51,116 సాయంగా అందజేశారు. ఆ తర్వాత రూ.75,116లకు పెంచారు.





వధువు కావలెను

Kapu 26 6'2" MS 110K 15 Cr ★ 27 5'11" MBBS MS (Ortho) ★ 28 6' BE (IIT) MBA (IIM) 30L PA ★ 30 5'10" BE (IIT) MNC 25L PA ★ 27 6' BE (BITS) MS 170K ★ 9989019945. (A)

CNB/గౌడ /43Yrs/ 5'11'/ Fair/ 2nd/ USA గ్రీన్‌కార్డ్ SWE గల అబ్బాయికి USA వీసా ఉన్నవారు మాత్రమే బయోడేటా పంపగలరు. ✆ 9440085923, ramaprasad_59@yahoo.co.in (A)

మాల: B.Tech (IIT), MBA (IIM)/ 5'.8"/ 28Y/ V.Fair/ 5 Cr./ 1 లక్షా 20 వేల జీతంతో సెంట్రల్ Govt. జాబ్ చేస్తున్న వరుని కొరకు (అర్జెంట్)గా సంప్రదించండి: ✆ 92484 94810 ★ 81065 01199. (B)

వయస్సు 31 MBA బిజినెస్ చేసే వరుడికి కమ్మ లేదా రెడ్డి వధువు కావలెను. నో బ్రోకర్స్. Cell: 7675956369 (P).

కాపు 2వ పెళ్ళి విడోవర్, 54 సంll లు H: 5'7", C.Govt (ONGC) P.M. 1 లక్ష. పిల్లలు ఇద్దరు (పిల్లలు లేని హిందు కులం, వధువు కావలెను). డైరెక్ట్ ★ నో బ్రోకర్స్. కొట్టు త్రినాధరావు, విద్యానగర్, ఏలూరు, పll గోll జిల్లా. వాట్స్‌ప్ ✆ 94910 68035 (M)

Kapu, 30, 5'9", V.Fair, B.Tech, IT, SWE, 70,000/- pm, 2.5 Lakhs PM from Rents. Only Son, 25 Cr Property. Seeks suitable any OC Bride. ✆ 6300297278 (A)

Reddy, 31, 5'6", MS. Comp, SWE, USA, H1 Visa, $ 80K P/A, 8 Cr Property Seeks suitable Birde. ✆ 9160065919, Mail Id: asreddy2k9@gmail.com (A)

విశ్వబ్రాహ్మణ, M.Tech, C.Govt. సైంటిస్ట్ (DRDL), 80,000/- pm, 5'10" ఎత్తు, 28 సంll ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 8886512010 (A)

గౌడ, B.Tech, MBA, C.Govt, AE (IOCL), 80,000/- pm, 5'10" ఎత్తు, 28 సంll ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9052296834 (A)

రజక, B.Tech, MBA, C.Govt, AE (HPCL), 80,000/- pm, 5'10" ఎత్తు, 28 సంll ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9581317506 (A)

మాదిగ, ఏకైక కుమారుడు, B.Tech, MBA, C.Govt, కస్టమ్స్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్, 80,000/- pm, 5'9" ఎత్తు, 28 సంll ల వరునికి వధువు కావలెను. ✆ 9642459724 (A)

కమ్మ 29 5'8" very Handsome MBBS, MS, MCH (Surgical Oncology) 8 కోట్లు వరునకు తగిన వధువు కావలెను. ✆ 95422 44627.(I)

వైశ్య 27 సంll 5'7" ఎత్తు R.S బ్రదర్స్‌లో Purchase మేనేజర్, రూ. 50,000/- నెల ఆదాయం గల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9440589634 (A).

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

బ్రాహ్మణ 6 నియోగి కుల/ కట్న/ చదువు ప్రసక్తి లేదు 30/ 5'9" డిగ్రీ వర్కింగ్ Hyd 25,000/- P.M, గల వరుడికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర: ✆ 7799802722 (A)

కులపట్టింపులేదు. ఆర్యవైశ్య 30, 5'6", PG, 65 వేలు, 1 కోటి ఆస్తి వరునికి ENG/ MBA or PG చదువుకున్న అందమైన వధువు కావలెను. డైరెక్ట్. 9603771689 (A)

వైశ్య /28Y 5'7"/ B.Tech, SWE, 1.30K PM, / వెల్‌సెటిల్డ్ వరునికి Any / ఇంటర్ / డిగ్రీ or ఎడ్యుకేషన్/ వధువు కావలెను. 9059158811 (A)

ఆర్యవైశ్య కట్నప్రసక్తిలేదు 31/ 5'10" ఓన్ బిజినెస్ కరీంనగర్ ఓన్ బిల్డింగ్ & కారు 20L PA అందమైన వరునికి వధువు కావలెను. ✆ 8555849510/ 9848666662 (A)

గంగపుత్రబెస్త MDS/ 29Y/ 5'10"/ వెల్‌సెటిల్డ్ ప్యామిలీ వరుడికి డాక్టర్స్ (లేదా) గవర్నమెంట్ జాబ్ చేసే అందమైన వధువు కావలెను. (డైరెక్ట్) ✆ 9701655685 (A)

Kapu, 31Years Software Engineer, 12L PA, 5Cr Property, Needs Suitable Alliance. ✆ 8125516899 (A)

రాజులు: ఆంధ్రాబ్యాంక్/ 43Y/ 2వ పెళ్లి, సొంత ఫ్లాట్, వెల్ సెటిల్డ్‌గల వరుడుకి మంచి గుణం, సాంప్రదాయం కల్గిన అందమైన వధువు కావలెను. ✆ 79894 46987. (B)

Kamma: 29, 5'.7", MS, US, 135K, H1 Suitable Decent Family Girl No Dowry. Required Biodata with Photo. jchvja@gmail.com (B)

కమ్మ/ 32 సంll/ 5'10"/ ఫెయిర్/ MCA/ SWE in TCS బెంగుళూర్, 10L PM గల వరుడుకి తగిన వధువు కావలెను. info@kalyanimatrimony.in ✆ 8500747535/ 9533133969. (A)

కమ్మ: 30Y, 6'1", Very Fair, MS (USA), Sr. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, 23L P/A, 4 Cr. తగిన కమ్మ వధువు కావలెను. ✆ 73863 38574. (B)

బలిజ/ కాపు 31 సంll 5'10" డిగ్రీ హైద్రాబాదులో సొంత ఇల్లు ప్రభుత్వోద్యోగం ఉన్న వరుడికి సరైన వధువు కావలెను. Ph: 9912090994. (A)

Brahmin 6N, Bhardwaja gothram, 43 Yrs, 5'5" Ht, M.Com Director in Pvt Ltd Company at Hyd. Never Married, Seeks Compatible Match from Same Community, Subsect Nobar Ph: 9885561183.

CNB/ 37/ 5'6"/ FMCG కంపెనీ జీతం: 30K వరుడుకు 1వ, 2వ, వయస్సు 35 లోపు గల వధువు కావలెను. (డైరెక్ట్ పార్టీస్) ✆ 6301548446/ 7032982444 (A)

Koppalavelama 36 5'.5" MS USA 1 Cr/ PA shortly Divorce good Family seeks 1st/2nd Marriage OK, Eng/ Doctor/ PG/ Deg. India any FC OK ✆ 9849072372/ 0891-2739003. (C)

★ ★ ★

యాదవ: 25/ 5-10", Employee in ADP Company (MNC) Hyd with 6 L/ Annual Salary వరునికి తగిన వధువు కావలెను. Cell: 9440338163 (No Brokers - Direct) (Q)

విశ్వబ్రాహ్మణ కంసాలి 40సంll 5/7 MA SBI Job 40000 PM 50L గల వరుడునకు వధువు కావలెను, కుల ప్రసక్తి లేదు, Cell: 9948891967.

ఆరె మరాఠ 56/ 5'6" విడోవర్, Govt.టీచర్ వరుడికి 40-50 సంll రాల పిల్లలు లేని విడో, డైవర్సీ FC/BC వధువు కావలెను. నో బ్రోకర్. ✆ 79895 85803.

అత్తంటే అమ్మ.. కోడలంటే కూతురు!

'అత్తలేని కోడలుత్తమురాలు ఓయమ్మా..
కోడల్లేని అత్త గుణవంతురాలు'

మన కుటుంబ వ్యవస్థమీద ఇది ఒకనాటి విసురు! ఎందుకిది పుట్టిందంటే- అత్తాకోడళ్లకు క్షణం పడదు కనుక! ఉమ్మడి కుటుంబాల రోజుల్లో కోడళ్లను రాచిరంపాన పెట్టే అత్తలుండేవాళ్లు. ఇంకొన్ని కుటుంబాల్లో అత్తాకోడలు 'ఉప్పు- నిప్పు'లా ఉండేవారు. కోడళ్లు తన ఆధిపత్యానికి ఎక్కడ గండికొడతారోనన్న అత్తల అభద్రతాభావమే దీనికి అసలు కారణమంటారు విజ్ఞులు.

ఇప్పుడా పరిస్థితులు దాదాపు లేవు. కారణం చిన్నకుటుంబాలు. నవదంపతులు ఉద్యోగాల పేరుతో నగరాలలో ఉండిపోవడం, అత్తమామలు ఊళ్లల్లో మిగిలిపోవడం జరుగుతోంది. కనుక అత్తాకోడళ్లు తారసపడే పరిస్థితులు కేవలం శుభకార్యాలలో లేదా కుటుంబ కార్యక్రమాలలో చుట్టపుచూపుగానే! అందుకే వారూ వీలైనంత వరకూ ఆ కాసేపూ కలిసిమెలిసి ఉండడానికే ప్రయత్నిస్తున్నారు. అయినా ఇప్పటికీ పైకి కన్పించే ఆ సఖ్యత కొందరిలో నేతిబీర చందమే అన్పిస్తుంది. 'మీవాళ్లు ఆ లాంఛనాలు పెట్టలేదు.. ఈ ముచ్చట్లు తీర్చలేదు' అంటూ ఏళ్లతరబడి సణిగే పెద్దలు లేకపోలేదు. అలాంటి ధోరణులు విడనాడాలి. పెళ్లయింది.. కుటుంబ సభ్యురాలైంది. ఇంకా 'మా'.. 'మీ' భావన పెద్దలే పట్టుకుని వేలాడడం తగదు. తరచూ అలా అంటే ఆమెకు 'మన కుటుంబం' అనే భావన ఎప్పటికి కలిగేను? వియ్యాలవారు పెట్టలేదని బాధపడే లాంఛనాలు, కానుకలు అబ్బాయి సుఖజీవితం కోసమే కావచ్చు. అంతమాత్రాన ప్రతి చిన్నవిషయానికి సన్నాయి నొక్కులు నొక్కడం, వ్యంగ్యబాణాలు విసరడం, హేళనచేయడం కోడలి మనస్సును తీవ్రంగా గాయపరుస్తుందని తెలుసుకోవాలి. తమ కుమార్తెని అత్తమామలు ఇలాగే మనోవేదనకు గురిచేస్తే ఆమె కూడా ఇలాగే బాధపడుతుందిగదా అనుకోవాలి. సూటిపోటి మాటల కారణంగా భార్య బాధపడుతుంటే కొత్త పెళ్లికొడుకు మాత్రం సంతోషంగా ఉండగలడా? వాళ్లకి



మేలు చేస్తున్నామనుకుంటూ కీడు చేస్తున్నారేమో ఓసారి అవలోకించడం మేలు.

మరో విషయం 'అది తెలియదా?' 'ఇది తెలియదా?' అంటూ కోడల్ని చీటికిమాటికి చిన్నబుచ్చడమూ సరికాదు. ఆమె కూడా అబ్బాయి వయసుదే! ఇంకా అతని కంటే చిన్నపిల్లే కావచ్చు!! ఒకవేళ తెలియక తప్పుచేసినా కన్నతల్లిలా కడుపులో పెట్టుకోవాలి.

సినిమాకో షికారుకో నవదంపతులు వెళ్తుంటే సంతోషంగా పంపాలి కానీ ముభావంగా ఉండడం, మూతివిరవడం పెద్దరికానికి శోభనివ్వదు. పాతిక ముప్పైఏళ్ల క్రితం తామూ అలాగే వెళ్లారని గుర్తుంటే మేలు.

నాణానికి రెండో వైపూ!

కోడళ్లూ అత్తమామలపట్ల ఆదరంగా ఉండాలి. అత్తమామలను తూలనాడడం, 'పాత సామాను' అని వ్యంగ్యబాణాలు వదలడం సరికాదు. ముఖ్యంగా చదువుకున్న అమ్మాయిలు ఇలాంటి అమానవీయ లక్షణాలకు దూరంగా ఉండాలి. ఇవాళ అత్తమామలు పనికిరాని సామగ్రి అయితే మరో పాతికేళ్లలో మీరూ అదే అవుతారని కొత్తకోడళ్లు మరచిపోరాదు. అంతేకాదు.. మీ వదిన తన అత్తమామలను (మీ తల్లిదండ్రులను) అలాగే అవమానిస్తే మీకెంత బాధో ఒకసారి ఆలోచించండి. అత్తమామల ఆస్తిపాస్తులు కావాలి.. కూడబెట్టిన వెండిబంగారాలు కావాలి. వారు మాత్రం వద్దు అనుకోవడం సబబో కాదో ఆలోచించడం అవసరం. మీ జీవితంలోకి వచ్చిన ఆ పెళ్లికొడుకును కనీపెంచి ప్రయోజకుణ్ని చేసి మీ చేతిలో పెట్టింది అత్తమామలే అన్న విజ్ఞత ఉండాలి. కృతజ్ఞత చూపాలి. ఒకవేళ వారు నోరుజారినా సర్దుకుపోవడం అలవరచుకోవాలి.

ఇంటి నుంచే సంస్కారం మొదలు కావాలి

'అత్తమామల్ని అమ్మనాన్నల్లా చూసుకోవాలి.. ఆడపడుచుల్ని ఆత్మీయుల్లా గౌరవించాలి' అనేవిషయాన్ని మాటలతో చెప్పడం కాక తల్లిదండ్రులు ఇంట్లో ఆచరణలో చూపితే పిల్లలూ ఆ విలువల్ని ఒంటపట్టించుకుంటారు. అంచేత తల్లిదండ్రులు తమ మాటలూ చేతల ద్వారా పిల్లలకు ఏ విలువల్ని నేర్పుతున్నారో తరచూ గమనించుకుంటూ ఉండాలి. కోడల్ని అత్తమామలు కూతురిలా చూడడం అలవాటు చేసుకుంటే ఆమె వారిని తల్లిలా /తండ్రిలా చూసేందుకు వీలుంటుంది. పెద్దలే మొదట దానికి చొరవచూపాలి. వారి అడుగుజాడల్లో పిల్లలు నడిచే ప్రయత్నంచేస్తారు.

తెలుగువారి తొలిపండగ ఉగాది. ఈ సందర్భంగా మనం ఉగాది పచ్చడి తింటుంటాం. ఇందులో ఒకటి వగరు, మరొకటి తీపి, ఇంకోటి పులుపు.. ఇలా షడ్రుచులుంటాయి! మనుషులూ అంతే.. రకరకాలుగా ఉంటారు. వారు మన బంధువులో, కుటుంబ సభ్యులో అయిన తర్వాత అంతా అందర్నీ కలుపుకుపోవాలి.. ఆ విద్యను అలవరచుకోవాలి. అప్పుడే అందరికీ ఆనందం!

- ఆద్య కంతేటి

ఈ కథనాలపై మీ అభిప్రాయాలు, సూచనలు pelli@eenadu.net కు మెయిల్ చేయండి.

Mudraj/ 37/ 5'7"/ Business 2nd Marrriage with 2 Children. Preferable Late Marriage/ Vidow Bride ✆ 9121341039/ 9052365779 (A)

రెండవపెళ్ళి/ గౌడ/ 38 సంll/ 5'5"/ BA/ బిజినెస్/ I&PR డైరెక్టర్/ 20Cr ఆస్తిగల వరునికి డైవర్సీ/ లేట్ మ్యారేజ్ అయిన తగిన వధువు కావలెను. కట్నప్రసక్తిలేదు ✆ 7989147112/ 9441578439 (A)

★ ★ ★



వరుడు కావలెను

Kapu 24 5'6" MBBS MD 20 Cr ★ 26 5'6" MS 95K ★ 27 5'4" BE (NIT) MBA (IIM) 25L PA ★ 24 5'5" BE MBA 10 Cr ★ 23 5'4" BE TCS ★ 25 5'7" MBA 10 Cr. ★ 8790017711. (A)

ఆర్యవైశ్య MS(USA),5'/28Y/V.Fair/ న్యూజెర్సీ MNCలో H1Bతో జాబ్ చేస్తున్న వధువుకు, H1B గ్రీన్‌కార్డ్ సుమారు లక్షశ్రతో USA జాబ్, ఆర్యవైశ్య వరుడు కావలెను. ✆ 93237 12973 (I)

ఆర్యవైశ్య /21/ 5'4"/ 3లక్షలు & 28/ 5'3"/14 లక్షలు & రెండో పెళ్ళి/ 30/ 5'2"/ 17లక్షలు & 38/5'3"/ Govt/ 50లక్షలు/ /జి. సుప్రజాగుప్తా "మా సేవ" ✆ 9493163996 (A)

ఎరుకుల, 29, 5'.9", M.Tech, డైవర్సీ, అందమైన వధువుకి Govt., ప్రైవేట్ జాబ్ వరుడు కావలెను. (కుల ప్రసక్తి లేదు), Cell: 77020 08345. (G)

గౌడ, B.Tech, BITS, C.Govt, టాక్స్ ఆఫీసర్ (ఇన్‌కమ్ ట్యాక్స్ Dept), 38,000/- pm, 5'5" ఎత్తు, 24 సంll ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9885299854 (A)

కాపు, B.Tech, Govt. JE (RWS), 55,000/- PM, 5'4" ఎత్తు, 24 సంll ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 8886512010 (A)

మాల, 80 లక్షల ఆస్తి, B.Tech, C.Govt బ్యాంక్ PO (సిండికేట్ బ్యాంక్) 35,000/- pm, 5'4" ఎత్తు, 24 సంll ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9581317506 (A)

యాదవ, M.Tech (IIT), Govt AE (జెన్‌కో) 60,000/- pm, 5'4" ఎత్తు, 25 సంll ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9885055185 (A)

రెడ్డి 26, 5'4" B.Tech, MS, USA, Working USA, Fair, Good Looking వధువుకు తగిన MS వరుడు కావలెను. Ph: 9949877734 (A).

కమ్మ 1991/ 5'6" M.Tech, BITS, SWE 18 లll PA, 10 Cr ఆస్తి Share గల వధువుకి తగిన వరుడు కావలెను. (India/ Abroad) ✆ 9618226996 (A).

కమ్మ కన్వర్టెడ్ క్రిస్టియన్ 27, 5'3" MBBS, MD 2nd Yr. అందమైన వధువుకు ఇండియాలో స్థిరపడిన కమ్మ/ OC కన్వర్టెడ్ క్రిస్టియన్ MD/ MS డాక్టర్ వరుడు కావలెను. ✆ 9398686189/ 9398689421 (A).

కమ్మ ప్రత్యేకం / 25 CR/ 25, B.Tech, MBA/ LLB అందమైన వధువుకి వరుడు కావలెను. 1వ, 2వ, లేట్ మ్యారేజ్ సంప్ర: శారద 9849413031 (A)

వెలమ, విడో, 36, సొంతబిజినెస్ 90K PM రెంట్స్ 40K, వెల్‌సెటిల్డ్, వధువుకు, వరుడు కావలెను. కుల, ఆస్తి పట్టింపులేదు. ✆ 8522011967/ 8522000858 (A)

కాపు/ 28Y/ 5'5", B.Tech, విడో, అందమైన వధువుకి వరుడు కావలెను. బిజినెస్ or Job Ok, కులప్రసక్తిలేదు . ✆ 8186953229 (A)

బ్రాహ్మిణ్స్ /28, 5'5"/ ఇంటర్ అందమైన వధువుకి వరుడు కావలెను./ పురోహితము or జాబ్ or / బిజినెస్ Ok./ 8978691424 / 040-48542181 (A)

విశ్వబ్రాహ్మణ డైవర్సీ 32 5'4" Fr. B.Tech SWE 40,000/- PM అందమైన వధువుకు కుల ప్రసక్తిలేని 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వరుడు కావలెను. ✆ 9290022700 (A)

కులపట్టింపులేదు యాదవ్ 35yr/ లేట్ మ్యారేజ్/ 5'3"/ MBA/ Govt జాబ్ 60K (PM) అందమైన వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. (లేట్ & 2nd మ్యాచ్ OK) ✆ 8897587747 (A)

రెడ్డి/ లేట్ మ్యారేజ్/ 29/ 5'5"/ గ్రానైట్ బిజినెస్ 16 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. ✆ 8897900922 (A)

కులపట్టింపులేదు బ్రాహ్మణ 23/ 5'5" ఇంటర్/ ఫెయిర్ (1st మ్యాచ్, ప్రాపర్టీస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 8897587959 (A)

SC మాల 23 5'5" B.Tech NIT ACTO C.Govt 35,000 PM వెల్‌సెటిల్డ్ వధువుకు అందమైన వరుడు కావలెను. ✆ 9666148352 (A)

SC మాదిగ 23 5'5" ఫెయిర్ B.Tech CBIT Income TAX ఆఫీసర్ 35వేలు P/M అందమైన సాంప్రదాయ కుటుంబపు వధువుకు వరుడు కావలెను. ✆ 9533855373 (A)

వైశ్య 23 5'6" ఫెయిర్ B.Tech SWE TCS 30,000 P/M వెల్‌సెటిల్డ్ వధువుకు అందమైన వరుడు కావలెను. సంప్రదించండి ✆ 9666567123 (A)

చౌదరి విడో, 29 సం, 5'4, B.Tech, ఫుల్‌ఫెయిర్ 2 సంll పాప, 24 కోట్ల ఆస్తి, యాక్సిడెంట్‌లో భర్తను కోల్పోయిన అందమైన వధువుకు 1,2 వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Whatsapp 94414 23844.(I)

బ్రాహ్మణ / 20/ 5'4"/ BA ★ 23 B.Tech/ SWE/ Infosys/ ★ 27 MBA/ Wkg/ 2L, PA/ ★ 25/ 5'5" BE MS (US) $ 67K ★/ 29/ BSC/ ★ 24/ MBBS/ ★ 8555024711 (A)

కమ్మ: 31Y, 5'.4", MS, USలో జాబ్ చేస్తున్న యువతికి MS, USA వరుడు కావలెను. కమ్మ, 30Y, 5'.5", PG డాక్టర్ యువతికి PG డాక్టర్ వరుడు కావలెను. ✆ 98665 21319. (B)

కాపు: డైవర్సీ, 33 Years, 5'.8" Height, MBBS, MD in USA, CNB only Doctors. ✆ 99898 49715. (B)

కమ్మ 50 సంll 5'.3" Ht, ఫ్యామిలిపెన్షన్ 32,000/- P/M, సొంత ఇల్లు, పిల్లలులేరు. 47 ఎకరాలు వ్యవసాయభూమి గల, యాక్సిడెంట్‌లో భర్తను కోల్పోయిన మహిళకు వరుడు కావలెను. Ph:9985768035. (E)

రెడ్డి/ 24Y/ 5'.5"/ ఫెయిర్/ B.Com/ Pvt జాబ్/ 25000 PM/ Hydలో వెల్‌సెటిల్ గల తండ్రిలేని ఏకైక వధువుకు సాంప్రదాయం గల మధ్యతరగతి వరుడు కావలెను. ఫోన్: 7396896673. (C)

★ ★ ★

Kapu 24Y, 5'4", MBA, Fair Good Looking, Good Family Requirement any B.Tech, IT or Noon IT Well Settled. ✆ 8096688688 (A)

క్షత్రయ చంద్రవంశం 26/ 5' 3"/ Fair/ B.Tech వధువు OC/ BC కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత ఉద్యోగము-50లక్షలు ఆస్తి వెల్‌సెటిల్ 31సంll లలోపు వరుడు కావలెను. నోబ్రోకర్స్: 9618741658 (N).

విశ్వబ్రాహ్మణ 27/5'3"/ B.టెక్/ టీమ్‌లీడర్/ MNC/ Hyd/ 8.5L PA అందమైన అమ్మాయికి తగిన SWE/CA సెటిల్డ్ అబ్బాయి కావలెను. సంll "శుభమస్తు" Hyd. ✆ 8790690309 (A)

SC, మాదిగ, 2వ పెళ్ళి, 31 Yrs, Govt. జాబ్, 40,000/- P.M అమ్మాయికి Govt/ Pvt జాబ్ చేస్తున్న వరుడు కావలెను. (డైరెక్ట్) సెల్: 96030 57122.

★ ★ ★



వివాహ వేదిక

విశ్వబ్రాహ్మణ పెళ్ళి సంబంధాల ప్రత్యేక సంస్థ బ్రహ్మముడి, గుంటూరు, కమీషన్ డిమాండ్ లేదు. 0863-2261898, 94911 25725. (I)

ఉచిత వివాహ సంబంధాల సమాచార వెబ్‌సైట్ jeelakarrabellam.com లో ఫ్రీగా రిజిస్టర్ చేసుకొని మీకు నచ్చిన సంబంధాల ఫోన్ నెంబర్లను ఫ్రీగా చూసుకోండి. ✆ 97016 59125.(I)

కమ్మ ప్రత్యేకం: ఓన్లీ డాక్టర్స్, ఆల్ బ్రాంచెస్ & సివిల్ సర్వీసెస్, గుదె వెంకటప్పయ్య చౌదరి. ఆఫీస్: గాయత్రి రెసిడెన్సీ, కానూరు, VJA. ✆ 94401 53991 (B).

15 రోll అన్నికులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల అతిపెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com ✆ 98490 58673, 94418 29644, 89853 70979, 94407 85888 - W. (B)

అన్ని కుల, కులాంతర, దేశ, విదేశ, 1వ, 2వ, లేట్ ఉన్నత, మధ్య తరగతి కుటుంబ సంబంధాలకై సంప్రదించండి. హేమ ✆ 8497939432 (A)

బ్రాహ్మణ వధువు వరుల సంబంధాలకై సంప్రదించండి. S.N.శర్మ, Hyd ✆ 9248600342, 8019207503, brahmininformationmatri@gmail.com (A)

20 సంll ల అనుభవం కల్గిన బ్రాహ్మణ వివాహవేదిక శ్రీసత్యసాయి వివాహవేదిక ✆ 9849414098/ 040-66317515 satyasaivivahavedika.com (A)

కుల పట్టింపులేని వారికి 2వ, లేట్ సంబంధాలకు ప్రతి ఆదివారం 2PM- 5 PM పరిచయ వేదిక జరుగును. 1000 మంది వధువరుల లిస్ట్ ఇవ్వబడును. కుదుర్చబడును. Hyd. 9440937900 (A)

ది.పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ, తెనాలి(గుంటూరు జిల్లా) గత 6 సంll లుగా అత్యధిక ప్రొఫైల్స్‌తో వివాహ పరిచయవేదిక ఘనంగా నిర్వహించియున్నాము. మా 75 పరిచయవేదికను ది.29-4-18 ఆదివారం ఉll 9 - సాll 5 వరకు నిర్వహించబడును. ✆ 99639 24665, 72070 57000.(I)

కేవలం యాదవ, కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్ పద్మజాయాదవ్ www.gokulmarriage.com Hyd. 9440831748, Gunt. ✆ 9440759945, VSP. 9441735157 (A).

Whatsapp your Photo & Biodata To 9347262769. We will Send The Suitable Matches. www. pellisandadi.com ESTD 1991 (A).

కమ్మ మహాజనులకు ఉగాది శుభాకాంక్షలతో.. మీ సంతోషి చౌదరి మ్యారేజెస్, కాకినాడ. బిజినెస్/ S.W.E/ డాక్టర్స్ అబ్బాయిలు వివాహం కొరకు సంప్రll ✆ 91339 46357, 86397 68566. (G)

క్రిస్టియన్ ★ కన్వర్టెడ్ క్రిస్టియన్ వధువు వరుల సంబంధాలకై.. For Quick Marriage ★ Shyam ✆ 9000487865/ Blue Trend Matri Monial (P) Ltd (A)

25 న Jio వివాహ పరిచయ వేదిక 30000 ప్రొఫైల్స్ 300 మంది అసోసియేట్స్‌తో అన్ని కులాల వారికి www.jiomatrimony.in ✆ 8885410555/ 8555800692 (A)

అన్నికులముల, మతముల వారికి 1వ, 2వ, పెళ్ళి సంబంధములు 10 రోజుల్లో చూడబడును. 8919080864/ 9951618797 (A)

క్షత్రియ, సూర్యవంశం, చంద్రవంశం, భట్రాజులు, MBBS, MD, B.Tech, MS, గౌట్, హైరెంజ్ జాబ్స్, వెల్‌సెటిల్డ్ ప్యామిలీస్, 1వ, 2వ, అబ్బాయిలు అమ్మాయిలు సంప్ర: M. ధనలక్ష్మి 8374514056 (A)

Since 1989 శ్రీకన్య వివాహ వేదిక, Hyd. అన్ని కులాల & కులాంతర 1వ, 2వ, లేట్ మ్యారేజెస్. ఇండియా/ అబ్రాడ్. వేల్పుల భిక్షపతి. ✆ 27619998/ 9396617778 వాట్సప్: 9347009998 (A)

సుజాత మ్యారేజ్‌బ్యూరో అన్ని కులాల వారికి మొదటి, రెండవ, డైవర్సీ, విడో సంబంధాలు కుదుర్చబడును. ✆ 9642364646 sujathamarriagebeaureo@gmail.com (A)

ప్రవీణ మ్యారేజిలింక్స్: కేవలం 10 రోజులలో అన్ని కులముల వారికి 1st, 2nd, లేట్ మ్యాచెస్‌లకు గ్యారెంటీ మ్యాచ్ చూపించబడును. ✆ 91337 21197, 90595 94402 (Whatsup). (B)

రజక, మాల, మాదిగ వధూవరులకు వివాహ సంబంధాలు కుదుర్చుటలో ఎంతో అనుభవం ఉన్న వారిచే నిర్వహించబడును. వేదిక ✆ 8498932921. (A)

రజక కులస్థులకు మాత్రమే: శుభోదయ మ్యారేజి లింక్స్ ★ అన్ని వ్యాపార/ ఉద్యోగస్థులు, దేశ, విదేశీ & విడో/ డైవర్సీ సంll లకై సంప్ర: కేశవరావు. ✆ 92464 71354, 95814 50188. (B)

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునే ముందు ఆరోగ్యపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఓన్లీ డాక్టర్స్, డాక్టర్స్ (ఆల్ క్యాస్ట్స్) MBBS/ MD/ MS/ MCH/ DM/ BDS & బిజినెస్ మ్యాన్స్‌కి 1వ/ 2వ/ విడో, దేశ, విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9966808059. (A)

P. Supriyareddy, Rich Reddy Boys & Girls India & Abroad Matches, All EMP/ Govt/ Pvt/ Swe/ Doc's/ Business/ Divorcees from All Regions. Contact: Srinagar Colony, Hyd. Ph: 040-23544820, 23545762, Email: palletisupriyareddy@gmail.com (A)

విశ్వబ్రాహ్మిణ్ వధూవరులకు తగిన సంబంధములకై సంప్ర: 9848199744 విశ్వకర్మ ఫౌండేషన్ సేవా సంస్థ www.vishwabrahmin.net (A)

Sri Simhadri Marriage Links. Velama & Kapu & Other Castes. www. ssmarriagelinks.com at Vizag. ✆ 9440119657, 9121377538. (C)

★ ★ ★

ఓన్లీ మున్నూరుకాపు మ్యారేజ్ బ్యూరో, కరీంనగర్: డాక్టర్స్/ ఇంజనీర్స్/ NRI/ Govt. మీరు కోరిన పెళ్లి సంబంధాలకు సంప్ర: భ్రమరాంబ M.B. ✆: 99484 83542 (F)

శుభం గౌడ్స్ మ్యాట్రిమోని గౌడ్స్ వధూవరుల్కకై దేశ, విదేశ, 1వ, 2వ, డాll ఇంజనీర్ P.G, డిగ్రీ, సంll లకై సంప్రll బుర్ర శ్రీనివాస్ గౌడ్ హైద్రాబాద్ ✆ 9246214511 (A)

"భావన వివాహ వేదిక" గత 26 సంll లుగా మీ సేవలో కేవలం సర్వీస్‌ఛార్జీలచే అన్ని కులముల దేశ/విదేశీ/ప్రథమ/ ద్వితీయ/ లేట్ మ్యారేజ్ వివాహ సంబంధాల్కకై సంప్ర: ✆ 8008106262/ 9885444980 (A)

Sana Marriage Bureau we show Best Marriage Matches to Muslim, Christian & other Castes. ✆ 9703521603/ 9052041515 (A)

పద్మశాలి వధూవరుల సంబంధాలకై Padmashaliweddingbells.comలో ఫ్రీ రిజిస్ట్రేషన్ తక్కువ ఫీజు అధిక ప్రొఫైల్స్ Ph: 8499930524 (A)

★ ★ ★

ఓట్ల కోసమే రైతు సమన్వయ సమితిలు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఎన్నికల్లో అన్నదాతల ఓట్లు కొల్లగొట్టేందుకే రైతు సమన్వయ సమితులను తెరపైకి తెచ్చారని టీపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ విమర్శించారు. సమన్వయ సమితిల్లో నిజమైన రైతులకు కాకుండా తెరాస కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చి. .రాజకీయ సమన్వయ సమితులుగా మార్చారన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. నాలుగేళ్లు నిర్లక్ష్యం చేసి.. అకస్మాత్తుగా రైతులకు ఏదో మేలు చేస్తున్నట్లు ప్రేమ కురిపిస్తే నమ్మేంత అమాయకులు తెలంగాణ ప్రజలు కాదన్నారు. పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వబోమని చెప్పడంతో దాదాపు 15 లక్షల మంది నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజన అమలు చేయకుండా కొత్తగా రైతులకు మీరు చేసే మేలేంటో బహిరంగ చర్చకు రావాలని శ్రవణ్ లేఖలో డిమాండ్ చేశారు.

ఎంపీటీసీలకు నిధులు కేటాయించాలి

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఎంపీటీసీలను అవమానించే రీతిలో తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయాలకు విద్యుత్ ఛార్జీలు సైతం చెల్లించలేని దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఎంపీటీసీలు గ్రామాభివృద్ధికి దోహద పడేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఏడాది చివరికి ప్రతి ఇంటికీ గ్యాస్ కనెక్షన్

- కేంద్రాన్ని పది లక్షల కనెక్షన్లు అడిగితే స్పందన లేదు
- పౌరసరఫరాలశాఖ నా మనస్తత్వానికి విరుద్ధమైనది
- మంత్రి ఈటల రాజేందర్

ఈనాడు, హైదరాబాద్: 'రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ వంట గ్యాస్ కనెక్షన్ ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. వంట చెరుకుతో వెలిగే పొయ్యి అనేది తెలంగాణలో ఉండకూడదు. ఈ లక్ష్యంతో తొలి బడ్జెట్‌లోనే దీపం పథకానికి రూ.150 కోట్లు కేటాయించాం' అని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన రాష్ట్ర గ్యాస్ డీలర్ల వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ 'రాష్ట్రంలోని కుటుంబాల కన్నా గ్యాస్ కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయి. అయినా వంట గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తులు వస్తున్నాయి. వారందరికీ అందచేస్తున్నాం. దీపం పథకం కింద పది లక్షల కనెక్షన్లు ఇవ్వాల్సిందిగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరాం. ఇప్పటివరకూ స్పందన లేదు. సిలిండర్లలో ఉండాల్సినంత గ్యాస్ ఉండటంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. వాటిని పరిష్కరించండి. గ్రామాల్లో గ్యాస్ సరఫరాను పెంచాలి.' అన్నారు.

ధర్మం తాత్కాలికంగానే ఓడిపోతుంది

'వ్యాపారం చేసేవారు ఆత్మగౌరవంతో బతకాలి. తప్పులుచేసి చేతులు కట్టుకునే పరిస్థితి రావద్దనేది నాఆలోచన. రైసు మిల్లు పరిశ్రమ కష్టాల్లో ఉందని వినతులు వస్తే కమిటీ వేసి మిల్లింగ్ ఛార్జీలు పెంచాం ఆ నివేదికను అమలుచేస్తే ప్రభుత్వం రూ. 70-80 కోట్లు భారం పడుతుంది. ధర్మం తాత్కాలికంగానే ఓడిపోతుంది. అంతిమంగా విజయం వరిస్తుంది. పౌరసరఫరాల శాఖలో నిఘాను విస్తృతం చేసి



అక్రమాలను అడ్డుకట్ట వేయడంతో రూ.180 కోట్లు ఆదా అయింది. పౌరసరఫరాలశాఖ నా మనస్తత్వానికి విరుద్ధంగా ఉంది' అని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సమావేశంలో పార్లమెంటు సభ్యుడు పసునూరి దయాకర్, డీలర్ల సంఘం ప్రతినిధులు ఎం.వెంకటేశ్వరరావు, జగన్మోహన్‌రెడ్డి, ఐలారెడ్డి, ఓపీఎం రవికుమార్ పాల్గొన్నారు.

త్వరలో రబీ ధాన్యం సేకరణ విధానం

రబీ ధాన్యం మిల్లింగ్ విధానాన్ని త్వరలో రూపొందించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. ఏప్రిల్ మొదటివారం నుంచి సేకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సచివాలయంలో రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యాన్ని నిర్ధారిత గడువులోగా బియ్యంగా మార్చి ఇవ్వాలన్నారు. మిల్లింగ్ విధానాన్ని రూపొందించే క్రమంలో మిల్లర్ల సమస్యను పరిశీలిస్తామని చెప్పారు. మిల్లింగ్ ఛార్జీల పెంపనకు సంబంధించిన బకాయిలిచ్చే అంశాన్ని నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివరించారు. పెంచిన ఛార్జీలను అమలు చేయటానికి ఆడిట్‌లో అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్ చెప్పారు. రైసు మిల్లుల పరిశ్రమ ఇబ్బందుల్లో ఉందని, పెంచిన మిల్లింగ్ ఛార్జీలను యథావిధిగా అమలు చేయాలని తెలంగాణ రైసు మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గంపా నాగేందర్ కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మోహన్‌రెడ్డి, చంద్రపాల్, బచ్చు భాస్కర్ పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘాలకు శాశ్వతంగా చెరువుల లీజు

రాయదుర్గం, న్యూస్‌టుడే: మత్స్య సహకార సంఘాలకు చెరువులను శాశ్వతంగా లీజుకు ఇస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఆక్వాఎక్స్ ఇండియా ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి శనివారం మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆగస్టులో చేపపిల్లల్ని ఉచితంగా అందిస్తామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సీడీసీ) నుంచి గొర్రెల పెంపకానికే నిధులందేవని, ముఖ్యమంత్రి చొరవ వల్ల ఆ సంస్థ నుంచి తొలిసారి చేపల పెంపకానికి రూ.వెయ్యి కోట్లు వచ్చాయని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రాష్ట్ర బడ్జెట్ ధీమా కల్పించిందన్నారు. రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రసంగిస్తూ... పర్యాటక ప్రదేశాలు, హైవేల్లో చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే యోచన ఉందన్నారు. మత్స్యకారుల కోసం భవిష్యత్తులో కోల్డ్ స్టోరేజ్‌లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, సొసైటీ ఫర్ ఇండియన్ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ (సైఫా) అధ్యక్షుడు రామచంద్ర రాజు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎంవీ గుప్త తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం రెట్టింపే లక్ష్యం

- అంకుర సంస్థలకు ప్రోత్సాహం
- 'న్యూట్రీ హబ్' ఆశయాలివే: జయేష్‌రంజన్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: చిరుధాన్యాలతో ఉత్పత్తుల తయారీ.. వాటిని మార్కెట్‌లోకి తీసుకువచ్చే అంకుర సంస్థలను పోత్సహించడం.. తద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కొత్త ఇంక్యుబేటర్ 'న్యూట్రీ హబ్' లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. శనివారమిక్కడ ఐసీఏఆర్- భారత తృణ ధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయేష్ 'న్యూట్రీహబ్' వెబ్‌సైట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఒకప్పుడు మన దేశ ప్రజలు రాగులు, జొన్న లాంటి చిరుధాన్యాలను ఎక్కువ తినేవారన్నారు. క్రమంగా వాటి వినియోగం తగ్గినా నేటికి చాలా మంది సాగుచేస్తున్నారన్నారు. అలాంటి వారికి మార్కెట్‌లో సముచిత ధర, చిరుధాన్య వస్తు ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావాల్సిన అవసరముందన్నారు. హైదరాబాద్ పరిశోధన, ఆవిష్కరణ కేంద్ర డైరెక్టర్ అజిత్ రంగ్నేకర్ మాట్లాడుతూ. . తృణధాన్యాల ఉత్పత్తులను తక్కువ ధరలకు అందుబాటులోకి తెచ్చేలా ఆవిష్కరణలు ఉండాలన్నారు. టాటా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ హెడ్ డాక్టర్ రాధాకృష్ణ తదితరులు మాట్లాడారు. 'న్యూట్రీ హబ్'తో కలిసి పనిచేసేందుకు తొలివిడతగా 8 అంకుర సంస్థలకు అవకాశం లభించింది. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులకు ఇందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు.




'న్యూట్రీ హబ్' వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జయేష్‌రంజన్

సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల ధర్నా

- రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

నల్లకుంట, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన ఒక రోజు సమ్మెతో గ్రామీణ బ్యాంకులన్నీ మూతపడ్డాయి. శనివారం తెలంగాణలోని 404 శాఖలకు చెందిన ఉద్యోగులు హైదరాబాద్ నల్లకుంటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఏపీ, తెలంగాణ రీజినల్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవికాంత్ మాట్లాడుతూ... ఎస్బీఐ ఉన్నతాధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల చర్యలు ఇలాగే కొనసాగితే ఆదివారం నుంచి సహాయ నిరాకరణ, ఈ నెల 29న రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలను మూసేసి ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.



దేశచరిత్రలో కాళేశ్వరం ప్రాజెక్టు ఒక రికార్డు

- భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు

ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం దేశ చరిత్రలోనే ఒక రికార్డని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అన్నారం, మేడిగడ్డ బ్యారేజిలను, కన్నెపల్లి పంప్‌హౌస్, 13.5 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్‌ను ఆయన పరిశీలించారు. ఉదయం 11 గంటలకు ఆయన మేడిగడ్డ బ్యారేజిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంత్రి ఎవరికీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్కడి పనులను క్షుణ్నంగా పరిశీలించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆయన ప్రాజెక్టుల పనితీరును చూస్తూ ప్రగతిని తెలుసుకున్నారు.

తక్కువ కాలంలో ఎక్కువ పనులు: తక్కువ కాలంలో ఎక్కువ పనులు జరిగిన ప్రాజెక్టు ఇదేనని, ఇదొక నూతన ఒరవడి అని దీనికి తెలంగాణ నాంది పలకడం గొప్ప విషయమని మంత్రి హరీశ్ అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజిల.. మూడు పంప్‌హౌస్‌లకు కలిపి 5.81 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిపని ఉండగా, ఇప్పటికే 4.30 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిపనిని చేశామన్నారు. కాంక్రీటు 58.46 లక్షల క్యూబిక్ మీటర్ల పని ఉండగా, ఇప్పటికే 30 లక్షల క్యూబిక్ మీటర్ల పని పూర్తయిందన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇంకా ఇంజినీర్లు కావాలని సీఈ వెంకటేశ్వర్లు చెప్పారని, హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి ఇంజినీర్లను తీసుకొస్తామని, డిప్యుటేషన్‌పై కాళేశ్వరం ప్రాజెక్టులో వారి సేవలను వినియోగించుకుంటామని పేర్కొన్నారు. అన్నారం బ్యారేజికి 66, మేడిగడ్డకు 86, సుందిళ్ల బ్యారేజికి 74 గేట్లను అమర్చనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగునీరందించాలని సీఎం కేసీఆర్ పట్టుదలతో ఉన్నారన్నారు. మేడిగడ్డ నుంచి అన్నారం, అన్నారం నుంచి సుందిళ్ల.. అక్కడి నుంచి ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, ఎస్సారెస్పీ, ఎల్ఎండీల ద్వారా కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ ప్రాంతాలకు సాగుకు నీటిని తరలిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, సీఈ నల్లా వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




అన్నారం బ్యారేజి వద్ద పనులను పరిశీలిస్తున్న హరీశ్‌రావు ★ మంత్రి కాన్వాయ్ కారులో చెలరేగిన మంటలు

రాత్రి వేళల్లో మేడిగడ్డ పనుల పరిశీలన

మహదేవ్‌పూర్, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజి నిర్మాణ పనులను శనివారం రాత్రి భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం నుంచి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన రాత్రి మేడిగడ్డ బ్యారేజి వద్దకు చేరుకున్నారు. వ్యూపాయింట్ వద్ద పనులు జరుగుతున్న తీరును చూశారు. అక్కడ ఎందరు సిబ్బంది పనిచేస్తున్నారంటూ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా పోచంపల్లి ఆవలి తీరం వైపున సాగుతున్న పనులనూ చూశారు.

మంత్రి వాహన కాన్వాయ్‌లో చెలరేగిన మంటలు

మేడిగడ్డ బ్యారేజి ప్రాంతంలో మంత్రి హరీశ్‌రావు కాన్వాయ్ శ్రేణిలోని ఓ వాహనంలో మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. మంత్రి వాహనంలో ఇబ్బంది తలెత్తడంతో మరో వాహనంలో ప్రయాణిస్తున్నారు. ఆయన దిగిన వాహనం నుంచి సాయంత్రం ఒక్కసారిగా భారీగా పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై మంటలను ఆర్పడానికి ప్రయత్నించాడు. అయినా పెరగడంతో పోలీసులు ఒక్కసారిగా మట్టి చల్లడంతో మంటలు ఆరిపోయాయి. దీంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. మంత్రి హరీశ్‌రావు మేడిగడ్డ క్యాంపు కార్యాలయంలో అధికారులతో కాసేపు మాట్లాడారు.

రష్యా అధ్యక్ష ఎన్నికలు నేడు

మాస్కో: రష్యా ప్రజలు తమ నూతన అధ్యక్షుడు ఎవరో ఆదివారం నిర్ణయించనున్నారు. మరో ఏడుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విజయం ఖాయమన్న వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. 2012లో అధ్యక్ష ఎన్నికలు జరిగిన సమయంలో విపక్షం నుంచి గట్టి పోటీని పుతిన్ ఎదుర్కొన్నారు. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితిలో ఎంతో మార్పువచ్చింది. ఉక్రెయిన్, సిరియాల పట్ల రష్యా అనుసరిస్తున్న దృఢవైఖరి పుతిన్ నాయకత్వాన్ని బలోపేతం చేసింది. స్వతంత్ర అభ్యర్థిగా ఈ దఫా పుతిన్ బరిలో నిలవటం గమనార్హం.

సివిల్ ఒప్పందంలా పెళ్లికి ఓ చట్టం అవసరం

- ఒప్పందం రద్దయితే భార్య, పిల్లలకు రక్షణ కల్పించేలా ఉండాలి
- తలాక్ రద్దుకు ప్రభుత్వ మద్దతు రాజకీయమే
- సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్

ఈనాడు, హైదరాబాద్: సివిల్ ఒప్పందం (కాంట్రాక్ట్) వంటి చట్టం వివాహం నిర్వహించడానికి అవసరమని సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ అభిప్రాయపడ్డారు. ఒప్పందం నుంచి బయటికి రావాలనుకుంటే భార్య, పిల్లలకు రక్షణ కల్పించేలా చట్టం ఉండాలన్నారు. ఇద్దరి పరస్పర అంగీకారంతో కుదిరే సివిల్ ఒప్పందంలాంటిదే పెళ్లి అని అలాంటప్పుడు కేవలం ఒకరికి నచ్చకపోతే ముమ్మారు తలాక్‌తో ఒప్పందం నుంచి బయటికి రావడం ఎంతవరకు సమర్థనీయమన్నారు. అలా జరిగినపుడు భార్య, పిల్లల జీవనాధారం ఏమిటని ప్రశ్నించారు. వివక్ష చూపే ఏ మతపరమైన వైయక్తిక (పర్సనల్ లా) చట్టాలైనా రాజ్యాంగ విరుద్ధమేనని స్పష్టం చేశారు. శనివారమిక్కడ విద్యారణ్య పాఠశాలలో మంథన్ సంస్థతోపాటు షహీన్ స్త్రీ వనరులు, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక చర్చలో పాల్గొన్న ఇందిరా జైసింగ్ పలు అంశాలపై మాట్లాడటంతోపాటు పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. 1989లో షాబానో కేసులో సుప్రీం తీర్పు ఓ సంచలనమని, అప్పుడు ముస్లిం పర్సనల్ లా బోర్డు వ్యతిరేకించినప్పటికీ మద్దతు లభించలేదన్నారు. అదే 2017లో ముమ్మారు తలాక్‌కు వ్యతిరేకంగా సుప్రీంలో వాదనలు జరుగుతున్నపుడు హాలు కిక్కిరిసిపోయిందన్నారు. 1989-2017కు మధ్య చైతన్యం వచ్చిందనడానికి ఇదో నిదర్శనమన్నారు. ముమ్మారు తలాక్‌కు సంబంధించిన అంశం సుప్రీంలో విచారణ జరగడానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకుందని న్యాయవాది చెప్పారు. సుప్రీం రద్దు చేశాక తామే అంతా చేశామని ప్రభుత్వం నిలబడటం రాజకీయమేనన్నారు. మరి హిందూ, క్రిస్టియన్ మహిళలకు అండగా ఎందుకు నిలబడటంలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి ఈ చర్చపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరూ ముస్లిం మత విధానాలపై వ్యతిరేకతను వ్యక్తం చేయడం సరికాదన్నారు. దీంతో.స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.

తెలంగాణకు తిరిగొచ్చే నేతన్నలకు ప్రోత్సాహం

ఈనాడు, హైదరాబాద్: సూరత్, భివాండి, షోలాపూర్ తదితర ప్రాంతాలకు వలసవెళ్లి మళ్లీ తెలంగాణలో పరిశ్రమలను స్థాపించేందుకు వచ్చే నేతన్నలకు ప్రోత్సాహకాలు అందిస్తామని టీఎస్ఐఐసీ ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు తెలిపారు. వరంగల్ కాకతీయ మెగా జౌళి పార్కు తదితర పార్కుల్లో భూకేటాయింపులతో పాటు రాయితీలను అందిస్తామన్నారు. సూరత్‌లోని తెలంగాణ వస్త్ర పరిశ్రమల సంక్షేమ సంఘం ప్రతినిధులతో శనివారం హైదరాబాద్‌లో ఆయన సమావేశమయ్యారు.



ప్రజలకు జవాబుదారిగా కొత్త పార్టీ

- నెల రోజుల్లో పార్టీ పేరు, విధి విధానాల ప్రకటన
- తెఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం

ఖమ్మం ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: ప్రజల పట్ల జవాబుదారిగా ఉండేలా నూతన పార్టీ అవసరమని తెలంగాణ ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం అన్నారు. శనివారం ఖమ్మంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత తాము ఐకాసలో ఉండి ఒక నిఘా వేదికగా పనిచేయాలనుకున్నామన్నారు. ఏడాదిన్నరపాటు ఆ విధంగా పనిచేశామని అయినా తమను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే కాకుండా తమ పట్ల అసహనంగా ఉండటంతో ఆందోళన బాట పట్టామన్నారు. ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందని, తమ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేసిందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి ఉండకూడదని, ప్రజలకు అభివృద్ధి నిర్వచనంగా ఉండాలన్నారు. అధికార తెరాస ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా గుత్తేదారుల సంక్షేమం కోసం పనిచేస్తుందని విమర్శించారు. రాజకీయాలు మారాలని ఈ క్రమంలోనే ప్రజలకు నిజాయితీతో కూడిన రాజకీయ పార్టీ అవసరం ఉందన్నారు. అందుకోసమే కొత్తగా పార్టీని స్థాపించనున్నట్లు కోదండరాం తెలిపారు. దీనిపై చర్చలు జరుగుతున్నాయని నెలలోపే పార్టీ పేరు, విధి విధానాలు ప్రకటిస్తామన్నారు.

మరుగుదొడ్డి గోతిలో దిగి నలుగురి దుర్మరణం

- మరొకరికి అస్వస్థత
- విష వాయువులే కారణం
- విశాఖ జిల్లాలో దుర్ఘటన

నక్కపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నం జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సెప్టిక్ ట్యాంకు నుంచి వెలువడిన విషవాయువుల కారణంగా.. మరుగుదొడ్డి గోతిలోకి దిగిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరొకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాండ్రకోట అప్పారావు(50) తన నివాస ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న మరుగుదొడ్డి ట్యాంకుకు పక్కనే ఉన్న పాత సెప్టిక్ ట్యాంకును అనుసంధానం చేసేందుకని లోపలికి దిగి రంధ్రం చేశారు. సెప్టిక్ ట్యాంకు నుంచి విడుదలైన విషవాయువుల ప్రభావానికి అప్పారావు ఇందులోనే పడిపోయాడు. గమనించిన ఆయన కుమారుడు రాజశేఖర్(28) తండ్రిని రక్షించబోయి ట్యాంకులోనే కుప్పకూలాడు. దీంతో కుటుంబ సభ్యుల అరుపులు, కేకలు విన్న అప్పారావు సోదరుల పిల్లలు కృష్ణ(30), నాగేశ్వరరావు(35), సత్తిరాజు వీరిని రక్షించేందుకు లోపలికి దిగారు. గ్యాస్ ప్రభావానికి గురైన వారు కూడా ఊపిరాడక ట్యాంకులోనే చిక్కుకుపోయారు. స్థానికులు ధైర్యం చేసి ఈ అయిదుగురిని బయటకు తీశారు. వారిలో సత్తిరాజు కొన ఊపిరితో ఉండటంతో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిగిలిన నలుగురూ అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలను పోలీసులు నక్కపల్లి శవాగారానికి తరలించారు. ప్రస్తుతం సత్తిరాజు ప్రాణాపాయం నుంచి బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

'ఇంటి రుణాలు'పై విద్యాశాఖ విచారణ

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోని 73 మంది సిబ్బంది విద్యాశాఖ నుంచి ఇంటి రుణాలు తీసుకున్నా ఇళ్లు నిర్మించకపోవడంపై అధికారులు విచారణ ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో స్థలం కొనుగోలు చేశామనీ, ఇళ్లు నిర్మించుకుంటామంటూ ఇంటి రుణాలకు దరఖాస్తు చేసుకోవడంతో మొదటి విడత కింద అడ్వాన్సుగా రుణం మంజూరు చేశారు. ఒక్కొక్కరికి రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలు అందాయి. వాస్తవానికి అడ్వాన్స్ తీసుకున్న తర్వాత 19 నెలల్లో నిర్మాణాలను పూర్తి చేయాలి. రెండో విడత రుణం మంజూరు చేసేముందు అక్కడ నిర్మాణాలు ప్రారంభమయ్యాయా? లేదా? అని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. అది జరగకుండానే రుణాలు ఇచ్చారు. ఇప్పటికీ అక్కడ నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిసింది. దీనిపై ఫిర్యాదులు అందటంతో స్పందించిన కమిషనర్ కిషన్ దీనిపై హైదరాబాద్ ఆర్‌జేడీని విచారణ జరపాలని ఆదేశించారు. అంతేకాకుండా మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయా? లేదా? అని పరిశీలించి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ ఈఈ ప్రదీప్‌ను ఆయన ఆదేశించారు. రుణాలు తీసుకున్న సిబ్బంది నుంచి లిఖిత పూర్వకంగా వివరణ తీసుకోవాలని హైదరాబాద్ డీఈఓకు స్పష్టం చేశారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటానని కమిషనర్ కిషన్ తెలిపారు.

గ్రహం అనుగ్రహం

18-3-2018 ఆదివారం

శ్రీ విళంబి నామ సం॥రం॥ **ఉత్తరాయణం; వసంత రుతువు; చైత్ర** మాసం; శుక్ల పక్షం; **పాడ్యమి:** సా. 6-23 తదుపరి విదియ; **ఉత్తరాభాద్ర నక్షత్రం:** రా. 8-10 తదుపరి రేవతి; **అమృత ఘడియలు:** మ. 3-13 నుంచి 4-52 వరకు; **వర్జ్యం:** ఉ.శే. 7-01 వరకు; **దుర్ముహూర్తం:** సా. 4-31 నుంచి 5-18 వరకు; **రాహుకాలం:** సా. 4-30 నుంచి 6-00 వరకు; **సూర్యోదయం:** ఉ.6-10; **సూర్యాస్తమయం:** సా.6-06

ఉగాది పర్వదినం



సిరి

కరీంనగర్
ఆదివారం మార్చి 18, 2018
siri@eenadu.net

సొంతిల్లు.. పిల్లల చదువులు.. వారి వివాహం.. పదవీ విరమణ.. ఒక సమగ్రమైన ఆర్థిక ప్రణాళికలో ఉండాల్సిన ముఖ్యమైన అంశాలవే. ఇందులో ఏది విస్మరించినా మనం ఆర్థికంగా వెనకబడినట్లే. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ముందు నుంచీ ఓ కచ్చితమైన వ్యూహంతో ముందుకెళ్లాలి.



లక్ష్య సాధనకు ప్రణాళిక ఇలా!

సందీప్ వయసు 34. ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. అతని భార్య స్రవంతి. వయసు 28. గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తోంది. వారు హైదరాబాద్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. సందీప్ నెల సంపాదన రూ.68వేలు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. పాప సంజన వయసు 6 ఏళ్లు. బాబు సృజన్ వయసు 4 ఏళ్లు. ప్రస్తుతం ఈ ఇద్దరు పిల్లలూ స్కూలుకు వెళ్తున్నారు. గత రెండేళ్లుగా సంజన పేరుమీద నెలకు రూ.2వేల చొప్పున ఒక యులిప్‌కు చెల్లిస్తున్నాడు సందీప్. దీంతోపాటు.. పదవీ విరమణ అనంతరం అవసరమయ్యే డబ్బు కోసం నెలకు రూ.6వేల చొప్పున మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తున్నాడు. వేతనం నుంచి నెలకు రూ.6వేల వరకూ ఈపీఎఫ్‌కు వెళ్తోంది. ప్రస్తుతం అతని దగ్గర అత్యవసర నిధిగా రూ.1,25,000 బ్యాంకు పొదుపు ఖాతాలో ఉన్నాయి.

ఇక ఈ కుటుంబ నెలవారీ ఖర్చులను పరిశీలిస్తే..

- నిత్యావసర వస్తువులు, పాలు, విద్యుత్ బిల్లు, మొబైల్, గ్యాస్, ఇంటర్నెట్, టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియం ఇలా అన్నింటినీ చూసుకుంటే.. నెలకు రూ.18,000 వరకూ ఖర్చవుతున్నాయి.
- వారు ఉండే అద్దె ఇంటికి నెలకు రూ.6,500 వరకూ ఖర్చవుతోంది.
- ఇద్దరు పిల్లలకు కలిపి నెలకు రూ.5వేల వరకూ స్కూలు ఫీజుకు వెళ్తోంది.
- పెట్టుబడులను పరిశీలిస్తే.. నెలకు రూ.6వేలు బ్యాలెన్స్‌డ్ మ్యూచువల్ ఫండ్లకు కేటాయిస్తున్నాడు. అమ్మాయి భవిష్యత్తు అవసరాల కోసం నెలకు రూ.2వేల వరకూ యులిప్ కోసం చెల్లిస్తున్నాడు.

లక్ష్యాలేమున్నాయి?

- పదవీ విరమణ తర్వాత ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేని జీవితం గడపాలని సందీప్ ఆశపడుతున్నాడు.
- సంజనను మెడిసిన్, సృజన్‌ను మేనేజ్‌మెంట్ కోర్సులో చేర్పించాలనే ఉద్దేశంతో ఉన్నాడు.
- పిల్లలిద్దరికీ మంచి సంబంధాలు చూసి, ఆర్భాటంగా వివాహం చేయడం.
- త్వరలోనే రూ.30లక్షల విలువైన ఒక ఫ్లాట్ కొనాలనే ఆలోచనతో ఉన్నాడు. దీనికోసం ఇప్పటికే రూ.10లక్షలు దగ్గర పెట్టుకున్నాడు. మిగతా రూ.20 లక్షల కోసం గృహరుణం తీసుకోవాలనే ఆలోచనతో ఉన్నాడు.

సందీప్ ఆర్థిక పరిస్థితి విశ్లేషిస్తే..

- ప్రస్తుతం సందీప్ రూ.కోటి టర్మ్ బీమా పాలసీ తీసుకున్నాడు.
- కుటుంబానికి అంతటికీ వర్తించే ఆరోగ్య బీమాను అతను పనిచేస్తున్న సంస్థ అందిస్తోంది.
- అత్యవసర నిధికోసం రూ.1,25,000 ఉన్నాయి.
- ప్రస్తుతం అతనికి వస్తున్న ఆదాయం నుంచి ఖర్చులు పోను మిగులు రూ.22,500 ఉన్నాయి. ఈ మొత్తంతోనే అతను తన ఆర్థిక లక్ష్యాలను సాధించేందుకు అనువుగా పెట్టుబడులు పెట్టాలి.

ఏం చేయాలి?

- సందీప్ తన పేరుమీద రూ.కోటి టర్మ్ బీమా పాలసీ తీసుకున్నారడు. అంటే.. కొత్తగా అతని అవసరాలను విశ్లేషిస్తే.. అతని పేరుమీద రూ.92,73,787 వరకూ జీవిత బీమా పాలసీ ఉండాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అతనికి ఉన్న బీమా సరిపోయేంతగానే ఉంది.
- అత్యవసర నిధి కోసం రూ.1,25,000 బ్యాంకు పొదుపు ఖాతాలో ఉన్నాయి. దీనికి బదులుగా వాటిని లిక్విడ్ ఫండ్‌లోకి మార్చాల్సిన అవసరం ఉంది.
- పదవీ విరమణ కోసం: ప్రస్తుతం అతనికి నెలవారీ ఖర్చులు రూ.37,500 అవుతున్నాయి. దీనికి 5శాతం ద్రవ్యోల్బణాన్ని లెక్కవేసుకుంటూ వెళ్తే.. సందీప్ వయసు 60కు చేరేసరికి నెలకు రూ.1,33,337.73 కావాలి.
- సందీప్ 85ఏళ్ల వరకూ జీవిస్తాడని భావిస్తే.. పదవీ విరమణ తర్వాత ఖర్చులను తట్టుకునేందుకు ద్రవ్యోల్బణం పోను వాస్తవ రాబడి 2శాతం అంచనా వేసుకుంటే.. 60 ఏళ్లలో పదవీ విరమణ చేసే నాటికి సందీప్ చేతిలో ఉండాల్సిన మొత్తం దాదాపు రూ.3,19,15,655.
- ప్రస్తుతం ఈపీఎఫ్‌లో రూ.7,00,000 ఉన్నాయి. ఇప్పుడు నెలకు రూ.6వేల చొప్పున ఈపీఎఫ్‌లోకి వెళ్తున్నాయి. అంటే.. ప్రస్తుతం ఉన్న నిల్వ, భవిష్యత్తులో అయ్యే జమలను ప్రస్తుతం ఉన్న వడ్డీ 8.65%తో లెక్కిస్తే.. దాదాపు రూ.1,27,09,594.77 అయ్యే అవకాశం ఉంది. ఇక నెలకు రూ.6వేలను మ్యూచువల్ ఫండ్లలో సిప్ చేస్తున్నాడు. సగటున 12శాతం వార్షిక రాబడి వస్తుందని అంచనా వేసుకుంటే.. రూ.1,29,73,877 చేతికి వస్తాయి.
- ఈపీఎఫ్, మ్యూచువల్ ఫండ్ల నుంచి వచ్చే మొత్తం కాకుండా.. సందీప్ తనకు కావాల్సిన మొత్తంలో ఇంకా రూ.62,32,182.84 తక్కువ పడుతుంది. దీనికోసం అతను నెలకు రూ.3,247.22 చొప్పున పెట్టుబడి పెట్టాలి.

పిల్లల చదువుల కోసం..

సంజన: పాపను మెడిసిన్ చదివించాలనే కోరిక ఉంది సందీప్, స్రవంతిలకు. ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసేముందు కొన్ని వాస్తవాలను ఇక్కడ చర్చించుకోవాలి. ప్రస్తుతం మెడిసిన్ చదవడం ఎంత ఖరీదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రైవేటు కళాశాలల్లో చదవాలంటే.. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిందే. తను మెరిట్ ర్యాంకు సాధించి, ఉచిత సీటును సంపాదిస్తే ఎంతో ఆనందం. కానీ.. ఈ ఒక్క లక్ష్యం కోసం మీరు ఇతర అన్ని ఆర్థిక లక్ష్యాలనూ త్యాగం చేయాలనుకోవడం మాత్రం కొంత ఆలోచించాల్సిన విషయమే.

సంజన మంచి మెరిట్ ర్యాంకు సాధించి.. ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించింది అనుకుందాం. ప్రస్తుతం ఇక్కడ కూడా దాదాపు రూ.10లక్షల వరకూ ఖర్చవుతున్నాయని అంచనా. వేగంగా పెరుగుతున్న విద్యా ద్రవ్యోల్బణాన్ని పరిగణలోనికి తీసుకుంటే.. సంజన 18 ఏళ్ల వయసుకు వచ్చి, వైద్య కోర్సులో చేరే నాటికి 13శాతం ద్రవ్యోల్బణం అంచనాతో కావాల్సిన మొత్తం రూ.43,34,523. దీనికోసం నెలకు రూ.14,068.76 చొప్పున 12శాతం వార్షిక రాబడి వచ్చేలా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో సిప్ చేయాలి.

- **సృజన్:** ప్రస్తుతం మేనేజ్‌మెంట్ కోర్సు కోసం రూ.5లక్షల వరకూ ఖర్చవుతున్నాయి. ఈ ఫీజు ఏటా 13శాతం పెరుగుతుంది అని అంచనా వేసుకుంటే.. 14 ఏళ్ల తర్వాత కావాల్సిన మొత్తం దాదాపు రూ.27,67,376. దీనికోసం నెలకు రూ.6,691.92 చొప్పున 12శాతం వార్షిక రాబడి అందించే మ్యూచువల్ ఫండ్లలో సిప్ చేయాలి.

పెళ్లి ఖర్చులు..

- ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సందీప్ కుటుంబంలో ఒక అమ్మాయి వివాహం చేయడానికి రూ.10లక్షలు ఖర్చవుతాయని అంచనా. సంజనకు 23 ఏళ్లు వచ్చే నాటికి ఈ ఖర్చు దాదాపు రూ.50,54,470 (ఏటా 10శాతం పెరుగుదలతో) అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం పాప పేరుమీద రూ.2వేలు యులిప్‌లో చెల్లిస్తున్నాడు. దీని ద్వారా దాదాపు రూ.12,93,356.71 (10శాతం రాబడి వస్తుందని అనుకుంటే) చేతికి రావచ్చు. ఇక మిగిలిన రూ.37,61,113.57 కోసం నెలకు కనీసం రూ.6,026.72 చొప్పున మదుపు చేయాల్సి ఉంటుంది.
- అబ్బాయి పెళ్లి కోసం ప్రస్తుతం రూ.5లక్షలు ఖర్చవుతాయని భావిస్తే.. సృజన్‌కు 25 ఏళ్లు వచ్చేనాటికి రూ.37,00,124 వరకూ కావాల్సి ఉంటుంది. దీని కోసం నెలకు రూ.3,547.56 సిప్ చేయాలి.

వ్యూహం ఎలా ఉండాలి?

ఒక వ్యక్తికి సంబంధించిన పూర్తి ఆర్థిక ప్రణాళిక వేసుకున్నప్పుడు వచ్చే ఆదాయానికీ.. పెట్టాల్సిన పెట్టుబడులకూ అసలు పోలిక ఉండకపోవచ్చు. లక్ష్యాలకు తగ్గట్టుగా సరిపోయే డబ్బు అందరి చేతిలోనూ ఉండదు. కాబట్టి, ఒకేసారి పెట్టుబడులన్నీ లెక్కలు వేసుకొని, కంగారు పడొద్దు. ముందు చిన్న మొత్తాలతోనైనా ఆయా ఆర్థిక లక్ష్యాలకు పెట్టుబడులను ప్రారంభించాలి. క్రమంగా వాటిని పెంచుకుంటూ వెళ్లాలి. ఉదాహరణకు సందీప్ ఆదాయం ఏటా 8శాతం చొప్పున పెరుగుతుంది. ఇలాగే పెట్టుబడులనూ ఆ క్రమంలో పెంచుకుంటూ వెళ్లడం వల్ల ముందు కొంత భారం తగ్గుతుంది. పదవీ విరమణ కోసం నెలనెలా రూ.5,949.90కు బదులు.. నెలకు రూ.3845.68 మదుపు చేసుకుంటూ వెళ్లి.. ఏటా 8శాతం పెంచితే సరిపోతుంది. పిల్లల చదువు, వివాహం లక్ష్యాలు సాధించేందుకు కూడా ఇలాంటి వ్యూహాన్నే అనుసరించాలి. దీనివల్ల తొలినాళ్లలో తక్కువతో మొదలు పెట్టి.. దాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళ్లడం ఎప్పుడూ ఆచరణీయం. దీనివల్ల ఒకేసారి భారం అనిపించదు.

- ఇక ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని విశ్లేషిస్తే.. సందీప్ రూ.30లక్షలతో ఇల్లు కొనడం వల్ల దాదాపు రూ.17,610 వరకూ ఈఎంఐ చెల్లించాల్సి వస్తుంది. అయితే.. ఇందులో అద్దె మొత్తం రూ.6,500, పన్ను మినహాయింపులను పరిగణనలోనికి తీసుకున్నా... పదవీ విరమణ ప్రణాళిక, పిల్లల చదువుల విషయంలో రాజీ పడాల్సి రావచ్చు. అందుకే, ప్రస్తుతానికి ఈ నిర్ణయం వాయిదా వేసుకోవడమే మేలు.

మనం అనుకున్న లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి. అయితే, వాటిని ఎంత మేరకు సాధించగలం అన్నదీ కీలకమే. సాధించేందుకు వీలుకానివి కొన్నాళ్లపాటు వాయిదా వేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అప్పుడే అది మంచి ఆర్థిక ప్రణాళిక అవుతుంది!

– సాయి కృష్ణ పత్రి, సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

కొత్త పథకం

ఆరోగ్యంగా ఉంటే.. ప్రోత్సాహం

తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే వారికి ప్రీమియం మొత్తంలో 30శాతం వరకూ వెనక్కి ఇచ్చేలా వినూత్న పాలసీని **ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్** తీసుకొచ్చింది. దీని పేరు **యాక్టివ్ ఎష్యూర్.** పాలసీ తీసుకున్న వ్యక్తి తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను బట్టి, చెల్లించిన ప్రీమియం మొత్తంలో కొంత మేరకు వెనక్కి ఇస్తుంది. నగదుతో సమానమైన ఈ మొత్తాన్ని ఆరోగ్యపరమైన ఖర్చులు.. అంటే వైద్య పరీక్షలు, మందుల కొనుగోలు, రోజువారీ చికిత్సల కోసం అయ్యే ఖర్చు.. తదితర అవసరాల కోసం వాడుకోవచ్చు. ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీలో ఒక వ్యక్తి మొత్తం పాలసీని వాడేసుకుంటే.. మిగతా వారికి రక్షణ ఉండదు. ఇందులో మొత్తం పాలసీ విలువ ఒక వ్యక్తికే అయిపోయినా.. వెంటనే 150శాతం వరకూ రీలోడ్ అవుతుంది. దీనివల్ల కుటుంబానికి ఆరోగ్య బీమా రక్షణ దూరం కాకుండా చూస్తుంది. అలోపతితో పాటు, ఆయుర్వేద, యునాని, సిద్ధ, నాచురోపతి, హోమియోపతి వైద్య చికిత్సలకు కూడా పరిహారం చెల్లిస్తుంది. ఆరుగురు సభ్యుల వరకూ కలిపి (ఇద్దరు పెద్దలు, నలుగురు పిల్లలు) పాలసీని తీసుకోవచ్చు. వ్యక్తిగతంగా 5 ఏళ్ల వయసు వారి నుంచి పాలసీ తీసుకోవచ్చు. ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీలో 91 రోజుల వయసు దాటిన పిల్లలనూ అనుమతిస్తారు. ఒక పాలసీ ఏడాదిలో ఎలాంటి క్లెయిం చేసుకోకపోతే 50శాతం నుంచి గరిష్ఠంగా 100శాతం వరకూ నో క్లెయిం బోనస్ అందిస్తుంది. అత్యవసరాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలను వినియోగించుకునేందుకు కూడా పాలసీలో ఏర్పాటు ఉంది.

ఇంటి కోసం.. అప్పు తీసుకుంటున్నారా?

సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి చాలామంది గృహరుణాలపైనే ఆధారపడతారు. వడ్డీ రేట్లు కాస్త అందుబాటులోనే ఉండటంతో ఈ రుణాలను తీసుకోవాలనుకునేవారు పెరిగారు. బ్యాంకులు కూడా గృహరుణాలపై ఎప్పటికప్పుడు వడ్డీ రేట్లను సవరిస్తూ కొత్త ఖాతాదారులను ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ రుణ మొత్తాలకు బ్యాంకులు విధిస్తున్న వడ్డీ రేట్లను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బ్యాంకులు ప్రస్తుతం మార్జినల్ కాస్ట్ లెండింగ్ రేటు విధానానికి ఈ రుణాలను జత చేస్తున్న నేపథ్యంలో ఇప్పటికే రుణం తీసుకున్న వారు కూడా ఏ రేటు వర్తిస్తుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

బ్యాంకు	కొన్ని బ్యాంకుల గృహరుణ చలన వడ్డీ రేట్లు				
	రూ.30లక్షల్లోపు	30లక్షలు-75లక్షలు	75లక్షల్లోపు	ఎంసీఎల్ఆర్	వర్తింపు
యాక్సిస్ బ్యాంక్	8.35-8.4	8.35-8.7	8.65-8.75	8.3	17-02-18
ఆంధ్రా బ్యాంక్	8.45-8.5	8.45-8.5	8.45-8.6	8.4	15.03.18
బ్యాంక్ ఆఫ్ బరోడా	8.3-9. 3	8.3-9. 3	8.3-9. 3	8.3	07.03.18
బ్యాంక్ ఆఫ్ ఇండియా	8.3	8.3	8.3	8.3	10.03.18
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	8.3	8.3	8.3	8.3	01.03.18
కార్పొరేషన్ బ్యాంక్	8.65	8.65	8.65-9	8.65	15.02.18
ఇండియన్ బ్యాంక్	8.25	8.25	8.25	8.25	12.02.18
అలహాబాద్ బ్యాంక్	8.35	8.35	8.35-8.85	8.3	NA
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	8.35-8.65	8.35-8.75	8.5-8.8	8.15	01.03.18
కెనరా బ్యాంక్	8.45-8.5	8.45-8.6	8.55-8.65	8.4	07.03.18
దేనా బ్యాంక్	8.3-8.35	8.3-8.35	8.3-8.35	8.3	01.03.18
ఫెడరల్ బ్యాంక్	8.95-9.2	8.95-9.2	8.95-9.2	8.9	16.03.18
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	8.35-8.5	8.35-8.5	8.35-8.6	---	NA
ఐసీఐసీఐ బ్యాంక్	8.45-8.8	8.45-8.85	8.75-8.95	8.3	NA
ఐడీబీఐ బ్యాంక్	8.35-8.4	8.55-8.65	8.55-8.95	8.35	12.02.18
కరూర్ వైశ్యా బ్యాంక్	8.65-9.15	8.65-9.15	8.65-9.15	9.15	07-03-18
పంజాబ్ నేషనల్ బ్యాంక్	8.5-8.55	8.5-8.8.55	8.5-8.6	8.4	07.03.18
యూకో బ్యాంక్	8.45	8.45-8.55	8.55-8.7	8.45	10.09.17
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	8.30	8.30	8.3-8.35	8.20	01.02.18
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	8.45	8.45	8.45	8.45	06.11.17
విజయా బ్యాంక్	8.5	8.5	8.5	8.5	10.01.17
దివాన్ హౌసింగ్ ఫైనాన్స్	8.35	8.35	8.35	---	NA
టాటా క్యాపిటల్	8.75-8.9	8.75-8.9	8.75-9.05	---	06.01.17
పీఎన్‌బీ హౌసింగ్	8.35-10.75	8.35-10.75	8.35-10.75	---	NA
సెంట్రల్ బ్యాంక్ హౌసింగ్	14-14.5	14.5	14.5	---	01.10.13
హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్	8.35-9	8.35-9	8.4-9.1	---	NA

వడ్డీ రేట్లు శాతాల్లో. మార్చి 16, 2018 నాటికి. ఇవి ఎప్పటికప్పుడు మారవచ్చు. ఎంసీఎల్ఆర్ ఆరు నెలలకు, ఏడాదికోసారి మారుతుంది. పాఠకుల అవగాహన కోసం మాత్రమే. పూర్తి వివరాలకు మీ బ్యాంకును సంప్రదించండి. - bankbazaar.com

రుణ మొత్తం.. పెరిగే మార్గం!

సొంతింటి కోసం కలగనడం.. అది వాస్తవ రూపంలోకి రావడం.. ఈ రెండింటికీ మధ్య ఎన్నో ఆలోచనలు.. అవసరాలు.. బరువులు ఉంటాయి. ముఖ్యంగా మన సంపాదనలో సింహభాగాన్ని కొన్నేళ్లపాటు ఈ అప్పు తీర్చేందుకే కేటాయించాలి. ఎంత వరకూ రుణం తీసుకోవాలి.. ఎక్కడ నుంచి తీసుకోవాలి. ఆయా రుణ సంస్థ సేవలు ఎలా ఉంటాయి.. స్థిర, చలన వడ్డీ రేట్లలో దేన్ని ఎంచుకోవాలి.. ఇలా ఎన్నో పరిశీలించాలి. రుణ మొత్తం అధికంగా రావడానికి ఏయే మార్గాలను అనుసరించాలో చూద్దాం!

మీ ఆదాయం ఎంత? రుణాన్ని చెల్లించే సామర్థ్యం ఏ మేరకు ఉంది.. గృహరుణ మొత్తాన్ని సాధారణంగా ఈ రెండు అంశాలే నిర్ణయిస్తాయి. దీంతోపాటు.. మీరు ఎంచుకున్న వ్యవధి, వడ్డీ రేట్లు కూడా మీకు వచ్చే రుణానికి కీలకమే. రుణ సంస్థలు మొత్తం ఆదాయంలో 60శాతానికి మించి ఈఎంఐ లేకుండా ఉండేలా చూస్తుంటాయి. ఇందులో ఏ ఇతర అప్పులూ ఉండకూడదు అని భావిస్తాయి. ఇల్లు కొన్న తర్వాత అతని రోజువారీ జీవితానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందీ ఎదురవ్వకూడదనే ఆలోచనతో రుణ సంస్థలు ఇలా వ్యవహరిస్తాయి.

రుణ గ్రహీత వయసు, ఇప్పటికే ఉన్న రుణాలు, రుణ చరిత్ర, క్రెడిట్ స్కోరు, గతంలో తీసుకున్న రుణాల చెల్లింపులు, ప్రస్తుతం ఉన్న ఇతర రుణాలు.. పదవీ విరమణ వయసు ఇలా అనేక అంశాల ఆధారంగా ఎంత గృహరుణం ఇవ్వాలనే విషయాన్ని రుణ సంస్థలు నిర్ణయిస్తాయి.



ఉమ్మడిగా: అధిక మొత్తంలో గృహరుణం కావాలనుకున్నప్పుడు.. ఒక్కరు కాకుండా.. ఇద్దరు కలిసి ఉమ్మడిగా రుణానికి దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. జీవిత భాగస్వామి, కొడుకు/కూతురును సహ దరఖాస్తుదారులుగా పేర్కొనడం ద్వారా రుణ మొత్తం పెరిగే అవకాశం ఉంది.

ఇతర రుణాలు: ఇప్పటికే మీకు వ్యక్తిగత, వాహన రుణాల్లాంటివి ఉంటే వాటిని వీలైనంత వరకూ ముగించేయడానికి ప్రయత్నించండి. దీనివల్ల గృహరుణ మొత్తం పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ఇల్లు ఒకేసారి కొంటాం.. స్వల్పకాలిక రుణాల వల్ల మీ జీవిత కాల లక్ష్యానికి ఇబ్బంది కలగకూడదు. రుణ మొత్తం తగ్గితే.. మీరు ఇంటి విషయంలోనూ రాజీ పడాల్సి వస్తుంది. ఇలా జరక్కుండా వీలైనంత వరకూ రుణాలను ముగించేయడమే మంచిది. గృహరుణం దాదాపు 25 ఏళ్ల వరకూ ఉండే దీర్ఘకాలిక అప్పు. మీ ఆదాయం పెరిగినప్పుడు.. మిగులు మొత్తం ఉన్నప్పుడు.. గృహరుణానికి దాన్ని జమ చేస్తే.. భారం తగ్గుతుంది.


బాకీలుంటే: గతంలో తీసుకున్న రుణాల తాలూకు కొంత మొత్తం బాకీ పడిపోతుంటాం. వీటి గురించి పట్టించుకోం. కానీ, కొత్త రుణాలు కావాల్సి వచ్చి.. రుణ చరిత్ర నివేదికలను పరిశీలనలో ఈ విషయాలు బయటపడతాయి. అప్పుడు మీకు రుణం వచ్చే అవకాశాలు తగ్గిపోవడంతోపాటు, రుణ మొత్తంలోనూ కోత పడొచ్చు. మీ చెల్లింపు సామర్థ్యం, క్రమశిక్షణను అంచనా వేయడానికి రుణ చరిత్ర కీలకమనే విషయాన్ని విస్మరించకూడదు.

గృహరుణం ఎంత ఎక్కువగా వస్తే.. మీరు అంత మంచి ఇల్లు కొనేందుకు అవకాశం ఉంటుంది. మీ కుటుంబానికి మీరిచ్చే మంచి బహుమతి ఇదే. మరి, ఈ విషయంలో ఎలాంటి అడ్డంకులూ రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది.

– **షాజి వర్ఘీస్,** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-బిజినెస్ హెడ్, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్.

పన్ను భారం తగ్గించే.. ఈఎల్ఎస్ఎస్

ఆదాయపు పన్ను మినహాయింపు కోసం పెట్టుబడులు పెట్టే తరుణమిది. ఇలాంటప్పుడు అందుబాటులో ఉన్న మంచి పథకాలను ఎంచుకోవాలని భావించే వారికి మ్యూచువల్ ఫండ్లు అందించే ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్ఎస్ఎస్) ఓ ప్రత్యామ్నాయం. సెక్షన్ 80సీ కింద రూ.1,50,000 వరకూ నిర్దేశించిన పథకాల్లో మదుపు చేసేందుకు అవకాశం ఉంది. ఇందులో ఈఎల్ఎస్ఎస్‌లు కూడా ఒకటి.



ప్రయోజనాలేమిటి?

తక్కువ వ్యవధి: పన్ను ఆదాకు ఉపయోగపడే పథకాల్లో తక్కువ వ్యవధి ఉన్న పథకాల్లో ఈఎల్ఎస్ఎస్‌లు ముందుంటాయి. వీటి వ్యవధి 3ఏళ్లే. ఇతర పథకాల్లో కనీసం 5 నుంచి 15 ఏళ్ల వరకూ వ్యవధి ఉంటుంది.

పెట్టుబడి వృద్ధికి: ఇవి ఈక్విటీ మార్కెట్లో మదుపు చేస్తాయి. కాబట్టి, ఇతర సంప్రదాయ పన్ను ఆదా పథకాలతో పోలిస్తే.. వీటి నుంచి కాస్త ఎక్కువ రాబడి ఆశించవచ్చు. కచ్చితంగా మూడేళ్లపాటు కొనసాగించాల్సిన అవసరం ఉండటంతో మార్కెట్ హెచ్చుతగ్గులకు భయపడి మదుపరులు పెట్టుబడిని వెనక్కి తీసుకునే విషయంలో కొంత నియంత్రణ ఉంటుంది. ఫండ్ మేనేజర్‌కు కూడా ఒక్కసారిగా పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోతాయన్న భయం ఉండదు. కాబట్టి, అధిక రాబడి ఆర్జించేందుకు కొని, దీర్ఘకాలం అట్టిపెట్టుకునే వెసులుబాటు దొరుకుతుంది. గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ఇవి మార్కెట్ ఆధారంగా పనిచేస్తాయి. కాబట్టి, నష్టభయం ఉంటుంది. రాబడికి కూడా ఎలాంటి కచ్చితమైన హామీ ఉండదు.

సిప్ చేసేందుకు: ఆర్థిక సంవత్సరం మొదటి నుంచే వీటిలో క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) చేయడం ఉత్తమం. ఏడాది చివర్లో హడావుడిగా మదుపు చేసే వారి కన్నా.. నెలనెలా క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టిన వారికే మంచి రాబడి వచ్చినట్లు గమనించవచ్చు. ఒకేసారి పెద్ద మొత్తంలో మదుపు చేయాల్సి రావడం జేబుకు భారమే.

రాబడికి పన్ను: ఈఎల్ఎస్ఎస్‌లో మదుపు చేసినప్పుడు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.లక్షకు మించి లాభం వచ్చినప్పుడు.. దీర్ఘకాలిక మూలధన రాబడి పన్ను (ఎల్‌టీసీజీ) వర్తిస్తుంది. రూ.లక్ష దాటిన మొత్తంపై 10 శాతం చెల్లించాలి. ఇందులో మూడు రకాల ఆప్షన్లు ఉంటాయి..

– **శరవణ కుమార్,** చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్, ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్

శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో...

పంచాగకర్త: బ్రహ్మశ్రీ తంగిరాల వేంకటకృష్ణ పూర్ణ ప్రసాద సిద్ధాంతి టి.టి.డి. ఆస్థాన సిద్ధాంతి

Advt. Spl. Feature

మేషరాశి

(అశ్విని, భరణి, కృత్తిక - 1వ పాదములు)

ఆదాయం: 2 వ్యయం: 14 రాజపూజ్యం: 5 అవమానం: 7

ఈ రాశి వారికి ఆరోగ్యం, ఐశ్వర్యము, కార్యవిజయము కలిగించును. 2018 అక్టోబరు 12 నుండి ధననష్టం, అనారోగ్యం, స్థానచలనమును కలిగించును. 2019 మార్చి 29 నుండి సంవత్సరాంతము వరకు ధనలాభం, కార్యవిజయం, దైవదర్శనములను కలిగించును. సంవత్సరాది నుండి సంవత్సరాంతము వరకు శని సంచారముచే కొంత అసౌఖ్యమైనను ధనలాభం, కార్యవిజయమును కలిగించును. 2019 మార్చి తదుపరి సంవత్సరాంతము వరకు తృతీయ రాశి సంచారముచే సుఖం, ధైర్యము, కార్యజయమును కలిగించును. కేతువు సంవత్సరాది నుండి రాజ్యస్థాన సంచారకాలం కలహములను, కార్య నాశనమును కలిగించును. తదుపరి 2019 మార్చి 9వ తేదీ నుండి సంవత్స రాంతము వరకు శుభములను చేకూర్చును. సంవత్సర ప్రారంభ - అంత్యములలో గురుబలము, సంవత్సరమంతయు శని బలము, సంవత్సరాం తములో రాహువు - కేతువు బలము కలదు. ఉపాధ్యాయులకు స్థానచలన సూచనలు, వ్యాపారస్థులకు, వ్యవసాయదారులకు మధ్యమ ఫలితములు. వృత్తి, పౌల్ట్రీవారికి అన్నిరంగములవారికి ప్రారంభములోను, చివరియందు లాభాకారము.

వృషభరాశి

(కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర 1-2 పాదములు)

ఆదాయం: 11 వ్యయం: 5 రాజపూజ్యం: 1 అవమానం: 3

ఈ రాశి వారికి సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11 వరకు గురుని షష్ఠరాశి సంచారకాలంలో శత్రు, ఋణబాధలు - రోగబాధలు - స్థాన చలన సూచనలు - ధననష్టం - అక్టోబరు 11 నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశి సంచారకాలం. నాయకత్వ లక్షణములు, సమస్త కార్య జయం, సభలలో అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేయుట జరుగును. ఆరోగ్యం, ఐశ్వర్యం, గృహమున ఆనంద కరమగు వాతావరణము, అడ్డంకులు తొలగుట, వివాహాది శుభకార్యములు నెరవేరును. 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు స్థాన చలనం, ధననష్టం, అనారోగ్యం సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు సౌఖ్యం, తదుపరి సంవత్సరాంత్యము వరకు కుటుంబ స్థానసంచార కాలం అనారోగ్యం, ధననష్టం, స్థానచలనం. విద్యార్థులు ఉత్తీర్ణులగుటకు శ్రమించవలయును. ఉపాధ్యాయులకుస్థానచలన, ధననష్టములు, వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్య ఫలితము - వ్యాపారస్తులకు నష్టములు చవిచూడవలసి వచ్చును. మత్స్య పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, డైరీ, వృత్తి పనివారలు, ఫైనాన్స్ రంగము, కళాకారులకు తగిన ప్రోత్సాహముండదు.

మిధునరాశి

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదములు)

ఆదాయం: 14 వ్యయం: 2 రాజపూజ్యం: 4 అవమానం: 3

ఈ రాశి వారికి సంవత్సరాది నుండి అక్టోబరు-11 వరకు గురుని తులారాశి సంచారముచే ధనలాభం, పుత్రమూలక సుఖం. తదుపరి అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశి సంచారం దుఃఖము. అనారోగ్య సూచన-శత్రు ఋణ రోగబాధలు. 2019మార్చి నుండి అతిచారముచే ధనూరాశి సంచారం ఆరోగ్యం, శుభములు, కార్యజయం, శని సంవత్సర మంతయూ సప్తమ రాశి సంచారం ధైర్యం, రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటక రాశి సంచారం- ధననష్టం, వాగ్వివాదములు- తదుపరి అనారోగ్యం, స్థాన చలనం-సంవత్సరాది నుండి కేతువు 2019 మార్చి 7 వరకు మకరరాశి సంచారం-దోషం, శారీరక, మానసిక బాధలు, తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి సంచారం భయం, కళత్రమూలక క్లేశములు వుండును. గురుబలము అక్టోబరు 11 వరకు మరలా మార్చి 29నుండి సంవత్సరాంతము వరకు కలదు. గురు, శని బలముచే కష్టమైన కార్యములనైనను సాధించెదరు. ఈరాశి స్త్రీ, పురుషులకు వివాహము కావలసిన వారికి వివాహమగును. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించును.

కర్కాటకరాశి

(పునర్వసు- 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం: 8 వ్యయం: 2 రాజపూజ్యం: 7 అవమానం: 3

ఈ రాశి వారికి గురుని తులారాశి సంచారం సుఖ లోపం, మాతృవర్గ క్లేశములు, బంధు నష్టం, గురుని వృశ్చికరాశి సంచారం పుత్రమూలక సుఖం, ధనలాభం, కార్యజయం, గురుని మిధునరాశి సంచారం శత్రు, ఋణ, రోగ బాధలు, శని ధనూరాశి రాశి సంచారం ధనలాభం, రాహువు కర్కాటక రాశి సంచారకాలం, అనారోగ్యం, భయం, ధననష్టం, తదుపరి మిధునరాశి సంచారకాలం, స్థానచలనం, ధననష్టం, అనారోగ్యం, కేతువు మకరరాశి సంచారకాలం, కళత్రమూలక దుఃఖం, భయం, ధనూరాశి సంచారకాలం మానసికానందం-అక్టోబరు నుండి మార్చి 29 వరకు గురు బలము కలదు. రాహు బలము లేదు-కేతు బలము సంవత్సరాంత్యము కలదు. పరిశీలించగా, విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించెదరు. వ్యవసాయదారులకు అనుకూలం -ఉపాధ్యాయులకు ప్రశంసలు లభించును. వైద్యులకు, న్యాయవాదులకు, నటులకు, గాయకులకు, పాండ రీలు వ్యాపారస్తులకు, డైరీ ఫారంలకు, వృత్తి పనివారలకు, రాజకీయ నాయకులకు, మత్స్య, పౌల్ట్రీ పరిశ్రమలకు ప్రోత్సాహము ఉండును.

సింహరాశి

(మఘ, పుబ్బ, ఉత్తర-1వ పాదము)

ఆదాయం: 11 వ్యయం: 11 రాజపూజ్యం: 3 అవమానం: 6

ఈ రాశి వారికి గురుని తులారాశి సంచారం ఆపదలను, సోదరమూలక క్లేశములు తదుపరి వృశ్చికరాశి సంచారం సుఖ లోపం, మాతృవర్గ మూలక క్లేశములు భూగృహ మార్పులను కలిగించును. తదుపరి ధనూరాశి సంచారం సంపదలను కలిగించును. శని ధనూరాశి సంచారం పుత్రమూలక క్లేశములు సుతక్షయం, రాహువు కర్కాటక రాశి సంచారం స్థాన చలనం, ధననష్టం, అనారోగ్యం, తదుపరి మిధునరాశి సంచారం ధనలాభం, కేతువు మకరరాశి సంచారం మానసికానందం, తదుపరి ధనూరాశి సంచారం పుత్రమూలక క్లేశములు పరిశీలించగా సంవత్సరాంత్యములో గురుబలము, రాహుబలము కలదు. శని, కేతు బలములు లేవు. స్థాన చలన సూచనలు, వైద్యులు, న్యాయవాదులు, కష్టపడినను ఫలితము సామాన్యము. క్రీడా రంగమువారికి సామాన్యకాలము. వ్యాపారస్తులకు ఫైనాన్స్ వారికి మధ్యమధ్య నష్టములు చవి చూడవలసి వచ్చును. వృత్తి పనివారలకు, పౌల్ట్రీ వారికి, మత్స్య పరిశ్రమ, పౌండరీలవారికి సామాన్య ఫలితము, రాజకీయ నాయకులకు సామాన్యకాలం. ఏ రంగములోని వార్కైనను శ్రమకు తగిన ఫలితమును పొందలేరు.

కన్యారాశి

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2 పాదములు)

ఆదాయం: 14 వ్యయం: 2 రాజపూజ్యం: 6 అవమానం: 6

ఈ రాశి వారికి గురుని తులారాశి సంచారం ధనలాభం, గౌరవం, వృశ్చికరాశి సంచారం ఆపదలు, తదుపరి ధనూరాశి సంచారంసుఖలోపం, స్థానచలనం, ధననష్టం, శనిధనూరాశి సంచారం సుఖలోపం, ధననష్టం, స్థానచలనం, మాతృవర్గ మూలక్లేశములు, రాహువు కర్కాటకరాశి సంచారం అపూర్వధనలాభం, తదుపరి మిధునరాశి సంచారం కార్యహాని, గౌరవహాని, అపవాదులు, కేతువు మకరరాశి సంచారం పుత్రమూలక క్లేశములు, ధనవ్యయం, తదుపరి ధనూరాశి సంచారం సుఖలోపం, ధన, మానహాని, పరిశీలించగా ఈ రాశి వారికి సంవత్సర ప్రారంభము నుండి అక్టోబరు 11 వరకు గురుబలము కలదు. సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు రాహుబలము కలదు. సంవత్సరమంతయు శని బలము లేదు. కేతుబలము లేదు. గురు రాహు బలముచే ఉపాధ్యాయులు సన్మానములను పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు అనుకూల ఫలితముల నొసంగును. నాయ్యవాదులకు, వైద్యులకు చాలా అనుకూలకాలము. క్రీడారంగము వారు సన్మానములను పొందెదరు.

తులారాశి

(చిత్త - 3,4, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు)

ఆదాయం: 11 వ్యయం: 5 రాజపూజ్యం: 2 అవమానం: 2

ఈ రాశి వారికి తులా సంచారం-స్థానచలనం, శుభకార్యాచరణ, తీర్థయాత్రలు, పనుల వత్తిడిచే స్వల్పఅనారోగ్యం, 2018అక్టోబరు 11వతేదీ నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశి సంచారం ధనలాభమును, కార్యవిజయమును, కుటుంబ సౌఖ్యమును కలిగించును. 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అతిచారముచే ధనూరాశి సంచారం, ఆపదలను, సోదరమూలక కలహములను కలిగించును. సంవత్సరమంతయు శని ధనూరాశి సంచారం సంపదలను కలిగించును. సంవత్సరాది నుండి 2019 మార్చి 7వరకు కర్కాటకరాశి సంచారం వాగ్వివాదములు, కార్యహాని కలిగించును. తదుపరి 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు మిధునరాశి సంచారం సంపదలను కలిగించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి7 వరకు మకరరాశి సంచారం ఆపదలను, మాతృవర్గమూల కష్టములను కలిగించును. 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి సంచారం కష్టములను కలిగించును. వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్య ఫలితములు లభించును.

వృశ్చిక రాశి

(విశాఖ-4, అనూరాధ, జేష్ఠ)

ఆదాయం: 2 వ్యయం: 14 రాజపూజ్యం: 5 అవమానం: 2

ఈ రాశివారికి సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11రాత్రి వరకు గురుని తులా రాశిసంచారం దోషం-తదుపరి 2018 అక్టోబరు 12 నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చిక రాశి సంచారం-దోషం-తదుపరి 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అతిచారముచే ధనూరాశి సంచారం సామాన్య లాభం -శని సంవత్సరమంతయు, ధనూరాశి సంచారం దోషం, రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు భాగ్యస్థాన సంచారం, శుభం, తదుపరి 2019 మార్చి 8 వరకు మిధునరాశి సంచారం దోషం కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరరాశి రాశిసంచారం దుఃఖం తదుపరి 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి సంచారం దోషం. ఈ రాశి వారికి గురుబలము కేవలము సంవత్సరాంత్యములో కొద్ది రోజులు మాత్రము కలదు. ఏలినాటి శని బలము లేదు. సంవత్సర ప్రారంభము నుండి 2019 మార్చి 7 వరకు కేవలము రాహు బలము కలదు. కేతుబలము లేదు. పరిశీలించగా ఈ రాశి స్త్రీ, పురుషులకు శుభ, అశుభ మిశ్రమ కాలము. వ్యాపారస్తులకు సామాన్య లాభములు-కళాకారులు సన్మానములను పొందలేరు.

ధనూరాశి

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ - 1వ పాదములు)

ఆదాయం: 5 వ్యయం: 5 రాజపూజ్యం: 1 అవమానం: 5

ఈ రాశి వారికి గురుని తులారాశిలో సంచారము సంతోషమును, లాభమును కలిగించును. తదుపరి వృశ్చికరాశిలో సంచారం శుభమూలక ధనవ్యయం, స్థానచలనం, అనారోగ్యమును కలిగించును. తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో సంచారం స్థానచలనమును, ధనవ్యయమును, అనారోగ్యమును కలిగించును. శని ధనూరాశి సంచారంలో ఆపదలను, ధననష్టమును కలిగించును. రాహువు కర్కాటకరాశి సంచారం మనోవ్యాకులం, ధననష్టం, స్థానచలనమును కలిగించును. తదుపరి మిధునరాశి సంచారం భయమును, అసౌఖ్యమును కలిగించును. కేతువు మకరరాశి సంచారం కలహములను, వాగ్వివాదములను, కుటుంబ మూలక అసౌఖ్యములను కలిగించును. తదుపరి ధనూరాశిలో సంచారం భయమును. శారీరక కష్టములు కలుగును. ఈ రాశి వారికి సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు మాత్రము గురుబలము కలదు. శనిబలము లేదు. రాహుబలము లేదు, కేతుబలము లేదు, సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు మాత్రము గురుబలముండుటచే ప్రారంభం నుండి అక్టోబరు 11 వరకు మాత్రమే ధనలాభం, గౌరవం, పలుకుబడి, కార్యవిజయం వుండును.

మకరరాశి

(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ, 1,2 పాదములు)

ఆదాయం: 8 వ్యయం: 14 రాజపూజ్యం: 4 అవమానం: 5

ఈ రాశి వారికి గురుని తులారాశి సంచారం కార్యవిజయము, గౌరవమును కలిగించును. తదుపరి వృశ్చికరాశి సంచారము ధనలాభమును, సమస్త శుభములను కలిగించును. గురుని ధనూరాశి సంచారం స్థానచలనం, ధనవ్యయం, అనారోగ్యములను కలిగించును. ఈ రాశి వారికి ఏలినాటి శని. శని ధనూరాశి సంచారం స్థానచలనం, ధననష్టమును, అనారోగ్యమును, కలిగించును. రాహువు కర్కాటకరాశి సంచారం, అష్టమరాశిసంచారం మనోవ్యాకులం, ధననష్టం, స్థానచలనం, కేతువుమకరరాశి సంచారం ధననష్టం, స్థానచలనమును, కలిగించును. కేతువు ధనూరాశి సంచారం కష్టములను, ధననష్టమును, స్థానచలనమును కలుగజేయును. ఈ రాశి వారికి ఈ సంవత్సరము ప్రారంభము నుండి గురుబలము మాత్రమే కలదు. శని, రాహు, కేతు బలములు లేవు. ఏలినాటి శని నడుచుచున్నను విద్యార్థులు ఘన విజయమును సాధించెదరు. ఉపాధ్యాయులు సన్మానములను పొందెదరు. వ్యాపారస్తులు అఖండ లాభములను నార్జించెదరు. వ్యవసాయదారులకు మొదటి పంట మిక్కిలి ఫలితముల నొసగును.

కుంభరాశి

(ధనిష్ఠ 3, 4, శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు)

ఆదాయం: 8 వ్యయం: 14 రాజపూజ్యం: 7 అవమానం: 5

ఈ రాశి వారికి గురుని తులారాశి సంచారం ధనలాభమును, వృశ్చికరాశి సంచారం కార్యవిజయమును, అఖండగౌరవమును, అతిచారముచే ధనూరాశి సంచారం ధనలాభమును కలిగించును. శని ధనూరాశి సంచారం ధనలాభమును, అభివృద్ధిని కలిగించును. రాహువు కర్కాటకరాశిసంచారం సుఖమును, శత్రునాశనమును, మిధునరాశి సంచారం పుత్రమూలక కలహములు, ధనవ్యయమును కలిగించును. కేతువు మకరరాశి సంచారం మానసిక దుఃఖమును, స్థానచలనమును, ధననష్టమును, ఆరోగ్యభంగమును, ధనూరాశి సంచారం సుఖమును, ధనలాభమును, కలిగించును. ఈ రాశి వారికి గురుబలము, శనిబలముసంపూర్ణముగా కలవు. రాహు బలము 2019 మార్చి 7 వరకును, కేతుబలము 2019 మార్చి 7 నుండి సంవత్సరాంత్యము వరకును కలవు. విద్యార్థులు ఘనవిజయమును సాధించెదరు. ఉపాధ్యాయులు సన్మానములను పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించును. ఈ రాశికి సంబంధించి అన్ని రంగముల వారు అఖండ ధనలాభమును, సన్మానములను పొందెదరు.

మీనరాశి

(పూర్వాభాద్ర - 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆదాయం: 5 వ్యయం: 5 రాజపూజ్యం: 3 అవమానం: 1

ఈ రాశి వారికి గురుని తులారాశి సంచారం ధననష్టము, స్థానచలనము, అనారోగ్యమును కలుగజేయును. తదుపరి వృశ్చికరాశి సంచారం ధనలాభమును కలిగించును. తదుపరి అతిచారముచే ధనూరాశి సంచారం కార్యవిజయమును, అఖండ గౌరవమును కలుగజేయును. శనిధనూరాశి సంచారం, కార్యనాశనమును, అగౌరవమును కలిగించును. రాహువు కర్కాటకరాశి సంచారం ధనవ్యయమును, పుత్రక్లేశములను కలిగించును. తదుపరి మిధునరాశి సంచారం అనారోగ్యమును కలిగించును. కేతువు మకరరాశి సంచారం సుఖమును, ధనలాభమును, కలిగించును. తదుపరి ధనూరాశి సంచారం అపకీర్తిని, కార్యనాశనమును కలహములను కలిగించును. ఈ రాశి వారికి గురుబలము 2018అక్టోబరు 11 నుండి సంవత్సరాంత్యము వరకు కలదు. శని బలము లేదు. రాహుబలము లేదు. కేతుబలము సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కలదు. వ్యవసాయదారులకు దాళవా పంట అనుకూలించును. వైద్యులకు, న్యాయవాదులకు, పాడి పరిశ్రమ పౌల్ట్రీ పరిశ్రమల వారికి ప్రారంభములో సామాన్య లాభము.



విద్యుద్దీపాల కాంతుల్లో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం

నేటి నుంచి భద్రాచలంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయంలో ఆదివారం నుంచి వచ్చే నెల 1 వరకు శ్రీరామ నవమి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉగాది సందర్భంగా బ్రహ్మోత్సవాలను ప్రారంభించి పంచాంగ శ్రవణం చేస్తారు. శ్రీరాముడు జన్మించిన విళంబి నామ సంవత్సరం కావడంతో ప్రతీ 60 సంవత్సరాలకు వచ్చే ఈ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారు. 26న శ్రీరామ నవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి కేసీఆర్ ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకురానున్నారు. అదే రోజు చినజీయర్ స్వామి పర్యవేక్షణలో రూ.వంద కోట్లతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. 27న గవర్నర్ నరసింహన్ పట్టాభిషేక వేడుకలకు హాజరు కానున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 22న అంకురార్పణ, 23న తిరువీధి సేవ, 24న అగ్ని ప్రతిష్ఠ చేయనున్నారు. ఇదే రోజున సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ నేతృత్వంలో వెయ్యి మంది గాయకులతో రామదాసు కీర్తనలపై గళార్చన చేయనున్నారు. 25న ఎదుర్కోలు ఉత్సవం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నుంచి వచ్చే నెల 1 వరకు నిత్య కల్యాణాలు నిలిపి వేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

తితిదే ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో.. నేడు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది వేడుకలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మన గుడి కార్యక్రమంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 18న(ఆదివారం) ఉగాది వేడుకలు, 25న శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణం వినిపించడంతో పాటు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తారు. 25న శ్రీరామ నవమి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఉన్న రామాలయాల్లో ఏడురోజుల పాటు 'శ్రీరామనవమి విశిష్టత, శ్రీరాముడు ధర్మ స్వరూపుడు, సీత చరిత్ర, సేవాధర్మం, రామాయణం ఇంటింటి కథ, శ్రీరామరాజ్యం, రామాయణం జాతికి సందేశం' అంశాలపై ప్రముఖ పండితుల ధార్మికోపన్యాసాలు ఉంటాయి.

'కాలం'... మారింది!

- రెండ్రోజులు చల్లబడిన వాతావరణం
- సాధారణంకన్నా 10 డిగ్రీలు తగ్గుదల
- తెలంగాణలో పలుచోట్ల వర్షాలు
- రేపటి నుంచి పెరగనున్న ఉష్ణోగ్రతలు

ఈనాడు - హైదరాబాద్

మండుటెండల నడుమ అకాల వర్షాలు పడటంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుప్రాంతాల్లో పగటిపూట సాధారణంకన్నా 10 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు తగ్గాయి. సాధారణంకన్నా 5 డిగ్రీలకు పైగా తగ్గితే ఆ ప్రాంతంలో 'అసాధారణ వాతావరణం' ఏర్పడినట్లు వాతావరణ శాఖ అంచనా. సరిగ్గా ఇలాంటి పరిస్థితులే శుక్ర, శనివారాల్లో తెలంగాణలో ఏర్పడటంతో ప్రజలు చల్లదనంతో సేదతీరారు. అత్యల్పంగా శనివారం తెల్లవారుజామున ఆదిలాబాద్‌లో 14, మెదక్‌లో 18, హైదరాబాద్‌లో 20 డిగ్రీల ఉష్ణోగ్రతలుండటంతో చలి పెరిగింది. ఆదిలాబాద్‌లో శుక్రవారం పగలు 26, నిజామాబాద్‌లో 28, హైదరాబాద్‌లో 30 డిగ్రీలుంది. అంతకుముందు వారం రోజుల్లో గరిష్ఠంగా పలు ప్రాంతాల్లో 38 నుంచి 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో చల్లని వాతావరణం ఏర్పడింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన వాయుగుండం నుంచి తేమ గాలులు ఏపీ మీదుగా తెలంగాణ వైపు వచ్చే సమయంలో ఇక్కడ ఉన్న ఉపరితల ద్రోణి కారణంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాస్త్రవేత్త రాజారావు తెలిపారు. వేసవిలో ఇలాంటి మార్పులు అప్పుడప్పుడు ఏర్పడటం సహజమేనని తెలిపారు. సోమవారం నుంచి తెలంగాణలో మళ్లీ ఎండల తీవ్రత పెరుగుతుందని చెప్పారు. వర్షాలు పడటం వల్లే సాధారణంకన్నా 10 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు తగ్గినట్లు వివరించారు. అత్యధికంగా నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లిలో 62, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో 44 మిల్లీమీటర్ల(మి.మీ) వర్షం కురిసింది. రాష్ట్రం మొత్తమ్మీద 501 ప్రాంతాల్లో జల్లులు లేదా ఒక మాదిరి వర్షాలు పడ్డాయని రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి సంస్థ ప్రకటించింది. ఆదివారం కూడా అక్కడక్కడ వర్షం కురిసే అవకాశాలున్నాయి. అనూహ్యంగా కురిసిన వర్షాల వల్ల యాసంగి పంటలకు పలుచోట్ల నష్టం వాటిల్లింది. కోత దశకు వచ్చిన మొక్కజొన్న, సెనగ, మినుము వంటి పైర్లకు నష్టం అధికంగా ఉంది. కానీ సాగునీరు లేక ఎండుముఖం పట్టిన పైర్లకు ఈ వర్షాలు జీవం పోశాయని రైతులు సంతోషం సైతం వ్యక్తం చేస్తున్నారు.

అకాల వర్షాలతో సగానికి పడిపోయిన డిమాండ్

విద్యుత్ సరఫరా వ్యవస్థ నిర్వహణకు నానా తంటాలు

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ సరఫరా వ్యవస్థ నిర్వహణలో పంపిణీ సంస్థ(డిస్కం)లకు అగ్ని పరీక్ష ఎదురైంది. అకాల వర్షాలతో విద్యుత్ వినియోగం, డిమాండ్ ఒక్కసారిగా పడిపోవడంతో గ్రిడ్ కుప్పకూలి సరఫరా నిలిచిపోతుందేమోనని శనివారం ఉదయం అధికార వర్గాలు ఆందోళన చెందాయి. శుక్రవారం రాత్రి నుంచి రాష్ట్రంలో 501 ప్రాంతాల్లో వర్షాలు పడటంతో ఉష్ణోగ్రతలు పడిపోయి కరెంటు వినియోగం బాగా తగ్గింది. గత పక్షం రోజులుగా 10 వేల మెగావాట్ల వరకూ డిమాండు ఉండగా.. శనివారం ఉదయం ఒక్కసారిగా 4784 మెగావాట్లకు పడిపోయింది. డిమాండు సగానికి పైగా తగ్గిపోతే గ్రిడ్‌ను నియంత్రించడం చాలా కష్టమవుతుంది. అప్పటికప్పుడు విద్యుదుత్పత్తి కేంద్రాలు నిలిపివేయాలి. ఒకసారి థర్మల్ కేంద్రంలో ఉత్పత్తి పూర్తిగా ఆపివేస్తే తిరిగి ప్రారంభించడానికి కనీసం పది గంటల సమయం అవసరం. పైగా ఉదయం పూట డిమాండు తగ్గినా తిరిగి మధ్యాహ్నానికి పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరిగ్గా అలాగే మధ్యాహ్నానికల్లా 9014 మెగావాట్లకు పెరిగింది. డిమాండ్‌లో భారీ హెచ్చుతగ్గుల కారణంగా గ్రిడ్‌ను నియంత్రించడానికి విద్యుత్ ఇంజినీర్లు తంటాలు పడ్డారు. ఉదయం జెన్‌కో థర్మల్ కేంద్రాలను పూర్తిగా నిలిపివేయకుండా అత్యవసరంగా ఆయిల్ వినియోగించి విద్యుదుత్పత్తి చేశారు. ఒకవేళ సాయంత్రానికి కూడా డిమాండ్ 5 వేల మెగావాట్లలోపే ఉంటే గ్రిడ్‌తోపాటు థర్మల్ కేంద్రాల నిర్వహణ మరింత విషమంగా మారేదని జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు తెలిపారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభించిన తరవాత సరఫరా పరంగా తొలిసారి శనివారం అత్యంత కఠిన పరీక్షను ఎదుర్కొన్నట్లు ఆయన వివరించారు. కిందిస్థాయి సిబ్బంది శ్రద్ధ వహించడంతో గ్రిడ్‌ను సమర్థంగా నిర్వహించినట్లు తెలిపారు.



కశ్మీరు లోయల్లా తిరుగిరులు

మార్చి అంటేనే రాష్ట్రవ్యాప్తంగా మండే ఎండలు కనిపిస్తాయి. అల్పపీడన ప్రభావంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పవిత్ర క్షేత్రం తిరుమలలో అయితే గిరులన్నీ కశ్మీరు లోయలను తలపిస్తున్నాయి. కొండలన్నీ మంచుతో నిండిపోయి నింగీ నేలా ఏకమైనట్లు కనిపిస్తుండటంతో భక్తులు ఆనందంతో తేలిపోతున్నారు.

– ఈనాడు తిరుపతి

మేం వచ్చాక ఇసుక ఆదాయం వంద రెట్లు పెరిగింది


- గతంలో ఆ డబ్బు ఎక్కడికి వెళ్లింది?
- ట్విట్టర్‌లో ప్రశ్నించిన మంత్రి కేటీఆర్



ఈనాడు, హైదరాబాద్: ఇసుకతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కాంగ్రెస్ హయాంలోని పదేళ్లకాలంతో పోలిస్తే, తెరాస అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రెట్లు పెరిగిందని రాష్ట్ర గనులశాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు ఇసుకతో రాష్ట్రానికి రూ.39.84 కోట్ల ఆదాయం వచ్చిందని.. సగటున ఇది ఏడాదికి రూ.4 కోట్లుగా ఉందని తెలిపారు. 2014 నుంచి (తెరాస అధికారంలోకి వచ్చాక)2018 వరకు నాలుగేళ్లలో ఇసుక ఆదాయం ఏడాదికి సగటున రూ.400 కోట్ల చొప్పున రూ.1,609 కోట్లు వచ్చిందని చెప్పారు. ఆ పదేళ్లతో చూస్తే వంద రెట్లు పెరిగిందని.. గతంలో ఈ ఇసుక ఆదాయం ఎక్కడికి పోయిందని కేటీఆర్ ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

జిన్‌పింగ్‌కు ఆమోదముద్ర

- రెండో దఫా అధ్యక్ష పదవికి లాంఛనంగా ఎన్నుకున్న పార్లమెంటు
- ఉపాధ్యక్షుడిగా వాంగ్ ఖిషాన్



బీజింగ్: అధ్యక్ష పీఠాన్ని షీ జిన్‌పింగ్ రెండో దఫా అధిష్ఠించేందుకు చైనా అధికారికంగా పచ్చజెండా ఊపింది. ''రబ్బరు స్టాంపు'' పార్లమెంటుగా పేరుకెక్కిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్(ఎన్‌పీసీ) శనివారం ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఆయన జీవితాంతం ఇదే పదవిలో కొనసాగేందుకు వీలుకల్పిస్తూ ఇటీవల రాజ్యాంగానికి సవరణ చేసిన సంగతి తెలిసిందే. 20 లక్షల మందితో ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యమైన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీఎల్ఏ)లోని అత్యున్నత కేంద్ర సైనిక కమిషన్‌కు అధిపతిగానూ ఆయనే కొనసాగేందుకూ ఎన్‌పీసీ సమ్మతించింది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనా(సీపీసీ) ప్రధాన కార్యదర్శిగా గత ఏడాది అక్టోబరులోనే ఆయన రెండో దఫా ఎన్నికయ్యారు. సీపీసీ ప్రతిపాదనలను శిరసావహిస్తుందని ఎన్‌పీసీకి పేరుంది. ప్రస్తుతం దీన్ని సార్థకంచేస్తూ ఐదేళ్లపాటు రెండో దఫా జిన్‌పింగ్ బాధ్యతలు చేపట్టేందుకు ఎన్‌పీసీ ఆమోద ముద్ర వేసింది. అంతేకాదు ఆయనకు నమ్మినబంటు అయిన ''69' 'ఏళ్ల వాంగ్ ఖిషాన్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంది. వీరిద్దరూ ఇదే పదవుల్లో జీవితాంతం కొనసాగే అవకాశముంది. ఇదే జరిగితే.. మావో జెడాంగ్ తర్వాత అధ్యక్ష పదవిలో జీవితాంతం కొనసాగిన నేతగా.. జిన్‌పింగ్ చరిత్ర సృష్టిస్తారు.

వాంగ్‌కు ఒకే ఓటు "తక్కువ"

ఎన్‌పీసీలో 2970 మంది సభ్యులున్నారు. వీరంతా అధ్యక్ష ఎన్నికల్లో జిన్‌పింగ్‌వైపే మొగ్గుచూపారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అయితే ఉపాధ్యక్ష ఎన్నికల్లో వాంగ్‌కు 2969 ఓట్లు పడ్డాయి. తమ రాజకీయ వ్యవస్థలో భిన్నత్వం ఉందని చాటిచెప్పేందుకే ఆ ఒక్క ఓటును పార్టీ వ్యతిరేకంగా వేయించి ఉంటుందని విమర్శకులు విశ్లేషిస్తున్నారు. ఎన్‌పీసీ కార్యక్రమాలను ప్రసారంచేసే ప్రభుత్వ టీవీ ఛానెల్‌లో ఈ ఎన్నికల ఫలితాలు ప్రసారమయ్యాయి. జిన్‌పింగ్ శిరసు వంచి నమస్కరిస్తున్న, పార్లమెంటు సభ్యులతో అభివాదం చేస్తున్న దృశ్యాలు వీటిలో కనిపించాయి. ఇటీవల సవరించిన రాజ్యాంగంపై ఇతర అధికారులతోపాటు ఆయన ప్రమాణం చేశారు. జిన్‌పింగ్‌కు మరొక నమ్మినబంటు అయిన లీ ఝాన్షు ప్రస్తుతం ఎన్‌పీసీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

వయసు ఆనవాయితీ ఉల్లంఘించారు..!

సీపీసీలోని అగ్రనేతలందరూ 68ఏళ్ల వయసులో పదవీవిరమణ చేస్తారు. రాజ్యాంగంలో ఎలాంటి నిబంధన లేకపోయినప్పటికీ.. ఏళ్ల నుంచీ ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. అయితే 69ఏళ్ల వయసులో వాంగ్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం విమర్శలకు తావిస్తోంది. మరోవైపు ప్రపంచ దేశాలతో వ్యవహారాలకు సంబంధించిన కీలక బాధ్యతలనూ ఆయనకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అమెరికాతో దౌత్యబంధాలను విజయవంతంగా నడిపినట్లు వాంగ్‌కు పేరుంది. రెండు దేశాల మధ్య వాణిజ్య కలహాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆయన ఎన్నికకు ప్రాధాన్యం ఏర్పడింది.

29న ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం: రమణ

ఈనాడు, హైదరాబాద్ : తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 29న తెలంగాణ అంతా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ పిలుపునిచ్చారు. పార్టీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో శనివారం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన సమీక్ష జరిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలు, మండల, జిల్లా కేంద్రాల్లో పార్టీ పతాకావిష్కరణ, ఉత్సవాలు జరపాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఆరోజు ఉదయం ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పించి అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహిస్తామన్నారు. పల్లె పల్లెకు తెదేపా కార్యక్రమం జరుగుతున్న తీరుపైనా రమణ సమీక్షించారు. ఖాళీగా ఉన్న శాసనసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవులను భర్తీ చేస్తామని, ఇందుకోసం నేతల పేర్లతో జాబితాలు పంపాలని పార్లమెంటరీ పరిశీలకులను కోరారు. అనుబంధ సంఘాలను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పార్టీ నేతలు రావుల చంద్రశేఖరరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, పెద్దిరెడ్డి, అమర్‌నాథ్‌బాబు, బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు.

7, 8 తేదీల్లో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభలు

నాంపల్లి, న్యూస్‌టుడే: పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను ఏప్రిల్ 7, 8వ తేదీల్లో నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య గడ్డం లక్ష్మణ్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నేతలు నారాయణరావు, పి.ఎం.రాజు, జెల్ల లింగయ్య తదితరులతో కలిసి ఆయన మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 7న ఉదయం 10గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా మహాసభలు ప్రారంభమై రెండు రోజులపాటు కొనసాగుతాయన్నారు. హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా, భావ ప్రకటన స్వేచ్ఛా హక్కు కోసం ఉద్యమిద్దాం.. అనే నినాదంతో మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ అంశాలపై ఆచార్య కాత్యాయనీ విద్మహే, అరుంధతీరాయ్, ఆచార్య నందిని సుందర్, ఆచార్య శేషయ్య, ఆనంద్ తేల్‌తుంబ్డే, ఆచార్య హరగోపాల్ ప్రసంగిస్తారని వివరించారు.

బడ్జెట్ కేటాయింపులు లేవంటూ సెర్ప్ ఉద్యోగుల నిరసనలు

ఈనాడు, హైదరాబాద్: తాజా బడ్జెట్‌లో తమకు ఎలాంటి కేటాయింపులు చేయకపోవడాన్ని నిరసిస్తూ శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగులు నిరసనలు చేపట్టారు. ఇటీవల సమ్మెను విరమించే సమయంలో ప్రభుత్వం కొన్ని హామీలను ఇచ్చిందనీ, కానీ వాటికి సంబంధించిన ప్రస్తావనేదీ బడ్జెట్‌లో లేకుండా పోయిందని వారు వాపోయారు. తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సెర్ప్ ఉద్యోగులు ఆందోళనలు చేపట్టారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరసనలను ఉద్ధృతం చేయకముందే తమ విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించి అమలు చేయాలని ఉద్యోగుల సంఘం నాయకులు నర్సయ్య, గంగాధర్, సుభాష్, మహేందర్ కోరారు. వేతన స్కేళ్లను వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలనేవి వారి ప్రధాన డిమాండ్లు.

ఎట్టకేలకు నియామక ప్రకటన

- పశువైద్య వర్సిటీలో 83 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్: పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో పోస్టుల భర్తీకి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. వివిధ వర్గాలకు రిజర్వు చేసిన 83 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ తాజాగా ప్రకటన జారీచేశారు. గొర్రెలు, చేపపిల్లల పంపిణీకి భారీగా ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. పశువైద్య వర్సిటీని పట్టించుకోవడం లేదనే విమర్శలు ఇన్నిరోజులూ వినిపించాయి. వర్సిటీని 2014 నవంబరులో ఏర్పాటుచేశాక రాజేంద్రనగర్‌లో ఉన్న పశువైద్య కాలేజీకి 'విశ్వవిద్యాలయం' అనే బోర్డు తగిలించడం తప్ప అదనంగా చేసిందేంలేదనే విమర్శలున్నాయి. శాశ్వత ఉపకులపతి(వీసీ), పాలకమండలి(బోర్డు) నియమించకపోవడంతో జాతీయ పశువైద్య పరిశోధనా ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం నిలిపివేస్తున్నట్లు 'భారత వ్యవసాయ పరిశోధనా మండలి'(ఐసీఏఆర్) ఇటీవల స్పష్టంచేసింది. దీనివల్ల జాతీయ పరిశోధనల్లో పాలుపంచుకునే అవకాశం రాష్ట్ర ఏకైక పశువైద్య వర్సిటీకి లేకుండా పోయింది. ఈ ప్రాజెక్టుల పేరుతో నిధులు రావాలంటే తొలుత ఐసీఏఆర్ నుంచి 'గుర్తింపు' పొందాలి. కానీ, కనీస సదుపాయాలు, పోస్టులు భర్తీ కానందున గుర్తింపు ఇవ్వడానికి ఐసీఏఆర్ నిరాకరించింది. మరోవైపు వరంగల్‌లో పశువైద్య కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినా 'భారత పశువైద్య మండలి'(వీసీఐ) పచ్చజెండా ఊపలేదు. అక్కడ పోస్టులు భర్తీ కాకపోవడం, సరైన సదుపాయాలు లేనందున అనుమతివ్వడానికి వీసీఐ అంగీకరించలేదు. వర్సిటీ ఏర్పాటైన తరవాత 147 బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో అనుమతించినా.. ఇన్నిరోజులూ జాప్యం చోటుచేసుకుంటూ వస్తోంది. తాజా నియామక ప్రకటనతో కాస్త ఉపశమనం లభించినట్లైంది.



రాజేంద్రనగర్‌లోని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం

ఎంబీబీఎస్ కన్నా కష్టం..: తెలంగాణలో రాజేంద్రనగర్, కోరుట్లలో పశువైద్య కాలేజీలున్నాయి. వీటిలోనూ సరైన సిబ్బంది, సదుపాయాలు లేక వీసీఐ పలుమార్లు తలంటింది. రాష్ట్రంలో కోళ్ల పరిశ్రమ భారీగా ఉంది. పాడి పరిశ్రమ, గొర్రెలు, చేపల పెంపకానికి భారీగా ఖర్చు పెడుతున్నారు. విదేశాలకు సైతం మాంసం ఎగుమతి చేస్తామంటున్నారు. కానీ, పశువైద్యానికి, నాణ్యమైన మాంసం ఉత్పత్తికి కీలకమైన పశువైద్య సేవలపై మాత్రం శ్రద్ధ చూపడం లేదు. పశువైద్య డిగ్రీ చదివిన స్థానికులు లేక వందకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్త కాలేజీలు పెట్టడం లేదు.. ఉన్నవాటినీ పట్టించుకోవడం లేదు. ఎంబీబీఎస్ మాదిరిగానే ఐదున్నరేళ్లపాటు పశువైద్య డిగ్రీ చదవాలి.. ఇదే చాలా కష్టమని విద్యార్థులు వాపోతున్నారు. ఇంత కీలకమైన చదువులను బోధకులు, సదుపాయాలు లేకుండా తూతూమంత్రంగా నడిపిస్తుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖకు ఇంఛార్జి ముఖ్యకార్యదర్శిగా ఉన్న సందీప్‌కుమార్ సుల్తానియానే వర్సిటీకి ఇంఛార్జి వీసీగా వ్యవహరిస్తున్నారు.

83 పోస్టుల భర్తీకి ప్రకటన

పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయంలో వివిధ వర్గాలకు రిజర్వు చేసిన(బ్యాక్‌లాగ్) 83 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ కొండల్‌రెడ్డి తాజాగా ప్రకటన జారీ చేశారు. సహాయ ప్రొఫెసర్ పోస్టులు 47, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 36 భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్-మహిళ, దివ్యాంగులకు రిజర్వు అయినవే. వర్సిటీ ఏర్పాటైన తరవాత భారీ సంఖ్యలో పోస్టులు భర్తీ చేస్తుండటం ఇదే ప్రథమం. వచ్చే నెల 9లోగా దరఖాస్తు చేయాలి. పూర్తి వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ఇంటర్ మూల్యాంకనానికి హిందీ అధ్యాపకులు దూరం

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ వరకు తెలుగు తప్పనిసరి చేస్తే తమ పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్న హిందీ అధ్యాపకులు కొన్నిచోట్ల ఇంటర్మీడియట్ హిందీ జవాబుపత్రాల మూల్యాంకానికి దూరంగా ఉంటున్నారు. నాలుగు జిల్లాల్లో మూల్యాంకనం ప్రారంభమే కాలేదు. మిగిలిన చోట్ల నత్తనడక నడుస్తున్నట్లు సమాచారం. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి వారి ఆందోళనను విరమింపజేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఒప్పంద అధ్యాపకుల సంఘం నేతలు రమణారెడ్డి, కొప్పిశెట్టి సురేష్, జబీ తదితరులు కోరారు. దీనిపై ఈ నెల 19న ఇంటర్ బోర్డు అధికారులు చర్చలు జరపనున్నట్లు సమాచారం. మరోవైపు సీనియర్లమైన తమను కాదని ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు చీఫ్ ఎగ్జామినర్లుగా బాధ్యతలు అప్పజెప్పడంపై కరీంనగర్‌లో ఒప్పంద అధ్యాపకులు ఆందోళన నిర్వహించారు.

కేజీబీవీల్లో ప్రవేశాలకు సమాచార కేంద్రాలు

చదువు మధ్యలో మానేసినవారికి ప్రవేశాలు కల్పించేందుకు, ప్రవేశాల ప్రక్రియను పర్యవేక్షించేందుకు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు, పట్టణ గురుకుల పాఠశాలల్లో సమాచార, ప్రవేశాల కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి.కిషన్ ఆదేశించారు. సర్కారు బడుల్లో ప్రవేశాలకు జూన్‌లో చేపట్టబోయే ఆచార్య జయశంకర్ బడిబాటకు మార్గదర్శకాలను తాజాగా విడుదల చేశారు. తక్కువ ప్రవేశాలున్న పాఠశాలలను గుర్తించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలన్నారు.

అవసరమైతే దళాలు నియంత్రణ రేఖను దాటుతాయి: రాజ్‌నాథ్

దిల్లీ: దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు అవసరమైతే భద్రత దళాలు నియంత్రణరేఖను దాటుతాయని కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ శనివారం స్పష్టం చేశారు. న్యూస్18 రైజింగ్ ఇండియా సదస్సులో ఆయన మాట్లాడారు. జమ్మూ-కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పునరుద్ఘాటించారు. కశ్మీర్ అంశానికి మోదీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని కోరుకుంటోందన్నారు. దీనిపై చర్చించేందుకు ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ అధిపతి దినేశ్వర్ శర్మను ప్రభుత్వం నియమించిందని.. ఎవరితోనైనా మాట్లాడేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. భారత్ పాక్‌తో స్నేహం కాంక్షిస్తుంటే.. ఆ దేశం మాత్రం అలా కోరుకోవడం లేదన్నారు. ఐరాస ఉగ్రవాదిగా గుర్తించిన - 26/11 ముంబయి దాడుల సూత్రధారి, లష్కరే తోయబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌కు 'రాజకీయ చట్టబద్ధత' కల్పిస్తోందని దుయ్యబట్టారు.

ఏప్రిల్, మేలో పలు పోస్టులకు రాతపరీక్షలు

- టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్

ఈనాడు, హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ వెలువరించిన పలు ప్రకటనలకు సంబంధించి ఏప్రిల్, మే నెలల్లో రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు కమిషన్ కార్యదర్శి వాణిప్రసాద్ తెలిపారు. మొత్తం 12 కేటగిరీల పోస్టులకు కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించే సీబీఆర్‌టీ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించారు. మహిళాశిశు సంక్షేమశాఖలో విస్తరణ అధికారులు గ్రేడ్-1, వైద్యఆరోగ్యశాఖలో ఫార్మాసిస్టు, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు సంబంధించి వివిధ జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు ఉంటాయని వెల్లడించారు. మిగతా పరీక్షలకు హెచ్ఎండీఏ పరిధిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఇదీ షెడ్యూలు

జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించేవి

ఏప్రిల్	16	(ఉ/మ)	: మహిళాశిశు సంక్షేమశాఖలో విస్తరణ అధికారులు గ్రేడ్-1	(ప్రకటన నంబర్ 66/2017)
ఏప్రిల్	17	(ఉ)	: వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మాసిస్టు గ్రేడ్-2	(04/2018)
ఏప్రిల్	17	(మ)	: వైద్య ఆరోగ్యశాఖలో ఏఎన్ఎం, ఎంపీహెచ్ఏలు	(05/2018)
మే	11	(ఉ)	: వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్‌టెక్నీషియన్లు గ్రేడ్-2	(67/2017)

హెచ్ఎండీఏ పరిధిలో పరీక్ష కేంద్రాలు....

ఏప్రిల్	18	(ఉ/మ)	: వ్యవసాయశాఖలో ఉద్యాన అధికారులు	(ప్రకటన నంబర్ 02/2018)
ఏప్రిల్	18	(ఉ/మ)	: వైద్యఆరోగ్యశాఖలో సహాయ లైబ్రేరియన్లు	(03/2018)
ఏప్రిల్	18	(ఉ/మ)	: గిరిజన సంక్షేమశాఖలో వసతిగృహ అధికారులు గ్రేడ్-1	(06/2018)
మే	10	(ఉ/మ)	: బీమా వైద్యసేవల విభాగంలో రిఫ్రాక్షనిస్టు	(61/2017)
మే	10	(ఉ/మ)	: ఎస్సీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలల్లో హెల్త్ సూపర్‌వైజర్లు	(62/2017)
మే	11	(మ)	: వైద్య విధాన పరిషత్‌లో ఫిజియోథెరపిస్టులు	(58/2017)
మే	11	(మ)	: కుటుంబ సంక్షేమశాఖలో రేడియోగ్రాఫర్లు	(59/2017)
మే	11	(మ)	: కుటుంబ సంక్షేమశాఖలో పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారులు	(60/2017)

గమనిక: ఉ: ఉదయం, మ: మధ్యాహ్నం

ఏఎస్సై మోహన్‌రెడ్డి భార్య అరెస్టు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏఎస్ఐ మోహన్‌రెడ్డి అక్రమ వడ్డీ వ్యాపారం కేసు మరో మలుపు తిరిగింది. కరీంనగర్‌లోని బొమ్మకల్‌లో ఇబ్బందుల్లో ఉన్న స్థలాన్ని సెటిల్‌మెంటు చేస్తానని చెప్పి, కాజేసిన కేసులో మూడో నిందితురాలిగా ఉన్న మోహన్‌రెడ్డి భార్య బొబ్బల లతను అనిశా అధికారులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. అనిశా డీడీ టి.సుదర్శన్‌గౌడ్, సీఐ వేణుగోపాల్ వివరాల ప్రకారం..

కరీంనగర్‌కు చెందిన నాగమల్ల వెంకటనర్సయ్య 2013లో బొమ్మకల్ గ్రామ శివారులోని సుమారు 2.25 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. భూమిని అమ్మిన వ్యక్తికి అప్పులు ఉండటంతో అప్పులిచ్చినవారు వెంకటనర్సయ్య వద్దకు వచ్చి ఎందుకు కొన్నావని ఒత్తిడి చేశారు. దీంతో ఏఎస్సై మోహన్‌రెడ్డిని ఆశ్రయించాడు. తన వ్యక్తి పేరుపై రిజిస్ట్రేషన్ చేస్తే ఎవరూ ప్రశ్నించలేరని చెప్పి నమ్మించి.. బినామీ పులగం మల్లేశం పేరిట జీపీఏ చేశాడు. కొన్నాళ్లకు మోహన్‌రెడ్డి తనపై ఒత్తిడి పెరిగిందని కొంత ఖర్చవుతుందని వెంకటనర్సయ్యకు చెప్పి రూ.2.5లక్షలు తీసుకున్నాడు. మరికొన్ని రోజులకు సదరుస్థలంలో నిర్మాణాలు జరుగుతున్నాయని వెంకటనర్సయ్యకు తెలియడంతో వెళ్లి అక్కడున్న వారిని ప్రశ్నించాడు. ఈస్థలం మోహన్‌రెడ్డి భార్య బొబ్బల లత పేరిట ఉందని చెప్పడంతో కంగుతిన్నాడు. వెంటనే వెంకటనర్సయ్య మోహన్‌రెడ్డిని అడగ్గా.. ఒత్తిడి పెరగడం, అప్పులిచ్చినవారు హైకోర్టులో పిటిషన్లు వేయడంతో తన భార్య పేరిట రిజిస్ట్రేషన్ చేశానని చెప్పి రూ.5 లక్షలు ఇచ్చాడు. తన స్థలం రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల విలువ ఉంటుందని, ఈసొమ్ము సరిపోదనగా.. ఎక్కువ ఇచ్చేది లేదని చెప్పి మోహన్‌రెడ్డి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈవిషయమై 2017 అక్టోబరులో వెంకటనర్సయ్య అనిశా అధికారులను సంప్రదించాడు. వారు మోహన్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బొబ్బల లతపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఇద్దరిని అరెస్టు చేశారు. మోహన్‌రెడ్డి భార్య బొబ్బల లతను హైదరాబాద్‌లో అరెస్టు చేసి కరీంనగర్ అనిశా కోర్టులో హాజరుపర్చగా ఈనెల 28న వరకు రిమాండ్ విధించారు.





రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గవర్నర్ నరసింహన్ దంపతులు, ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో జగదీష్‌రెడ్డి, మధుసూదనాచారి, మహమూద్ అలీ, నాయిని నర్సింహారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, బండారు దత్తాత్రేయ తదితరులు ★ రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకలో పంచాంగాన్ని పఠిస్తున్న శ్రీధర శర్మ

తెలుగు సంస్కృతిని నవతరానికి అందిద్దాం

- తెలుగు భాష వర్ధిల్లాలి
- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- మంచి చెడులను భరిస్తూ ముందుకు సాగాలి: కేసీఆర్
- ఇది మానవత్వ నామసంవత్సరం: గవర్నర్
- రాజ్‌భవన్‌లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

ఈనాడు - హైదరాబాద్

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని నవతరాలకు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కోరారు. తెలుగు సహా ప్రాంతీయ భాషలో చదవడాన్ని ఉద్యోగార్హతగా చేయడం ద్వారా ఆయా భాషలకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. రాజ్‌భవన్‌లో శనివారం రాత్రి జరిగిన విళంబినామ సంవత్సర ముందస్తు ఉగాది ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడారు. ‘ప్రతి పండుగ వెనుక శాస్త్రీయ సందేశం ఉంటుంది. ఉగాది పచ్చడిలానే జీవితంలో షడ్రుచులుంటాయి. మన జీవితం, పండుగలు ప్రకృతిలో మమేకమై జీవించడం భారతీయ సంస్కృతిలో భాగం. మన చరిత్ర, సంస్కృతి తప్పనిసరిగా పాఠ్యాంశంగా ఉండాలి. తెలుగు భాష పరిరక్షణకు సీఎం కేసీఆర్ చొరవ తీసుకోవడం సంతోషదాయకం. విళంబి అంటే ఆలస్యం. ఆలస్యమైనా, ఆటుపోట్లు ఎదురైనా, సమస్యలున్నా వాటిని ఎదుర్కొంటూ కలిసి మెలిసి ముందుకు సాగుదాం’ అని వెంకయ్య అన్నారు.

తెలుగువారికి గొప్ప పండుగ: సీఎం కేసీఆర్

ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. “కాలం జరుగుతూనే ఉంటుంది. జీవితంలో కొంత మంచి వస్తుంది. కొంత చెడు వస్తుంది. అన్నింటినీ సహిస్తూ, భరిస్తూ, ఆనందాన్ని ఆస్వాదిస్తూ... దుఃఖాన్ని దిగమింగుతూ ముందుకు సాగాలి. తెలుగువారికి ఉగాది గొప్ప పండుగ. గతంలో రాజ్‌భవన్‌లో పండుగ లేదు. గవర్నర్ నరసింహన్ వచ్చాక కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. పండుగను, మన గౌరవాన్ని ఇనుమడింపజేస్తున్న ఆయనకు ధన్యవాదాలు. యావన్మంది తెలుగు ప్రజలు, అన్య సంస్కృతులు, అన్య భాషల ప్రజలు సుఖంగా, సంతోషంగా విలసిల్లాలి’ అన్నారు.

తెలుగు రాష్ట్రాలకు శుభం జరగాలి: గవర్నర్

గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ.. “కొత్త తెలుగు సంవత్సరంలో రెండు రాష్ట్రాల ప్రజలకు అంతా మంచే జరుగుతుంది. ఈఏడాది సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యం కలగాలి. ఈ సంవత్సరానికి మానవత్వ నామ సంవత్సరంగా పేరు పెడుతున్నాను. ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటాలి. శాంతి, సామరస్యాలను సాధించేందుకు కృషి చేయాలి.” అన్నారు. విళంబి నామసంవత్సరంలో ప్రతికూలాంశాలుంటాయని పంచాంగకర్త శ్రీవిద్యాశ్రీధరశర్మ పంచాంగ పఠనంలో చెప్పారు. పాలకులు, ప్రజలకు మధ్య ఒడిదుడుకులుంటాయన్నారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలుండవని, పంటలు పండేందుకు కురుస్తాయని చెప్పారు.

అంధ విద్యార్థినులకు రూ.లక్ష బహుమతి

రాజ్‌భవన్‌లో దేవనార్ అంధ పాఠశాల విద్యార్థినులు సీతాస్వయంవరం నాటకాన్ని ప్రదర్శించి ప్రశంసలు పొందారు. వారికి గవర్నర్ రూ.లక్ష బహుమతిని ప్రకటించి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందించారు. మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, శాసనసభాపతి మధుసూదనాచారి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, సీఎస్, డీజీపీ హాజరయ్యారు

నేడు ప్రగతి భవన్‌లో...

ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో ఉగాది ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది.



కన్నడ భక్తులతో దూరదృశ్య సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

బసవేశ్వరుడు నడయాడిన భూమి శ్రీశైలం

- ఉగాది యుగానికి ఆరంభం
- కన్నడ భక్తులకు వీడియో సమావేశం ద్వారా మోదీ సందేశం

ఈనాడు డిజిటల్, కర్నూలు: ఉగాది యుగానికి ఆరంభమని.. సరికొత్త ఆశలు, ఆకాంక్షలతో ప్రారంభమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రాత్రి వీడియో సమావేశం ద్వారా దిల్లీ నుంచి మోదీ కన్నడ, శివభక్తులకు సందేశమిచ్చారు. స్వామి, అమ్మవార్ల ఆశీర్వచనాలకు శ్రీశైలం దర్శించేవాడినని, సమయం లేక మిమ్మల్ని నేరుగా కలిసే అవకాశం లేనందున సాంకేతిక పరిజ్ఞానంతో మాట్లాడుతున్నానని అన్నారు. రుషులు, ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కోటి వందనాలు తెలిపారు. జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం ‘నభూతో నభవిష్యతి’ అని అభివర్ణించారు. అమ్మవారి శక్తిపీఠంతో పాటు ఇతర ఆధ్యాత్మిక పీఠాలెన్నో కొలువుదీరాయని ఆయన పేర్కొన్నారు. శ్రీశైల క్షేత్రం బసవేశ్వరుడు నడయాడిన ప్రాంతంగా అభివర్ణించారు. సుప్రసిద్ధ అల్లం ప్రభుదేవ్, అక్కమహాదేవి ఇక్కడే ఈశ్వరుడిని దర్శించుకున్నారని, హేమరెడ్డి మల్లమ్మ మల్లయ్య భక్తురాలిగా ఇక్కడికి వచ్చి పేరుగాంచారని గుర్తుచేశారు. శ్రీశైలం ఒక దివ్యక్షేత్రంగా ఆశీర్వచనాలు, ప్రేరణతోపాటు కొత్త శక్తిని ఇస్తుందన్నారు. ఏటా ఉగాది పర్వదినాన శ్రీశైలంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారని, దైవదర్శనానికి కర్ణాటక నుంచి వందల కి.మీ. కాలినడకన లక్షలాది భక్తులు వస్తారని పేర్కొన్నారు. సంస్కృతి, ఆధ్యాత్మికతను కాపాడింది రుషులు, ప్రజలేనని వివరించారు. మన పురాణ ఇతిహాసాల గురించి భవిష్యత్తు తరాలకు చేరకుండా స్వాతంత్ర్యం వచ్చాక తొలి పాలకులు అడ్డుపడ్డారని అన్నారు. దేశంలోని దుష్టశక్తుల నుంచి రక్షణ, దిశానిర్దేశం సూచించేందుకు కుంభమేళా తరహా జనజాగృతి సమ్మేళనాలు జరుగుతున్నాయన్నారు. శ్రీశైలంలో సైతం జనజాగృతి సమ్మేళనం జరుగుతోందని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఒకరినొకరు కలవడం, మాట్లాడుకోవడం, అర్థం చేసుకుని ఏకత్వంతో సంఘటితమవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఆయన కూలంకషంగా వివరించారు.


రిజర్వేషన్ల బిల్లుపై త్వరలో కేంద్రానికి వివరణలు

సిద్ధంచేసిన సంక్షేమ శాఖలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో ముస్లిం, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు బిల్లుపై కేంద్ర ప్రభుత్వ అభ్యంతరాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సమాధానాలు ఇవ్వనుంది. దీనిపై సంక్షేమ శాఖలు రూపొందించిన వివరణలు రాష్ట్ర న్యాయశాఖ ఆమోదం పొందాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతించిన వెంటనే వీటిని కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ(డీవోపీటీ)కు పంపించనున్నారు. శాసనసభ, మండలిలో ఏకగ్రీవ ఆమోదం అనంతరం ముస్లింలు, గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కేంద్రానికి పంపించింది. దీనిపై కొన్ని అభ్యంతరాలు తెలుపుతూ డీవోపీటీ రాష్ట్ర ప్రభుత్వానికి గత నెలలో లేఖ రాసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ సంక్షేమ శాఖల అధికారులు వివరణలను తయారు చేశారు. ముందుజాగ్రత్తగా న్యాయశాఖకు దీన్ని పంపించారు. దీనికి న్యాయశాఖ ఆమోదం తెలిపింది. ముస్లింలకు రిజర్వేషన్ల పెంపుపై అన్ని కోణాల్లో ఆలోచించి, శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వబోతున్నట్లు తెలిసింది. శాసనసభ తీర్మానంతోపాటు సుధీర్ కమిషన్, బీసీ కమిషన్ అధ్యయన వివరాలనూ దీనికి జత చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో ఎస్టీ జనాభా 9.08 శాతం కాగా.. అంతకంటే తక్కువగా రిజర్వేషన్లు ఉండరాదని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ రాసిన లేఖను సైతం కేంద్రానికి పంపే వివరణ ప్రతికి జత చేయనున్నారు.

జగన్‌పై కేసులన్నీ కొట్టేస్తారేమో..!

- ప్రధాని కార్యాలయంలో వైకాపా నాయకుల తిష్ఠ
- అందుకే కేసుల్లో ఈ సడలింపులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజం
- అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు పట్టుబట్టాలని ఎంపీలకు సూచన



ఈనాడు అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్ అనుచరులు ప్రధాని కార్యాలయంలోనే ఉంటున్నారని, దానికి బదులుగానే ఆయనపై కేసుల్లో సడలింపులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. ఇదంతా కుట్ర రాజకీయాల్లో భాగమేనని, రేపోమాపో జగన్‌పై ఉన్న కేసులన్నీ కొట్టేస్తారన్న ప్రచారమూ జరుగుతోందని తెలిపారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి శనివారం ఉదయం తెదేపా ఎంపీలు, శాసనసభ వ్యూహ కమిటీ ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వైకాపాను ఎవరూ నమ్మడం లేదని, అందుకే ఆ పార్టీ పెట్టిన అవిశ్వాసానికి స్పందన రాలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తెదేపా అవిశ్వాస తీర్మానం పెట్టిన గంటలోనే పలు పార్టీలు సానుకూలంగా స్పందించాయని, జాతీయ స్థాయిలో తెదేపాకు ఉన్న విశ్వసనీయతకు ఇదే నిదర్శనమని తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో సోమవారం ఓటింగ్‌కు పట్టుబట్టాలని, డివిజన్ అడగాలని సభ్యులకు సూచించారు. ఆరుగురు సభ్యుల ఎంపీల బృందం ఈ రెండు రోజులు దిల్లీలోనే ఉండాలని, అన్ని పార్టీల నేతలనూ వ్యక్తిగతంగా కలవాలని, తెదేపా ప్రతిపాదించిన అవిశ్వాసానికి మద్దతు కూడగట్టాలని సూచించారు. ‘ఇది అత్యంత కీలకమైన సమయం. ఎంపీలంతా మరింత చురుగ్గా, ఉత్సాహంగా పనిచేయాలి. అవిశ్వాసంపై మనం సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకున్నామని, మూడు పార్టీల మహాకుట్రను బయట పెట్టామని ప్రజల్లో చర్చ జరుగుతోంది’ అని తెలిపారు. ‘కేంద్రాన్ని ప్రశ్నించకుండా జగన్, పవన్ నన్ను విమర్శిస్తున్నారు. ఈ సమయంలో నన్ను బలహీనపరిచి ఎవరికి లాభం చేకూరుస్తున్నారు? దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపే చూస్తోంది. జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రజల గొంతు వినిపించాం. మనకు కావలసింది రాజకీయం కాదు. రాష్ట్రానికి న్యాయమే లక్ష్యం’ అని తెలిపారు. కేసుల మాఫీకే వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రధాని కార్యాలయంలో తిరుగుతున్నారని, కేంద్ర పెద్దలకు పాదాభివందనాలు, ప్రదక్షిణలు దానిలో భాగమేనని ఆరోపించారు. లోక్‌సభలో అశోక్‌గజపతిరాజు, రాజ్యసభలో వై.ఎస్.చౌదరి సమర్థంగా మన వాదన వినిపించారని, ఆ స్ఫూర్తిని కొనసాగించాలని, రాష్ట్రానికి న్యాయం జరిగేంత వరకు పోరాడాలని ఆదేశించారు. దిల్లీలో ఇప్పటికే పలు పార్టీల నేతలను కలిశామని, వారంతా మద్దతు ప్రకటించారని, రాష్ట్రానికి న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని అభిప్రాయపడుతున్నారని తెదేపా లోక్‌సభా పక్ష నేత తోట నరసింహం తెలిపారు. జాతీయ టీవీ ఛానళ్లలో జరుగుతున్న చర్చనూ ఎంపీ రామ్మోహన్‌నాయుడు ప్రస్తావించారు. ప్రధాని మోదీని విమర్శించకుండా.. చంద్రబాబు, లోకేష్‌లపై ఎందుకు ఆరోపణలు చేశారని ఒక టీవీ యాంకర్ పవన్‌కల్యాణ్‌ను ప్రశ్నించగా సమాధానం దాటవేశారని తెలిపారు. లోకేష్‌పై చేసిన ఆరోపణలకు రుజువులు చూపాలని అడిగినా జవాబివ్వలేదని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ‘ఆరోపణలు చేసిన మర్నాడే వాటి గురించి పవన్‌కల్యాణ్ వద్ద విలేకరులు ప్రస్తావించగా... అందరూ అంటున్నారు కాబట్టే తానూ అన్నానని బదులిచ్చారు. గతంలో సాక్షి పత్రికలో వచ్చిన పసలేని ఆరోపణల్నే పవన్ చేశారు. ప్రజలు వాటిని గమనిస్తున్నారు’ అని పేర్కొన్నారు. తెదేపా జాతీయ రాజకీయాల్లోకి వస్తోందని, ఫ్రంట్ ఏర్పాటుచేస్తోందంటూ జాతీయ ఛానళ్లు సమస్యను పక్కదారి పట్టించేలా ప్రచారం చేస్తున్నాయని సీఎం రమేష్ ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ‘రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడకుండా. . జాతీయ రాజకీయాలపై మీడియా దృష్టి పెట్టడం సరి కాదు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై జాతీయ మీడియాలో చర్చ జరిగేలా ఎంపీలు దృష్టి పెట్టాలి’ అని ముఖ్యమంత్రి సూచించారు.

అవిశ్వాసం చర్చకు వచ్చేనా!

లోక్‌సభ ముందుగానే నిరవధిక వాయిదాపడే అవకాశం

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంపై తెలుగుదేశం, వైకాపాలు ఇచ్చిన అవిశ్వాస తీర్మాన నోటీసులు లోక్‌సభలో చర్చకు రావడం కష్టమేనని తెలుస్తోంది. సభలో కొనసాగుతున్న నిరసనలను సాకుగా చూపి సభను వాయిదావేసే ఘటనలు ఇక ముందూ పునరావృతమయ్యే అవకాశం ఉంటుందని రాజకీయ పార్టీలు అంచనావేస్తున్నాయి. లోక్‌సభ ఈ నెల 23వ తేదీలోపు ఎప్పుడైనా నిరవధిక వాయిదా పడవచ్చని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి బడ్జెట్ మలి విడత సమావేశాలు ఏప్రిల్ 6వ తేదీ వరకు కొనసాగాలి. బడ్జెట్ పద్దులపై శాఖల వారీగా చర్చించడం, ఆర్థిక, ద్రవ్య వినిమయ బిల్లులపై సభ్యులు కూలంకషంగా చర్చించి ఆమోదించటానికి ఏప్రిల్ తొలివారం వరకు సమయం పడుతుందన్న ఉద్దేశంతో ఆ తేదీ వరకూ సభ కొనసాగించాలని నిర్ణయించారు. అయితే, ప్రత్యేక హోదా, రిజర్వేషన్లు, కావేరి నదీ యాజమాన్యమండలి, పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణాలపై తెలుగుదేశం, వైకాపా, తెరాస, ఏఐఏడీఎంకె, తృణమూల్‌కాంగ్రెస్‌లు నిరవధికంగా సభా మధ్యంలోకి వచ్చి ఆందోళన చేయడంతో ప్రభుత్వం చర్చ లేకుండానే 99 పద్దులను ఆమోదించేసింది. ఆర్థిక, ద్రవ్య వినిమయ బిల్లులు, గ్రాట్యుటీ పెంపు తదితరాలనూ అదే విధంగా గట్టెక్కించారు. బడ్జెట్‌పరమైన వ్యవహారాలన్నీ ముగిసిపోవడంతో ఈనెల 16న సభను నిరవధికంగా వాయిదా వేయొచ్చన్న ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ కారణంగానే వైకాపా, తెదేపాలు అవిశ్వాస తీర్మానాలను ముందే తీసుకొచ్చాయి. శుక్రవారం గందరగోళ పరిస్థితుల మధ్య సభను స్పీకర్ వాయిదావేయడంతో సోమవారం చర్చ కోసం ఆ పార్టీలు మళ్లీ నోటీసులిచ్చాయి. ఉగాది పర్వదినం సందర్భంగా స్పీకర్ సోమవారం మధ్యాహ్నం అన్ని పార్టీల ఎంపీలకు పార్లమెంటులో విందు ఏర్పాటు చేశారు. అంతకుముందే సభను వాయిదా వేస్తారేమోనన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో నెలకొంది. ఏఐఏడీఎంకె సభ్యులు సభామధ్యంలో నిలబడి ఆందోళన చేయొచ్చని, దాని ఆధారంగా స్పీకర్ అవిశ్వాస తీర్మానాలను తిరస్కరిస్తూ ఒకేసారి సభను నిరవధిక వాయిదా వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు.

అవిశ్వాస తీర్మానంతో ముప్పేమీ లేదు

కేంద్ర మంత్రి అనంతకుమార్ స్పష్టీకరణ

ఈనాడు, బెంగళూరు: తెలుగుదేశం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వల్ల కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ ఉనికికి ఏ విధమైన ముప్పులేదని పార్లమెంట్ సభా వ్యవహారాల మంత్రి అనంతకుమార్ అన్నారు. అవిశ్వాస తీర్మానం వీగిపోతుందన్నారు. కర్ణాటక విధానసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బెంగళూరు నగరంలో భాజపా నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధ్యమ ప్రతినిధులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించాక కేంద్రం ఎంతో ఉదారంగా రూ.24 వేల కోట్ల నిధుల్ని విడుదల చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ మనసులో ఏదో పెట్టుకుని అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి విడుదల చేయనన్ని నిధుల్ని కేంద్రం అందించిందన్నారు. ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్, వైకాపాలు ఆందోళన సాగిస్తుండటంతో తెలుగుదేశం ఎన్డీయే నుంచి విడిపోయినట్లు భావిస్తున్నామన్నారు.

పార్లమెంటులో అనవసర ఆందోళన: పార్లమెంటులో అన్ని అంశాల గురించి చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభలో అనవసరంగా ఆందోళనకు దిగుతున్నారని ఆరోపించారు.

అవిశ్వాసానికి మద్దతిస్తాం

- ఏపీ ప్రత్యేక హోదా హామీకి కట్టుబడి ఉన్నాం
- కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే వెల్లడి

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తామని కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు. శనివారం దిల్లీలో ఏఐసీసీ ప్లీనరీలో ఆయన మాట్లాడుతూ...ఏపీ ప్రత్యేక హోదా హామీకి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీలతో పాటు తననూ తెదేపా, వైకాపా సభ్యులు కలిసి ప్రత్యేక హోదాకు మద్దతివ్వాలని కోరారని ఖర్గే వెల్లడించారు. ఆ రెండు పార్టీలు ఇచ్చిన అవిశ్వాస నోటీసుపై చర్చను లోక్‌సభ ఎప్పుడు చేపట్టినా కాంగ్రెస్ మద్దతు ఉంటుందని ఖర్గే పునరుద్ఘాటించారు.

రాజకీయాల కారణంగా రజనీతో దెబ్బతింటున్న స్నేహం: కమల్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రముఖ నటుడు రజనీకాంత్‌తో తనకున్న స్నేహం రాజకీయాల కారణంగా దెబ్బతింటోందని, తమ మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతున్నాయని మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత, నటుడు కమల్‌హాసన్ పేర్కొన్నారు. కమల్ ఇప్పటికే పార్టీ ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. మరోవైపు రజనీకాంత్ తన అభిమానుల సంఘాలను సమన్వయపరిచి జిల్లాల వారీగా నిర్వాహకుల నియామకంలో తలమునకలై ఉన్నారు. వచ్చే నెల తమిళ సంవత్సరాది నాడు తన పార్టీ పేరును రజనీ ప్రకటిస్తారని సమాచారం. ఈ నేపథ్యంలో రాజకీయాల కారణంగా తమ మధ్య స్నేహం దెబ్బతింటోందని ఒక ఆంగ్ల పత్రికతో కమల్ మాట్లాడే సమయంలో వ్యాఖ్యానించారు. తనకు అన్ని మతాలు ఒకటేనని, రజనీ ప్రస్తావించిన ఆధ్యాత్మిక రాజకీయాలపై తనకు నమ్మకం లేదని పేర్కొన్నారు. సినిమాల్లోనూ తమ ఆలోచనలు వేరని గుర్తుచేశారు.

సీఆర్‌పీఎఫ్ జవానులు, మావోయిస్టుల మధ్య కాల్పులు

సాలేపల్లి గ్రామస్థుడ్ని అపహరించిన మావోయిస్టులు

బరగఢ్ (ఒడిశా), న్యూస్‌టుడే: ఒడిశాలోని బరగఢ్ జిల్లా పైక్‌మాల్ సమితి పొత్తర్‌ఖండి అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో సీఆర్‌పీఫ్ జవానులు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయి. పద్మపూర్ ఎస్‌డీపీఓ లక్ష్మీనారాయణ పండా మాట్లాడుతూ మావోయిస్టుల కదలికలపై అందిన సమాచారంతో సీఆర్‌పీఎఫ్ జవానులు శనివారం రాత్రి పొత్తర్‌ఖండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా సాలేపల్లి సమీపంలో మావోయిస్టులు వారిపై కాల్పులకు దిగారు. పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. అదే సమయంలో సాలేపల్లి గ్రామానికి చెందిన నవీన్ ప్రధాన్‌ను మావోయిస్టులు అపహరించుకుపోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, గాలింపులు చేపట్టామని ఎస్‌డీపీఓ వివరించారు.

తెరాస సర్కారు వైఫల్యాలపై ఉద్ధృత పోరాటం

- తెలంగాణ భాజపా నేతలకు అరుణ్‌సింగ్ పిలుపు
- కర్ణాటక ఎన్నికల తర్వాత ప్రత్యేక దృష్టిపెడతామని వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: తెరాస ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలపై పార్టీపరంగా చేస్తున్న పోరాటాలను మరింత ఉద్ధృతం చేయాలని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ పిలుపునిచ్చారు. 2019లో కేంద్రంలో మళ్లీ మోదీ సర్కారు రావడం ఖాయమని.. కర్ణాటక ఎన్నికల తర్వాత భాజపా జాతీయ నేతలు తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారని చెప్పారు. శనివారమిక్కడ తెలంగాణ భాజపా కోర్ కమిటీ సమావేశమైంది. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, అసెంబ్లీలో జరిగిన ఘటనలు, ప్రజాసమస్యలపై పార్టీపరంగా చేసిన పోరాటాల్ని రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అరుణ్‌సింగ్‌కు వివరించారు. ఎన్డీఏ నుంచి తెదేపా వెళ్లడం వల్ల ఎలాంటి నష్టం లేదని.. ఆంధ్రప్రదేశ్‌లో భాజపా బలోపేతానికి అవకాశం ఏర్పడిందని అరుణ్‌సింగ్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నెలాఖరులో 20 వేల మందితో బీసీ మహాసభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర నేతలు తెలిపారు.

నల్గొండ, అలంపూర్ స్థానాలకు ఉపఎన్నికలు జరిగితే పోటీచేయాలని, ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని భాజపా కోర్‌కమిటీ నిర్ణయించింది. పార్టీ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో పోలింగ్‌బూత్ స్థాయిలో 25 మంది కార్యకర్తల పేర్లను సిద్ధం చేయాలని.. అసెంబ్లీలవారీగా ‘నవసమ్మేళన సదస్సు’లు నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికల్లో ఓటింగ్‌కు భాజపా దూరంగా ఉంటుందని కె.లక్ష్మణ్ ‘ఈనాడు’తో పేర్కొన్నారు.

హైదరాబాద్ డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ జైన్‌కు భాభా స్మారక అవార్డు

ప్రదానం చేసిన కేంద్రమంత్రి హర్షవర్ధన్

దిల్లీ: ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్. ప్రకాశ్ చంద్ జైన్‌ను కేంద్ర మంత్రి హర్షవర్ధన్ ప్రతిష్ఠాత్మక హెచ్‌జె భాభా స్మారక అవార్డుతో సత్కరించారు. హైదరాబాద్‌లోని ‘రక్షణ పరిశోధన-అభివృద్ధి లాబొరేటరీ’(డీఆర్‌డీఎల్)కి చెందిన డాక్టర్ జైన్ ప్రత్యేకంగా ఎయిరోస్పేస్ ఇంజినీరింగ్ రంగంలో చేసిన విశేష పరిశోధనలు, కృషికి గుర్తింపుగా ఆయనను ఈ అవార్డుతో గౌరవించారు. ఇంఫాల్(మణిపూర్)లో జరుగుతున్న 105వ భారత సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా డాక్టర్.జైన్‌కు కేంద్రమంత్రి హర్షవర్ధన్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. సైన్స్ కాంగ్రెస్‌కు ప్రధాని మోదీ శుక్రవారం ఇంఫాల్‌లో ప్రారంభోత్సవం చేసిన విషయం ఈ సందర్భంగా గమనార్హం.

ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్
- మోదీని మొదట్నుంచి వ్యతిరేకిస్తున్నది తానేనని స్పష్టం
- చంద్రబాబుపై ఇప్పటికీ వ్యక్తిగతంగా గౌరవమేనని వ్యాఖ్య

ఈనాడు, అమరావతి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ స్వతంత్రంగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. విజయవాడలోని జనసేన పార్టీ సమన్వయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 2019 ఎన్నికల్లో మీ వైఖరి ఎలా ఉంటుంది? అని ప్రశ్నించగా ‘జగన్‌తో వెళ్లాలని, తెదేపాతోనే ఉండాలని అనేవారు తన మద్దతుదారుల్లోనూ ఉన్నారు. ఈసారిస్వతంత్రంగానే ఎన్నికలకు వెళ్లాలనేదే తన అభిప్రాయం’ అని తేల్చి చెప్పారు.

ప్రధానిని వ్యతిరేకిస్తున్నా

ప్రధానిపై విమర్శలు చేయడం లేదెందుకన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ‘ప్రధాని మోదీకి వ్యతిరేకంగా తాను ఎప్పట్నుంచో మాట్లాడుతున్నానన్నారు. ఆ రోజు అరుణ్ జైట్లీని ఉద్దేశించి ఆంగ్లంలో మాట్లాడటం వల్ల ఆ భావం జనానికి సరిగా చేరలేదేమోనన్నారు. ‘మన నాయకులు మోదీ గురించి మాట్లాడటానికి భయపడతారు కదా’ అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించిన ఆయన.. వెంకయ్యనాయుడిని ఎందుకు ఎవరూ విమర్శించడం లేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాపై మాట్లాడుతూ..జనసేనకు యువకులు, ఇతరుల మద్దతు ఉందని, వారిని సరైన మార్గంలో నడిపిస్తూ పోరాడతానన్నారు. ఇప్పటికే ఇదే అంశంపై పోరాడుతున్న సీపీఎం, సీపీఐ సహా..ప్రజాసంఘాలకు ఈ అంశంపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు.

సీఎంకు ఎప్పట్నుంచో చెబుతూనే ఉన్నా

తెలుగుదేశం ప్రభుత్వ విధానాలు, రాజధాని భూములు ఇతరత్రా అంశాలపై హఠాత్తుగా యూటర్న్ తీసుకోలేదని పవన్ చెప్పారు. ‘ఎప్పట్నుంచో ముఖ్యమంత్రికి నా అభిప్రాయాలు చెబుతూనే వస్తున్నా. చంద్రబాబుపై నాకు ఇప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉంది. నేను ఎప్పుడూ సమస్య పరిష్కారం కావాలనుకుంటా. రాజకీయం చేయాలనుకోను. అవసరమైనప్పుడే మాట్లాడతా. తూటాకు తూటాలా మాటకు మాట సమాధానం చెప్పాలనుకోను. సాంఘిక అసమానతల వల్లే విభజనకు బీజాలు పడ్డాయి. ఇప్పటికే ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో కొన్ని ప్రత్యేక భావనలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సామాజిక అసమానతలకు వీలు కల్పిస్తే ఇబ్బందులు ఏర్పడతాయనేదే నా భయం. రాజధాని అంటే అందరినీ కూడగట్టుకునేలా ఉండాలి తప్ప...కొందర్ని విస్మరించేదిగా ఉండకూడదు.’ అని అభిప్రాయపడ్డారు. ముందు కొంత భూమి తీసుకుని రాజధాని ఇలా ఉంటుందని చూపించి..తర్వాత విస్తరించుకుంటూ పోతే సరిపోతుంది కదా అన్నారు.

దక్షిణాది వివక్షపై

అప్పట్లో గాంధీనగర్‌లో మోదీని కలిసినప్పుడే దక్షిణాదిలో వేరుకుంపటి ఆలోచనలు ఏర్పడుతున్నాయని చెప్పానన్నారు. ఈ రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అదే మాట్లాడారన్నారు.

జనసేన న్యాయవిభాగానికి.. అంబేడ్కర్ పేరు

జనసేన న్యాయ విభాగానికి బి.ఆర్.అంబేడ్కర్ లీగల్ సెల్‌గా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ శనివారం నామకరణం చేశారు. విజయవాడలోని పార్టీ తాత్కాలిక కార్యాలయంలో శనివారం అమరావతికి చెందిన కొందరు న్యాయవాదులు పార్టీ అధినేతను కలిసి మద్దతు ప్రకటించారు. జనసేన అమరావతి లీగల్‌సెల్‌కు కొప్పెర కోటేశ్వరరావు, వెన్నా యతేంద్రకుమార్, బెల్లపు సత్యనారాయణ, పి.ఆర్.కె.కిరణ్, షేక్ సులేమాన్, బి.కమలకుమారిలు ప్రతినిధులుగా ఉంటారని జనసేన ఒక ప్రకటనలో పేర్కొంది.

ఫేస్‌బుక్‌లో ఇంటిదొంగలను పట్టే రహస్య పోలీసు

భారత అమెరికన్ అధికారి నాయకత్వం

లాస్ ఏంజిలెస్: ఫేస్‌బుక్ అంతర్గత సమాచారాన్ని మీడియాకు లీక్ చేసేవారిని గుర్తించి, శిక్షించేందుకు ఆ సంస్థ సీఈవో.. మార్క్ జుకర్‌బర్గ్ ఒక ‘రహస్య పోలీసు’ బృందాన్ని వినియోగిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీనికి భారత అమెరికన్ అయిన సోన్యా అహూజా నేతృత్వం వహిస్తున్నారు. జుకర్‌బర్గ్ వారంవారం సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఆ సందర్భంగా.. ఇంకా విడుదలకాని ఉత్పత్తుల వివరాలను, వాటి వ్యూహాలను వేలమంది ఉద్యోగులతో ఆయన పంచుకుంటుంటారు. 2015లో నిర్వహించిన ఇలాంటి సమావేశంలో.. సమాచారాన్ని లీకుచేసే వారి గురించి ఆయన ప్రస్తావించారు. వారిని గుర్తించి, ఉద్వాసన పలకనున్నట్లు పేర్కొన్నారు. చెప్పినట్టుగానే.. సదరు ‘లీకు’వీరుడిని గుర్తించి, వేటు వేసినట్లు జుకర్‌బర్గ్ ఓ వారం తర్వాత ప్రకటించారు. ఆ వ్యక్తిని ఎదురైన అనుభవాన్ని ఓ మాజీ ఉద్యోగి.. మీడియాకు వివరించారు. “పదోన్నతి ఇచ్చే నెపంతో అతడిని ఒక సమావేశానికి పిలిపించారు. అక్కడ.. అహూజా నేతృత్వంలోని ఫేస్‌బుక్ దర్యాప్తు బృందం అతడిని ప్రశ్నించింది. నిజానికి అతడు మీడియాకు సమాచారం లీక్ చేశాడని వారికి అప్పటికే తెలుసు. అతడు తీసుకున్న స్క్రీన్‌షాట్ రికార్డులు వారి వద్ద ఉన్నాయి. క్లిక్ చేసిన లింక్‌లనూ సేకరించారు. కంపెనీలో చేరడానికి ముందు అతడికి, ఒక జర్నలిస్టుకు మధ్య జరిగిన చాట్‌లు తమ వద్ద ఉన్నాయని వారు గట్టిగా చెప్పారు.



రోడ్లపై అప్పుడప్పుడు ఎర్ర బస్సులు ఆగిపోవడం మనకందరికీ తెల్సిన విషయమే. ఇటీవలి కాలంలో విమానాలు సైతం రన్‌వేలపై తరచు ఆగిపోతున్నాయి. ఇది ప్రయాణికులకు ఇబ్బంది కలిగించడమే కాదు.. పరిశ్రమకూ ఆందోళన కలిగిస్తోంది. విమానాలు గాలిలోకి ఎగిరాక సాంకేతిక లోపం తలెత్తితే, అత్యధిక సందర్భాల్లో ప్రాణాపాయం చోటుచేసుకుంటుంది. ఇలా చూసుకుంటే, రన్‌వే పైనే నిలిచిపోవడమే మంచిదనే వాదనా ఉంది. ఇంజిన్ లోపాలతో ముందస్తుగా ఆపేయడం సహజమే. అయితే రన్‌వే పైకి వచ్చాక విమానాలు ఆగిపోవడమే అనేక సందేహాలు రేకెత్తిస్తోంది. అసలు విమానం బయలుదేరే ముందే తగిన పరీక్షలు చేస్తున్నారా.. లేదా.. అన్నది ప్రధాన ప్రశ్న.

ప్రాణాలతో చెలగాటమేల..!!

● అకస్మాత్తుగా రన్‌వేపై ఆగిపోతున్న విమానాలు ● గాల్లో లోపం వస్తే ఇంతే సంగతులు ● విమానాలకు తగిన పరీక్షలు ప్రధానం ● జవాబుదారీ లోపించిన సంస్థలు

ఈనాడు వాణిజ్య విభాగం

విమాన ప్రయాణికులు ఏటేటా పెరుగుతున్నారు. 20 శాతం వార్షిక వృద్ధి రేటుతో పరుగులు తీస్తున్నామంటూ ఘనంగా చాటుతున్నాం. అయితే అదే సమయంలో సర్వీసుల కనుగుణంగా ప్రయాణికులకు ఇక్కట్లూ అధికమవుతున్నాయి. గత నాలుగైదేళ్లుగా చమురు ధరలు తక్కువగా ఉండటం, కొత్త విమాన సంస్థలు సేవలు ప్రారంభించడంతో నెలకొన్న పోటీవల్ల టికెట్ల ధరలు అందుబాటులో ఉండటంతో, మధ్యతరగతి వర్గీయులూ ఆకాశయాన బాట పట్టారు. ఉడాన్ కింద చిన్న నగరాలకు సైతం విమాన సేవలు ప్రారంభం కావడమూ ఇందుకు ఉపకరించింది. దేశీయంగా విమానాల సంఖ్య, వాటితో అందించే సర్వీసులు పెరుగుతున్న క్రమంలో.. అకస్మాత్తు నిలిపివేతలూ ఎక్కువవుతున్నాయి.

దూర ప్రయాణాలు చేసేవారు రాత్రిళ్లు బస్సుల్లో వెళ్తుంటారు. అర్ధరాత్రిళ్లు ఇంజిన్‌లో సమస్యలు ఏర్పడితే, కొన్ని బస్సులు ఆగిపోతున్నాయి. ప్రభుత్వరంగ ఆర్టీసీ అయితే, ప్రత్యామ్నాయ బస్సులు ఏర్పాటు చేసి, ప్రయాణికులను గమ్యానికి చేరుస్తోంది. ఇదేతరహా పరిస్థితి విమాన ప్రయాణికులకూ అనుభవంలోకి వస్తోంది. బయలుదేరే ముందే నిలిచిపోతున్న విమానాలు కొన్నయితే, ప్రయాణికులు ఎక్కి కూర్చుని, బయలుదేరాక, రన్‌వేపై ఆగుతున్నవి మరికొన్ని. అనంతరం ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూసినా, సంబంధిత విమానయాన సంస్థల సిబ్బంది కనీస సమాధానం ఇవ్వకపోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. వందల విమానాలతో రోజువారీ ఎక్కువ సర్వీసులు నిర్వహించే, విమానయాన సంస్థల తీరు కూడా ఇలానే ఉండటం గమనార్హం.

చౌక విమానాల్లో 90 శాతం పైనే సీట్ల భర్తీ

తక్కువ ఛార్జీలు ఉంటాయి కనుక చౌక విమానయాన సంస్థలు నడిపే విమానాల్లో సీట్లు అధికంగా భర్తీ అవుతున్నాయి. 6 నెలల ముందుగా కూడా టికెట్ కొనుగోలు చేసుకునే అవకాశం ఉండటం, అప్పుడు మరింత తక్కువ ఛార్జీకే లభిస్తుండటం వల్ల, ఎక్కువమంది కలిసి దూర ప్రయాణాలు చేయాలనుకున్నపుడు, వీటిని ఆశ్రయిస్తున్నారు. గత జనవరిలో దేశీయ విమానాల్లో 1.14 కోట్ల మంది ప్రయాణించారు. స్పైస్‌జెట్ విమానాల్లో 95 శాతం సీట్లు నిండగా, గోఎయిర్‌లో 90 శాతం, ఇండిగో-జెట్ లైట్ విమానాల్లో 89.7 శాతం చొప్పున సీట్లు నిండాయంటే వీటికి ఎంతగా ఆదరణ లభిస్తోందో అర్థమవుతుంది.

ఇంజిన్ సమస్యలే అధికం

దేశీయంగా రోజూ 1200 వరకు సర్వీసులను ఇండిగో, గో ఎయిర్ నిర్వహిస్తున్నాయి. ఈనెల 15 నుంచి 31 మధ్య, అంటే పక్షం రోజుల వ్యవధిలోనే ఈ రెండు సంస్థలు 626కు పైగా విమాన సర్వీసులు నిలిపివేయాలని నిర్ణయించాయి. వీటిలోనూ ఇండిగో సర్వీసులే 488. మార్చి 15 నుంచి 21 మధ్య రోజువారీ సర్వీసులు 36 చొప్పున ఇండిగో రద్దు చేసినట్లు సమాచారం. మార్చి 22-24 మధ్య రోజువారీ మరో 18 విమాన సర్వీసులు, మార్చి 25-31 మధ్య రోజూ 26 సర్వీసులు నిలిపివేయనుంది. గోఎయిర్ సంస్థ కూడా ఈనెల 15 నుంచి 22 మధ్య 138 విమాన సర్వీసులు నిలపాలని నిర్ణయించింది. ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లలో లోపాలు బయటపడటంతో ఏ320 నియో రకం 14 విమానాలను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిలిపివేయడం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు చెబుతున్నారు. ఇండిగో, గోఎయిర్ వద్ద ఇలాంటివి 45 విమానాలుండగా, దాదాపు మూడోవంతు ఆగిపోయాయి. ఇప్పటికే ఈ సర్వీసుల కోసం టికెట్లు కొనుగోలు చేసుకున్న ప్రయాణికులు ఎంతగా ఇబ్బంది పడతారో చెప్పనలవి కాదు. ఇప్పుడు కొత్తగా టికెట్లు కొనుగోలు చేయాలంటే, ఛార్జీలు బాగా అధికంగా ఉంటాయి. అనుకున్న సమయానికి వేరే విమాన సర్వీసులు ఉండకపోవచ్చు.

రోజూ విమానాల పరిశీలన ఇలా జరగాలి

విమానాల్లో తలెత్తే చిన్న లోపాల వల్ల వందల ప్రాణాలు ప్రమాదంలో పడటమే కాక, విమానయాన సంస్థలకు తీవ్ర అప్రతిష్ఠ వస్తుంది. సంబంధిత దేశాలకు వచ్చే విదేశీయులు కూడా స్థానిక విమానాల్లో ప్రయాణించేందుకు సుముఖత చూపరు. పర్యాటకం కూడా మందగిస్తుంది. ఇంతటి కీలకం కనుకే, విమానాలను రోజూ నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. విమానం ప్రతి సర్వీసు ముగిశాక, మళ్లీ బయలుదేరే ముందు కూడా సాధారణ పరీక్షలు జరుపుతారు. విమానంలో ప్రతి భాగాన్ని స్కాన్ చేసి, వివరాలను ఫ్లైట్ రికార్డరు నమోదు చేస్తుంది. రోజువారీ సర్వీసులు ముగియగానే, ఫ్లైట్ రికార్డర్ నుంచి డేటాను డౌన్‌లోడ్ చేసి, డీజీసీఏకు విమానయాన సంస్థలు పంపుతాయి. ఏవైనా లోపాలుంటే, సరిచేయాలని, పెద్దలోపమైతే విమానాన్ని నిలిపి వేయాలని డీజీసీఏ నుంచి ఆదేశాలొస్తాయి. ఇంజిన్ లోపం ఉందని గుర్తించడంతో, 14 విమానాలను డీజీసీఏ నిలిపివేయించిన సంగతి విదితమే. ఏ లోపం ఉన్నా, సర్వీసింగ్ చేసి, మళ్లీ డీజీసీఏకి నివేదించి, వారి అనుమతి పొందాకే విమానం బయలుదేరాల్సి ఉంటుంది. రోజు మధ్యలో చిన్న, చిన్న లోపాలు వెలుగుచూస్తే, సర్వీస్ ఇంజినీర్లు సరిచేసి, ధ్రువీకరించాక, విమానాలను బయలుదేరతీస్తుంటారు. రోజువారీ పరీక్షలను విమానయాన సంస్థల సిబ్బంది చేస్తుంటే, కాలావధి (పిరియాడికల్)లో డీజీసీఏ నిర్వహిస్తుంటుంది.

సమయమే ఉండటం లేదు

ప్రయాణికుల రద్దీ కనుగుణంగా తగినన్ని విమానాలు లేకపోవడం, ఉన్న వాటితోనే అధిక సర్వీసులు నిర్వహించాల్సి రావడంతో, రోజువారీ నిర్వహణ సేవల (మెయింట్‌నెన్స్)కు తగినంత సమయం ఉండటం లేదనే ఆవేదన సంబంధిత వర్గాల నుంచి వస్తోంది. కొన్ని విమానాలు అయితే రాత్రి 10 గంటల తరవాత విశ్రమించి, మళ్లీ ఉదయం 5 గంటలకే బయలుదేరాల్సి వస్తోంది. ఈ వ్యవధిలోనే వాటికి నిర్వహణ సేవలందించాలి. తక్కువ సమయం కనుక, ఆదరాబాదరా సేవతోనే సరిపెడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఇతర దేశాల్లో విమానాశ్రయాలు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పనిచేయవు. మన దేశంలో మాత్రమే అర్ధరాత్రిళ్లు కూడా రద్దీగా ఉంటాయి. ఈ ప్రభావం కూడా నిర్వహణ సేవలపై పడుతోందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక విమానయాన సంస్థ ముఖ్య అధికారి 'ఈనాడు'తో చెప్పారు.

డబ్బులు మాత్రమే తిరిగిస్తాం


చౌక విమానయాన సంస్థల విమాన సర్వీసులు రద్దయినపుడు, వీలుంటే మరో సర్వీసును ఎంచుకోమని సూచిస్తుంటారు. సాధారణంగా వీటి 'కాంట్రాక్ట్ ఆఫ్ క్యారేజ్' నిబంధనల ప్రకారం సర్వీస్ రద్దయినపుడు 'టికెట్ రుసుం వాపసు ఇస్తామని' మాత్రమే ఉంటుంది. అదే పూర్తిస్థాయి విమానయాన సంస్థలైతే, రద్దు ప్రకటించిన సమయం, విమాన ఆలస్యాన్ని బట్టి ప్రయాణికులకు అదనపు సదుపాయాలు కల్పించాల్సి వస్తుంది.

నిర్ణీత సమయంలో రుణాలు చెల్లిస్తాం

● క్యూఐపీ ద్వారా నిధులు సమీకరించాం

● కంపెనీ రేటింగ్ మళ్లీ పెరుగుతుంది: గాయత్రీ ప్రాజెక్ట్స్

ఈనాడు, హైదరాబాద్: బ్యాంకులకు తిరిగి చెల్లించాల్సిన రుణాల్లో జాప్యాన్ని అధిగమించడానికి అర్హులైన సంస్థాగత మదుపర్లకు షేర్లను (క్యూఐపీ) జారీ చేయడం ద్వారా నిధులు సమీకరిస్తున్నామని గాయత్రీ ప్రాజెక్ట్స్ వెల్లడించింది. ఈ నెలలో క్యూఐపీ ద్వారా సమీకరించిన రూ.200 కోట్లను వచ్చే 3-4 రోజుల్లో బ్యాంకుల రుణాలను తీర్చడానికి వినియోగించనున్నామని తెలిపింది. కేర్ రేటింగ్ సంస్థ గాయత్రీ ప్రాజెక్ట్స్ రేటింగ్‌ను 'డి'కి తగ్గించింది. ఈ నేపథ్యంలో బ్యాంకులకు రుణాలను తిరిగి చెల్లించడంలో జాప్యం జరగడం వల్ల కేర్ రేటింగ్ ఏజెన్సీ రేటింగ్‌ను తగ్గించిందని, వచ్చే వారంలో రుణాల చెల్లింపులు గాడిలోపడతాయని, మళ్లీ రేటింగ్ పెరుగుతుందని కంపెనీ పేర్కొంది. వ్యాపారంలో వృద్ధి, గతంలో భారీ పెట్టుబడులు పెట్టి చేపట్టిన విద్యుత్, రహదారుల ఆస్తుల నుంచి ప్రతిఫలాలు రాకపోవడం వంటి కారణాల వల్ల రుణ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత కాల పరిమితిలో రుణాలను తిరిగి చెల్లించలేక పోతున్నామని కంపెనీ వివరించింది. అసెట్ లైట్ విధానాన్ని అనుసరించడానికి గత మూడేళ్లలో అనేక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కేవలం ఈపీసీ ప్రాజెక్టులపైనే దృష్టి పెడుతున్నామని, 2017, మార్చి 31 నాటికి స్థూల రుణాలు రూ.2,069 కోట్లు ఉండగా.. 2018, ఫిబ్రవరి నాటికి రూ.2028 కోట్లకు తగ్గాయని తెలిపింది.



కోడి గుడ్లు

17న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	330	వరంగల్	332
చిల్లరగా (ఒక గుడ్డు)	3.90	విశాఖపట్నం	325
బెంగళూరు	365	చెన్నై	370
18వ తేదీకి		చిత్తూరు	363
విజయవాడ/గోదావరి	317	నమక్కల్	360

ఆడిటర్ల వైఫల్యం కాదు

● సీఏల పాత్ర పరిమితం ● నియంత్రణ వ్యవస్థ పటిష్ఠం కావాలి ● పీఎన్‌బీలో మోసంపై ఐసీఏఐ ప్రతినిధులు

ఈనాడు, హైదరాబాద్: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)లో జరిగిన మోసం బ్యాంకింగ్ నియంత్రణ చట్టాన్ని సరిగ్గా అమలు చేయకపోవడం, నియంత్రణ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల జరిగిందని, చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) విఫలం వల్ల జరిగిందనడం సరికాదని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) మాజీ ప్రెసిడెంట్ ఎం. దేవరాజా రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఆర్థిక శాఖ, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని చెప్పారు. సీఏలు ఆడిట్ విధులను మాత్రమే నిర్వహిస్తారని, నగదు పుస్తకం, లెడ్జర్‌లో సమాచారం అకౌంటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉందా లేదా అని మాత్రమే పరిశీలిస్తారని, ఆడిటింగ్, పరిశోధన (ఇన్వెస్టిగేషన్)కు తేడా ఉందని, పరిశోధనకు ఒక అధికారం ఉంటుందని, అటువంటి అధికారం ఐసీఏఐకి, అడిటర్లకు లేదని అభిప్రాయపడ్డారు. బ్యాంకు ఆడిట్‌పై సీఏలకు అవగాహన కల్పించడానికి ఐసీఏఐకి చెందిన దక్షిణ భారత ప్రాంతీయ కౌన్సిల్ (సిర్క్), హైదరాబాద్ శాఖ సెమినార్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పీఎన్‌బీ కుంభకోణంపై ఐసీఏఐను, ఆడిటర్లను తప్పు పట్టడం సరికాదని, బ్యాంకులో ఉద్యోగులు మోసపూరితంగా వ్యవహరించినందు వల్ల జరిగిన మోసాన్ని గుర్తించడంలో చార్టర్డ్ అకౌంటెంట్ల పాత్ర చాలా పరిమితంగా ఉంటుందని దక్షిణ భారత ప్రాంతీయ కౌన్సిల్ (సిర్క్) ఛైర్మన్ అడుసుమిల్లి వేంకటేశ్వరరావు తెలిపారు. సీఏలు ఫైనాన్షియల్ సలహాదారులు మాత్రమేనని, అన్ని పత్రాలను 100 శాతం పరిశీలించడం సాధ్యం కాదని, అందుకు తగిన సమయం ఉండదని అభిప్రాయపడ్డారు. ఇటువంటి మోసాలను ఎప్పటికప్పుడు పసికట్టాల్సింది ఆయా బ్యాంకుల్లోని వ్యవస్థలేనని, రిజర్వు బ్యాంకు కూడా తనిఖీలు చేయాల్సి ఉందన్నారు. బ్యాంకు అధికారులు, వ్యాపారులు ఏకమై అవకతవకలు చేస్తే అవి ఆడిటింగ్‌లో బయటపడవన్నారు. ఆర్థిక మంత్రి కూడా చార్టర్డ్ అకౌంటెంట్లు విఫలమయ్యారని అనడం సరికాదని వేంకటేశ్వరరావు అన్నారు. ఒకరు, ఇద్దరు తప్పు చేస్తే.. అందరికీ దాన్ని అన్వయించరాదని, ఎంతో బాధ్యతతో సీఏలు తమ విధులను నిర్వహిస్తున్నారని చెప్పారు. రుణాలు ఇవ్వడానికి అర్హత లేదని ఆడిటర్లు సూచించినప్పటికీ.. బ్యాంకులు కొంత మందికి రుణాలు ఇస్తున్నాయని వివరించారు. వివిధ అంశాల్లో సీఏలకు అవగాహన పెంచడానికి సిర్క్ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు.

హడావుడిగా నెఫ్రాకు ఆమోదం..

నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (నెఫ్రా) ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం హడావుడిగా ఇటీవల ఆమోదం తెలిపిందని, దీని ద్వారా ఇటువంటి మోసాలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తోందని దేవరాజా రెడ్డి చెప్పారు. అయితే.. ఇది సమస్యకు పరిష్కారం కాదన్నారు. ఐసీఏఐ చట్టం ప్రకారం కౌన్సిల్‌లో 8 మంది ప్రభుత్వ నామినీలు ఉండాలని, వీరిని నియమించడంతోపాటు ఐసీఏఐలోని నాణ్యత సమీక్ష బోర్డును బలోపేతం చేస్తే.. పరిస్థితులు మెరుగుపడతాయని చెప్పారు. ఆడిటర్లు కూడా సాంకేతిక పరిజ్ఞానం, బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని, పత్రాలను పరిశీలించకుండా సంతకాలు చేయరాదని తెలిపారు.

వాహన బీమా.. కాస్తంత ఉపశమనం

● 'థర్డ్ పార్టీ'కి ఊరట ● చిన్న వాహనాలకు తగ్గిన భారం ● కొత్త ప్రీమియం రేట్లను ప్రతిపాదించిన ఐఆర్‌డీఏ

రోడ్డుపై వాహనం తిరగాలంటే వాహన బీమా ఉండాల్సిందే. అది పూర్తి స్థాయి బీమాయా.. కేవలం థర్డ్ పార్టీ బీమాయా.. అన్నది వాహనదారు ఇష్టం.. పూర్తి స్థాయి బీమా విషయంలో వాహనాన్ని బట్టి ఎంత ప్రీమియం వసూలు చేయాలనే విషయాన్ని బీమా సంస్థలు చూసుకుంటాయి. థర్డ్ పార్టీ బీమా ప్రీమియాన్ని బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) నిర్ణయిస్తుంటుంది. గత నాలుగైదేళ్లుగా ఈ బీమా ప్రీమియాన్ని పెంచుకుంటూ వచ్చిన ఐఆర్‌డీఏ ఈసారి మాత్రం కాస్త ఊరట కల్పించిందనే చెప్పొచ్చు.

అమల్లో ఉన్న బీమా పాలసీ ఉంటేనే వాహనాన్ని రోడ్డు మీద తిప్పాలనేది మోటార్ వాహనాల చట్టం నిబంధన. కాబట్టి, తప్పనిసరిగా కనీసం థర్డ్ పార్టీ బీమానైనా తీసుకునేందుకు చూస్తుంటారు వాహనదారులు. అయితే, గత నాలుగైదేళ్లుగా ఈ ప్రీమియం రేట్లు 30-40 శాతం వరకూ పెరిగాయి. ఇది వాహన యజమానులకు ఆందోళన కలిగిస్తూ వస్తోంది. ఏప్రిల్ 1 నుంచి మళ్లీ ప్రీమియం రేట్లు మారబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఐఆర్‌డీఏ విడుదల చేసిన ప్రతిపాదిత ముసాయిదాలో కొన్ని విభాగాల్లో ప్రీమియం కొంత మేరకు తగ్గించింది. కొన్నింటికి పెంచింది. చిన్న వాహనాలకు కాస్త ఊరట కల్పించడంతో. . ప్రీమియం అధికంగా ఉందని భావించి, అసలు బీమానే తీసుకోని వారు ఒకసారి ఆలోచించే అవకాశాన్ని కల్పించింది. దీంతోపాటు.. పూర్తి స్థాయి బీమా పాలసీలనూ తక్కువ ధరకే తీసుకు రావాల్సిన అవసరం ఉందని ఐఆర్‌డీఏ సాధారణ బీమా సంస్థలకు సూచించింది.

ద్విచక్రవాహనాలకు..

ఐఆర్‌డీఏ కొత్తగా ప్రతిపాదించిన రేట్ల ప్రకారం

సీసీ	ప్రస్తుత ప్రీమియం	కొత్త ప్రీమియం
75 సీసీలోపు	రూ.569	రూ.427
75-150 సీసీ మధ్య	రూ.720	రూ.720
150-350 సీసీ మధ్య	రూ.887	రూ.985
350 సీసీపైన	రూ.1,019	రూ.2,323

350సీసీ పైన వాహనాలపై రేట్ల పెంపు కాస్త ఇబ్బందికరమే కానీ, ఎక్కువ మంది ఉపయోగించే 75-150సీసీ విభాగంలో మార్పులు చేయకపోవడం, గతంతో పోలిస్తే చిన్న వాహనాలకు బీమా ప్రీమియం తగ్గడం కొంత ఊరట కల్గించే విషయమే.

కార్ల మాటేమిటి?

చిన్న కార్ల విషయంలో ప్రతిపాదిత ప్రీమియం రేట్లు కాస్త తక్కువగానే ఉన్నాయి.

సీసీ	ప్రస్తుత ప్రీమియం	కొత్త ప్రీమియం
1000 సీసీ లోపు	రూ.2,053	రూ.1,850
1000-1500 సీసీ	రూ.2,863	రూ.2863
1500 సీసీకి పైన	రూ.7,890	రూ.7890



ప్రీమియం పెంచకూడదని ఐఆర్‌డీఏ ప్రతిపాదించడాన్ని మంచి పరిణామంగానే విశ్లేషిస్తున్నారు బీమా నిపుణులు. గతంతో పోలిస్తే ఇప్పుడు వాహన బీమా 15శాతం సేవా పన్ను నుంచి 18శాతం జీఎస్‌టీ పరిధిలోకి రావడం వల్ల దాదాపు 3శాతం నికరంగా బీమా ప్రీమియం పెరిగినట్లే అవుతోంది. ఇంకా పెంచితే ఇది వాహనదారుల జేబుకు భారంగా మారుతుంది. అలాంటప్పుడు, ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లోని చాలా వాహనాలు బీమాకు దూరంగా ఉండే అవకాశం ఉందని వారంటున్నారు. ఇది కొత్త చిక్కులకు దారి తీసే ప్రమాదముందని భావిస్తున్నారు.

అద్దె కార్ల భారం తగ్గింది

ఇటీవలి కాలంలో అద్దె కార్లకు గిరాకీ బాగా పెరిగింది. అద్దె కార్లను వాడే వారి సంఖ్య పెరగడంతో ఈ రంగం వేగంగా విస్తరిస్తోంది. దీంతోపాటు పోటీ కూడా పెరిగింది. మోటార్ ట్యాక్సీలకు సంబంధించి ఈ ఏడాది ప్రీమియం ధరలను తగ్గించాలని ఐఆర్‌డీఏ ప్రతిపాదించింది.

సీసీ	ప్రస్తుత ప్రీమియం	కొత్త ప్రీమియం
1000 సీసీ లోపు	రూ.6,396	రూ.5,437
1000-1500 సీసీ	రూ.8,408	రూ.7,147
1500 సీసీకి పైన	రూ.11,144	రూ.9,472

గత నాలుగైదేళ్లుగా థర్డ్ పార్టీ బీమా ప్రీమియాలు క్రమంగా పెరుగుతుండటంతో వాహనదారులకు భారం పెరుగుతోంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి కొన్ని విభాగాల్లో ప్రీమియం తగ్గడం, కొన్ని అలాగే ఉండటం మంచి పరిణామమే. ప్రస్తుతం ఉన్న ధరలను అటు వాహనదారులూ అంగీకరించారనే భావించవచ్చు. బీమా కంపెనీలకు కూడా ఈ ప్రీమియాలతో పెద్దగా నష్టం లేదు. ఒక రకంగా చెప్పాలంటే.. ఇప్పుడు ఈ ప్రీమియాలు స్థిరీకరణ దశకు చేరుకున్నాయనుకోవచ్చు. గమనించాల్సిన విషయం ఏమిటంటే.. ఇవన్నీ కూడా ప్రతిపాదనలే. అసలు ప్రీమియం ఎంత అన్నది తేలాలంటే నెలాఖరు వరకూ ఆగాల్సిందే!

– ఈనాడు, హైదరాబాద్

ఆన్‌లైన్‌లో ఆధార్ వెల్లడి సమయంలో జాగ్రత్త

యూఐడీఏఐ

దిల్లీ: ఆధార్ సంఖ్య లేదంటే ఇతర వ్యక్తిగత సమాచారం ఏదైనా ఆన్‌లైన్ ద్వారా వెల్లడించే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని యూఐడీఏఐ వెల్లడించింది. మేరా ఆధార్, మేరీ పెహచాన్ అని గూగుల్‌లో అన్వేషిస్తే పీడీఎఫ్ రూపంలో ఆధార్‌ను పొందొచ్చంటూ వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని యూఐడీఏఐ తెలిపింది. ఆధార్ కార్డుల ప్రచురణ, వివరాలను నెట్‌లో పెట్టడం ద్వారా కొంత మంది పాల్పడుతోన్న అనైతిక కార్యకలాపాలతో తమకు సంబంధం లేదని పేర్కొంది. అయినా ఇప్పటివరకు యూఐడీఏఐ డేటాబేస్ నుంచి ఏ ఒక్కరి ఆధార్ కార్డు వివరాలు బయటకు వెళ్లలేదని స్పష్టం చేసింది. 'ఒక వ్యక్తి గుర్తింపు పత్రం ఆధారంగా మోసం చేయాలంటే ఆధార్ కార్డు ఒక్కటే ఉంటే సరిపోదు. కనుపాప, వేలిముద్రలు లాంటి బయోమెట్రిక్ చిహ్నాలు కూడా సరిపోవాల్సి ఉంటుంద'ని యూఐడీఏఐ వివరించింది. ఎవరైనా అనధికారికంగా ఒక వ్యక్తి సమాచారాన్ని నెట్‌లో పెడితే స్వేచ్ఛా హక్కుల భంగం కింద సివిల్ కేసును ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది.

కనీస మద్దతు ధరపై దుష్ప్రచారం

- విపక్షాలు గందరగోళం చేస్తున్నాయి
- ఎంఎస్‌పీ నిర్ధారణలో పరిగణనలోకి అన్ని ప్రధాన ఖర్చులు
- రైతులకు లబ్ధి చేకూర్చేందుకు అన్ని చర్యలూ తీసుకుంటాం
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటన

దిల్లీ

ఉత్పాదక ఖర్చులతో పోలిస్తే పంటలకు 1.5 రెట్ల మేర కనీస మద్దతు ధరను నిర్ధారించాలని బడ్జెట్‌లో నిర్ణయించడంపై విపక్షాలు గందరగోళాన్ని వ్యాప్తి చేస్తున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. మద్దతు ధరను ప్రకటించే సమయంలో.. రైతులకు అయిన అన్ని ప్రధాన వ్యయాలనూ పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూలీలు, సొంత లేక అద్దెకు తెచ్చిన యంత్రాలు, పశువులపై పెట్టిన ఖర్చు, విత్తనాలు, ఎరువులు, సాగునీటికైన వ్యయం, పెట్టుబడిపై వడ్డీ, కౌలు తదితరాలను లెక్కలోకి తీసుకుంటామన్నారు. రైతులు, వారి కుటుంబ సభ్యులు పెట్టిన శ్రమనూ పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ఎస్ఎస్‌పీ కింద రైతులకు ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం కలసి పనిచేస్తుందని చెప్పారు. శనివారం ఇక్కడ జరిగిన 'కృషి ఉన్నతి మేళ-2018'లో ప్రధాన మంత్రి పాల్గొన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టడాన్ని రైతులు మానుకోవాలని, కాలుష్యాన్ని నియంత్రించడం కోసం ఇది అవసరమని ఆయన సూచించారు. వంట నూనె దిగుమతులను తగ్గించడానికి నూనెగింజల సాగును పెంచాలని కోరారు. 2022 నాటికి యూరియా వినియోగాన్ని కనీసం సగానికి తగ్గించాలన్నారు. వ్యవసాయ మార్కెటింగ్‌ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మోదీ చెప్పారు. గ్రామీణ మార్కెట్లను వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చెందిన టోకు మార్కెట్లతోను, అంతర్జాతీయ మార్కెట్‌తోను అనుసంధానించి రైతులు ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి బడ్జెట్‌లో గ్రామీణ చిల్లర వ్యవసాయ మార్కెట్లను తెరపైకి తెచ్చినట్లు పేర్కొన్నారు. సహకార సంఘాల తరహాలో వీటినీ ఆదాయ పన్ను నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు. సేంద్రియ ఉత్పత్తుల కోసం ఈ-మార్కెటింగ్ పోర్టల్‌నూ మోదీ ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ సంస్కరణల్లో ఇదో కొత్త అధ్యాయమని ఆయన తెలిపారు. దీనివల్ల రైతులకు భారీ ప్రయోజనం కలుగుతుందన్నారు. పెట్టుబడి ఖర్చును తగ్గించేందుకు భూసార కార్డు, యూరియాకు వేపపూత వేయడం, రూ.80వేల కోట్లతో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడం వంటి చర్యలను ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఫలితంగా రైతుల ఆదాయంపై ప్రభావం పడుతోందని చెప్పారు. వీటి పరిష్కారానికి ప్రభుత్వం ఒక సమగ్ర వైఖరితో ముందుకెళుతోందన్నారు. ఆదాయాన్ని పెంచుకునేందుకు తేనెటీగల పెంపకం, సౌర సేద్యం, సేంద్రియ సేద్యం, వెదురు సాగు, జీవవ్యర్థాల నిర్వహణ వంటివి చేపట్టాలని రైతులను కోరారు. వ్యవసాయదారుల సంక్షేమానికి కేంద్రం రూపొందించిన నమూనా చట్టాలను అమలు చేయాలని రాష్ట్రాలను మోదీ కోరారు. రైతులకు ఆధునిక విత్తనాలు, అవసరమైన విద్యుత్ లభించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కృషి ఉన్నతి మేళా వల్ల అన్నదాతలకు ప్రయోజనం కలుగుతోందా లేదా అన్నది విశ్లేషించాలని వ్యవసాయ శాఖకు సూచించారు. ఈ సందర్భంగా 25 కృషి విజ్ఞాన్ కేంద్రాలకూ మోదీ శంకుస్థాపన చేశారు. కృషి కర్మాన్ అవార్డు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ కృషి విజ్ఞాన్ ప్రోత్సాహన్ పురస్కార్‌లను అందజేశారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ మాట్లాడుతూ.. రైతు నాయకులు రాజకీయాల్లోకి వస్తున్నారని, వీరు కేవలం వ్యవసాయ సంబంధ అంశాలను లేవనెత్తడమే కాకుండా పథకాల అమలులో ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ సంస్థలు 800కుపైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు.



శనివారం దిల్లీలో జరిగిన 'కృషి ఉన్నతి మేళా'లో ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రధాని మోదీ

నవభారత నిర్మాణం మోదీతోనే సాధ్యం

దిల్లీ: కాంగ్రెస్ ప్లీనరీ వేదికగా ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి అసత్యాలను వెదజల్లుతున్నారని భాజపా నేతలు మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం ముద్ర పథకం ద్వారా 11 కోట్ల మందికి స్వయంఉపాధి కల్పించిందని, 2018-19 కేంద్ర బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట వేసిందని భాజపా నేత, కేంద్ర మంత్రి షానవాజ్ హుస్సేన్ ట్వీట్ చేశారు. "అలసిపోయింది దేశం కాదు...మీ కాంగ్రెస్ పార్టీనే. రోజురోజుకూ మీ పార్టీ పనితీరు తీసికట్టుగా ఉంది. పునర్‌నిర్మాణం దిశగా, నవభారతం నిర్మాణ దిశగా దేశం పయనిస్తోంది"అని రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలోనే దేశ పునర్నిర్మాణం సాధ్యమని స్పష్టంచేశారు. భాజపా నేత పి.మురళీధర్‌రావు మరో ట్వీట్‌లో...."ఎన్డీయే నుంచి తెదేపా వైదొలగినంత మాత్రాన భాజపాకేమీ నష్టంలేదు. తెదేపా నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గానీ, ఆ పార్టీకి గానీ ఏ మాత్రం ఉపయోగపడదు. ఏపీ అభివృద్ధికి భాజపా కట్టుబడి ఉంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తాం. త్వరలోనే అక్కడ భాజపా బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు.

మహారాష్ట్రలో నీరవ్ భూములను 'తిరిగి స్వాధీనం' చేసుకున్న రైతులు

ముంబయి: మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో పీఎన్‌బీ కుంభకోణం ప్రధాన నిందితుడు నీరవ్ మోదీకి చెందిన భూములను.. రైతులు 'తిరిగి స్వాధీనం' చేసుకున్నారు. నీరవ్‌కు చెందిన ఫైర్‌స్టార్ సంస్థ కొన్నేళ్ల క్రితం వీటిని రైతుల నుంచి కొనుగోలు చేసింది. పీఎన్‌బీకి రూ.11.4వేల కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టిన అతడు.. విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ జప్తు చేసిన నీరవ్ ఆస్తుల్లో ఖండాలాలోని ఈ భూములు కూడా ఉన్నాయి. అయితే అప్పుడు తక్కువ ధరలకే తమ భూములను నీరవ్ పొందాడని ఆరోపిస్తూ.. దాదాపు 200 మంది రైతులు ఇక్కడకు చేరుకుని శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొంత మేర భూభాగాన్ని ట్రాక్టర్‌తో దున్నారు. త్వరలోనే మొత్తం 125 ఎకరాలను సాగు చేసుకుంటామని పేర్కొన్నారు. "ఎకరాకు దాదాపు రూ.15వేలు చొప్పున చెల్లించి ఈ భూములను తీసుకున్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న పరిహారమే.. ఎకరాకు రూ.20 లక్షల దాకా ఉంది" అని నిరసనలో పాల్గొన్న వ్యక్తి తెలిపారు. ఇటు అవాంఛనీయ ఘటనలేవీ జరిగినట్లు తమ దృష్టికి రాలేదని స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు.

ఇంటిని ఢీకొట్టిన విమానం: పది మంది దుర్మరణం

మనీలా: ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా శివార్లలో ఓ ఇంటిని శనివారం చిన్న విమానం ఢీకొట్టింది. దీంతో పది మంది మృత్యువాతపడ్డారు. జంట ఇంజిన్లుండే ఈ పైపర్ 23 అపాచీ విమానాన్ని లైట్ ఎయిర్ ఎక్స్‌ప్రెస్ సంస్థ నడుపుతోంది. ప్లారిడెల్ విమానాశ్రయం నుంచి ఇది ఉదయం బయలుదేరింది. దీనిలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురున్నారు. లుజాన్ నగరానికి వెళ్తుండగా అదుపుతప్పి ఓ ఇంటిని ఇది ఢీకొట్టింది. దీంతో ఇంటిలో నివాసముంటున్న ఐదుగురితోపాటు విమానంలో ప్రయాణించిన ఐదుగురూ మరణించారు. '80ఏళ్ల వృద్ధురాలి నివాసాన్ని విమానం ఢీకొట్టింది. దీంతో ఇల్లు కాలిపోయింది. విమానమూ పూర్తిగా శిథిలమైంది'అని ఫిలిప్పీన్స్ పౌర విమానయానం అధికార ప్రతినిధి ఎరిక్ అపోలోనియో తెలిపారు.

ప్రగతి గణనీయం: అసమానతలూ యథాతథం!

నోబెల్ గ్రహీత పాల్ క్రగ్‌మన్

దిల్లీ: ఆర్థిక ప్రగతి విషయానికి వచ్చేసరికి గత 30 ఏళ్లలో భారతదేశం గణనీయంగా ముందడుగేసింది. ఒక్కమాటలో చెప్పాలంటే గ్రేట్ బ్రిటన్ 150 ఏళ్ల వ్యవధిలో సాధించిన ఆర్థికాభివృద్ధిని భారతదేశం గత 30 ఏళ్లలోనే సుసాధ్యం చేయగలిగిందని నోబెల్‌గ్రహీత పాల్ క్రగ్‌మన్ అభిప్రాయపడ్డారు. అసలు భారత ప్రగతి కథే అత్యంత విశిష్టమైనదని ఆయన శనివారం నాడిక్కడ పేర్కొన్నారు. సేవా వాణిజ్య ప్రపంచీకరణకు పుష్కలమైన అవకాశాలున్నాయి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఈ స్థాయి పురోగతి కనపడదు. అదే భారత ప్రగతికి పెద్ద ఆశాకిరణం అని ఆయన 'న్యూస్ 18 రైజింగ్ ఇండియా శిఖరాగ్ర సదస్సు' సందర్భంగా పేర్కొన్నారు. ఒకప్పుడు సేవలు కేవలం స్థానికంగా మాత్రమే అందుబాటులో ఉంటాయన్న అభిప్రాయం ఉండేది. ఎగుమతి సాధ్యం కాదనే అభిప్రాయాలూ వ్యక్తమయ్యేవి. కానీ..., భారత దేశం ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేసిందని క్రగ్‌మన్ పేర్కొన్నారు. అయితే, అవినీతి సమస్యలు కొన్ని ఉన్నాయి. ఆర్థిక అసమానతలనేవి కొనసాగుతూనే ఉన్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. సంపద అనేది సమానంగా పంపిణీ కావడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

వలసదారుల పడవ మునక: 16 మంది మృతి

ఏథెన్స్: వలసదారులు ప్రయాణిస్తున్న ఓ పడవ ఏజియన్ సముద్రంలో మునిగిపోయిన దుర్ఘటనలో కనీసం 16 మంది మరణించారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులున్నారు. ఇంకా కొంతమంది గల్లంతైనట్లు అధికారులు భావిస్తున్నారు. టర్కీ నుంచి వలసదారులు పడవలో గ్రీస్‌కు వస్తుండగా ఈ విషాదం చోటు చేసుకుంది. అగాథోనిసి అనే ద్వీపం వద్ద రాత్రి ఈ పడవ మునిగిపోయింది. అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఈదుకుంటూ ఒడ్డు చేరుకుని అధికారులను అప్రమత్తం చేశారు. ఓ గస్తీ పడవ, ఓ సైనిక విమానం, 2నౌకలు సహాయ చర్యలకు దిగాయి.

సిరియాలో 3 రోజుల్లో 2 లక్షల మంది వలస!

బీరుట్: సిరియాలో భీకర పోరు నేపథ్యంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భారీగా ప్రజలు వలసపోతున్నారు. ఉత్తర సిరియాలోని ఆఫ్రిన్ నగరం కల్లోలితంగా మారింది. టర్కీ సైన్యానికి.. కుర్దిష్ తీవ్రవాదులకు మధ్య పోరు నుంచి తప్పించుకునేందుకు ఈ నగరం నుంచి గత 3 రోజుల్లో 2 లక్షలకు పైగా పౌరులు వేరే ప్రాంతాలకు తరలిపోయినట్లు సిరియాకు చెందిన మానవహక్కుల సంస్థ ఒకటి తెలిపింది. సిరియా దళాలతో కలిపి టర్కిష్ సైన్యం నగరాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భయానక పరిస్థితులు నెలకొన్నట్లు వెల్లడించింది. నగర దక్షిణ ప్రాంతంలోని ఒక మార్గం మాత్రమే తెరిచి ఉంచగా.. పెద్దఎత్తున ప్రజలు దీని గుండా తరలి పోతున్నారు. కుర్దిష్ పీపుల్స్ ప్రొటెక్షన్ విభాగాలు (వైపీజీ), డమాస్కస్ ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న ఈ ప్రాంతం గుండానే ప్రజలు తరలిపోతున్నారు. నగరంలోని ప్రధాన ఆసుపత్రి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన బాంబుదాడిలో 16 మంది పౌరులు మృతి చెందారు. తూర్పు ఘౌటాలో వైమానిక దాడుల్లో - వలసపోయేందుకు సిద్ధంగా ఉన్న 30 మంది శనివారం మృతి చెందినట్లు మానవ హక్కుల సంస్థ తెలిపింది.

వాణిజ్యం విషయంలోనే అమెరికా, భారత్‌ల మధ్య ఘర్షణ

శ్వేతసౌధ వర్గాల వెల్లడి

వాషింగ్టన్: భారత్‌తో అమెరికా గట్టి సత్సంబంధాలు కలిగి ఉందని.. అయితే ద్వైపాక్షిక వాణిజ్యం విషయంలోనే ఇరు దేశాల మధ్య ఎక్కువగా ఘర్షణ నెలకొంటోందని శ్వేతసౌధ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. ద్విచక్రవాహనాలపై భారత్ అధికంగా దిగుమతి సుంకం విధిస్తుందోంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి వచ్చే దిగుమతులపైనా తాము ఇదే రీతిలో సుంకాలు విధిస్తామని ఆయన హెచ్చరికలు కూడా చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధ అధికారి స్పష్టత ఇచ్చారు. భారత్‌తో స్వేచ్ఛ, పారదర్శకతలతో కూడిన పరస్పర ప్రయోజనకర వాణిజ్యాన్ని అమెరికా కోరుకుంటోందని అన్నారు. "హార్లీ డేవిడ్సన్ ద్విచక్ర వాహనాల వంటి వాటిపై భారత్ అధిక సుంకాలు విధిస్తోంది. భారత్ నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలపై అమెరికా ఎలాంటి సుంకమూ విధించట్లేదు. పరస్పర ప్రయోజనకరంగా వాణిజ్యం ఉండాలన్నదే ట్రంప్ ఆకాంక్ష" అని తెలిపారు. ఇరు దేశాల విదేశాంగ, రక్షణ మంత్రుల మధ్య జరుగనున్న సమావేశంలో.. వాణిజ్య అంశాలు చర్చకు రాకపోవచ్చని అన్నారు. రోహింగ్యా ముస్లిం శరణార్థుల విషయంలో భారత్‌తో కలిసి అమెరికా పనిచేయాలనుకుంటోందని శ్వేతసౌధంలోని మరో అధికారి పేర్కొన్నారు.

బిహార్‌లో బస్సు ప్రమాదం 14 మంది మృతి

సీతామర్హి (బిహార్): ఇక్కడికి సమీపంలోని భనస్పట్టి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కనీసం 14 మంది మరణించారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ఎన్‌హెచ్-77 పై ఉన్న ఔరైవంతెన మీద ఆ బస్సు అదుపు తప్పింది. అంతెత్తు నుంచి కింద ఉన్న ఎండిపోయిన ఓ కాలువలోకి పల్టీకొట్టి పడిపోయింది. ఈ ప్రమాదంలో గాయపడిన 33 మందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

విపత్తుల చురకత్తుల్లో రైతన్నలు

- కరవే వారికి అతిపెద్ద శత్రువు
- ప్రకృతి బీభత్సాల వల్ల దశాబ్దకాలంలో రూ.6.43 లక్షల కోట్ల నష్టం
- ఇదీ అభివృద్ధిచెందుతున్న దేశాల్లో పరిస్థితి
- 2005-15 మధ్య కాలానికి ఐరాస-ఎఫ్ఏఓ నివేదిక



రోమ్/హనోయ్: ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ప్రకృతి విపత్తులు, మానవ కారక విధ్వంసాలు జత కలసి రైతుల కష్టాన్ని నేలపాలు చేస్తున్నాయి. ఏటేటా ఈ విపత్తులు పెరిగిపోతున్నాయే కానీ ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. ఇలా వ్యర్థమవుతున్న రైతుల కష్టార్జితం విలువ ఎంతో తెలుసా! 2005-15... ఒక్క దశాబ్ద కాలంలోనే.. .అదీ అభివృద్ధిచెందుతున్న దేశాల్లోనే రూ.6,43,200 కోట్లు (96 బిలియన్ డాలర్లు)గా ఐక్యరాజ్యసమితి(ఐరాస)కి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏవో) అంచనా వేసింది. రైతులకు ప్రధాన శత్రువు కరవు కాటకాలే. ఆ తర్వాత స్థానంలో వరదలు, తుపాన్లు, పంటల తెగుళ్లు, పశు వ్యాధులు, కార్చిచ్చులు, విష రసాయనవ్యర్థాలు వంటివి ఉన్నాయని ఎఫ్ఏవో నివేదిక వెల్లడించింది. కరవుల వల్లే రూ.1.94లక్షల కోట్ల (29 బిలియన్ డాలర్ల) మేర రైతులకు నష్టం వాటిల్లింది. వాతావరణ మార్పుల దుష్ప్రభావం.. పంటలు పండించే రైతులతో పాటు పశుపోషణ, పౌల్ట్రీ,మత్స్య పరిశ్రమ, అటవీ ఉత్పత్తులు సేకరించే వారిపైనా తీవ్రంగా ఉంటోంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని వ్యవసాయదారుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. విపత్తుల వల్ల కలిగే నష్టాల్లో సగభాగం అంటే రూ.3.21లక్షల కోట్లు (48 బిలియన్ డాలర్లు) ఈ ఖండంలోని దేశాలదే. ఈ మొత్తం పరిణామాలతో పాటు పలు దేశాల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఘర్షణలు, విపణుల అపసవ్య పరిస్థితులు.. ఆహారోత్పత్తి, ఆహార భద్రత, ప్రజల జీవనోపాధిపై తీవ్రప్రభావం చూపుతున్నాయని ఎఫ్ఏవో డైరెక్టర్ జనరల్ జోస్ గ్రాజియానో డ సిల్వా ఆందోళన వ్యక్తం చేశారు.

- ఆసియా దేశాల అన్నదాతలు కరవు కాటకాలతో పాటు వరదలు, సునామీలు, భూకంపాలు, ఉష్ణోగ్రతల్లో తీవ్ర వ్యత్యాసాల వల్ల నష్టపోతున్నారు.
- ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రాంతాల్లోనూ కరవే ప్రధాన శత్రువు. ఇక్కడ పంట నష్టాలు, పశుగణాభివృద్ధిలకు కలిగిన నష్టం రూ.1,38,600 కోట్లు (23.7 బిలియన్ డాలర్లు).
- కేవలం పశువులకు వచ్చే వ్యాధులు, పంటల తెగుళ్ల వల్లే ఆఫ్రికా దేశాలు రూ.40,200 కోట్లు నష్టపోయాయి.
- చిన్నచిన్న దీవుల సముదాయాలతో కూడిన దేశాలు తరచూ ప్రకృతి విపత్తుల తాకిడికి గురవుతాయి. సునామీలు, వరదలు, భూకంపాలు, తుపాన్ల వల్ల ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు 2000-07 మధ్య రూ.58,960 కోట్లు, 2008-15 మధ్య రూ.93,800 కోట్ల విలువైన సంపదను కోల్పోయాయి.
- ప్రపంచంలో 250 కోట్ల మందికి వ్యవసాయమే జీవనోపాధి మార్గం.

నష్ట నివారణ ఎలా...

విపత్తుల వల్ల వ్యవసాయరంగానికి వాటిల్లుతున్న నష్టాన్ని నివారించటం అంత సులభసాధ్యమైన విషయమేమీ కాదు. అయితే, ఆర్థిక చేయూతనిచ్చే యంత్రాంగాల ఏర్పాటు, విధానపరమైన నిర్ణయాలు, నష్టనివారణ చర్యలు, మానవీయ ప్రతిస్పందనలు, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలను అందిపుచ్చుకోవటం వంటి వాటి ద్వారా రైతులను, ఆహారోత్పత్తిదారులను కష్టాల సుడిగుండం నుంచి గట్టెక్కించేందుకు యత్నించాలని ఎఫ్ఏవో నివేదిక అభిప్రాయపడింది. ఈ లక్ష్యం కోసమే విపత్తుల నష్టాలను అంచనా వేసేందుకు ఎఫ్ఏవో వ్యవస్థాగతమైన విధానాన్ని అభివృద్ధిపరిచిందని నివేదిక పేర్కొంది.

విపత్తు 2005–15లో	నష్టం (రూ.కోట్లలో)
కరవులు	1,94,300
తుపాన్లు/వర్షాభావం	1,77,550
వరదలు	1,27,300
భూకంపాలు/కొండచరియాలు	70,350
వ్యాధులు/తెగుళ్లు	63,650
కార్చిచ్చులు	6,700

ఖండాల వారీగా నష్టం వివరాలు..

ప్రాంతం	నష్టం (రూ.కోట్లలో)
ఆసియా	3,21,600
ఆఫ్రికా	1,74,200
లాటిన్ అమెరికా/కరేబియన్	1,47,400

భావసారూప్య పక్షాలతో కలుస్తాం

- ప్లీనరీలో కాంగ్రెస్ తీర్మానాలు


దిల్లీ: భావసారూప్య పక్షాల నుంచి సహకారాన్ని పొందాలని కాంగ్రెస్ ప్రతిపాదిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 'కనీస ఆమోదయోగ్య కార్యక్రమం' రూపొందించాలని ప్లీనరీ వేదికగా ప్రతిపాదించింది. ఈ వివరాలతో కూడిన రాజకీయ ప్రతిపాదనను ప్రవేశపెట్టింది. విపక్షాలన్నింటినీ కూడగట్టి భాజపా సర్కారుపై కత్తి దూయాలన్న ప్రయత్నాలకు కొనసాగింపుగా, ఎన్నికలకు ముందే పొత్తుల దిశగా సంకేతాలిచ్చింది. 'భాజపా నేతృత్వంలోని సర్కారు అధికారంలోకి వచ్చాక దేశ రాజ్యాంగ విలువలు, వివిధ వర్గాల స్వేచ్ఛ ప్రశ్నార్థకంగా మారింది. సంస్థలపైనా దాడి జరుగుతోంది. జాతి మూలపురుషులు కలలుగన్న భారత్‌ను కాంగ్రెస్ మాత్రమే తిరిగి తీసుకురాగలదు' అని పేర్కొంది. ఈ తీర్మానాన్ని సీనియర్ నేత మల్లికార్జున్ ఖర్గే ప్రతిపాదించారు. 'రాజ్యాంగ నైతికతను పరిరక్షించడానికి ఎలాంటి త్యాగాలు చేయడానికైనా కాంగ్రెస్ సిద్ధంగా ఉంది. ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో భాజపా విఫలమయింది. నిరంకుశ, విభజనవాద, విచ్ఛిన్నకర విధానాలు విసురుతున్న సవాళ్ల కారణంగా దేశం ఇప్పుడు కీలక మలుపులో నిల్చొంది. వైభవోపేత చరిత్ర, వారసత్వం ఉన్న కాంగ్రెస్‌పార్టీ... భారతదేశ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉంది. భాజపా పాలనలో రైతులు, కార్మికులు, దళితులు, వ్యాపారులు, పేదలు, అల్పసంఖ్యాక వర్గాలవారు, స్వయం ఉపాధి పొందినవారు... ఇలా అన్ని వర్గాలవారూ వంచనకు గురయ్యారు' అని తీర్మానం నిందించింది.

ఈవీఎంలు వద్దు... బ్యాలెట్లే ముద్దు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల బదులు మళ్లీ పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాలనే ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఇదే తీర్మానంలో మరో డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రక్రియపై విశ్వసనీయతను పెంపొందించడానికి ప్రధాన ప్రజాస్వామ్య దేశాలన్నీ ఈ పద్ధతినే అనుసరిస్తున్నాయని గుర్తు చేసింది. ప్రజాతీర్పును తారుమారు చేసే అవకాశం యంత్రాల విధానంలో ఉందనే అనుమానాల నేపథ్యంలో పాతపద్ధతే మేలని పేర్కొంది. ఏకకాలంలో అన్ని ఎన్నికలూ నిర్వహించాలని భాజపా చేస్తున్న ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదనీ, రాజ్యాంగం పరంగా చూసినా అది తగదనీ అభిప్రాయపడింది. తీవ్రమైన ఇలాంటి విషయంలో నిర్ణయాలు తీసుకునేముందు అన్నింటినీ కూలంకషంగా చర్చించి, జాతీయస్థాయిలో ఏకీభావం సాధించాలంది.

పార్టీ ఫిరాయింపుదారులపై వేటు అవసరం: ధనబలంతో రాజకీయ అస్థిరత సృష్టించడానికి వీలుగా కప్పదాట్లను భాజపా ప్రోత్సహిస్తున్న తీరు ఆందోళనకరమని తీర్మానం పేర్కొంది. పార్టీ ఫిరాయించేవారు ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా వేటు వేయాలని డిమాండ్ చేసింది. 'విభజన అజెండాను అమలు చేయడానికి భాజపా-ఆరెస్సెస్ ప్రయత్నిస్తూ భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థుల్ని లక్ష్యంగా చేసుకుని ప్రతీకారం తీర్చుకుంటున్న తీరు ఖండించదగ్గది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను హరించడానికి అప్రజాస్వామిక పద్ధతుల్లో భాజపా చేసే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటిస్తాం. లోక్‌పాల్‌ను నియమించకపోవడం చూస్తే అవినీతి నిర్మూలన, పారదర్శకతలపై ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతోంది. న్యాయవ్యవస్థ పనితీరు మెరుగుపరిచే అత్యవసర సంస్కరణలు తీసుకురావాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ప్రసార మాధ్యమాలూ తమవంతు పాత్ర పోషించాలి' అని పిలుపునిచ్చింది. క్షీణిస్తున్న భద్రత, వివిధ వర్గాలకు కొరవడుతున్న రక్షణపై ఆందోళన వ్యక్తం చేసింది.

వ్యవసాయ సంక్షోభానికి కారణం ప్రభుత్వ విధానాలే: వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకోవడానికి కారణం ప్రభుత్వ విధానాలేననీ, దానివల్లనే రైతాంగం సమస్యల్లో చిక్కుకొందనీ కాంగ్రెస్ విమర్శించింది. తాము అధికారంలోకి వస్తే రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. వ్యవసాయ కూలీల సంక్షేమానికి శాశ్వత కమిషన్‌ను నెలకొల్పి, వృద్ధాప్యంలో వారికి సామాజిక భద్రత కల్పిస్తామని తెలిపింది. వ్యవసాయం, ఉపాధి, పేదరిక నిర్మూలనపై ఈ మేరకు తీర్మానం ఆమోదించింది. రెండు హెక్టార్ల లోపు సాగు చేసుకునే కౌలు రైతులకూ వడ్డీలేని రుణాలు ఇస్తామని తెలిపింది. పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ దీనిని ప్రతిపాదించారు. 2009లో యూపీఏ ఇచ్చిన రుణమాఫీ వల్ల 3.2 కోట్ల మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఎన్డీఏ అమలు చేస్తున్న పంటల బీమా పథకం రైతుల కంటే ఎక్కువగా ప్రైవేటు కంపెనీలకే లబ్ధి కలిగిస్తోందని విమర్శించారు. ఆదాయంలో అగ్రస్థానాన ఉన్న ఒకశాతం మందిపై 5% సెస్సు విధించి, ఆ డబ్బుతో జాతీయ పేదరిక నిర్మూలన నిధి నెలకొల్పుతామని తీర్మానంలో తెలిపింది. పేదలకు ప్రయోజనాలను దూరం చేయడానికి ఆధార్‌ను అస్త్రంగా వాడుకోరాదని హితవు పలికింది.

- మహిళలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లుకు మద్దతు ప్రకటించింది.
- ప్రధాన మంత్రి కనుసన్నల్లోనే దేశంలో, భాజపా పాలిత రాష్ట్రాల్లో మోసాలు, కుంభకోణాలు జరుగుతున్నాయని నిందించింది.
- రాఫెల్ విమానాల కొనుగోలులో అక్రమాలపై స్వతంత్ర సంస్థతో నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.
- అవినీతితో సంపదను, నల్లధనాన్ని పోగేసుకున్న వారితో భాజపాకు సంబంధాలున్నాయనీ, వారిచ్చిన డబ్బునే ప్రతి ఎన్నికల్లో, ఆ పార్టీ కార్యక్రమాల్లో వెచ్చిస్తున్నారని నిందించింది.
- దేశం నుంచి పారిపోయిన నేరగాళ్లను రప్పించాలనీ, అన్ని స్థాయిల్లోనూ సంబంధం ఉన్నవారందరినీ బాధ్యులను చేయాలనీ డిమాండ్ చేసింది.



ప్లీనరీ సందర్భంగా తన తల్లి సోనియాగాంధీని ఆప్యాయంగా హత్తుకుంటున్న రాహుల్

కార్యకర్తలకు మాట్లాడే అవకాశం

ప్లీనరీలో కార్యకర్తలకు పెద్దపీట వేయాలనే నిర్ణయంలో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందినవారితో మాట్లాడించారు. రైతుల కష్టాలు, కార్యకర్తలకు గుర్తింపు వంటి అంశాలను వారు ప్రస్తావించారు. రాహుల్‌గాంధీయే తదుపరి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ప్లీనరీలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలతో బంగ్లాదేశ్ అవామీలీగ్ ప్రతినిధి బృందం భేటీ అయింది.

కొత్త అధ్యాయానికి శ్రీకారం

- కాంగ్రెస్ ప్లీనరీలో తెలంగాణ నేతల వెల్లడి

ఈనాడు, దిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో నిర్వహించిన మొదటి ప్లీనరీ విజయవంతంగా సాగుతోందని టీపీసీసీ నేతలు తెలిపారు. దేశంలో నూతన అధ్యాయానికి తమపార్టీ శ్రీకారం చుడుతోందని పేర్కొన్నారు. శనివారమిక్కడ కాంగ్రెస్ 84వ ప్లీనరీకి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో వందలాది మంది కాంగ్రెస్‌నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారత నవనిర్మాణానికి రాహుల్ కృషి చేస్తారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీకి 16 నియోజకవర్గాలు గెలిపించి రాహుల్ ప్రధాని కావడానికి రాష్ట్రం కీలకపాత్ర పోషించాలన్నారు. ఓ పక్క ప్రధాని మోదీ ప్రభుత్వానికి మద్దతిస్తూనే ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని సీఎం కేసీఆర్ అనడంతోనే మోసపూరిత వైఖరి ప్రజలకు అర్థమైందన్నారు. ఎమ్మెల్యే సంపత్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి వచ్చి ప్లీనరీలో కార్యకర్తగా పాల్గొంటున్నానంటే అది కాంగ్రెస్ గొప్పదనమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను కేంద్రం చిన్నాభిన్నం చేసిందని మధుయాష్కీ ఆరోపించారు. దేశంలోని సెక్యులర్ శక్తులను ఏకంచేసే దిశగా రాహుల్ ముందుకెళ్తున్నారని మర్రి శశిధర్‌రెడ్డి తెలిపారు. ఏఐసీసీలో మహిళల ప్రాతినిధ్యం పెంచుతూ యువతకు చోటిస్తూ రాహుల్ మంచి సందేశం పంపారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద తెలిపారు. ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్, ఎంపీలు ఎంఏఖాన్, రేణుకాచౌదరి, కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, జానారెడ్డి, షబ్బీర్ అలీ, డీకే అరుణ, గీతారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఇచ్చి తీరాలి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి తీరాల్సిందేనని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే శనివారం ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టారు. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తీసుకున్నాకే 2014లో తెలంగాణ ఏర్పాటు, మిగిలిన ఆంధ్రప్రదేశ్ కోసం ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం తీసుకువచ్చాం. రాష్ట్ర విభజన సందర్భంగా పలు ఇతర హామీలతో పాటు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రోజువరకూ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. విభజన సమయంలో ప్రధాని ఇచ్చిన హామీలు, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంద'ని పేర్కొన్నారు.

హోదాపై మా చిత్తశుద్ధిని శంకించలేరు: ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. ప్లీనరీ వేదికపై ఆయన మాట్లాడారు. ప్లీనరీలో రాజకీయ తీర్మానాల్లో ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని చేర్చినందుకు రాహుల్‌కి ధన్యవాదాలు తెలిపారు.



ప్లీనరీలో చిదంబరం, ఏపీ, తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నేతలు సుబ్బరామిరెడ్డి, రఘువీరారెడ్డి, జానారెడ్డి తదితరులు

'పునర్వ్యవస్థీకరణ' హామీల అమలునూ నీరుగార్చారు

- ఏఐసీసీ ప్లీనరీలో రాజకీయ తీర్మానం

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి తీరాల్సిందేనని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్రం ఏపీపై నిర్లక్ష్యంతోపాటు అన్యాయం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొంది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే శనివారం ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టారు. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తీసుకున్నాకే 2014లో తెలంగాణ ఏర్పాటు, మిగిలిన ఆంధ్రప్రదేశ్ కోసం ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం తీసుకువచ్చాం. రాష్ట్ర విభజన సందర్భంగా పలు ఇతర హామీలతోపాటు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రోజువరకూ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. పునర్వ్యవస్థీకరణ చట్టంలోని ఇతర హామీల అమలునూ నీరుగార్చారు. ప్రత్యేక హోదాతోపాటు విభజన సమయంలో ప్రధాని ఇచ్చిన హామీలు, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంద'ని పేర్కొన్నారు. ప్రత్యేక హోదాపై కేంద్రంపై ఏపీకి చెందిన పార్టీలు లోక్‌సభలో అవిశ్వాసం నోటీసు ఇచ్చినప్పుడు కాంగ్రెస్ మద్దతిచ్చింది.. భాజపా ప్రభుత్వం ఈ తీర్మానాలను తిరస్కరించిందని గుర్తుచేశారు. ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. ప్లీనరీ వేదికపై ఆయన మాట్లాడారు. ప్లీనరీలో రాజకీయ తీర్మానాల్లో ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని చేర్చినందుకు రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తీర్మానం ప్రతిని చదివి వినిపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానిగా మన్మోహన్‌సింగ్ సభాముఖంగా ఇచ్చిన అన్ని హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు.

ఛాంపియన్



కప్పు పట్టేస్తారా?

ముక్కోణపు టీ20 సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో ఫైనల్ చేరిన టీమ్ ఇండియా.. టైటిల్ పోరుకు సిద్ధమైంది. తొలి మ్యాచ్‌లో కంగుతిన్నప్పటికీ ఆ తర్వాత పుంజుకుని వరుస విజయాలు సాధించిన భారత్.. ఆత్మవిశ్వాసంతో ఫైనల్లో బరిలోకి దిగుతోంది. ఫైనల్ ప్రత్యర్థి బంగ్లాదేశ్‌పై ఆడిన రెండు లీగ్ మ్యాచ్‌ల్లోనూ భారత్‌దే విజయం కావడం పెద్ద సానుకూలాంశం. టీ20ల్లో బంగ్లాపై భారత్ ఒక్కసారీ ఓడకపోవడం విశేషం. అయితే లీగ్ దశలో శ్రీలంకపై సాధించిన రెండు విజయాలతో బంగ్లా తానెంత ప్రమాదకారో చాటిచెప్పింది. కాబట్టి ఆ జట్టును తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.

రాత్రి 7 నుంచి డి స్పోర్ట్స్‌లో

- బంగ్లాతో భారత్ ఢీ
- నేడే ముక్కోణపు సిరీస్ ఫైనల్
- ఆత్మవిశ్వాసంతో టీమ్‌ఇండియా



కొలంబో

ముక్కోణపు టీ20 సిరీస్‌లో కీలక ఆటగాళ్ల గైర్హాజరీతో ఆరంభంలో తడబడ్డా తర్వాత పుంజుకున్న టీమ్‌ఇండియా.. కీలక సమరానికి సిద్ధమైంది. రోహిత్ నేతృత్వంలోని భారత్ ఆదివారం ఫైనల్లో బంగ్లాను ఢీకొనబోతోంది. ప్రపంచకప్ లాంటి టోర్నీతో పాటు మరికొన్ని కీలక మ్యాచ్‌ల్లో భారత్‌ను ఓడించిన చరిత్ర బంగ్లాకు ఉంది. సొంతగడ్డపై ఒకసారి భారత్‌పై వన్డే సిరీస్ కూడా సాధించింది. ఇక ప్రస్తుత టోర్నీలో భారత్ చేతిలో రెండుసార్లు ఓడినా.. ఆ జట్టు పోరాట పటిమ చర్చనీయాంశమైంది. శ్రీలంకపై తొలి మ్యాచ్‌లో ఏకంగా 215 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిందా జట్టు. ఇక అదే జట్టుతో చివరి లీగ్ మ్యాచ్‌లో పోరాడి నెగ్గిన తీరూ అమోఘమే. శుక్రవారం నాటి ఆ మ్యాచ్‌లో గొడవతో బంగ్లా ఆటగాళ్లు వేడి మీద ఉన్నారు. ముందు మ్యాచ్‌ల్లో ముష్ఫికర్, చివరి మ్యాచ్‌లో మహ్మదుల్లా ప్రదర్శన సహచరుల్లో స్ఫూర్తి నింపేదే. ఓపెనర్ తమీమ్ ఇక్బాల్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇంకా షకిబ్ అల్‌హసన్, షబ్బీర్ రెహ్మాన్, సౌమ్య సర్కార్‌లతో బంగ్లా బ్యాటింగ్ బలంగా ఉంది. బౌలింగ్‌లో ముస్తాఫిజుర్, రుబెల్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, మెహదీ హసన్ లాంటి ప్రతిభావంతులున్నారు. టీ20ల్లో ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేం. ఈ ఫార్మాట్‌కు తగ్గట్లే తనదైన రోజు ఎలాంటి జట్టునైనా ఓడించగల బంగ్లాతో అప్రమత్తంగా ఉండాల్సిందే.

ఓపెనర్లే కీలకం: ఐపీఎల్ ముంగిట ఆడుతున్న చివరి సిరీస్‌లో భారత్ ద్వితీయ శ్రేణి జట్టుతో బరిలోకి దిగింది. దాదాపు అరడజను మంది కీలక ఆటగాళ్ల గైర్హాజరీ నేపథ్యంలో కొత్త కుర్రాళ్లు, పెద్దగా అవకాశాలు దక్కని ఆటగాళ్లను ఈ సిరీస్‌లో ఆడించారు. వీరిలో శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్ అవకాశాల్ని బాగా సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా సుందర్.. టోర్నీలో అదరగొట్టేశాడు. ఫైనల్లోనూ అతడిపై మంచి అంచనాలున్నాయి. బలహీనంగా కనిపిస్తున్న పేస్ విభాగంలో శార్దూల్‌పైనే ఆశలున్నాయి. మరోసారి అవకాశాన్ని వృథా చేసుకున్న మహ్మద్ సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కకపోవచ్చు. విజయ్ శంకర్ కొనసాగే అవకాశముంది. బ్యాటింగ్‌లో కేఎల్ రాహుల్‌ను కొనసాగిస్తారా.. రిషబ్ పంత్‌ను ఆడిస్తారా అన్నది చూడాలి. బ్యాటింగ్‌లో ఓపెనర్లు శిఖర్ ధావన్, రోహిత్ శర్మలే కీలకం. ధావన్ ముందు నుంచి జోరుమీదుండగా.. గత మ్యాచ్‌తో రోహిత్ కూడా ఫామ్ అందుకున్నాడు. వరుస వైఫల్యాలతో సతమతమైన రోహిత్.. సరిగ్గా ఫైనల్ ముంగిట ఫామ్‌లోకి రావడం శుభసూచకమే. ఓపెనర్ల తర్వాత బ్యాటింగ్ బాధ్యత సీనియర్ ఆటగాడు రైనాపై ఉంది. అతను కూడా సిరీస్‌లో బాగానే ఆడాడు. మనీష్ పాండే, దినేశ్ కార్తీక్ కూడా ఒక్కో మ్యాచ్‌లో రాణించారు. చాలా వరకు బ్యాటింగ్ బాధ్యతను టాప్-5 బ్యాట్స్‌మెనే నెరవేర్చారు. విజయ్ శంకర్, సుందర్ లాంటి వాళ్ల బ్యాటింగ్ సత్తాకు పరీక్ష ఎదురు కాలేదు. టాప్ ఆర్డర్ విఫలమైతే మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్‌తో పాటు వీరు ఏమేరకు రాణిస్తారో చూడాలి.

1 — ప్రస్తుత సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ వాషింగ్టన్ సుందర్. 4 మ్యాచ్‌ల్లో 13.42 సగటుతో 7 వికెట్లు తీశాడు.

7 — బంగ్లాదేశ్‌తో భారత్ ఆడిన టీ20లు. అన్ని మ్యాచ్‌ల్లోనూ భారతే గెలిచింది.

190 — టోర్నీలో ముష్ఫికర్ రహీమ్ పరుగులు. ఫైనల్లో తలపడే రెండు జట్లలో అత్యధిక పరుగులు అతడివే. భారత్ తరఫున ధావన్ అత్యధికంగా 188 పరుగులు చేశాడు.

"బంగ్లాదేశ్‌పై గెలిస్తే అందరూ మామూలుగా తీసుకుంటారు. కానీ ఓడిపోతే 'మీరు బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోయారు. మీరెలా ఆడుతున్నారో తెలుసా' అంటూ తీవ్రంగా స్పందిస్తారు. అది ఎప్పుడూ ఉండేదే. ఉపఖండ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ చాలా బలమైన జట్టు. పట్టుదలకు మారుపేరు. ప్రతి మ్యాచ్‌లోనూ తీవ్రత ప్రదర్శిస్తారు"

\- దినేశ్ కార్తీక్, భారత వికెట్‌కీపర్

ఫైనల్ కూడా అలాగే..

మహేల జయవర్ధనె

ఆతిథ్య శ్రీలంక ఓడిపోవడం స్థానికులను తీవ్రంగా నిరాశపరిచింది. ఐతే తుది సమరానికి లంక అర్హమైన జట్టేం కాదు. బంగ్లాదేశ్ కీలక సమయాల్లో అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య చావోరేవో మ్యాచ్‌లో మహ్మదుల్లా అసాధారణంగా ఆడాడు. ఐతే అనవసర వివాదాలతో ఈ మ్యాచ్ వార్తలకెక్కింది. నిజానికి ఆఖరి ఓవర్ రెండో బంతి నోబ్. అంపైరింగ్ తప్పిదం స్పష్టం. ఆ తర్వాత

పరిస్థితి చేయి దాటకుండా చూడటంలోనూ అంపైర్లు విఫలమయ్యారు. ఆ సమయంలో భావోద్వేగాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయనడంలో సందేహం లేదు. ఐతే ఆటకు మచ్చ రాకుండా చూడాల్సిన బాధ్యత ఆటగాళ్లదే. వాగ్వాదాలను పక్కనబెడితే మ్యాచ్‌లో రెండు జట్లు అద్భుతంగా పోరాడాయి. ఆదివారం భారత్, బంగ్లాదేశ్ మధ్య ఫైనల్ కూడా అందుకు భిన్నంగా ఏం ఉండకపోవచ్చు. ఒత్తిడిని అధిగమించిన జట్టే మ్యాచ్‌లో విజయాన్ని సొంతం చేసుకుంది.



జరిమానాతో సరిపెట్టారు!

షకిబ్, నురుల్‌ల మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత

కొలంబో: ఆటగాళ్లు ఆగ్రహంతో ఊగిపోయారు.. ఒకరినొకరు తిట్టిపోసుకున్నారు.. తోసుకున్నారు.. స్థాయి మరిచిన కెప్టెన్ బౌండరీ వద్ద కోపంతో రగిలిపోయాడు. ఇక ఆడింది చాలు వచ్చేయండంటూ తమ ఆటగాళ్లకు సంజ్ఞలు కూడా చేశాడు.. ఇంకాసేపు పరిస్థితి అలాగే కొనసాగివుంటే రెండు జట్ల ఆటగాళ్లు ఒకరినొకరు తన్నుకునేవారేమో! ఇదంతా చాలదంటూ మ్యాచ్ ముగిశాక బంగ్లాదేశ్ డ్రెస్సింగ్ రూమ్‌లో విధ్వంసకాండ జరిగింది. కారణం ఎవరో తెలియదు గాని గది అద్దాలు పగిలిపోయాయి! శుక్రవారం శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్‌లో క్రీడాస్ఫూర్తి మంటగలసిన వేళ చోటు చేసుకున్న దృశ్యాలు ఇవి. ఇదంతా చూసిన వారెవర్కైనా హద్దు మీరిన ఆటగాళ్లకు పెద్ద శిక్ష పడటం ఖాయమని అనిపించివుంటుంది! అందుకు పూర్తి విరుద్ధంగా మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ చిన్న శిక్షలతో వదిలేశాడు. అంపైర్ నోబాల్ ఇవ్వనందుకు నిరసనగా తమ బ్యాట్స్‌మెన్‌ను వచ్చేయండంటూ ఆదేశించిన బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబ్ అల్ హసన్.. శ్రీలంక ఆటగాళ్లతో గొడవకు దిగడంతో పాటు ఆ జట్టు కెప్టెన్‌కు వేలు చూపిస్తూ ఆగ్రహంగా మాట్లాడిన సబ్‌స్టిట్యూట్ నురుల్ హసన్‌ల మ్యాచ్ ఫీజులో 25 శాతం కోతతో సరిపెట్టాడు. ఇద్దరు ఆటగాళ్ల ప్రవర్తన నమోదు ఖాతాలో ఓ అయోగ్యత పాయింటును జోడించారు. దక్షిణాఫ్రికా పేసర్ రబాడ ప్రత్యర్థి కెప్టెన్‌ను భుజంతో తాకినందుకే అతడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించిన ఐసీసీ.. శ్రీలంక, బంగ్లా ఆటగాళ్లు తీవ్ర స్థాయిలో గొడవపడినా ఉదాసీనంగా వ్యవహరించడం చర్చనీయాంశమైంది.

ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో.. ఆతిథ్య శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య పోరు ఉత్కంఠభరితంగా సాగిన సంగతి తెలిసిందే. ఆఖరి ఓవర్లో వరుసగా రెండు బంతులను బ్యాట్స్‌మన్ భుజం కంటే ఎత్తులో వేసినా అంపైర్ నోబాల్ ఇవ్వకపోవడంపై బంగ్లాదేశ్ ఆటగాళ్లు శ్రుతి మించి ప్రవర్తించారు. ఐతే అంపైర్లు బంగ్లాదేశ్ కెప్టెన్, ఆ జట్టు సబ్‌స్టిట్యూట్ నురుల్‌లపై లెవల్ 1 అభియోగాలు మోపారు. ఇది తక్కువ శిక్షార్హమైన నేరం. దీని కింద మందలించడం, ఆటగాళ్లకు గరిష్ఠంగా 50 శాతం జరిమానా విధించడంతో పాటు ఒకటి లేదా రెండు అయోగ్యతా పాయింట్లను జత చేయాల్సివుంటుంది. చేసిన నేరాన్ని ఇద్దరు ఆటగాళ్లు అంగీకరించడంతో మ్యాచ్ రిఫరీ వారిపై 25 శాతం జరిమానా విధించాడు. మ్యాచ్ ముగిశాక బంగ్లాదేశ్ డ్రెస్సింగ్ రూమ్ అద్దం పగిలిపోయింది. సంబరాల సమయంలో అలా జరిగిందని తొలుత భావించారు. ఐతే.. మ్యాచ్ ముగిసిన వెంటనే అద్దం పగిలిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అద్దం పగలడానికి కారణం ఎవరో వీడియోలో రికార్డు కాలేదని మైదాన సిబ్బంది అతడికి వివరణ ఇచ్చాడు. నష్టాన్ని తాము భరిస్తామని బంగ్లాదేశ్ టీమ్ మేనేజ్‌మెంట్ తెలిపినట్లు సమాచారం.



కల చెదిరె..!

- సెమీస్‌లో సింధు ఓటమి
- ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్

మళ్లీ నిరాశే..! ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కథ ముగిసింది. అసాధారణ పోరాటంతో సెమీఫైనల్ చేరిన తెలుగమ్మాయి పి.వి సింధు టైటిల్ సమరానికి అర్హత సాధించడంలో విఫలమైంది. శనివారం ఉత్కంఠ భరితంగా సాగిన సెమీఫైనల్లో నాలుగో సీడ్ సింధు 21-19, 19-21, 18-21తో రెండో సీడ్ అకానె యమగూచి (జపాన్) చేతిలో పోరాడి ఓడింది.

బర్మింగ్‌హామ్

తొలి మ్యాచ్ 56 నిమిషాలు.. రెండో మ్యాచ్ 66 నిమిషాలు.. క్వార్టర్‌ఫైనల్ 84 నిమిషాలు.. సెమీఫైనల్ కూడా అంతే. ఆరంభం నుంచి మూడు గేమ్‌ల మ్యాచ్‌ల్లో గెలుస్తూ వచ్చిన సింధు సెమీస్‌లో 79 నిమిషాల పాటు పోరాడింది. సుదీర్ఘ ర్యాలీలు.. డ్రాప్ షాట్‌లు, స్మాష్‌లు ఇలా అన్ని రంగాల్లో ప్రత్యర్థితో అసాధారణంగా తలపడింది. ఐతే.. కీలక సమయంలో తడబడిన సింధు చివరికి ఓటమిపాలైంది. నిరుడు దుబాయ్ బ్యాడ్మింటన్ సూపర్ సిరీస్ ఫైనల్స్ టైటిల్ పోరులో సింధును ఓడించిన యమగూచి మరోసారి ఆమెకు షాకిచ్చింది. సింధుతో 10 మ్యాచ్‌లు ఆడిన ఆమెకు ఇది నాలుగో విజయం మాత్రమే.

మెరుపులా ఆరంభమై..: టోర్నీలో అలుపెరుగని పోరాటం చేస్తున్న సింధు సెమీస్‌ను మెరుపు వేగంతో ఆరంభించింది. వరుసగా 5 పాయింట్లు సాధించింది. ఆ తర్వాత యమగూచి కాస్త కోలుకున్నా సింధు పట్టువదల్లేదు. అటాకింగ్ గేమ్‌తో పాటు.. బ్యాక్‌హ్యాండ్, డ్రాప్ షాట్‌లతో ప్రత్యర్థిని పరీక్షించిన ఆమె.. 11-5తో విరామానికి వెళ్లింది. విరామం తర్వాత అదే జోరు కొనసాగించిన సింధు 16-8తో గేమ్ దిశగా సాగింది. ఐతే గట్టి పోటీనిచ్చిన యమగూచి 14-17తో సింధుకు సవాల్ విసిరింది. ఆ తర్వాత సింధు అనవసర తప్పిదాలతో పాటు.. యమగూచి సుదీర్ఘ ర్యాలీని సొంతం చేసుకోవడంతో స్కోరు 17-17తో సమమైంది. కీలక సమయంలో సంయమనం ప్రదర్శించిన సింధు విజయాన్ని అందుకుంది. వరుసగా రెండు పాయింట్లు సాధించి 19-17తో ఆధిక్యంలోకి వెళ్లిన ఆమె.. 21-19తో తొలి గేమ్‌ను ఖాతాలో వేసుకుంది. ఐతే రెండో గేమ్ నుంచి పోటీ మరింత తీవ్రమైంది. ఆరంభం నుంచి ప్రతి పాయింటు కోసం ఇద్దరు నువ్వానేనా అన్నట్టుగా తలపడ్డారు. 44 షాట్‌ల ర్యాలీలో విజయం సాధించిన యమగూచి 15-13తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఆమె అదే జోరు కొనసాగించి గేమ్‌ను దక్కించుకుంది. మూడో గేమ్‌లో పుంజుకున్న సింధు ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించింది. 13-7తో ఆధిక్యంలోకి వెళ్లిన ఆమె సులభంగానే గెలుస్తుందని అనిపించింది. ఐతే అప్పటికే అలసిపోయిన ఆమె అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. ఆఖర్లో తడబడి యమగూచికి మ్యాచ్ సమర్పించుకుంది.

ప్రణయ్ పరాజయం: శుక్రవారం రాత్రి జరిగిన పురుషుల సింగిల్స్‌లో హెచ్ ఎస్ ప్రణయ్ పరాజయం పాలయ్యాడు. క్వార్టర్‌ఫైనల్లో ప్రణయ్ 22-20, 16-21, 21-23తో హుయాంగ్ జియాంగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడిపోయాడు.



చెన్నయిన్ రెండోసారి

ఐఎస్ఎల్ ట్రోఫీ సొంతం ● ఫైనల్లో బెంగళూరు ఓటమి

బెంగళూరు: ఫుట్‌బాల్ ప్రేమికులను నాలుగు నెలలు పాటు అలరించిన ఇండియన్ సూపర్ లీగ్‌కు తెరపడింది. అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకొచ్చిన కొత్త జట్టు బెంగళూరు ఎఫ్‌సీ టైటిల్ గెలవడంలో విఫలమైంది. 2015 విజేత చెన్నయిన్ ఎఫ్‌సీ మరోసారి కప్పును కైవసం చేసుకుంది. శనివారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో చెన్నయిన్ 3-2తో బెంగళూరు జట్టును ఓడించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రి (9) గోల్‌తో మొదట బెంగళూరు 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఐతే ఆ తర్వాత దూకుడు పెంచిన చెన్నయిన్ వరుసగా 3 గోల్స్ కొట్టింది. మైసన్ ఆల్వ్స్ (17, 45వ నిమిషం) రెండు గోల్స్ చేయగా.. రాఫెల్ ఆగస్టో (67వ) జట్టు ఆధిక్యాన్ని 3-1కు పెంచాడు. ఆ తర్వాత బెంగళూరు మరో గోల్ మాత్రమే చేయగలిగింది. 2014లో ఆరంభమైన ఐఎస్ఎల్‌లో.. ఈసారి అత్యధికంగా 10 జట్లు టైటిల్ కోసం పోటీపడ్డాయి. బెంగళూరు, జంషెడ్‌పూర్ కొత్తగా లీగ్‌లో చేరాయి. మొత్తం నాలుగు సీజన్‌లలో రెండుసార్లు అట్లెటికో డి కోల్‌కతా విజేతగా నిలవగా.. మరో రెండుసార్లు చెన్నయిన్ కప్పు సొంతం చేసుకుంది.

క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్

పీటర్సన్ నిష్క్రమించెన్!



దుబాయ్: క్రికెట్ నుంచి మరో మేటి ఆటగాడు నిష్క్రమించాడు. ఇంగ్లాండ్ మాజీ బ్యాట్స్‌మన్ కెవిన్ పీటర్సన్ అన్ని రకాల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు. ఇంగ్లాండ్ జట్టులోని సహచరులు, ఆ దేశ క్రికెట్ బోర్డుతో విభేదాల వల్ల నాలుగేళ్ల కిందటే అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన పీటర్సన్.. ఇప్పుడు అన్ని రకాల క్రికెట్‌కూ గుడ్‌బై చెప్పాడు. గత నెలలో యూఏఈ వేదికగా ఆరంభమైన పాకిస్థాన్ సూపర్ లీగే (పీఎస్ఎల్) తన చివరి టోర్నీ అని ముందే ప్రకటించిన కెవిన్.. గురువారం తన చివరి మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను 6 బంతుల్లో 7 పరుగులే చేశాడు. ఈ టోర్నీలో పీటర్సన్ ప్రదర్శన ఏమంత గొప్పగా లేదు. 8 ఇన్నింగ్స్‌లో ఒక్క అర్ధసెంచరీ మాత్రమే చేయగలిగాడు కెవిన్. ఐతే అతడి జట్టు క్వెటా గ్లాడియేటర్స్ ప్లేఆఫ్ దశకు అర్హత సాధించినప్పటికీ.. పీటర్సన్ ఇకపై టోర్నీ ఆడొద్దని నిర్ణయించుకున్నాడు. ప్లేఆఫ్ దశను పాకిస్థాన్‌లో నిర్వహించాలని నిర్ణయించడంతో భద్రత కారణాలతో ఆ దేశం పర్యటించొద్దని నిర్ణయించుకున్న సహచర ఇంగ్లాండ్ క్రికెటర్లు ఇయాన్ మోర్గాన్, అలెక్స్ హేల్స్, జేసన్ రాయ్‌ల బాటలోనూ కెవిన్ కూడా నడిచాడు. శనివారం ట్విటర్లో తన బూట్లను చూపిస్తున్న ఫొటోను పంచుకున్న కెవిన్.. "ఇక సెలవు. ధన్యవాదాలు" అని ట్వీట్ చేశాడు. అనంతరం ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగంతో నిండిన ఒక సందేశం ద్వారా పీటర్సన్ తన రిటైర్మెంట్‌పై స్పష్టత ఇచ్చాడు. "నేను ప్రొఫెషనల్ కెరీర్లో 30 వేలకు పైగా పరుగులు, 152 అర్ధసెంచరీలు, 68 సెంచరీలు చేసినట్లు ఎవరో ట్వీట్ చేశారు. ఇంకా ఇంటా బయటా కలిపి 4 యాషెస్‌లు, టీ20 ప్రపంచకప్ గెలుపు, భారత్‌పై భారత్‌లో సిరీస్ విజయం, బంగ్లాదేశ్ మినహా అన్ని టెస్టు దేశాలపై శతకాలు.. ఇలాంటి ఘనతలెన్నో సాధించాను. ఇవన్నీ అన్ని రకాల సమయాల్లో నాకు అసాధారణ మద్దతు ఇచ్చిన నా కుటుంబానికి అంకితం. నేను సాధించిన అన్నింటికీ ఎంతో గర్వంగా ఉన్నా. క్రికెట్ అంటే నాకెంతో ప్రేమ' అని పీటర్సన్ అన్నాడు.

హైదరాబాద్‌లో డే/నైట్ టెస్టు!

దిల్లీ: భారత్‌లో తొలి డే/నైట్ టెస్టు మ్యాచ్‌కు హైదరాబాద్ ఆతిథ్యమిచ్చే అవకాశముంది. ఈ ఏడాది ఆఖర్లో వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు హైదరాబాద్, రాజ్‌కోట్ వేదికలుగా ఖరారయ్యాయి. ఈ సిరీస్‌లో ఒక మ్యాచ్‌ను ఫ్లడ్‌లైట్ల వెలుగులో నిర్వహించాలని బీసీసీఐ ఇప్పటికే నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఐతే తమకు తెలియకుండా నిర్ణయం తీసుకోవడాన్ని పాలకుల కమిటీ (సీఓఏ) తప్పుపట్టిన నేపథ్యంలో ఈ మ్యాచ్ నిర్వహణ అనుమానంగా మారింది. ఒకవేళ సీఓఏ ఆమోదం లభిస్తే హైదరాబాద్ లేదా రాజ్‌కోట్‌లో డే/నైట్ మ్యాచ్ ఉంటుందని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఏడాది టీమ్‌ఇండియా స్వదేశంలో మూడు టెస్టులు మాత్రమే ఆడనుంది. జూన్‌లో అఫ్గానిస్థాన్‌తో టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్.. ఆ తర్వాత అక్టోబరులో వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో తలపడుతుంది. విండీస్‌తో ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌లూ జరుగుతాయి.

అనుబంధానికి.. ఆఖరి మజిలీ!

- ఐదుగురిని బలిగొన్న ఈత సరదా
- పెండ్లిపాకల జలాశయం గుంతలో దిగి మృత్యువాత
- అందరూ అన్నదమ్ముల కుమారులే
- పండుగ పూట గుడితండాలో విషాదం
- సాగర్ కాల్వలో ఒకరు గల్లంతు



మృతులు సాత్విక్, నవదీప్, రాకేష్, సంతోష్, శివ (పాతచిత్రాలు)

దేవరకొండ, కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: ముగ్గురు అన్నదమ్ములు. వారికి ఇద్దరిద్దరు కుమారులు. కుటుంబాలు వేరైనా ముగ్గురూ ఒద్దికగా ఉండేవారు. కలిసే పొలానికి వెళ్లేవారు.. కలిసికట్టుగా జీవించేవారు. వారి పిల్లలూ అదే ఆప్యాయతలు పంచుకుంటూ పెరిగారు. ఈత కొట్టాలన్న ఆలోచన..ఐదుగురు అన్నదమ్ముల అనుబంధానికి ఆఖరి మజిలీ అయింది. ఆ కుటుంబాల్లో తీరని విషాదం అలముకుంది.

ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల కుమారులు ఐదుగురు ఈతకు వెళ్లి మృత్యువాత పడిన ఘటన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల పంచాయతీ పరిధిలో శనివారం జరిగింది. గుడితండాకు చెందిన నేనావత్ హనుము, ఓంకారం, సర్దారు అన్నదమ్ములు. వారిలో హనుముకు సాత్విక్(6), నవదీప్(8) కుమారులు. ఇద్దరూ కొండమల్లేపల్లిలోని విజయమేరి పాఠశాలలో చదువుతున్నారు. ఓంకారం కుమారులు రాకేష్(8), సంతోష్(6), సర్దార్ పెద్ద కుమారుడు శివ(5) కొండమల్లేపల్లిలోని గౌతమి పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఒంటిపూట బడులు కావడంతో అందరూ శనివారం మధ్యాహ్నానికే ఇంటికి చేరుకున్నారు. మధ్యాహ్నం తర్వాత ఐదుగురు అన్నదమ్ములు పొలం వద్ద ఉన్న తల్లిదండ్రులను కలిసేందుకు వెళ్లారు. అక్కడే వేరుశనక్కాయలు తిన్నారు. దాహం తీర్చుకునేందుకు సమీపంలోని పెండ్లిపాకల జలాశయం వద్దకు వెళ్లారు. తర్వాత ఈత కొట్టేందుకని ప్రాజెక్టులో కట్ట నిర్మాణం కోసం తీసిన గుంతల్లో దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో. .మునిగిపోయి మృత్యువాతపడ్డారు. పొలం నుంచి ఇంటికి వస్తున్న తల్లిదండ్రులు ఒడ్డున ఉన్న పిల్లల దుస్తులను గమనించి అనుమానంతో అందులో గాలించారు. తమ కుమారుల మృతదేహాలు లభ్యమవడంతో ఘొల్లుమన్నారు. ఉగాది ముందు జరిగిన ప్రమాదంతో ఆ కుటుంబంతో పాటు.. తండా వాసులు తల్లడిల్లిపోయారు.

ఈత కొడుతూ యువకుడి గల్లంతు

వేములపల్లి, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమకాల్వలో యువకుడు గల్లంతయ్యాడు. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం కాలనీకి చెందిన మారం యాదగిరిరెడ్డి కుమారుడు సంపత్‌రెడ్డి(25) శనివారం శెట్టిపాలెం గ్రామశివారులోని ఎడమకాల్వ గట్టుపై మద్యం తాగాడు. అనంతరం కాల్వలో ఈతకొడుతూ గల్లంతయ్యాడు. స్థానికులసమాచారంతో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు.

గిరిజన బాలికపై ఘాతుకం

పినపాక, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన గిరిజన బాలిక (14)పై సామూహిక అత్యాచారం చేసిన ఘటన దాదాపు వారం తర్వాత వెలుగుచూసింది. దీనిపై బాధితురాలు, ఆమె తల్లిదండ్రులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక కొంతకాలంగా ఇంటి వద్దే ఉంటోంది. ఈ నెల 11న తన పుట్టినరోజు కావడంతో ఇంటికి కొద్దిదూరంలోని కిరాణా దుకాణానికి వెళ్లి చాక్లెట్లు కొనుక్కుని తిరిగివస్తోంది. జానంపేట ఆటోలో వెళ్తున్న అమరారం గ్రామానికి చెందిన యువకులు భరత్, ఏసు ఇంటి దగ్గర దింపుతామని బాలికను ఆటోలో ఎక్కించుకున్నారు. బలవంతంగా అమరారం సమీపంలోని అడవిలోకి తీసుకువెళ్లారు. ఆటోలో వెళ్తున్నప్పుడే మరో అయిదుగురు మిత్రులకు సమాచారమిచ్చారు. బాలికను అడవిలోకి తీసుకువెళ్లి అత్యాచారం చేసి ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. రాత్రి 9గంటల తర్వాత ద్విచక్రవాహనంపై అకినేపల్లిమల్లారం అటవీ ప్రాంతానికి తీసుకొచ్చారు. దుబ్బగుంపు గ్రామానికి చెందిన మరో ఏడుగురు యువకులకు సమాచారమివ్వడంతో వారు కూడా వచ్చి బాలికపై అత్యాచారం చేశారు. ఎంత ప్రాధేయపడినా వినలేదని బాధితురాలు కన్నీటిపర్యంతమైంది. 12వ తేదీ తెల్లవారుజామున బాలికను జానంపేట- చేగర్శల రహదారిపై వదిలేసి వారు పరారయ్యారు. ఓ ద్విచక్రవాహనదారుడి సహకారంతో జానంపేట చేరుకున్న బాలిక వాజేడు మండలం గుమ్మడిదొడ్డిలో ఉంటున్న తన అన్న ఇంటికి ఆటోలో వెళ్లింది. 11వ తేదీ రాత్రి ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇంటికి వెళ్లి ఉంటుందని తల్లిదండ్రులు భావించారు. రెండు రోజులైనా ఆచూకీ తెలియకపోవడంతో తమ కుమార్తె కనిపించడం లేదంటూ 14న బాలిక తల్లి ఏడూళ్లబయ్యారం ఠాణాలో ఫిర్యాదు చేశారు. రెండు రోజుల తర్వాత బాలిక అన్న ఇక్కడికి ఎందుకొచ్చావని ప్రశ్నించగా జరిగిన విషయమంతా చెప్పింది. వెంటనే అతను బాలికను పాండురంగాపురం తీసుకొచ్చాడు. అయితే బాలిక అత్యాచారానికి గురైన విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఏడూళ్లబయ్యారం ఏఎస్ఐ లక్ష్మయ్య చెప్పారు. తన కుమార్తె కనిపించలేదని మాత్రమే ఆమె తల్లి ఫిర్యాదు చేశారన్నారు.

బాగోతం బయట పడిందని భర్తను కడతేర్చింది

- ప్రియుడితో కలిసి భార్య నిర్వాకం
- అంత్యక్రియలకు తరలిస్తుండగా హత్యోదంతం గుర్తింపు
- అదుపులో నిందితురాలు.. పరారీలో నిందితుడు



సింహాచలం (పాత చిత్రం) నిందితురాలు విజయ

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం బయటకు పొక్కడంతో ప్రియుడితో కలిసి భర్తనే హత్య చేయించింది. 'తాగిన మైకంలో మృతిచెందాడ'ంటూ నమ్మించే ప్రయత్నం చేసింది. మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించే సమయంలో స్థానికులు హత్య జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా గుట్టురట్టయింది. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. విజయనగరం జిల్లా వంగర మండలం గీతనపల్లి గ్రామానికి చెందిన బంటుపల్లి సింహాచలం(40), విజయ దంపతులు పదకొండేళ్ల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి శివారు ప్రాంతమైన కుత్బుల్లాపూర్‌లో నివసిస్తున్నారు. వీరి కుమారులు ఏసుబాబు(17), వేణు(16) చదువుకుంటున్నారు. సింహాచలం బొంతలు కుట్టి కుటుంబాన్ని పోషించేవాడు. ఆర్థికస్థోమత అంతంతమాత్రం కావడంతో జయరాంనగర్‌కు చెందిన గౌరినాయుడు వద్ద తరచూ అప్పు తీసుకొనేవారు. బాకీ వసూలు కోసం గౌరినాయుడు ఇంటికి వస్తుండటంతో విజయకు అతనికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇది తెలిసి సింహాచలం తరచూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడేవాడు. గురువారం రాత్రి తాగివచ్చిన సింహాచలం భార్యతో గొడవపడి రాత్రి 8 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో చిన్న కుమారుడు వేణు, విజయ ఓ గదిలో నిద్రించగా, ఏసుబాబు మరోగదిలో పడుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు సింహాచలం ఇంటి ముందు మెట్లపై అచేతనంగా పడిఉండటాన్ని కుటుంబసభ్యులు గమనించారు. అదే సమయంలో గౌరినాయుడు వెనుకవైపు ఉన్న మెట్లపైనుంచి పక్కింట్లోకి దూకి పారిపోవడాన్ని పిల్లలు గమనించారు. వెంటనే విజయ చుట్టుపక్కల వారిని నిద్రలేపి డాక్టరును పిలిపించింది. డాక్టరు పరిశీలించి సింహాచలం మృతిచెందినట్లు ధ్రువీకరించారు. రాత్రి తాగి ఆలస్యంగా ఇంటికి వచ్చాడని ఆ క్రమంలోనే చనిపోయి ఉంటాడని విజయ అందరినీ నమ్మించింది. అంత్యక్రియలకు ముందు సింహాచలం ఒంటిపై గాయాలు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మెడపై ఉచ్చు బిగించినట్లు సుత్తితో ఛాతిపై, చేతిపై, తొడలపై మోదినట్లు గుర్తించిన పోలీసులు అనుమానించారు. విజయను, ఆమె పిల్లలను విచారించగా, గౌరినాయుడు శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో నుంచి పారిపోతుండగా చూశామని పిల్లలు తెలిపారు. తమ వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడనే సింహాచలాన్ని విజయ, గౌరినాయుడు కలిసి హత్య చేసి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని నిందితుడి కోసం గాలిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పురుగుల మందు తాగిన బాల్‌రెడ్డి, వెంకటవ్వ

భూ సమస్య పరిష్కారం కాలేదని మనస్తాపం

- ఆర్డీఓ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచి దంపతుల ఆత్మహత్యా యత్నం

హుస్నాబాద్, న్యూస్‌టుడే: మాజీ సర్పంచి దంపతులు ఆర్డీవో కార్యాలయంఎదుట పురుగు మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన సిద్దిపేటజిల్లా హుస్నాబాద్‌లో జరిగింది. కోహెడ మండలం కూరెల్ల గ్రామ మాజీసర్పంచి కేతిరెడ్డి బాల్‌రెడ్డికి వంశపారంపర్యంగా వచ్చిన వ్యవసాయ భూమిఉంది. ఇందులో 1.5ఎకరాన్ని రెవెన్యూ అధికారులు గ్రామానికి చెందిన మరొకరి పేరిట ఆర్ఓఆర్ ద్వారా పట్టా చేశారని, ఆ భూమిని తన పేరిట మార్చాలని కోరుతూ కోహెడ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో హుస్నాబాద్‌ఆర్డీఓను కలసి సమస్య పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. 2 నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో భూ దస్త్రాల ప్రక్షాళనలో భాగంగా ముసాయిదా పట్టా పాసుపుస్తకాల వివరాలను అధికారులు గ్రామసభల్లో వెల్లడిస్తున్నారు. శుక్రవారం కూరెల్లలో వెల్లడించిన ముసాయిదా ప్రతుల్లో తన భూమి వేరొకరి పేరుతోనే ఉన్నట్లు బాల్‌రెడ్డి గుర్తించారు. దీంతో మనస్తాపం చెంది శనివారం భార్య వెంకటవ్వతో హుస్నాబాద్‌కు వచ్చారు. తన సమస్యను అధికారులు పరిష్కరించడం లేదని, తాను చనిపోవడమే దిక్కంటూ న్యాయవాది రవీందర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడి నుంచి ఆర్డీఓ కార్యాలయం చేరుకున్న బాల్‌రెడ్డి దంపతులు వెంట తెచ్చుకున్న పురుగుమందు తాగి రెవెన్యూసిబ్బందికి తమ సమస్య చెప్పి కుప్పకూలారు. తహసీల్దార్ విజయసాగర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుంచి మెరుగైన వైద్యంకోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వెంకటవ్వ పరిస్థితిఆందోళనకరంగా ఉందని వైద్యులుతెలిపారు.

ఈ నెల 30 తర్వాత నిరవధిక సమ్మె

నోటీసు ఇచ్చిన మున్సిపల్ కార్మిక సంఘాల ఐకాస

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని 72 మున్సిపాలిటీల్లో ఒప్పంద కార్మికుల(కాంట్రాక్టు మున్సిపల్ వర్కర్లు)కు వేతనాలు పెంచకుంటే ఈ నెల 30 తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని తెలంగాణ మున్సిపల్ కార్మిక సంఘాల ఐకాస పేర్కొంది. ఈ మేరకు ఐకాస ప్రతినిధులు పాలడుగు భాస్కర్, రత్నం, సూర్యం, బోస్, యాదయ్య, వెంకటేష్ తదితరులు పురపాలకశాఖ డైరెక్టర్‌కు సమ్మెనోటీసు ఇచ్చారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో నిర్వహించిన సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున 30వ తేదీ వరకు జీతాలు పెంచేందుకు గడువు ఇస్తున్నామన్నారు. ఆలోగా ప్రభుత్వం నుంచి నిర్ణయం రాకుంటే సమ్మె చేస్తామన్నారు.

ఏకగ్రీవ పంచాయతీలకు రూ.2.79 కోట్లు విడుదల

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక మొత్తాలు ఇచ్చేందుకు పంచాయతీరాజ్ శాఖ తాజాగా మరో రూ.2.79 కోట్లను విడుదల చేసింది. ప్రస్తుత 2017-18 బడ్జెట్‌లో ఇటువంటి ప్రోత్సాహక మొత్తాలకు రూ.4.58 కోట్లను కేటాయించి అందులో ఇప్పటికే రూ.1.37 కోట్లను ఇచ్చింది.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00




Reliance
Growth is Life
ఈ ఉగాది వేడుకలను బంగారు
కానుకతో జరుపుకోండి
Reliance digital
PERSONALISING TECHNOLOGY
SHOP ANY ELECTRONICS AT
MY JIO STORE
Jio DIGITAL LIFE
ఖచ్చితంగా బంగారం 5 గ్రాముల వరకు*
5% తక్షణ క్యాష్‌బ్యాక్ డెబిట్ మరియు క్రెడిట్ కార్డులపై
HDFC BANK
We understand your world
ఉచిత మరుసటి రోజు డెలివరీ మరియు ఇన్‌స్టలేషన్
ఉత్తమ ధరకు గ్యారంటీ
మీరు తగినంత సమయం రిలాక్స్ అవ్వండి
39 (99 cm) 3903
RECONNECT HD LED
EXCLUSIVE
2 YEARS WARRANTY
₹16 990/-
49 (124 cm) 4901
RECONNECT FULL HD LED
EMIs of ₹3 299/-
EXCLUSIVE
2 YEARS WARRANTY
₹32 990/-
FREE Philips Sound Bar worth ₹10 000/-
POWERFUL SOUND FOR YOUR TV
55 (140 cm) 55ES500D
PANASONIC FULL HD SMART LED
EMI of ₹3333/-
1 YEAR ADDITIONAL WARRANTY
₹59 990/-
మీ నైపుణ్యాలు మీ జీవితంలోకి రావాలి
PRE-INSTALLED MS OFFICE
BEST DEAL
DELL | INS 3565/B
₹32 999/-
EMI of ₹3 667/-
OFFER worth ₹3 499
PRE-INSTALLED MS OFFICE
EXCLUSIVE
HP | 15 BS618
• Intel® Core™ i3 Processor • 4 GB RAM • 1 TB Hard Drive • Windows 10 • Full HD Display
₹35 499/-
EMI of ₹3 944/-
OFFER ₹4 350
LENOVO | 520
• Intel® Core™ i5 Processor • 8 GB RAM • 2 TB Hard Drive • 4 GB Graphics Card • Windows 10 • Full HD Display
₹63 999/-
EMI of ₹7 111/-
OFFER ₹10990
మనసుల మధ్య ఎల్లప్పుడూ ప్రశాంతత ఉండాలి
EXCLUSIVE
SAMSUNG
253L REFRIGERATOR RT28N3423S8
• Power Cool
• Smart Connect Inverter
DIGITAL DISPLAY
₹22 990/-*
EMIs of ₹1916/-*
Under exchange
10 YEARS WARRANTY ON COMPRESSOR
SAMSUNG
192L DIRECT COOL REFRIGERATOR RR20N1/2Y2ZS8
₹15 490/-*
EMIs of ₹1291/-*
10 YEARS WARRANTY ON COMPRESSOR
మీరు సదా తాజాగా మరియు ఆహ్లాదకరంగా ఉండాలి
LG
6 kg FRONT LOAD 6 MOTION DIRECT DRIVE FHOH3NDNL02
₹27 990/-*
EMIs of ₹2333/-*
Under Exchange
10 YEARS MOTOR WARRANTY
మీ అనుభూతులను సరైన పదాల్లో వ్యక్తపరచండి
SAMSUNG
CASHBACK OFFER UPTO ₹10 000 ON SAMSUNG MOBILE PHONES* THROUGH
Paytm mall
S9/S9+
J7 PRO
FREE ₹1 500/- Worth Standard Installation
మీరు ఏడాది అంతటా ప్రశాంతంగా ఉండండి
RECONNECT 1.5 t INVERTER AC
EXCLUSIVE
₹31 490/-* EMIs of ₹2624/-*
LG 1.5 t INVERTER AC
J5Q18APXD2
• Digital Display
• 100% Copper with Ocean Black Protection
• Cools at 52 Degree Celsius
EXCLUSIVE
₹41 990/- EMIs of ₹3 499/-*
5 YEARS WARRANTY
VOLTAS
1.5 t INVERTER AC 183V EYA
• 100% Copper • Green Gas
• 3 in 1 Anti Bacterial Filter
₹37 990/-* EMIs of ₹3166/-*
DAIKIN 1.5 t INVERTER AC
FTKH50S
• Power chill • Quiet IDU
• R32 Green Gas
₹39 990/-* EMIs of ₹3333/-*
Reliance resQ
ఎక్స్‌టెండెడ్ వారంటీ
బ్రాండ్‌లకు సర్వీసింగ్ మరియు మరమ్మతులు
ఇంటికి ప్రొఫెషనల్స్ వచ్చి ఇన్‌స్టలేషన్ చేస్తారు
5% క్యాష్‌బ్యాక్
HDFC BANK
FIND YOUR NEAREST STORE AT WWW.RELIANCEDIGITAL.IN
VISIT US AT: KARIMNAGAR: OPP. SRR GOVT. COLLEGE, VIVEKANANDAPURI 0878-2228418/19 | KHAMMAM: RR COMPLEX, BESIDE DISTRICT COURT, VYRA ROAD, KHANAPURAM 08742-248221/23 | NALGONDA: VISIT US AT: METRO COMPLEX, PRAKASSAM BAZAR, NEAR MAISAIH STATUE. 08682 231170/73 | WARANGAL: VISIT US AT: JAKOTIA COMPLEX, POCHAMMAMAIDAN, OPP RATNA HOTEL, MGM ROAD 0870 6668100 / 200 • HANUMAKONDA: KAKATIYA UNIVERSITY CROSS ROAD, LASHKARSINGARAM VILLAGE, NAYEEMNAGAR, HANUMAKONDA 0870 2444400/10 • SIDDIPET: OPP GOVT HIGH SCHOOL, MOHINPURA STREET, MEDAK ROAD 08547 225001 / 002

హాయ్

పరిశ్రమలో.. 'ఎ ఫర్ అలీ'
ఈ మాట అన్నదెవరో కాదు.. 'బి ఫర్ బ్రహ్మానందం'.
'తనకన్నా సీనియర్' అంటూ హాస్యబ్రహ్మ..
అలీకిచ్చిన కితాబు అది.
అవును! అలీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి నలభై ఏళ్లయ్యింది.
బాలనటుడిగా నవ్వించాడు.
మధ్యలో కంగారుపడ్డా కామెడీ ట్రాక్ తప్పలేదు.
హాస్యనటుడిగా స్థిరపడ్డాక ఆ నవ్వులు ఆగలేదు.
హీరో అయ్యాక కూడా పంథా మార్చుకోలేదు.
బుల్లితెరమీదా అదే తీరు.
అర్థం కాని భాషతో.. అర్థవంతమైన హావభావాలతో.. నవ్వులు రువ్వుతూనే ఉన్నాడు. నవ్వుల నటుడు కదా... ఆయన తీపిని పంచడానికే ఇష్టపడతాడు. తన జీవితంలో అక్కడక్కడ చేదు గుళికలు ఉన్నా ఆయన మాత్రం అలుపెరగకుండా నవ్విస్తూనే ఉన్నాడు. షడ్రుచుల ఉగాది పచ్చడిలో నేను మరికాస్త తీపి పంచుతానంటూ 'హాయ్'తో ఇలా మాటలు కలిపాడు.





పది లక్షలు చాలని వస్తే వంద కోట్లిచ్చారు

● పరిశ్రమకు వచ్చి నలభై ఏళ్లు అవుతోంది. బాలనటుడిగా ప్రయాణం మొదలుపెట్టారు. ఇన్నేళ్లలో ఇక చాల్లే అని ఎప్పుడైనా అనిపించిందా?

అమ్మ ప్రేమ బోర్ కొడుతుందా? సినిమా కూడా అంతే నాకు. నన్ను మా అమ్మ కంటే.. సినిమా అమ్మ లాలించింది. బాధ్యతలు ఉన్నాయనో, డబ్బు గురించో ఎప్పుడూ నటించలేదు. సినిమా అంటే ప్రేమ. నిర్మాత అంటే ఇష్టం. ప్రేక్షకులంటే అభిమానం. అందుకే నాకు ప్రతి పాత్రా కొత్తగానే అనిపిస్తుంది. చిన్న దర్శకుడా, పెద్ద దర్శకుడా అని చూడను. అతనే కెప్టెన్. నేను ప్రయాణికుడిని, ఎక్కుతుంటాను, దిగిపోతుంటానంతే. పది లక్షలు సంపాదిస్తే చాలనుకొని పరిశ్రమకు వచ్చా. వంద కోట్ల అభిమానం ఇచ్చారు ప్రేక్షకులు. అది చాలు నాకు. నేను సంపాదించుకొన్నది నాతో రాదు. ప్రేక్షకుల ప్రేమ, అభిమానం, ఆత్మీయత, గౌరవమే నాతో వస్తుంది.

● 1100 సినిమాలు చేశారు కదా, తొలి సినిమా రోజులు గుర్తున్నాయా?

మరచిపోతే కదా! అప్పటికే మిమిక్రీ ఆర్టిస్టుగా మా గురువుగారు శ్రీపాద జిత్ మోహన్ మిత్రా ఆర్కెస్ట్రా బృందంలో ఉండేవాణ్ని. 'ప్రెసిడెంట్ పేరమ్మ' చిత్రీకరణ కోసం ఆ యూనిట్ రాజమండ్రి వచ్చింది. వారికి వినోదం పంచడం కోసం మమ్మల్ని పిలిపించేవాళ్లు. అందరిలో నేనే చిన్నవాణ్ని. నన్ను, నా చురుకుదనాన్ని చూసి కె.విశ్వనాథ్‌గారు 'సినిమాలో అవకాశం ఇస్తా, చేస్తావా?' అని అడిగారు. 'ఎందుకు చేయమండీ, ఇస్తే చేత్తామండీ' అన్నా నా స్టయిల్‌లో. ఆయన నవ్వేసి 'సరే, ఉదయం రా!' అన్నారు. పొద్దున్నే మా అక్క నన్ను రెడీ చేసి పంపింది. వెళ్లి విశ్వనాథ్‌గారిని కలిశా. 'రమాప్రభ కొడుకు వేషం ఉంది కదా! అది వీడికి ఇవ్వండి' అన్నారాయన. రెండు రోజుల వేషం అది. రూ.150 ఇచ్చారు. అందులో వంద అమ్మకిచ్చా. యాభై నా జేబులో పెట్టుకున్నా. మా చెల్లికి ఐస్‌క్రీమ్ కొనిచ్చి.. మిగతావి అయిపోయాయని చెప్పా.

● అసలు మిమిక్రీ ఆర్టిస్టుగా ఎలా మారారు?

నాకు చదువుపై ఆసక్తి ఉండేది కాదు. మా నాన్న టైలర్‌గా పనిచేసేవారు. ఆయన దగ్గరకి చాలామంది వస్తుండేవారు. ఒకసారి మా గురువు జిత్‌మోహన్ మిత్రా గారు వచ్చినప్పుడు 'మావాడికి చదువు అబ్బడం లేదండి. మీరే వాడికేదైనా చెప్పాల'ని అడిగారట నాన్న. 'మీవాణ్ని నా దగ్గరికి పంపించు' అంటే.. వెళ్లా. ఆయన ఇంట్లోకి వెళ్లగానే పాటలు వినిపిస్తున్నాయి. సినిమా షీల్డులు కనిపించాయి. ఆయన కూడా పలు సినిమాల్లో నటించారు. సరైన చోటికే వచ్చాననుకున్నా. 'ఏరా! నువ్వేం చేస్తావ'ని ఆయన అడిగితే.. పాటలు పాడతాను, డాన్సులు చేస్తానని చెప్పా. డాన్స్ చెయ్యమని అడగ్గానే చితకొట్టేశా! అది చూసి 'మాతో పాటు వచ్చేయ్' అనేశారు. ఆయనకో ఆర్కెస్ట్రా ఉండేది. పెళ్లిళ్లకీ, పండగలకీ, ఇతర వేడుకలకు వారితో వెళ్లిపోయేవాణ్ని. నా డాన్సులు చూసి జనాలు రెచ్చిపోయేవాళ్లు. 'షోలే' చిత్రంలోని అంజాద్‌ఖాన్ డైలాగులను ఎన్టీఆర్, ఏఎన్నార్ స్టయిల్‌లో చెప్పేవాణ్ని. అప్పుడదో కొత్త కాన్సెప్ట్. అలా మిమిక్రీ ఆర్టిస్టునయ్యా. పాపులర్ అయిపోయా!

● నటుడిగా మలుపునిచ్చిన సినిమా ఏమిటి?

'సీతాకోక చిలుక' సినిమానే. అంతకుముందు 'దేవుడు మావయ్య', రాఘవేంద్రరావు గారి 'ఘరానా దొంగ', 'సిరిమల్లె నవ్వింది', 'ముక్కోపి' ఇలా కొన్ని సినిమాలు చేశాక మద్రాసు నుంచి రాజమండ్రి వచ్చేశా. ఈ సినిమాలన్నీ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు చూశారు. ఆయన నిర్మిస్తున్న 'సీతాకోక చిలుక'లో అప్పటికే ఒక కుర్రాడిని ఎంపిక చేసుకొన్నారు. కానీ దర్శకుడు భారతీరాజాకి సంతృప్తి కలుగలేదు. 'రాజమండ్రిలో ఓ కుర్రాడు ఉన్నాడ'ని నన్ను పిలిపించారు. నన్ను చూడగానే.. సహాయ దర్శకుడు వంశీవైపు చూసి ఏదో సైగ చేశారు. ఆయన వెంటనే.. 'రండి.. రండి' అంటూ నాతోపాటు సినిమాలో స్నేహితులుగా నటిస్తున్న మా బ్యాచ్‌ని అందరినీ ఓ వ్యాన్ ఎక్కించి తీసుకెళ్లాడు. వ్యాన్ దిగాక.. చెట్టు కింద ఓ వ్యక్తి కత్తినూరుతూ కనిపించాడు. వంశీ కూడా దర్శకుడి స్టయిల్‌లో ఏదో సైగ చేశారు. వాడేమో కత్తి నూరుతూ, 'యారు ముందు' అంటున్నాడు. ఒక్కొక్కరినీ కూర్చోబెట్టి ముగ్గులో అద్దిన దారంతో తలచుట్టూ ఓ మార్క్ వేసి.. డిప్ప కటింగ్ చేశాడు. అందరికీ పాత నిక్కరు, చొక్కాలు ఇచ్చారు. నాకు గోచి కట్టారు. అందులో నేను బాబాయ్ పాత్రలో కనిపిస్తా. ఆ సినిమాతో మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత 'ప్రేమఖైదీ'లో బ్రహ్మానందం, బాబుమోహన్, కోట శ్రీనివాసరావు. ఈ కాంబినేషన్ మధ్య నాలుగోవాడిగా అలీ వచ్చాడు. అప్పుడే ఇక నేను స్థిరపడినట్టే అనుకొన్నా.

● ఈ ప్రయాణంలో కష్టాలు ఎదురయ్యాయా?

మద్రాసులో ఉన్నప్పుడు ఐదారేళ్లు చాలా ఇబ్బందులు పడ్డాను. పస్తులతో పడుకున్న రోజులెన్నో! టీ, బన్నుతో ఐదేళ్లు గడిపా. అడిగితే ఇంటి నుంచి డబ్బు పంపించేవారే! కానీ నాకు ఇష్టం ఉండేది కాదు. బాధలు లేకుండా ఎవరూ సక్సెస్ కాలేరు. వాటిని తట్టుకున్నవాడే గొప్పవాడు. నేను పెద్దగా చదువుకోలేదు. కానీ జీవితాన్ని చదివా.

● నిర్మాణం వైపు రావాలని ఎప్పుడూ అనిపించలేదా?

నిర్మాణం నిర్మాత పని. మనకు తెలియని పనుల్లో వేలు పెట్టి చేతులు కాల్చుకోకూడదు. నాకు తెలిసింది యాక్టింగ్, యాంకరింగ్. వాటిపైనే నా దృష్టంతా.

● సినిమాల్లో బిజీ కదా.. టెలివిజన్ వైపు రావాలని ఎందుకు అనిపించింది?

1999లో డాన్స్ బేబీ డాన్స్ అనే ప్రొగ్రామ్ కాన్సెప్ట్ జెమినీ కిరణ్‌గారికి నేనే చెప్పా. ఆ షోతో చాలామంది డాన్స్ మాస్టర్లు, యాంకర్లు అయ్యారు. కొంతమంది హీరోయిన్లు అయ్యారు. టెలివిజన్ వైపు వెళ్తే సినిమాలు తగ్గిపోతాయని, సినిమాల్లో అవకాశాలు తగ్గితేనే ఇటువైపు వస్తారని కొందరంటారు. టెలివిజన్‌తో ప్రయాణం మొదలెట్టాకే నటుడిగా 100 శాతం పేరు తెచ్చుకొన్న సంతృప్తి కలిగింది. నటుడిగా వెలిగిన ఎంతో మంది టీవీవైపు వచ్చారు. అందులో అమితాబ్ బచ్చన్‌గారూ ఉన్నారు. అలీ ఉన్నాడు!

● వేదికలపై మీ మాటలు వివాదాస్పదం అయ్యాయి కదా.. అప్పుడు బాధపడ్డారా?

నవ్వించడం కోసమే తప్ప నవ్వుల పాలవ్వాలని నేననుకోను కదా! నాకూ బాధ్యత ఉంది. హద్దులు దాటకూడదని నాకూ తెలుసు. కానీ అలీ వచ్చాడు, ఏదో చేస్తాడని, నవ్విస్తాడని ఆశిస్తుంటారు. ఆ ప్రయత్నం నేను చేసినప్పుడు, అది తప్పంటే.. ఇక ఎక్కడా మాట్లాడకూడదు అని మనసులో ఓ అభిప్రాయానికి వచ్చేశా.

● ఫలానా పాత్ర చేయాలని ఏమైనా ఉందా?

విలన్‌గా నటించాలని ఉంది. కానీ ఇక్కడ విలన్‌గా నేను ఎంత హడావుడి చేసినా.. ప్రేక్షకులు 'ఆ ఏడ్చావులే' అంటారు (నవ్వుతూ). ఇతర భాషల్లో ఆ సమస్య ఉండదు. అవకాశం వస్తే పవర్‌ఫుల్ విలన్ పాత్ర చేయాలని ఉంది. దాన్ని పండించే కెపాసిటీ కూడా నాకు ఉంది. నన్ను విలన్ పాత్రలో చూడాలన్నది నా భార్య కోరిక కూడా!

– నర్సిమ్ ఎర్రకోట
ఫొటోలు: జయకృష్ణ

> నేను కార్‌వ్యాన్‌లో ఉండను. నటుడు ఎప్పుడైనా ఒక సన్నివేశం తీస్తున్నప్పుడు షాట్‌లో ఉంటూ, దాని గురించి దర్శకుడితో మాట్లాడాలి. స్క్రిప్టుని చూసి చేస్తే అది యాభై శాతమే. అదే సెట్‌లో సన్నివేశం చూసి చేస్తే మన నటన 85 శాతం దాకా వెళుతుంది. నాజర్, సత్యరాజ్ వీళ్లంతా చాలా పెద్ద నటులు. మేకప్ వేసుకొని బయటకొచ్చి పుస్తకం చదువుకుంటారు తప్ప, కార్‌వ్యాన్‌లో కూర్చోరు. సెల్ఫీ, కుల్ఫీలు వచ్చాక... అవుట్‌డోర్‌లో కార్‌వ్యాన్‌లు ఎక్కడమే కానీ, మిగతా సమయంలో నేను సెట్లోనే కనిపిస్తుంటా.



> కులుమనాలిలో హిడింబ దేవాలయం దగ్గర 'దేశముదురు' షూటింగ్ జరుగుతోంది. అందులో నాది స్వామీజీ గెటప్పు. సెట్‌లో నా వెనకాల రియల్ అఘోరాలు ఉండేవారు. అది షూటింగ్ అని తెలియకపోవడంతో నేను నిజమైన స్వామీజీ అనుకొని మూడు జంటలు వచ్చి 'మహారాజ్ మహారాజ్...' అంటూ కాళ్లకి దండం పెట్టుకొని వెళ్లిపోయారు. మధ్యాహ్నం గెటప్ తీసి భోజనం చేస్తూ కూర్చున్నా. ఆ జంటలు తిరిగొస్తూ.. 'ఇందాక దండం పెట్టింది వీడికా?' అని నవ్వుకుంటూ వెళ్లి పోయారు.

పవన్‌తో గొడవేంటంటే..



● రాజకీయాల్లోకి వస్తున్నారన్న మాట వినిపిస్తోంది. నిజమేనా?

ఆ సమయం వచ్చినప్పుడు ఎవ్వరూ ఆపలేరు. 1999లో మురళీమోహన్‌గారు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం ఇప్పించారు. అప్పుడు ఎన్నికల సమయంలో పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశాను. ఇప్పుడు నిర్ణయం ఏంటని అడిగితే మాత్రం చెప్పలేను. సమయం రావాలి. ఇప్పుడే చెబితే వేడి తగ్గుతుంది. పెసరట్టు ఉప్మా వేడి మీద తింటేనే రుచి (నవ్వుతూ).

● జనసేనలో చేరతారని ప్రచారం సాగుతోంది..

మా ఇద్దరి మధ్య ఆ ప్రస్తావన ఇప్పటివరకు రాలేదు. విజయం నాదే, ఓటమి నాదే అనే మనస్తత్వం ఆయనది. 'మీకు ఆసక్తి ఉందా? నాపై నమ్మకం ఉందా? ఉంటే రండి' అని చెబుతారు. అంతే తప్ప బలవంతం చేయరు.

● పవన్‌తో గొడవైందని కూడా అంటున్నారే!

ఆయన హీరో కాకముందు నుంచి నేను స్నేహితుడిని. ఓసారి చిరంజీవిగారి కోసం ఇంటికి వెళితే 'రండి, అలీగారు కూర్చోండి.. అన్నయ్య స్నానం చేస్తున్నార'ని చెప్పి నాతో మాటలు కలిపారు. అలా మా మధ్య స్నేహం పెరిగింది. ఆయన తొలి సినిమాలో నేను చేయలేదు. ఇటీవలి 'అజ్ఞాతవాసి'లో చేయలేదు. మిగతా అన్ని సినిమాల్లో ఉన్నా. ఈ మధ్య పవన్‌కల్యాణ్‌కూ, నాకూ గొడవైందని ప్రచారం పుట్టించారు. అవును.. మా ఇద్దరికీ గొడవైంది. అది అమెరికా అధ్యక్షుడి కూతురు ఇవాంకా గురించే (నవ్వుతూ). ఇవాంకా గురించి మీరూ, నేను కొట్టుకున్న మాట నిజమే కదా, అని రేపు ఆయన్ని అడగబోతున్నా కూడా. అయినా మా ఇద్దరికీ గొడవలేముంటాయి? మొన్న పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి నన్ను పిలిచారు. వెళ్లాను. వెళ్తూ తెలుగు ఖురాన్ తీసుకెళ్లా. విచిత్రం చూడండీ... నాలాగే ఒకరు భగవద్గీత తీసుకొచ్చారు.

చిన్నదొచ్చాక సైలెంటయ్యారు

● అందరినీ నవ్వించే మిమ్మల్ని నవ్వించేదెవరు?

మా చిన్నమ్మాయే. నాకు ఇద్దరమ్మాయిలు, ఒక బాబు. పెద్దపాప పేరు ఫాతిమా. బీడీఎస్ రెండో సంవత్సరం చదువుతోంది. బాబుకి మా నాన్న పేరు బాషా అని పెట్టా. పెద్దమ్మాయి చిన్నప్పుడు అల్లరి చేసేది. ఇప్పుడు సైలెంట్ అయింది. బాబు హైపర్. టెన్నిస్ బాగా ఆడతాడు. చిన్న పాప జుబేరియా. మహా అల్లరి. దాని అల్లరికి వీరిద్దరూ సైలెంట్ అయిపోయారు. ఆమధ్య ఒక వారంలో వచ్చేస్తాం అని చెప్పి నేను, నా భార్య అమెరికా వెళ్లాం. వారం కాస్తా రెండు వారాలైంది. మా చిన్నమ్మాయి ఫోన్ చేసి. 'మీరు సెవన్‌డేస్‌లో తిరిగొస్తారా? ఫోర్టీన్ డేస్ అయ్యింది. చట్నీ తెలుసు కదా, మీ ఇద్దరూ వచ్చాక... చట్నీ చేసేస్తా' అంది (నవ్వుతూ). 365 రోజుల్లో 265 రోజులు చిత్రీకరణలతో బిజీగా ఉంటా. మిగతా వంద రోజుల్లో డబ్బింగ్‌లు చెప్పడానికి, టీవీ షోలకి, అలాగే కుటుంబానికి కేటాయిస్తుంటా. ఏడాదిలో ఒకసారి కుటుంబంతో ఏదో ఒక దేశం వెళ్తుంటా. మధ్య మధ్యలో మా అమ్మ దగ్గరికి వెళ్లొస్తుంటాను.



● మీ అమ్మగారి కాళ్లు పడుతున్నప్పటి ఒక వీడియో ఆన్‌లైన్‌లో బాగా కనిపిస్తుంటుంది..

మొన్న సంక్రాంతికి నేనే వెళ్లి అమ్మను హైదరాబాద్‌కి తీసుకొచ్చా. అమ్మ దగ్గర కూర్చొని ఆవిడ కాళ్లు పడుతుంటే నాకు తెలియకుండానే నా భార్య వీడియో తీసి వాళ్ల తమ్ముళ్లకి పంపించింది. 'ఎందుకు చేశావు అలాగ?' అంటే... 'లేదు లేదు, వాళ్లకి తెలియాలి' అంది. అయినా దిల్లీకి రాజైనా అమ్మకి బిడ్డే కదండీ. మనకు కనిపించే దేవుళ్లు తల్లిదండ్రులే. వాళ్లు ఉన్నంత కాలం ఏం తక్కువ కాకుండా చూసుకోవాలి. ఆవిడ చాలా ఆరోగ్యంగా ఉన్నారు. కొంచెం మతిమరుపు వచ్చిందంతే. రాజమండ్రిలో మా చెల్లెలు, మా అక్క, మేనకోడలు, చుట్టాలు ఉంటారు. ఎవరో ఒకరు వస్తూ, మాట్లాడిస్తూ ఉంటారు కాబట్టి ఆవిడకి సమయం గడిచిపోతుంటుంది. అందుకే అక్కడే ఉంటారు. ఎప్పుడు వీలైతే అప్పుడు అక్కడికి వెళ్తుంటాను. తీసుకొస్తుంటాను.

● పిల్లలకు ఏం చెబుతుంటారు?

నా సంతోషాన్ని పంచుకొంటానేమో కానీ, బాధల్ని మాత్రం బయట ఎవ్వరితోనూ పంచుకోను. కుటుంబ సభ్యులకి నా విజయం తెలియాలి, అలాగే నా పరాజయాలు కూడా వాళ్లకి అర్థమవ్వాలి. అప్పుడే వాటి విలువ తెలుస్తుంది. మా పిల్లలకి ఎప్పుడూ ఒకటి చెబుతుంటా. 'మేం ఇంత కష్టపడ్డాం కాబట్టి, నువ్వు కూడా కష్టపడు అనడం లేదు. ఆ కష్టం విలువ తెలుసుకో' అని చెబుతాను. వాళ్లని స్కూల్‌కి, కాలేజీలకి బస్‌లోనే పంపిస్తుంటా.

వాళ్లు పెట్టి చంపుతారు

బయట భోజనం చేయను. ఏ వేడుకకి వెళ్లినా సరే, రాత్రి పన్నెండైనా ఇంటికే వచ్చి తింటా. రాత్రిళ్లలో షూటింగ్ ఉందంటే సలాడ్ కానీ, రసం అన్నం కానీ తింటా. నిర్మాత హోటల్ ఇచ్చాడని, ఏమైనా తినే సౌలభ్యం ఉంది కదా అని.. ఏది పడితే అది ఆర్డర్ చేయడం నాకు అలవాటు లేదు. ఒకవేళ ఏమైనా తినాలనిపించినా సొంత డబ్బుతోనే తింటా. నిర్మాత పారితోషికం ఇస్తున్నప్పుడు మనం తినడానికి మళ్లీ నిర్మాత డబ్బు ఎందుకు? నాకు తిండి మీద మరీ యావేమీ లేదు. రుచి చూస్తానంతే. సెట్‌కి కూడా మా ఇంటి నుంచే భోజనం వస్తుంటుంది. మా అమ్మ, ఆ తర్వాత నా భార్య వంటల్లో టాప్. వెజ్‌లోనైనా సరే, నాన్ వెజ్‌లోనైనా సరే. నా భార్య జుబేదా పుట్టి పెరిగింది భీమవరంలో కదా. ఆ ఏరియా జనాలు పుడ్డు పెట్టి చంపేస్తారు. మా ఇంటి భోజనమంటే చిరంజీవిగారు, పవన్‌కల్యాణ్‌గారు, ప్రభాస్, అల్లు అర్జున్... వీళ్లంతా చాలా ఇష్టపడతారు.

● పులిహోర.. బిర్యానీ..

నేను రంజాన్ నెలలో ఐదు పూటలు నమాజ్ చేస్తా. నెల రోజులపాటు ఉపవాసం ఉంటా. మా ఇంట్లో అందరూ అంతే. హిందూ పండగలకి కూడా మా ఇంట్లో సందడి ఉంటుంది. స్నేహితుల ఇళ్లలో, మా కాలనీలో ఏ వేడుక జరిగినా మా ఇంటికి స్వీట్లు వచ్చేస్తుంటాయి. మా ఇంట్లో ఏ వేడుక జరిగినా అందరికీ వెళ్తుంటాయి. వాళ్లు పులిహోర ఇస్తుంటారు, మేం బిర్యానీ పంపుతుంటాం. అంతే తేడా.

సూర్యకాంతమ్మతో ఆట..

సూర్యకాంతమ్మ షాట్ గ్యాప్‌లో ఏం చేయాలో పాలుపోక 'రా రా పేకాడుకుందాం' అని పిలిచేవారు. నాకు ఆట రాదంటే, 'నేను నేర్పిస్తారా' అంటూ నేర్పించారు. తర్వాత ఆటకి పది రూపాయలన్నారు. వంద గెలుచుకొన్నా. 'ఆట రాదన్నావ్, దొంగసచ్చినోడా..' అన్నారావిడ. తెరపై పాత్రలో గయ్యాళిగా ఉంటారు కానీ, మనసు మాత్రం సున్నితం. సెట్‌లో తినడానికి ఏదో ఒకటి తెచ్చేవారు.

● దివ్యభారతి మాట..

'తొలిముద్దు' సినిమాలో హీరో ప్రశాంత్ స్నేహితుడిగా కనిపిస్తా నేను. ఆ సెట్‌లోనే దివ్యభారతితో నాకు పరిచయం ఏర్పడింది. నాకు హిందీ వచ్చు కదా! ఆమెకి డైలాగుల గురించి వివరించేవాణ్ని. భుజంపైన చేయి వేసి చాలా సరదాగా మాట్లాడేది. 'నువ్వు హీరో అయితే, నీ పక్కన నేను నటిస్తాన్రా!' అని మాటిచ్చింది. దివ్యభారతి బతికుండుంటే 'యమలీల'లో ఆమే హీరోయిన్. కానీ ఆ సినిమా ప్రారంభం కావడానికి కొన్ని రోజుల ముందే ఆమె చనిపోయింది. నేను దివ్య అని పిలిచేవాడిని. చాలా మంచి అమ్మాయి.

ఇదీ చాట కథ ..

'మగాడు' చిత్రీకరణ కోసం కేరళలోని ఎర్నాకుళం వెళ్లాం. ఒకరోజు షూటింగ్ నుంచి ఒక్కడినే మేం బస చేసిన హోటల్‌కు బయల్దేరా. హోటల్ పేరు గుర్తులేదు. అడ్రస్ కార్డూ లేదు. అక్కడొక మార్కెట్ చూసినట్టు గుర్తు. మలయాళం రాదు. ఒక ఆటోని పిలిచి మార్కెట్ అని చెప్పా. 'ఎన్న శాట మార్కెట్, అడ్రస్ అల్లిల్లో...' అంటూ ఏదో మాట్లాడాడు. ఏం అర్థం కాలేదు. 'ఆ శాటే...' అంటూ ఆటో ఎక్కేశా. వాడేమో ఊరంతా తిప్పుతున్నాడు. లాభం లేదనుకొని 'సినిమావాళ్లు దిగే పెద్ద హోటల్' అని వచ్చీ రాని భాషలో అడిగా. చివరికి తీసుకెళ్లాడు. కొన్ని రోజులు అక్కడ తిరగడంతో ఆ యాస బాగా అలవాటైంది. 'జంబలకిడి పంబ' సమయంలో రచయిత దివాకర్‌బాబు ఒక చెట్టు కింద కూర్చుని రాసుకొంటున్నాడు. అప్పుడే నటి చంద్రిక అటుగా వస్తోంది. ఆమె మలయాళం సినిమాలో నటిస్తుందని తెలిసి 'ఎవడే చంద్రిక, ఎవడే పైలిల్లో' అన్నా సరదాగా. అది విన్న దివాకర్‌బాబు 'బాగుందయ్యా.. సినిమాలో వాడేద్దాం' అన్నాడు. ఆ తర్వాత ఎస్వీ కృష్ణారెడ్డి 'రాజేంద్రుడు గజేంద్రుడు' షూటింగ్‌లో డైలాగ్ పేపర్ తీసుకున్నా.. బ్రహ్మానందం అని రాసి ఉంది, పక్కన కొన్ని



డైలాగులున్నాయి. కింద అలీ అని రాసుంది, డైలాగులు లేవు. ఇదేంటీ? నాకు డైలాగులు లేవు అన్నా. 'దివాకర్‌బాబు చెప్పాడు, నువ్వేదో మలయాళం మాట్లాడతావంట కదా! అదే డైలాగ్' అన్నారు. ఇక చూడండి.. కెమెరామెన్ శరత్ కెమెరాని వదిలిపెట్టి బయటికి వెళ్లి నవ్వుకున్నాడు. ఎప్పుడైతే అక్కడ క్లాప్స్ కొట్టి నవ్వుకొన్నారో. నేను యాక్ట్ చేయడం కంటే కూడా, బ్రహ్మానందం రియాక్షన్‌ని చూసి ఎక్కువగా నవ్వుకొన్నారు. అప్పట్నుంచి నేను చాటగాడు అయిపోయా.

ఈనాడు సినిమా

సినీ కవి సమ్మేళనం

గుమ్మంలో మామిడితోరణాలు
గుండెల్లో కొత్త ఆశలు
చేతుల్లో చల్లగా చేరిన
షడ్రుచుల పానీయం
చేతలుగా మారబోయే
కొత్త నిర్ణయాలు
తెలుగింటి తొలి పండగ 'ఉగాది'
అంటే ఇంతే కదా?
దాంతో పాటు.. పంచాంగ
శ్రవణాలు, కవి సమ్మేళనాలూ
ఉంటేనే 'ఉగాది' ఉత్సాహం
పరిపూర్ణం అవుతుంది. అందుకే
తెలుగు సినీ గీత రచయితలు
'ఈనాడు సినిమా' కోసం కలం
పట్టారు. ఎప్పుడూ బీటుకు తగిన
పాటలు రాసే ఆ కలాలు, ఈ
సారికి ఆ సంకెళ్లు తెంచుకుని..
కొత్త రెక్కలతో భావాకాశంలో
విహరించాయి. ఉగాది పచ్చడి
నుంచి... కేంద్ర రాజకీయాల
వరకూ, సినిమా సంగతుల నుంచి
రైతుల మొర వరకూ, షడ్రుచుల
నుంచి జీవిత పరమావధి వరకూ..
అన్నీ... అన్నీ.. అక్షరాల్లో రంగరించే
ప్రయత్నం చేశాయి. హైకూలు
సైతం 'కూ.. కూ' కూతలా మారి
పోయాయి. ఉగాది పర్వదినాన
ఆ అక్షరాల్లో విహరిస్తూ..
మనస్ఫూర్తిగా 'వహ్‌వా..'
అనేయండి!

మా సినిమావాళ్లకేం పని?!



కోయిల క్లాప్ కొట్టింది..
మావి చిగురుమీద ఓపెన్ చేస్తే..
చైత్ర రథమ్మీద
చెరకు గడ పట్టుకున్న 'విలంబిని'తో
సినిమా షూటింగ్ మొదలైంది!
మధ్యాహ్నపుటెండలో
కొత్త బెల్లం ముక్కలు కలిపిన
వేరుశనగ పలుకులు తింటూ
రచయిత గ్రీష్మ రాసిన స్క్రిప్టు చూస్తూ
పంచాంగం మానిటర్‌లో చూసి
ఓపెనింగ్ అదిరింది అనుకుని
'షాట్ ఓకే' చెప్పాడు డైరెక్టర్ 'సూర్య'
మిగతా ప్రపంచంలో ఏంజరుగుతుందో
మా సినీగత జీవులకేం పని?!

శాసన సభలో హెడ్ ఫోన్స్ ఎగిరితే ఏం?
సభ్యత్వాలు ఆఘమేఘాల మీద రద్దయితే ఏం?
అసెంబ్లీ గాంధీ విగ్రహం చెవుల్లో
ఆక్రోశపు స్లో 'గన్'లు ఎన్ని పేలితే ఏం?
అడవిలో ఎర్ర పిడికిళ్లు రాలిపోతే ఏం?
కకావికలై ఖాకీ కర్తవ్యాలు కాలిపోతే ఏం?
కోట్ల కొత్త నోట్ల బట్టతలకు
అమరావతి యువరాజు మోకాలుకు ముడివేసిన
ప్రశ్న రాజకీయ ప్రభంజనం వెనుక
సూత్రధారులు మారితే ఏం? మారకపోతే ఏం?
మా సినీ గత జీవులకేం పని?
తమ షూటింగులు
కెమెరా - స్టార్ట్ - షూటింగులు తప్ప!

- సుద్దాల అశోక్ తేజ

తోలుబొమ్మలాట

ప్రతి మనిషిలోనూ పశువుంటాడు
పరమేశుడుంటాడు
గడ్డితిన్న మనిషేమో పశువవుతాడు
గరళాన్ని తిన్నోడు పరమేశుడవుతాడు
ఏదెప్పుడు తింటామో ఎరుగనోళ్లమేనంట
ఆటబొమ్మలమంట మనమంతా
తోలుబొమ్మలమంట

బతుకన్నది నదిలాగ ఉరకలైతది
సావన్నది కడలిలాగ కాసుకుంటది
నదికి కడలికి మధ్యన ఎంతదూరమున్నా
ఏదో ఒకనాడు అవి ఏకమౌతయి
ఏకమయ్యేలోపే ఈ ఎగిరెగిరి పడుడంట
ఆటబొమ్మలమంట మనమంతా
తోలుబొమ్మలమంట

రెండు పళ్లాలున్న తక్కెడరా జీవితము
ఎడంఏపు పళ్లెంలో సుఖముంటాది
కుడిఏపు పళ్లెంలో దుఃఖముంటాది
ఏదెప్పుడు లేస్తుందో తెలియనోళ్లమేఅంట
ఆటబొమ్మలమంట మనమంతా
తోలుబొమ్మలమంట

సాలెపురుగు నుండే దారం వస్తాది
మళ్లీ సాలెపురుగులోకే దారం ఎల్తాది
ఏడ నుంచి వచ్చామో ఆడకే ఎల్తాము
ఈడ పంచిపెట్టిందే అక్కడకు
పట్టికెళ్లిపోతామంట
ఆటబొమ్మలమంట మనమంతా
తోలుబొమ్మలమంట


- చంద్రబోస్



పాద ముద్రలు

పాయసంలో వేసిన
పచ్చ కర్పూరం
వాసనలా
నాలుగు చినుకులు పడ్డ
నేల!!

ఆకాశం నుదుటి
మీద
చెదిరిన
విభూతి రేఖల్లా
మేఘాలు!!



చీకటి చూరుకి
వేలాడుతున్న
వెలుతురు ఖడ్గం
వీధి దీపం!!

- భాస్కరభట్ల

ఆలస్య వసంతం



కవరులో కొన్న వేప పూతలు
ఆర్గానిక్ పంచదార తీపులు
కల్తీ కారాలు అయోడైజ్డ్ ఉప్పులూ
కొబ్బరి చెక్క బెల్లం ముక్కా
సీడ్ లెస్సు చింతపండు
ప్లాస్టిక్ బాటిల్లోన కలిపి
ఫ్రిజ్జులో పెట్టుకున్న పచ్చడి
ఇదేగా మన ఉగాది?!
చిగురాకుపచ్చ కొనల కలగలిసే
జేవురు రంగు
మావి కొమ్మ చివురు రెమ్మమీద ఉంటేనే

బాగు బాగు
బీటలు వారి నెత్తురు ఓడే
అన్నదాత అరిపాదాల మీద కాదు
వినిపించవు కోకిల కూతలు
మా మొర వినేవరకీ నేతలు
మారుతున్నా పంచాంగపు రాతలు
మారవేంటి రైతుల తలరాతలు
కార్మికుడు కర్షకుడు
అందరూ ఆనందంగా ఉండడమే ఉగాది
తరలి రాదా తనే వసంతం అని ఎంత
ఎదురు చూసినా
ఎప్పుడూ ఆలస్యమే ఈ వసంతం!

- కె.కె (కృష్ణకాంత్)



అదో మంచి అలవాటు


చందమామ కథల్లోలాగా ఊహాలోకంలో విహరించడమంటే అనుష్కకి ఎంతో ఇష్టం. అందుకే ఖాళీ దొరికినప్పుడంతా కల్పిత గాథల్ని చదువుతూ ఉంటారామె. కానీ వాస్తవిక జీవితానికి వచ్చేసరికి తన ఆలోచనలు, నిర్ణయాలు పూర్తి భిన్నంగా ఉంటాయని చెబుతారు అనుష్క. "పెద్ద పెద్ద రాజ్యాలు, కోటలు నా ఊహాలోకంలో దర్శనమిస్తాయి. అందులో ఓ కొత్త ప్రపంచాన్ని చూస్తుంటా. అలాగని అదే మాయలో ఉండిపోను. వ్యక్తిగత జీవితంలోకి తిరిగొచ్చేసరికి అన్నిటికంటే మా ఇల్లే ఓ గొప్ప సంతృప్తినిస్తుంది. నిర్ణయాలు కూడా వాస్తవిక కోణంలో ఆలోచించే తీసుకొంటుంటా. ఏ విషయంలోనూ కొంచెం కూడా ఎక్కువగా అంచనా వేయను. ఆ రెండు విషయాల్ని బేరీజు వేసుకొంటే నాకే ఆశ్చర్యం కలుగుతుంటుంది. పక్కాగా నా పరిధి ఏంటో తెలుసుకొని అందుకు తగ్గట్టుగా నడుచుకోవడమే నాకున్న ఓ మంచి అలవాటుగా భావిస్తుంటా" అని చెప్పుకొచ్చింది అనుష్క. 'భాగమతి'తో అలరించిన ఆమె ప్రస్తుతం ఓ ద్విభాషా చిత్రం కోసం సన్నద్ధమవుతోంది.

పంచ్ డైలాగ్

ప్రేమించిన మనిషిని వదులుకోవడం అంటే ప్రేమను వదులుకోవడం కాదు.

చిత్రం: మళ్లీ మళ్లీ ఇది రాని రోజు
- పంపినవారు: వి.శ్రావణ్ కుమార్, హైదరాబాద్

ఇతనే అర్జున్..



సుశాంత్

సుశాంత్, రుహానీ నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'చి.ల.సౌ'. 'అందాల రాక్షసి'తో కథానాయకుడిగా పరిచయమైన రాహుల్ రవీంద్రన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. జస్వంత్ నడిపల్లి నిర్మాత. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఆదివారం సుశాంత్ జన్మదినం. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. నిర్మాత మాట్లాడుతూ "ఇదే మా తొలిచిత్రం. ఇందులో అర్జున్‌గా సుశాంత్ నటన ఆకట్టుకుంటుంది. మే 11న చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. వెన్నెల కిశోర్, జయప్రకాశ్, రాహుల్ రామకృష్ణ, రోహిణి తదితరులు నటిస్తున్నారు.



నంది కోసం అలిగిన ఎస్వీఆర్



అప్పటి ముచ్చట!

ఎస్వీ రంగారావు నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'చదరంగం'(1967). దానికి కచ్చితంగా బంగారు నంది పురస్కారం వస్తుందనుకొన్నారు ఎస్వీఆర్. అయితే తుది ఫలితాల్లో ఆ చిత్రానికి వెండి నంది మాత్రమే వచ్చినట్లు తెలియగానే ఎస్వీఆర్ భగ్గుమన్నారు. అక్కినేని, ఆదుర్తి కలిసి నిర్మించిన 'సుడిగుండాలు' చిత్రానికి ఆ ఏడాది బంగారు నంది వచ్చింది. అది నంది పోటీల ఎంట్రీకి వెళ్లే నాటికి సెన్సార్ అయిందే తప్ప విడుదల కాలేదు. అప్పటి పోటీ నిబంధనల ప్రకారం గడువు తేదీ నాటికి చిత్రం సెన్సార్ అయితే చాలు నంది పురస్కారాల పోటీలో పాల్గొనవచ్చు. ఎస్వీఆర్‌కి ఈ నిబంధన నచ్చలేదు. విడుదల కాకుండా, ప్రేక్షకుల అభిప్రాయం తెలుసుకోకుండా 'సుడిగుండాలు'ను బహుమతికి ఎలా ఎంపిక చేస్తారంటూ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మరీ విరుచుకుపడ్డారాయన. ఈ నేపథ్యంలో ఆదుర్తి, అక్కినేని ఎస్వీఆర్‌ను ఆహ్వానించి 'సుడిగుండాలు' స్పెషల్ షో వేసి చూపించారు. అది చూసిన ఎస్వీఆర్ వెంటనే తన తప్పు తెలుసుకున్నారు. "ఇంత గొప్ప సినిమాకి బంగారు నంది ఇచ్చి తీరాల్సిందే" అంటూ పాత్రికేయుల్ని పిలిచి చెప్పారు ఎస్వీఆర్! - శ్రీవత్స

నేనెప్పుడూ చెత్త సినిమా చేయలేదు!



కల్యాణ్‌రామ్ ఓ 'ఎం.ఎల్.కె'.. మంచి లక్షణాలున్న కథానాయకుడు అన్నమాట! మాస్ కథల్ని ఎంచుకున్నా... అందులోనే ఏదో ఓ కొత్తదనం ఉండేలా ప్రయత్నిస్తుంటాడు. జయాపజయాల్ని ఒకేలా స్వీకరిస్తాడు. తన పరాజయాల్ని నిజాయతీతో ఒప్పుకుంటాడు. మరొకరి విజయాల్నీ గౌరవిస్తాడు. కల్యాణ్ రామ్ 'ఎం.ఎల్.ఎన్' కూడా. అంటే.. మంచి లక్షణాలున్న నిర్మాత! తన సినిమా అనేసరికి బడ్జెట్ గురించి ఆలోచించకుండా, నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఖర్చు పెడుతుంటాడు. కొత్త కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుడతాడు. కొత్త దర్శకులకు అవకాశం ఇస్తాడు. పరాజయాల్లో ఉన్నవాళ్లనీ నమ్ముతాడు. అందుకే.. కల్యాణ్ రామ్ నుంచి సినిమా వస్తోందంటే... తప్పకుండా అటువైపు దృష్టి పడుతుంది. ఈసారి 'ఎం.ఎల్.ఎ'గా బాక్సాఫీసు ముందు నిలబడ్డాడు. ఈనెల 23న పోలింగ్ తేది. అంటే.. విడుదల అన్నమాట. ఈ సందర్భంగా 'ఎం.ఎల్.ఎ' గురించి కల్యాణ్ రామ్ చెప్పుకొచ్చిన కబుర్లు.

'ఎం.ఎల్.ఎ'.. టైటిల్‌లోంచి కథ పుట్టిందా? కథ కోసం టైటిల్ పెట్టారా?

జయేంద్ర ముందు నాకు కథ చెప్పాడు. వినగానే నచ్చింది. 'ఎం.ఎల్.ఎ' అనే టైటిల్ అనుకుంటున్నా... అన్నాడు. ఆ టైటిల్ కూడా నచ్చింది. అలా ఈ సినిమా పట్టాలెక్కింది.

టైటిల్‌కి తగిన పాత్రలోనే కనిపిస్తున్నారా?

అవును. 'మంచి లక్షణాలున్న అబ్బాయి'గానే కనిపిస్తా. అయితే.. 'హీరో ఏం చేసినా రైటే అనే ఫార్ములాలో సాగే కథ కాదిది. వాడూ కొన్ని తప్పులు చేస్తాడు. వాటిని ఎలా సరిదిద్దుకున్నాడన్నదే కథ.

టైటిల్.. పోస్టరులో మీ గెటప్పు, ట్రైలర్‌లో డైలాగులు చూస్తుంటే ఇది రాజకీయ నేపథ్యం ఉన్న కథలా అనిపిస్తోంది..

ఆ దారిలో వెళ్తుంది. అయితే సినిమా అంతా అదే ఉండదు. చక్కని ప్రేమ కథ ఉంటుంది. చదువుల ప్రాముఖ్యత గురించి వివరించాం. ప్రతినాయకుడితో చేసిన సవాల్ వల్ల కథానాయకుడు ఎం.ఎల్.ఎ. అవుదామనుకుంటాడు. ఆ నేపథ్యంలో సాగే సన్నివేశాలు కూడా సరదాగా వస్తాయి.

ట్రైలర్‌లోనే కథ గురించి చెప్పేసినట్టున్నారు..?

అలా చెప్పడం మంచిదే కదండీ. ట్రైలర్‌లో ఏదో చూపించి, వెండితెరపై మరోటి చూపిస్తే తప్పు. 'మా కథ ఇది' అని ముందే చెప్పేస్తే బాగుంటుందనిపించింది.

సినిమాలో ఏదో ఓ కొత్తదనం లేకపోతే జనాలు థియేటర్ల వైపు చూడడం లేదు. 'ఎం.ఎల్.ఎ'లో ఆ లక్షణాలు కనిపిస్తాయా?

తప్పకుండా. ఇలాంటి పాయింట్‌ని ఇంత వరకూ తెలుగు సినిమాల్లో చూడలేదు. ఇక పాటలూ, ఫైట్లు అంటారా? ఆ విషయంలో కాస్త స్వేచ్ఛ తీసుకున్నాం. మేమేం వాస్తవిక గాథ తెరకెక్కించలేదు.

'నేనింకా రాజకీయం చేయడం మొదలెట్టలేదు.. మొదలెడితే మీరు చేయడానికి ఏం మిగలదు' ఇలాంటి డైలాగులు పలికారు. చూస్తుంటే మీ భవిష్యత్తు ప్రణాళికలేంటో చూచాయగా చెబుతున్నట్టుంది?

(నవ్వుతూ) అబ్బే. అదేం లేదండీ. సినిమాలో ఏం చూపించినా, నేను ఎలాంటి డైలాగులు చెప్పినా కథకు లోబడే. నా వ్యక్తిగత నిర్ణయాల్నీ, విషయాల్నీ తెరపై చూపించే ప్రయత్నం చేయలేదు.

రాజకీయాల పరంగా మీ అడుగులు ఎటువైపు?

నిజంగా నాకు రాజకీయాల గురించి అంతగా అవగాహన లేదు. నాకు తెలియని విషయాల గురించి మాట్లాడను. వాటిపై నాకు ఎలాంటి ఆసక్తి లేదు.

'పటాస్' లాంటి విజయాన్ని మీరు సరిగా వాడుకోలేదేమో అనిపిస్తోంది.. మీరేమంటారు?

'పటాస్' తరవాత 'షేర్' వచ్చింది. ఆ సినిమా సరిగా ఆడలేదు. కాకపోతే.. 'పటాస్' కంటే ముందు ఒప్పుకున్న సినిమా అది. విడుదలలో కాస్త జాప్యం జరిగింది. 'ఇజం' బాక్సాఫీసు దగ్గర మెరుపులు మెరిపించకపోయినా నా వరకూ చాలా సంతృప్తినిచ్చింది. ద్వితీయార్ధంలో కొన్ని తప్పులు చేశాం. దాంతో సరైన ఫలితాన్ని పొందలేకపోయింది.

ప్రతి సినిమాకీ ఇలానే తప్పొప్పుల్ని విశ్లేషించుకుంటారా?

తప్పకుండా. మా ఇంట్లోనే విమర్శకులున్నారు. ఏ సినిమా విషయంలో ఎలాంటి తప్పులు చేశామో అర్థమవుతుంది. ఆ తప్పుల్ని పునరావృతం కాకుండా జాగ్రత్తపడుతుంటా. అయితే ఒక్కటి మాత్రం నిజం.. 'కల్యాణ్‌రామ్ చెత్త సినిమా తీశాడు' అనే మాట ఎప్పుడూ అనిపించుకోలేదు. 'ఏదో ఒకటి ప్రయత్నించాడులే' అనే మాటే ఎక్కువగా వినిపించింది. ఈ విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నా.

బాబాయ్ బాలకృష్ణ 'ఎన్టీఆర్' బయోపిక్ తీస్తున్నారు. అందులో మీరు నటిస్తున్నారా?

ఆ సినిమాకి సంబంధించిన వివరాలేం నాకు తెలీవు. బాబాయ్ నటించమని అడిగితే తప్పకుండా చేస్తా.

ఎన్టీఆర్ - రామ్‌చరణ్ కలయికలో ఓ మల్టీస్టారర్ సిద్ధం అవుతోంది. మీకూ అలాంటి ఆలోచనలు ఉన్నాయా?

కథ కుదిరితే ఎవరితోనైనా సరే నటించడానికి నేను సిద్ధం. సాయిధరమ్‌తేజ్‌తో ఓ సినిమా చేద్దామనుకున్నా. కానీ.. కథ కుదరక ఆగిపోయాం. జూన్‌లో ఓ సినిమా మొదలెడుతున్నా. అది మల్టీస్టారర్ చిత్రమే. నాతో పాటు నటించే కథానాయకుడు ఎవరన్నది త్వరలో తెలుస్తుంది.

బయటి నిర్మాణ సంస్థల్లో పనిచేసినప్పుడు బడ్జెట్ లెక్కలు మీరు కూడా వేసుకుంటారా?

కథ వింటున్నప్పుడు బడ్జెట్ గురించి ఆలోచించను. కథ బాగా నచ్చి, పట్టాలెక్కుతుంది అనుకున్నప్పుడు ఆ లెక్కలు తప్పని సరి. 'ఎం.ఎల్.ఎ' అనుకున్న బడ్జెట్‌లోనే పూర్తయ్యింది. నా మార్కెట్‌కి తగినట్టే ఖర్చు పెట్టారు. ఈ సినిమాకి జరిగిన వ్యాపారం విషయంలో నిర్మాతలతో పాటు నేనకూడా సంతోషంగానే ఉన్నా.

ఎన్టీఆర్‌తో మాట్లాడుతున్నప్పుడు మీ ఇద్దరి మధ్య ఎలాంటి విషయాలు చర్చకు వస్తాయి?

మేమిద్దరం సినిమాల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటాం. తనకు సంగీతం అంటే ఇష్టం. ఇద్దరం కూర్చుని పాత పాటలు వింటుంటాం. క్రీడా సంబంధమైన విషయాలు చర్చకు వస్తాయి.

మీ నటన గురించీ విశ్లేషిస్తారా?

'ఎం.ఎల్.ఎ' ట్రైలర్ చూసి ఫోన్ చేశాడు. 'చాలా ఈజ్ కనిపిస్తోంది' అన్నాడు. 'పటాస్' టైమ్‌లోనూ అంతే. 'ఇంత కాలం ఇలా ఎందుకు నటించలేదన్నా..?' అని అడిగాడు.

'నా నువ్వే' ఏ తరహా సినిమా?

నేనిప్పటి వరకూ పూర్తి ప్రేమకథా చిత్రంలో నటించలేదు. 'నా నువ్వే' ఆలోటు తీర్చింది. పి.సి.శ్రీరామ్ లాంటి పేరున్న టెక్నీషియన్లతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

వసుంధర

ఆరు రుచులతో ఆరోగ్యమస్తు!

కొత్త ఆశలూ... ఆలోచనలూ... ఆశయాలతో విళంబినామ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. మరి ఈ పర్వదినాన చేసుకునే ఉగాది పచ్చడి విశిష్టతా... ఆరోగ్య రహస్యం ఏంటీ, దాన్ని చేసుకునేందుకు పద్ధతుందా.. తెలుసుకుందాం రండి.



ఉగాది అంటే తెలుగువారికి కొత్త సంవత్సరం మొదలయ్యే రోజు. ఉ అంటే నక్షత్రం గ అంటే గమనం. నక్షత్ర గమనంతోనే కాలం మొదలవుతుంది కాబట్టి అదే ఉగాది. మనదేశంలోని పండగలన్నింటికీ దేవతామూర్తులుంటారు. కానీ ఈ పండక్కి మాత్రం ఉండరు. ఈ రోజు కాలమే దైవం. కాలానికి రూపం ఉండదు. వర్షాలొస్తే.. కాలం మారిందంటాం. ఎండలు మండితే వేసవంటాం. ఆ రుతువులకు తగ్గట్టే మనుషుల్లోనూ శారీరక, మానసిక మార్పులు జరుగుతుంటాయి. ముఖ్యంగా శిశిరం నుంచి వసంత రుతువు మారుతున్న వేళ రోగాల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. వాటి నియంత్రణ కూడా ఉగాది పండగ లక్ష్యం.

ఆ ఆరింటితోనే: ఈ పచ్చడి తయారీలో ఉప్పూ, పులుపూ, చేదూ, కారం, వగరూ, తీపి వాడతాం. ఈ ఆరూ కాకుండా మరే రుచులూ సృష్టిలో లేవు. పైగా ఈ ఆరు రుచులూ ఒకేసారి కనిపించే కాలం ఇది. మన శరీరంలో అనారోగ్యానికి కారణమయ్యే ప్రతికూల శక్తులు కూడా ఈ కాలంలో చురుగ్గా ఉంటాయి. ఈ కాలంలో త్వరగా నిద్ర లేస్తాం. ఆకలీ పెరుగుతుంది. దాంతో ఏది పడితే అది తినేస్తుంటాం. ఆ మార్పులన్నీ అనారోగ్యాలకు దారితీస్తాయి. ఆ సమస్యలను తగ్గించుకోవాలంటే ఈ ఆరు రుచుల్నీ ఓ నిష్పత్తి ప్రకారం వేసుకుని ఉగాది పచ్చడి చేసుకోవాలి.

తయారీ ఇలా: కొందరు ఉగాది పచ్చడిలో యాలకూలూ, వామూ, అరటిపండు ముక్కలూ, జీడిపప్పూ... లాంటివీ వేస్తుంటారు. అవన్నీ అదనపు రుచికోసమే కానీ పచ్చడి తయారీకి ప్రాచీన కాలం నుంచీ ఓ పద్ధతి ఉంది. ముందు చేదుతో ప్రారంభించాలి. వేపపువ్వును తొడిమ లేకుండా ఒక వంతు తీసుకోవాలి. వగరు అంటే మామిడి. ఇది చేదుకు రెండు రెట్లుండాలి. తరువాత కారం. వాస్తవానికి ఉగాది పచ్చడి తయారీలో మిరియాల పొడి మంచిది. ఇది మూడు వంతులుండాలి. పులుపు నాలుగువంతులు వాడాలి. పూర్వం పులుపు అంటే ఉసిరి లేదా నిమ్మకాయలే. అయితే మిరియాలకు బదులుగా మిర్చిని వాడటం మొదలుపెట్టాక దాన్నుంచి వచ్చే ఘాటునూ, కారాన్నీ.. తద్వారా వచ్చే సమస్యల్ని తగ్గించేందుకు చింతపండు వినియోగం పెరిగింది. వీటన్నింటిలో అయిదో వంతు కల్లుప్పును ఎంచుకోవాలి. చివరగా తీపి.. అంటే చెరకు రసం. అదే బెల్లంగా మారుతుంది. బెల్లాన్ని మిగతా పదార్థాల కన్నా ఎక్కువగా... ఆరు వంతులు తీసుకోవాలి. ఈ మేళవింపుతోనే పచ్చడి తయారుచేయాలి. ఇందుకోసం మట్టిపాత్రను మాత్రమే ఎంచుకోవాలి. ఈ పాత్రలో పైన చెప్పుకున్న పదార్థాలను తీసుకుని సరిపడా నీళ్లు పోసి పచ్చడి చేసుకోవాలి.



ఈ పచ్చడిని పరగడుపున మాత్రమే తినాలి. ఇందులోని మిరియాలు జీర్ణశక్తిని చురుగ్గా మారుస్తాయి. ఉప్పు మేథోశక్తిని పెంచుతుంది. నాడీ వ్యవస్థా, మెదడు పని తీరూ బాగుండలన్నా.. ఈ కాలంలో డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉండాలన్నా... ఉప్పు తప్పనిసరి. బెల్లం శరీరానికి ఇనుమునిచ్చి.. రక్తహీనతను తగ్గిస్తుంది. శరీరానికి తక్షణశక్తినిస్తుంది. క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి పోషకాలూ ఇందులో ఎక్కువే. కానీ బెల్లంతో చేరిన ఇనుమును శరీరం స్వీకరించడంలో పులుపు తోడ్పడుతుంది. వేప చేదులో యాంటీబయాటిక్ గుణాలుంటాయి. వగరునిచ్చే మామిడిపిందెలో 'సి' విటమిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఆనందంతో పాటు ఆరోగ్యాన్నీ అందిస్తుంది ఉగాది పచ్చడి.

పండగకు ప్రత్యేకంగా

కొత్త సంవత్సర వేళ ఇంటిని సంప్రదాయంగా, నూతనంగా అలంకరిస్తేనే బాగుంటుంది. ఎక్కువ ఆర్భాటాలు లేకుండా అందుబాటులో ఉన్న వస్తువులతోనే ఇంటికి కొత్త శోభ తీసుకురావచ్చు.




- ఇంట్లో పసుపూ, బియ్యం, పసుపుకొమ్ములూ, రకరకాల రవికముక్కలు అందుబాటులోనే ఉంటాయి కదా! ముందుగా రవికముక్కల్ని తీసుకుని త్రిభుజాకారం, చతురస్రాకారం ఇలా నచ్చినట్లుగా మడవాలి. ఓ వృత్తం గీసుకుని ఆ గీత చుట్టూ పేర్చుకుంటూ వెళ్లాలి. దాని చుట్టూ వక్కలూ, పసుపు కొమ్ములూ, పసుపు కలిపిన బియ్యం అలంకరించుకోవాలి. ఇలా గది మూలల్లో, లేదంటే గుమ్మానికి ఒక పక్కన వేసుకుంటే బాగుంటుంది.
- బియ్యంలోనే కాస్త నూనె కలిపి రెండు భాగాలుగా చేయాలి. ఒకదాంట్లో పసుపూ, మరోదాంట్లో కుంకుమ కలపాలి. ఇంకేవైనా రంగులు ఉన్నా కలపొచ్చు. చిన్న డిజైన్ వేసి అందులో వీటిని నింపితే ఆకర్షణీయంగా కనిపిస్తుంది. రంగురంగుల ముగ్గు అవసరం ఉండదు.
- కాస్త విభిన్నంగా ఆలోచిస్తే ఇంట్లో ఉండే తమలపాకులూ, పూలూ, అరటిపండ్లూ, వక్కలతో కూడా గుండ్రంగా రంగవల్లికలా పరిచేయొచ్చు. పండగ కళ కోసం వేపపువ్వూ, మామిడి ఆకులూ... పెట్టినా చూడ్డానికి బాగుంటుంది.

బంగారం వెండి

17న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	2,895	2,895
వెండి (గ్రా)	41.10	41.30



	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమండ్రి		విశాఖపట్నం	
బంగారం(24క్యా)	31,250	31,320	31,250	31,270	31,250	31,250	31,050	30,920	31,110	31,110
ఆర్నమెంట్	29,200	29,230	29,000	29,000	28,930	28,950	29,060	28,920	28,920	28,920
వెండి(కిలో)	39,890	39,254	39,800	39,800	39,300	39,500	38,600	38,700	39,900	39,900

సన్నగా ఉన్నా... చీర కట్టుకోవాలనుంది!

డియర్ వసుంధర



ధన్యాగుత్తా
ఫ్యాషన్ డిజైనర్

నా వయసు ఇరవై నాలుగేళ్లు. నా ఎత్తు ఐదడుగుల మూడంగుళాలు. నేను చాలా సన్నగా ఉంటాను. నేనే దుస్తులు ఎంచుకుంటున్నా కూడా అవి నాకు అందం తీసుకురావడం లేదు. నాకు చీర కట్టుకోవాలని ఉన్నా... మరీ సన్నగా కనిపిస్తాననే భయంతో వాటి జోలికి పోవడం లేదు. నేనెలాంటి దుస్తులు ఎంచుకుంటే బాగుంటుందో సలహా ఇవ్వగలరు.

– నిత్య, భీమవరం

నిజానికి సన్నగా ఉన్నవారు అన్ని రకాల డిజైన్లనూ చక్కగా ప్రయత్నించొచ్చు. ముందు మీరు మీ ఆత్మవిశ్వాసం కోల్పోకండి. హ్యాండ్‌లూమ్ కాటన్, ఆర్గాంజా, వెల్వెట్, చందేరీ, బెనారస్, రాసిల్క్ వంటి వస్త్రాలు మీకు బాగుంటాయి. అయితే వీటిమీద కాస్త పెద్ద పెద్ద ప్రింట్లూ, గళ్లూ, డిజైన్లు ఉన్నవి ఎంపిక చేసుకోవాలి. లేయర్ డ్రెస్‌లూ, కాఫ్తాన్ తరహా టాప్‌లూ మీకు నప్పుతాయి. పొడవాటి అనార్కలీని నెట్ బేస్‌మీద ఎంచుకుంటే బుట్టలా నిలబడుతుంది. ఇక హ్యాండ్‌లూమ్ కాటన్‌తో టాప్‌లూ, పలాజోలూ, ధోతీ తరహా ప్యాంట్లను కుట్టించుకుంటే సరి. కుచ్చిళ్ల డిజైనుతో కుట్టించుకునే పరికిణీ ఓణీలూ, చీరలూ మీకు బాగుంటాయి. రోజువారీ ఎంచుకోవడానికైనా సరే! కాస్త పెద్దగేరా ఉన్నవి ప్రయత్నించొచ్చు. కలీ తరహాలో టాప్‌లూ బాగుంటాయి. మీరు మరీ ఒంటికి అతుక్కునేలా శాటిన్, క్రేప్ షిఫాన్, జార్జెట్ వంటి రకాల్నీ, లెగ్గింగ్‌ల జోలికి వెళ్లొద్దు. ఇక చీరల్ని ధైర్యంగానే కట్టుకోవచ్చు. అయితే చందేరీ, బెనారస్, నెట్, హ్యాండ్‌లూమ్ కాటన్, లినిన్ వంటివి బాగుంటాయి.

– మీ సందేహాలను, సమస్యల్ని vasufashion@eenadu.net కు పంపించగలరు.

చకచకా మెరిసేలా

పండగ రోజు హడావుడిలో సరిగ్గా ముస్తాబవ్వడానికే సమయం ఉండదు. ఇక మేకప్ సంగతి ఆలోచించడం కాస్త కష్టమే. కానీ తక్కువ సమయంలో సహజంగా కనిపించేలా కేవలం పది నిమిషాల్లో ఎలా తయారవ్వాలో చూద్దామా...

* ఫౌండేషన్, కన్సీలర్... ఒక్కొక్కటి రాయకుండా కాస్త మాయిశ్చరైజర్ తీసుకుని దాంట్లో లిక్విడ్ ఫౌండేషన్ కలపండి. కేవలం ముఖానికే కాకుండా మెడ వరకూ రాసుకోండి. చివరగా కాస్త పౌడర్ అద్దితే చాలు. సహజంగా కూడా కనిపిస్తాం.
* కనుబొమల పెన్సిల్‌ను అక్కడక్కడా కాస్త పలుచగా ఉన్న చోటా, ఆకారం సరిగ్గా లేదనుకున్న చోట మాత్రమే రాయాలి.
* పెదాలకు కూడా లిప్‌బామ్ రాసుకుని, దాన్నే బుగ్గలమీదా కాస్త చేతులతో అద్దుకోవాలి. చివరగా కళ్లకు కాస్త కాటుక పెట్టుకున్నా చాలు. ఐలైనర్ లాంటివి లేకపోయినా కూడా కళ్లు అందంగా కనిపిస్తాయి.


ఫొటో: ఆవుల శ్రీనివాస్

మనకి ఉగాది...
మరొకరికి పుదియ వరుషం
ఇంకొకరికి బైసాకి...
పహెలెవర్ష... బిహు..
పేరేదైనా కొత్త సంవత్సరం
షడ్రుచుల సమ్మేళనంలా
సంతోషాలు, సంబరాలతో
హాయిగా సాగిపోవాలన్నదే
అందరి ఆశ..

ఈ మధుమాసంలో...

పొరుగింట.. ఉగాది వంట

మనకి ఉగాది అంటే షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడే గుర్తుకొస్తుంది. కర్నాటక, తమిళనాడు ప్రాంతాల్లో కూడా మనలా వేపపూల పచ్చడిని చేసి ఒకరికొకరు పంచుకుంటారు. కానీ తమిళవాళ్లు ఒక అడుగు ముందుకేసి వేపపూలతో విభిన్నమైన వంటకాలు చేసుకుంటారు. గుత్తుగుత్తులుగా పూసే వేపపూలని ఏమాత్రం వృథా కానీయరు. ఆ పూలన్నింటిని సేకరించి ఎండబెట్టి అందుబాటులో లేని సమయంలో వంటల్లో వాడుకుంటారు. వేపపూలతో చేసే వేప్పమ్‌పూరసాన్ని చాలా ఇష్టంగా తింటారు. అలాగే కర్నాటక వాళ్లకు కొత్త సంవత్సరం బొబ్బట్లు తప్పనిసరి. బొబ్బట్లు చేయడానికి ఉపయోగించే సెనగపప్పుని ఉడికించిన నీటితో 'ఒబ్బట్టు సారు' అని వండుతారు. అంటే సెనగపప్పు చారు అన్నమాట. మహారాష్ట్రీయుల గుడిపడ్వా భోజనంలో కూడా ఈ వంటకం తప్పనిసరిగా ఉంటుంది. మన తర్వాత కొత్త సంవత్సరం జరుపుకొనే బెంగాలీ, అసోమీలకు మాంసాహారం లేకపోతే ఆ భోజనానికి సంపూర్ణత్వం రాదు. హిల్సా చేపతో చేసిన పులావ్, ఆకుకూరలు దట్టించిన చికెన్ లేకపోతే అది కొత్త సంవత్సరం విందేకాదు. అందుకే ఈ రోజు మన ఉగాది విందుతో పాటు పక్కరాష్ట్రాల వంటకాలపైనా ఓ కన్నేద్దాం.

మిరియాల గారెలు

తమిళనాడులో ఈ పండగని పుదియవరుషం అంటారు. ఈ రోజు ప్రత్యేకంగా మిరియాల గారెలు, పెరుగు పచ్చడి, బెండకాయ సాంబారు, అరటికాయ కూర, వేపపూల రసం, మామిడికాయ పచ్చడి, పానకం, పప్పు, పాయసం చేసుకుంటారు. మిరియాలగారెలనే మేదు వడా అని కూడా అంటారు. వేపపూలని మనం ఉగాది పచ్చడిలోకి మాత్రమే వాడతాం కానీ వీళ్లు మాత్రం వేప పూలు దొరికనన్ని రోజులు వేపుళ్లు, రసంలో విరివిగా ఉపయోగిస్తారు.



తమిళనాడులో..

సామగ్రి: మినపప్పు- ఒక కప్పు, తాజాగ దంచిన మిరియాల పొడి- చెంచాన్నర, బియ్యప్పిండి- చెంచా, నీళ్లు, ఇంగువ, ఉప్పు, నూనె- తగినంత

తయారి: ముందుగా మినపప్పుని నానబెట్టుకుని నీళ్లు తక్కువ వేస్తూ మినపప్పుని గట్టిగా రుబ్బుకోవాలి. ఇందులో మిరియాలపొడి, ఉప్పు, బియ్యప్పిండి కూడా వేసి కలపాలి. నీటిలో ఈ పిండిని చిన్న ఉండల్లా చుట్టి వేస్తే అది పైకి తేలాలి. అలా అయితే అది మంచి గారెలపిండి కింద లెక్క. నూనెలో వేసి వేయిస్తే మిరియాల గారెలు సిద్ధం.

కొబ్బరి లడ్డు...

పంజాబీలు ఈ పండగని బైసాకీ అంటారు. బల్లేబల్లే పాటలతోపాటు బల్లేబల్లే వంటకాలు కూడా ఈ పండగ ప్రత్యేకం. ఈ రోజు కడీచావల్, కొమ్ము సెనగలతోచేసే పిండీచన, కొబ్బరి లడ్డు, ఆకుకూరలతో చేసే సర్‌సోంకాసాగ్, లస్సీ, పాలకూరతో చేసిన చికెన్ వంటివి చేసుకుంటారు.

పంజాబ్‌లో..



సామగ్రి: మిల్క్‌మెయిడ్ లేదా కండెన్స్‌డ్ పాలు- కప్పు, కొబ్బరి కోరు- రెండు కప్పులు, సన్నగా తరిగిన ఎండు పప్పులు (బాదం, జీడిపప్పు, పిస్తా, కిస్‌మిస్)- మూడు చెంచాలు, ఇలాచిపొడి- చెంచా

తయారి: ముందుగా నాన్‌స్టిక్ పాన్‌లో కొబ్బరికోరుని రెండు నిమిషాల పాటు వేయించుకోవాలి. ఇందులో కండెన్స్‌డ్ పాలు, ఎండు పప్పులు, ఇలాచి పొడి వేసి బాగా కలిపి దగ్గరకు రానివ్వాలి. ఒక పళ్లెంలోకి తీసుకుని చల్లారిన తర్వాత లడ్డూల్లా చుట్టుకోవడమే.

ఆమ్‌పన్నా...

మహారాష్ట్రలో ఈ పండగని గుడిపడ్వా అంటారు. అక్కడ ఈ రోజు కొత్తిమీర పకోడీలు, వేయించిన మోదక్, శ్రీకండ్, బటాటా(ఆలు) బజ్జీ, జంతికలు, బాసుంది, సెనగపప్పుచారు, ఆమ్‌పన్నా, చేమ పొట్లాలు వంటివి చేసుకుంటారు.

మహారాష్ట్రలో...



సామగ్రి: పచ్చిమామిడికాయ ముక్కలు- మూడు, వేయించిన జీలకర్రపొడి- చెంచా కంటె కాస్త ఎక్కువ, నల్లఉప్పు - చెంచాపైన కొంచెం, పంచదార- 100గ్రా, పుదీనా ఆకులు తరిగినవి- ఐదు చెంచాలు, మిరియాల పొడి- కొద్దిగా

తయారి: మామిడికాయని చెక్కుతీసి కుక్కర్‌లో ఉడికించుకోవాలి. చల్లారిన తర్వాత నల్ల ఉప్పు, పంచదార, పుదీనా వేసి బాగా కలిసేంతవరకూ కలపాలి. ఇప్పుడు లీటర్ చల్లని నీళ్లని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టుకుని జీరాపొడి, మిరియాల పొడి కలిపి తాగితే ఆ రుచి బ్రహ్మాండంగా ఉంటుంది.

సెనగపప్పుచారు

కర్నాటకలో ఈ పండగని మనలానే ఉగాది అనే అంటారు. అక్కడా ఉగాది పచ్చడే తయారుచేస్తారు. దీన్ని బెవూబెల్లా అంటారు.

ఈ పండక్కి బొబ్బట్లతోపాటు హొళిగెసారు అంటే సెనగపప్పు చారు చేస్తారు. దీన్నే 'ఒబ్బట్టు సారు' అని కూడా అంటారు. గసగసాల పాయసం, చిత్రాన్నం, మామిడికాయ అన్నం వండుకుంటారు.



కర్నాటకలో..

సామగ్రి: సెనగపప్పు- అరకప్పు, సెనగపప్పుని ఉడికించిన నీళ్లు- కప్పు, చింతపండు- కొద్దిగా, కారం- చెంచా, ధనియాల పొడి- చెంచా, పసుపు- చెంచా, ఇంగువ- చిటికెడు, పచ్చిమిర్చి- రెండు, ఉల్లిపాయ- ఒకటి, కొబ్బరి తురుము- రెండు చెంచాలు, ఉప్పు, నీళ్లు- తగినన్ని

తాలింపు కోసం: నూనె- చెంచా, ఆవాలు- అరచెంచా, జీలకర్ర- అరచెంచా, కరివేపాకు- కొద్దిగా

తయారి: చింతపండు గుజ్జు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. సెనగపప్పుని ఉడికించుకుని నీటిని తీసి పక్కన పెట్టుకోవాలి. కప్పు సెనగపప్పు నీళ్లలో కప్పులో మూడోవంతు సెనగపప్పు కూడా వేసుకోవాలి. దీంట్లోనే ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు, ఉప్పు, పసుపు, కారం, పచ్చిమిర్చి, ధనియాల కారం, ఇంగువ వేసి మరిగించుకోవాలి. ఒక పాత్రలో కొద్దిగా నూనె వేసి ఇందులో తాలింపు సరుకులు వేసుకుని అందులో ఇందాక మనం మరిగించుకున్న రసం వేయాలి. ఒక్క మరుగు వచ్చిన తర్వాత కొత్తిమీర, కొబ్బరిపొడి వేసుకుని దించుకోవడమే.

ఆవ, మీగడలతో..

బెంగాలీలు కొత్త సంవత్సరాన్ని నబొబొర్షో లేక పొహెలోబైసాకి అంటారు. మన ఉగాది వచ్చిన నెలలోపు వీళ్ల కొత్తసంవత్సరం ప్రారంభమయిపోతుంది. అయితే వీళ్ల ఆహారంలో శాకాహారంతో పాటు చేపలు, మాంసానికి కూడా ప్రాధాన్యత ఇస్తారు. చేపల పులావ్, చింగ్రీడాబ్(లేత కొబ్బరితో ఉడికించే రొయ్యల కూర), తలకూర వంటివి చేసుకుంటారు.

బెంగాల్‌లో..

చింగ్రీ డాబ్

సామగ్రి: లేత కొబ్బరి బొండం (మీగడ పట్టినది)- ఒకటి, రొయ్యలు- అరకేజి, ఆవనూనె- మూడు చెంచాలు, ఉప్పు, పసుపు- తగినంత, ఉల్లిపాయ ముక్కలు- కప్పు, వెల్లుల్లిరేకలు- ఆరు, టమాట- ఒకటి, అల్లంముక్క- చిన్నది, పచ్చిమిర్చి- నాలుగు, అప్పటికప్పుడు నూరిన ఆవముద్ద- మూడు చెంచాలు

తయారి: కొబ్బరిబొండాంపై పెంకు తీసి నీళ్లను ఒక పాత్రలోకి తీసుకోవాలి. అల్లంవెల్లుల్లి, టమాట, పచ్చిమిర్చిని ముద్దగా రుబ్బుకోవాలి. రొయ్యలు శుభ్రం చేసుకుని పసుపు, ఉప్పు పట్టించుకుని



కొద్దిగా ఆవనూనె వేసుకుని నీరుపోయేంతవరకూ పొయ్యిమీద వేడి చేసుకోవాలి. ఆవపొడిలో కొద్దిగా నీళ్లు కలిపి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఒక పాత్రలో రెండు చెంచాలు నూనె తీసుకుని ఇందులో ఇందులో అల్లంవెల్లుల్లి ముద్ద వేసుకోవాలి. దీనిలో నీరుఇంకే సమయానికి ఆవ ముద్ద వేసి రెండు నిమిషాలపాటు వేడిచేసుకోవాలి. ఈ పేస్ట్‌లో ఇందాక మనం వేడిచేసుకున్న రొయ్యలు వేసుకోవాలి. ఈమిశ్రమాన్ని ఖాళీచేసిన బొండంలో నింపాలి. అలాగే నిలువుగా చీల్చిన పచ్చిమిర్చీలను కూడా. కొబ్బరి పైపెంకుని దాని స్థానంలో ఉంచి బొండాన్ని మూసేయాలి. మైక్రో అవెన్‌లో పదిహేను నిమిషాల పాటు ఉంచాలి. రొయ్యలు ఉడికాయో లేదో చూసి దించేయడమే.

నా స్నేహితురాలు ఒకరు వంకాయ పచ్చిపులుసు భలే చేస్తుంది. వేడి అన్నంతో ఆ పచ్చిపులుసు కలుపుకొని తినడం అంటే నాకు చాలా ఇష్టం. తను చెప్పినట్టుగా చేసినా నాకు ఆ రుచి రావడం లేదు. ఎలా చేసుకోవాలో కాస్త చెబుతారా?

- **నవీన,** తణుకు

వంకాయ పచ్చిపులుసు ఎలా చేసుకోవాలి?

వేసవి కాలంలో ఎక్కువ తినే ఆహారం ఇది. ఆరోగ్యానికి మంచిది కూడా. తేలిగ్గా జీర్ణమవుతుంది. వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించే ఆహారం. దీనిని ఎలా తయారుచేస్తారంటే.. చింతపండుని నానబెట్టి పల్చగా రసం చేస్తారు. దానిలో ఉప్పు, పచ్చి ఉల్లిపాయ, సన్నగా తరిగిన పచ్చి మిరపకాయలు, జీలకర్ర చేత్తో నల్చి ఇందులో వేస్తారు. దీనికి ఆవాలు, మినపప్పు, జీలకర్ర,



ప్ర&జ

ఎండు మిరపకాయలు వేసి పైతాలింపు పెడతారు. నచ్చిన వాళ్లు ఇందులో ఒక చెంచా బెల్లం లేదా పంచదార కూడా రుచికోసం వేసుకుంటారు. ఇది సాధారణంగా పచ్చిపులుసుని తయారుచేసుకునే విధానం. కానీ ప్రాంతాలని బట్టి రుచికోసం వాడే పదార్థాలు మారుతూ ఉంటాయి. తెలంగాణా ప్రాంతంలో తెల్లనువ్వులు వేయించి పొడి చేసి దానిని పచ్చిపులుసులో కలుపుతారు. అలాగే ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు, కల్లుప్పుని రోట్లోదంచి ఆ ముద్దని చింతపండు పులుసులో కలిపి తర్వాత తాలింపు పెడతారు. ఇలా చేయడం వల్ల ఉల్లిపాయ, జీలకర్ర రుచి చింతపండు రసానికి చక్కగా పడుతుంది. ఇలా చేసినప్పుడు తాలింపులో ఎండు మిరపకాయలు వేయరు. అలాగే రుచిగా ఉండే వంకాయ పచ్చిపులుసు తయారి ఎలానో చూద్దాం. పెద్ద వంకాయలుంటాయి కదా. వాటిని నూనె రాసి నిప్పులమీద కాలుస్తారు. కాలిన పైపొట్టు అంతా తీసేసి.. ఆలోపల గుజ్జుని చేత్తో నలిపి పచ్చిపులుసులో కలుపుతారు. వంకాయని పప్పుగుత్తితో మెత్తగా మెదిపినా సరిపోతుంది. దీనికి సన్నగా ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు కలిపి పైతాలింపు వేస్తారు. కొందరయితే నువ్వులు, ఎండుమిరపకాయలు వేర్వేరుగా వేయించుకుని చిటికెడు ఉప్పువేసి మెత్తగా పొడికొట్టి కలుపుతారు. నువ్వులు వద్దనుకుంటే.. వేయించిన పల్లీలు కూడా వేసుకోవచ్చు. పులుసుని ఎక్కడా వేడిచేయరు. దీనిని రెండు పూటలా తిన్నా ఏం కాదు. చింతపండు రసం బదులు కొందరు చింతకాయలు ఉడకబెట్టి కూడా వేస్తారు. కొందరు నిమ్మకాయ రసం కలుపుతారు.



శ్రీదేవి
హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

అందంగా... తిందాం!



అస్త్రం

వేసవి కాలం అంటే పండ్లకాలం.. తెలిసిందే! అయితే పుచ్చకాయ, బొప్పాయి వంటి వాటికి చెక్కు తీయడం పెద్దపని. ఆ తర్వాత వాటిని అందమైన ముక్కలుగా తరిగి సలాడ్‌గా అందించకపోతే పిల్లలు ఆసక్తిగా ఏం తింటారు? ఈ రెండు పనులు చేయడానికి ఉపకరిస్తుంది స్కూప్‌మెలన్ బాలర్. దీంతో బొప్పాయి వంటి వాటి చెక్కు తీయకుండా నేరుగా గుజ్జుని వేరుచేసుకుని మధ్యలోని స్కూప్‌తో గ్రుండంగా బంతుల్లా పండ్లని తరిగి పెట్టుకోవచ్చు. క్షణాల్లో పని పూర్తిచేసుకోవచ్చు. వాడుకోవడమూ తేలికే.



అన్నగారు మెచ్చిన ఇడ్లీలు



రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీనటులతో 'ఆహా...' అనిపించే వంటకాలు బెజవాడలోని బాబాయ్ హోటల్ సొంతం..

పక్కా లోకల్

నోట్లో వేసుకుంటే ఇట్టే కరిగిపోయే ఇడ్లీలకు పెట్టింది పేరు బాబాయ్ హోటల్. 'ఇడ్లీనా..' అని పెదవి విరిచే వారు కూడా.. ఇక్కడ ఇడ్లీలంటే మనసుపారేసుకుంటారు. కొబ్బరి, సెనగపప్పుతో చేసిన చట్నీవేసి పక్కనే కారప్పొడి, ఘుమఘుమలాడే నెయ్యి, మీగడ వేసి వడ్డిస్తే ఆ రుచి నాలుకకు కాదు మనసుకు అంటుకుంటుంది. అందుకే చాలామంది 'బాబాయ్ హోటల్లో ఇడ్లీ తింటుంటే ఉంటుందీ..' అంటూ అని సంవత్సరాలు తరబడి గొప్పలు పోతుంటారు. అలాని ఈ హోటల్ ఒక్క ఇడ్లీకి మాత్రమే పరిమితం అనుకుంటే పొరపాటు. అల్లం పెసరట్టు అద్దిరిపోద్ది. ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర దట్టించి వడ్డించే పెసరట్టు తింటే వాహ్ అనాల్సిందే. ఈ హోటల్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. అదే.. భోజన ప్రియులైన అన్నగారు ఎన్టీఆర్ మెచ్చుకోలు. ఆయన తిని మెచ్చుకోవడమే కాదు వాజ్‌పేయి, ఆడ్వాణీ వంటి



వారికి సైతం చెప్పి తినిపించారు.

మొదట్లో పూరిపాకలో...

విజయవాడ గాంధీనగర్‌వైపు వెళ్లిన వారు.. బాబాయ్ హోటల్‌లో టిఫిన్ చేయకుండా ఉండలేరు. ఈ హోటల్ 1942లో చిన్న పూరిపాకలో మొదలైంది. బాబాయ్ అని ఆప్యాయంగా పిలుచుకునే పాత్రుని సాంబశివరావు దీనిని ప్రారంభించారు. నోట్లో వేస్తే ఇట్టే కరిగిపోయే 'బాబాయ్' ఇడ్లీ అంటే ఎన్టీఆర్‌కు మహా ఇష్టం. నగరానికి వస్తే ప్రత్యేకంగా ఇక్కడి ఇడ్లీ తెప్పించుకుని తినేవారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి ఆయ్యాక విజయవాడలో మహానాడు జరిగింది. ఆ మహానాడుకు హాజరైన మాజీప్రధాని వాజపేయి, ఆడ్వాణీలకు కూడా బాబాయ్ హోటల్ నుంచి అల్పాహారం తెప్పించి మరీ ఎన్టీఆర్ స్వయంగా వడ్డించారట. అంతేకాదు ఈ హోటల్ ప్రాముఖ్యతను గుర్తించిన అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి సాంబమూర్తికి ఓ ప్రశంసా పత్రం అందించారు. ఏఎన్ఆర్, జంధ్యాల వంటి సినీ ప్రముఖులు తరచూ ఇక్కడ టిఫిన్ చేసేవారట.

ఏడు దశాబ్దాల పైగా ఆదరణ..

ఏడు దశాబ్దాలకుపైగా.. అదే రుచి.. అంతే శుచి. స్వచ్ఛమైన నెయ్యి, వెన్నతో వడ్డించిన ఇడ్లీ, పెసరట్టు ఉప్మా, దోశ, పొంగలి ఆహారప్రియుల మనసుదోచుకుంది అందుకే ఇంత ఆదరణ అంటున్నారు నిర్వాహకులు. హోటల్‌కు వచ్చిన వారంతా సాంబశివరావును బాబాయ్ అని సంబోధించేవారు. అందుకే ఆ హోటల్‌కు



బాబాయ్ హోటల్ అని పేరు వచ్చింది. సరకుల ధరలు పెరిగినా రాజీ పడకుండా నాణ్యమైన టిఫిన్ అందజేస్తుంది హోటల్ యాజమాన్యం. బాబాయ్ తర్వాత ఆయన మేనల్లుళ్లు చంటి, బుజ్జి హోటల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నిర్వహణ చేయిమారినా ఏ మాత్రం రాజీ పడకుండా అదే నాణ్యతను కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ నగరానికి వచ్చిన సినీ నటులు బాబాయ్ హోటల్ గడప తొక్కందే వెళ్లేవారు కాదు. కుదరకపోతే కనీసం పార్సిల్ తెప్పించుకునైనా అస్వాదిస్తారు.

– **శివరామకృష్ణ అల్లం,**
ఈనాడు డిజిటల్, అమరావతి

చిట్కా

కొంతమందికి గుళ్లలో చేసే పులిహోర అంటే ఇష్టం. ఆ రుచి రావాలంటే.. సెనగపప్పుని ముందుగా నీటిలో నానబెట్టి అప్పుడు పులిహోర పోపులో వేసుకోవాలి. నువ్వులూ, ఆవాల్ని మిక్సీ పట్టి దాన్ని చింతపండు గుజ్జులో వేసి ఉడికిస్తారు.



ఇసుకలో కాచే కాఫీ!

కొత్తకొత్తగా...

ఇసుకలో కాచే కాఫీనా? అని ఆశ్చర్యపోకండి. నిజమే! రోజుకో కొత్తరకం ఆహారంతో జిహ్వకు పనిచెప్పే ఆహారప్రియులకు నయాట్రెండ్ ఒకటి నోరూరిస్తోంది. అదే శాండ్ టర్కిష్ కాఫీ. నేరుగా మంట మీద కాకుండా ఇసుక మీద కాఫీ డికాషిన్ని చేస్తారు. ఇందుకోసం చిన్న కుండలా ఉండే రాగిపాత్రలు ఉండి వాటికి పట్టుకోవడానికి కాడ ఉంటుంది. అలా ఇసుక మీద సన్నసెగపై కాసిన కాఫీ డికాషిన్‌కి పాలు కలిపి ఈ శాండ్ టర్కిష్ కాఫీని తయారుచేస్తారు. అర్జంటుగా ఈ ఈజిప్షియన్ కాఫీ రుచి చూడాలంటే హైదరాబాద్ టోలీచౌక్ వెళ్లాల్సిందే.

